ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

18-12-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 320 పేజీలు: 16 వెల: 6.50

రేపు కాంగ్రెస్ ఎంపిలతో రాహుల్ గాంధీ భేటీ
బిజెపిలో సంస్థాగత ఎన్నికల ప్రక్రియ జోరు

5లో

# లోక్‌సభకు 'జమిలి'బిల్లు



## ప్రవేశపెట్టిన న్యాయమంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్

### డివిజన్ ఓటుతో బిల్లు తొలిసారి: స్పీకర్ ఓంబిర్లా

### విస్తృత పరిశీలన కోసం జెపిసికి నివేదన

### తీవ్ర నిరసన వ్యక్తం చేసిన విపక్షాలు

**న్యూఢిల్లీ డిసెంబరు 17:** ఒకే దేశం ఒకే ఎన్నిక ప్రతిపాదనలు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని ఈ ఎన్నికల సంస్కరణలు రాజ్యాంగానికి ఎలాంటినష్టం కలిగించవని, అలాగే రాజ్యాంగపరంగా కూడా ఎలాంటి తప్పిదాలు ఉండవని న్యాయశాఖమంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్ అన్నారు. లోక్‌సభలో ఒకే దేశం ఒకే ఎన్నిక బిల్లును ప్రవేశపెట్టిన అనంతరం ఆయన సభలో మాట్లాడారు. చట్టాలు కేవలం ఎన్నికల సంస్కరణలకోసమే తీసుకువస్తున్నామని, ఈ బిల్లు ఎన్నికల ప్రక్రియను సులభతరం చేసేందుకేనని అన్నారు. ఈ బిల్లుద్వారా రాజ్యాంగానికి ఎలాంటి నష్టం జరగబోదన్నారు. అలాగే రాజ్యాంగ మౌలిక క్రమానికి కూడా ఎలాంటి నష్టం వాటిల్లదని న్యాయశాఖమంత్రి అన్నారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కమిటీఒకే దేశం, ఒకే ఎన్నికకు సంబంధించి నిర్వహణలో ఉన్న మార్గాలను సలహాలు, సిఫారసులుచేయాలనిసూచించామని అనేకమంది ప్రముఖులు, విభిన్న రంగాల మేధావులను సంప్రదించిన తర్వాత నివేదిక ఇచ్చిందన్నారు. అలాగే రాష్ట్రాల అధికారాలు కూడా ఎక్కడా తగ్గవని, వాటి అధికారాలను కూడా లాక్కోవడం జరగదని అన్నారు. >>2

# డాక్టర్లు గ్రామాలకు వెళ్లాలి




మంగళవారం మంగళగిరిలోని ఎయిమ్స్ స్నాతకోత్సవంలో విద్యార్థులకు పట్టాలు అందజేస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. చిత్రంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఉన్నారు

## వైద్యవిద్యపూర్తి చేసిన యువత గిరిజన ప్రాంతాల్లో సేవలందించాలి

## ఎయిమ్స్ తొలిస్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముర్ము

## నలుగురు విద్యార్థులకు బంగారు పతకాలు, 49 మందికి డిగ్రీ పట్టాలు అందజేసిన రాష్ట్రపతి

**విజయవాడ,డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** మన భారత మహిళలు, యువతులు అన్ని రంగాలలో ఉన్నతి సాధించాలని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆకాంక్షించారు. మంగళగిరి ఎయిమ్స్ తొలి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నలుగురు విద్యార్థులకు బంగారు పతకాలు రాష్ట్రపతి ప్రధానం చేశారు. రాష్ట్రపతి చేతుల మీదుగా 49మంది ఎంబీబీఎస్ విద్యార్థులు డిగ్రీ పట్టాలు అందుకున్నారు.అనంతరం రాష్ట్రపతి ముర్ము మాట్లాడుతూ. పానకాల స్వామికి నా ప్రార్థన..లక్ష్మీనరసింహ స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలి. యువ వైద్యులుగా మీరందరూ అత్యుత్తమ సేవలందించాలి. ఇప్పుడు డాక్టర్లు అయిన వారిలో 2/3 వంతు మహిళా డాక్టర్లు. ఎయిమ్స్ మొదటి బ్యాచ్‌గా మీరందరూ గుర్తుంటారు అని తెలిపారు. దేశ ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని, పూర్తి ఆరోగ్యంపై అందరూ దృష్టి పెట్టాలని రాష్ట్రపతి సూచించారు. ప్రతీతరోజూ ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలన్నారు. యోగాసనాలు, ప్రాణాయామామాలు చేయడం ఆరోగ్యంగా ఉండటానికి అవసరమన్నారు. సమయం, పరిస్థి >>2



## నాణ్యమైన వైద్యం రూ.10కే

### ఎయిమ్స్‌కు మరో 10 ఎకరాలిస్తాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** మెడికల్ సైన్స్‌లో టెక్నాలజీని వినియోగించడం ద్వారా వైద్యరంగంలో అద్భుతాలు సాధించవచ్చని, టెక్నాలజీ ద్వారా రోగుల చెంతకే వైద్య సేవలు అందించడం సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మెడికల్ సైన్స్ ఇప్పుడు మెడ్ >>2

# నాగబాబుకు పర్యాటకం, సినిమాటోగ్రఫీ శాఖలు!

**విజయవాడ, డిసెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన నేత నాగబాబుకు సీఎం చంద్రబాబు ఏపీ కేబినెట్‌లో సీఎం చంద్రబాబు బెర్తు ఖరారు చేసినట్లు స్పష్టమైన కథనం వెలువడింది. ఈ నేపథ్యంలో ఆయనకు మంత్రివర్గంలో ఏ శాఖను కట్టబెడతారనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖకు నాగబాబుకు కేటాయించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ శాఖలు జనసేన మంత్రి కందుల దుర్గేష్ వద్ద ఉన్నాయి. దుర్గేష్‌కు గనుల శాఖ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇదే సందర్భంలో నాగబాబుకు మంత్రివర్గంలో స్ధానం కల్పిస్తున్నారనే క్రమంలో జనసేన పార్టీలో కొంత అసంతృప్తి తలెత్తిందంటున్నారు.

టీడీపీలోను సీనియర్ నేతలు ఈ విషయం పట్ల కొంత విముఖతను వ్యక్తం చేసారంటున్నారు. జెఎస్పీలో అసంతృప్తి రాకుండా వారితో పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జ్, మంత్రి నాదెండ్ల, ఎంఎల్‌సీ పిడుగు హరిప్రసాద్‌లు వారితో టచ్‌లో ఉన్నారంటున్నారు.

## ఇక అన్ని పంచాయతీలకు బ్రాడ్‌బ్యాండ్ సర్వీసులు

4లో

## పైప్డ్ గ్యాస్ రాజధానిగా అమరావతి

4లో

# ఐపిఎస్ అధికారి సంజయ్‌పై ఎసిబి కేసు

**విజయవాడ డిసెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ తో ఆ ప్రభుత్వ హయంలో సీనియర్ ఐపీఎస్ అధికారి ఎన్.సంజయ్‌పై ఏసీబీ అన్ని వైపుల నుంచి గట్టిగా ఉచ్చును బిగిస్తోంది.ఆయనపై ఏసీబీ పూర్తి ఆధారాలను సేకరించింది. గత ప్రభుత్వ హయాంలో అగ్నిమాపక శాఖ డీజీ, సీఐడీ విభాగాధిపతిగా పనిచేసిన సంజయ్ నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇచ్చిన నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఆయనపై ఏసీబీ విచారణకు ఆదేశించింది. దీనిపై అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ కింద అనుమతి కోరుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఏసీబీ అధికారులు లేఖరాశారు. అనుమతి లభించిన వెంటనే ప్రాథమిక విచారణ పూర్తి చేసి కేసు నమోదు చేయనున్నారు. అగ్నిమాపక శాఖలో నిరభ్యంతర పత్రాలు ఆన్‌లైన్‌లో జారీచేసేందుకు అగ్ని-ఎన్వోసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ అభివృద్ధి నిర్వహణ, 150 ట్యాబ్‌ల సరఫరా కాంట్రాక్టును సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ఇన్‌ఫ్రా సంస్థకు సంజయ్ అప్పగించారు. ఎలాంటి పనులూ జరగకపోయినా ఆ సంస్థకు రూ.59.93 లక్షల బిల్లులు చెల్లించేశారు. సీఐడీ తరపున ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ నిరోధక చట్టంపై దళితులు, గిరిజనులకు అవగాహన సదస్సుల నిర్వహణ కాంట్రాక్టును క్రిత్వ్యాప్ టెక్నాలజీస్‌కు ఇచ్చి రూ.1.19 కోట్లు చెల్లించారు. సదస్సులు మొత్తం సీఐడీ అధికారులే నిర్వహించారు. క్రిత్వ్యాప్ సంస్థ అసలు సదస్సులే నిర్వహించకపోయినా బిల్లుల పేరట దోచేశారు. ఈ మేరకు ప్రభుత్వ ఖజానాకు దాదాపు రూ.2 కోట్ల మేర నష్టం కలిగించారు అని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ప్రభుత్వానికి రెండు వేర్వేరు నివేదికలు సమర్పించింది. వాటి ఆధారంగా ఇప్పటికే సంజయ్‌ను సస్పెండ్ చేసిన ప్రభుత్వం మరింత లోతైన విచారణ జరపనుంది. సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ఇన్‌ఫ్రా క్రిత్వ్యాప్ టెక్నాలజీస్ సంస్థల ఖాతాల్లో జమైన సొమ్ము ఎవరు విత్‌డ్రా చేశారు? అంతిమంగా ఎవరి వద్దకు చేరిందనేదానిపై ఏసీబీ విచారణ చేయనుంది. క్రిత్వ్యాప్ సౌత్రికా రెండూ ఒకే చిరునామాలో ఉన్నాయని క్రిత్వ్యాప్ టెక్నాలజీస్ డొల్ల కంపెనీ అని విజిలెన్స్ తేల్చింది. ఆ డొల్ల కంపెనీ ఏర్పాటు వెనక ఎవరున్నారు? ఎందుకు ఏర్పాటు చేశారు? నిధులు ఎలా పక్కదారి పట్టించారనేదానిపై ఏసీబీ వివరాలు సేకరించనుంది.

# పారిశ్రామిక రంగంలా పర్యాటకం

## రూ.25000 కోట్ల పెట్టుబడుల సముపార్జనే లక్ష్యం, కొత్త పర్యాటక విధానం ఆవిష్కరించిన మంత్రి దుర్గేష్

**విజయవాడ,డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీకి పర్యాటకరంగాన్ని పారిశ్రామిక రంగంగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. సీఐఐ, ఎన్డీఏకూటమి ప్రభుత్వంలో పరిశ్రమ హోదాతో పర్యాటక రంగానికి మహర్దశ వచ్చిందని, సమగ్ర పర్యాటక విధానంతో రాబోయే ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ ను పర్యాటకుల గమ్యస్థానంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఏపీ ఛాంబర్స్ మద్దతుతో విజయవాడలో కోలాహలంగా పర్యాటక పెట్టుబడిదారుల సదస్సు పర్యాటక రంగంలో పెట్టుబడి పెట్టేందుకు భారీ సంఖ్యలో ముందుకు పెట్టుబడిదారులు ముందుకు వచ్చారు. ఇన్వెస్టర్లకు ప్రభుత్వ సహకారం మెండుగా ఉంటుందని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారుమంగళవారం విజయవాడ ఎంజీ రోడ్డులోని హోటల్ వివంతలో సీఐఐ, ఏపీ ఛాంబర్స్ మద్దతుతో స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన పర్యాటక పెట్టుబడిదారుల సదస్సులో మంత్రి కందుల దుర్గేష్ నూతన పర్యాటక పాలసీ 2024-29 ఆవిష్కరించారు. జ్యోతి ప్రజ్వలన చేసారు. నూతన పర్యాటక పాలసీ 2024-29 ఆవిష్కరించిన అనంతరం మంత్రి దుర్గేష్. మాట్లాతూ పాలసీని గురించి వివరించారు.. పెట్టుబడిదారులు నిర్భయంగా పెట్టుబడి పెట్టాలని ధైర్యం చెప్పిన మంత్రికొత్త పర్యాటక పాలసీపై ప్రజెంటేషన్ ద్వారా విధివిధానాలు, రాయితీలను వివరించిన టూరిజం సెక్రటరీ వినయ్ చంద్, ఎండీ ఆమ్రపాలి కారాష్ట్రంలో 3 ఎకో టూరిజం, 10 టెంపుల్, 2 బుద్దిస్ట్, 5 బీచ్, 4 రివర్, 2 క్రూయిజ్ సర్క్యూట్ లు, 7 యాంకర్ హబ్ లు, 25 థీమాటిక్ అప్రోచ్ లు ఏర్పాటు చేయనున్నామన్న మంత్రి కందుల దుర్గేష్ఆర్థిక వృద్ధి, సరైన నిర్వహణ, పర్యాటకుల భద్రత, బాధ్యతాయుత పర్యాటకం, సుస్థిరాభివృద్ధి, యువతకు ఉపాధి కల్పన తదితర అంశాలకు పాలసీలో పెద్ద పీట వేశామన్న మంత్రి దుర్గేష్ గడచిన ఐదేళ్లలో కుంటుపడిన పర్యాటక రంగానికి కొత్త శోభ తెస్తామన్న మంత్రి దుర్గేష్ అన్నారు. పర్యాటక రంగంలో పెట్టుబడి పెట్టేందుకు దాదాపు 200కు పైగా పెట్టుబడిదారులు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా టూరిజం సెక్రటరీ వి.వినయ్ చంద్, ఎండీ ఆమ్రపాలి కాట కొత్త పర్యాటక పాలసీ విధివిధానాలు, పర్యాటక అభివృద్ధికి రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, ఇచ్చే




మంగళవారం పర్యాటక పాలసీని ఆవిష్కరించిన మంత్రి కందుల దుర్గేష్ తదితరులు

రాయితీలు, ప్రోత్సాహకాలను కూలంకషంగా వివరించారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్, ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ, టూరిజం సెక్రటరీ వి.వినయ్ చంద్, ఎండీ ఆమ్రపాలి కాట, ఈడీ పద్మావతిలు ఒక్కొక్క ఇన్వెస్టర్ తో ప్రత్యేకంగా మాట్లాడి వారి ప్రతిపాదనలు స్వీకరించారు. రాష్ట్రంలో ఏయే ప్రదేశాల్లో పెట్టుబడులు పెట్టాలని ఆసక్తి ఉందో అడిగి తెలుసుకొని సాధ్యాసాధ్యాలను వివరించారు. స్పష్టమైన, సహేతుకమైన ప్రతిపాదనలతో రమ్మని పెట్టుబడిదారులకు సూచించారు. ఏ విధమైన సమాచారం కావాలన్నా తనతో సహా ఛైర్మన్, ఉన్నతాధికారులు అందరూ అందుబాటులో ఉంటారని మంత్రి తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల దిశానిర్దేశంలో పర్యాటక రంగంలో రూ.25,000కోట్ల పెట్టుబడులను ఆకర్షించాలన్న ధ్యేయంతో ముందుకు సాగుతున్నామన్నారు. పర్యాటక పెట్టుబడిదారుల సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్‌తో పాటు ఏపీటీడీసీ ఛైర్మన్ డా.నూకసాని బాలాజీ, టూరిజం సెక్రటరీ వి. వినయ్ చంద్, ఐఏఎస్, టూరిజం శాఖ మేనేజింగ్ డైరెక్టర్, ఏపీ టూరిజం అథారిటీ సీఈవో ఆమ్రపాలి కాట, ఐఏఎస్, సీఐఐ ఛైర్మన్ డా. డి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీ

## మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ.డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఎన్డీయే ప్రభుత్వం ఆక్వా జోన్లతో సంబంధం లేకుండా ఆక్వా రైతులందరికీ విద్యుత్ రాయితీ అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మత్స్య శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం అమరావతి సచివాలయంలో మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖల ఉన్నతాధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. చేప పిల్లల పంపిణీకి తక్షణమే చర్యలు చేపట్టాలని, జనవరి నెలాఖరు లోపు రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాల్లోని ప్రజా ప్రతినిధులు చేప పిల్లల పంపిణీ పూర్తి చేసేందుకు చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని జాయింట్ కలెక్టర్ల ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. మత్స్యకారులకు ఇంధన రాయితీలో ఇబ్బందులు తలెత్తడంతో తక్షణమే రూ.6.67 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఇకనుంచి ప్రతి ఏటా మత్స్యకారుల బోట్లకు ఇంధన రాయితీకి అవసరమైన నిధులు ముందుగానే మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. మత్స్య



కారులకు మరింత మేలు చేకూర్చే విధంగా ఇంధనం ధర లీటరుకు సుమారు రూ.10/ ఆదా చేసేందుకు మెరైన్ ఇంధనం అందుబాటులోకి తెస్తున్నామని, ప్రభుత్వ పరిధిలో ఉన్న 54 ఫిష్ సీడ్ పాండ్స్ అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.

శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి జిల్లాల్లో నిలిచిపోయిన మత్స్య సహకార సంఘాల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. తీర ప్రాంతాల్లో మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు కేరళా తరహాలో కేరళ ప్రభుత్వ సహకారంతో కృత్రిమ రీఫ్ లను ఏర్పాటు చేసి తీర ప్రాంతాల్లో మత్స్య సంపద వృద్ధి చేసేందుకు కృషి చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తీర ప్రాంతంలో హార్బర్లు, జెట్టిలు, ల్యాండింగ్ సెంటర్ల ఏర్పాటుకు కసరత్తు చేసి ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

**పశుసంవర్ధక శాఖ సమీక్షా :** పశు సంవర్ధక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా పశువుల ఆసు పత్రుల భవన నిర్మాణాలు, మరమ్మతులకు ప్రతిపాదనలుసిద్ధంచేయాలని మంత్రి అచ్చె న్నాయుడు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఎంబ్రియో ట్రాన్స్ఫర్ టెక్నాలజీ అభివృద్ధి చేసి మేలైన జాతులు, వ్యాధి నిరోధక శక్తి కలిగిన జాతులను వృద్ధి చేసే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. జనవరి నెలలో రాష్ట్రంలో ఉన్న పశువులు, గొర్రెలు, మేకలకు అన్నింటికీ టీకాలు, డీ వార్మిం గ్ మందులు అందించాలన్నారు.

పశు పోషకులు, కోళ్ల పెంపకం దారులకు రెండు లక్షల వరకు హామీ లేని రుణం అందించి 3 వడ్డీ రాయితీ కల్పిస్తున్నామని పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. సమీక్షా సమావేశంలో పశుసంవర్ధక, మత్స్యశాఖల ముఖ్య కార్యదర్శి ఎమ్.ఎమ్.నాయక్, పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ దామోదర్ నాయుడు, మత్స్య శాఖ కమీషనర్ డోలా శంకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా అబ్దుల్ అజీజ్ ఏకగ్రీవం

**విజయవాడ,డిసెంబరు 17,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్ర రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్‌గా షేక్. అబ్దుల్ అజీజ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుడి ఆస్తులను కాపాడే బాధ్యత ఇస్తున్నాను జాగ్రత్తగా కాపాడు అని చంద్రబాబు తనకు చెప్పారన్నారు. గతంలో బోర్డ్ స్తంభించడం వల్ల అనేక రోజుల నుంచి నిర్ణయాలు తీసుకోలేకపోయారు. కూటమి ప్రభుత్వంలో నూతన బోర్డుతో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకోబోతున్నాయన్నారు. విజయవాడ లోని వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో చైర్మన్ ఎన్నిక కోసం బోర్డ్ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమానికి బోర్డ్ సభ్యులలో ఒకరైన ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీం అన్సారియ నిర్వహణ అధ్యక్షత వహించి, ఎన్నికల ప్రక్రియను నిర్వహించగా సభ్యులలో ఒకరైన నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌ను ఏకగ్రీవంగా చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. **అబ్దుల్ అజీజ్ కామెంట్స్:** వక్ఫ్ బోర్డును పునర్నిర్మించిన చంద్రబాబుపై ఆరోపణలు చేశారు. దేవుడు ఆస్తులు కాపాడే బోర్డుకు చంద్రబాబు జీవం పోశారు. వక్ఫ్ ఆస్తులను కాపాడటమే కాదు ఆదాయం సృష్టించి సమాజానికి ఉపయోగపడేలా చేయాలి.

# ఆ నౌకలో బియ్యం రవాణాకు అనుమతి ఉందా?

## ప్రశ్నించిన హైకోర్టు

**విజయవాడ,డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** కాకినాడ పోర్టులోని స్టెల్లా ఎల్ పనామా నౌక వ్యవహారం హైకోర్టు విచారణకు స్వీకరించింది. బియ్యంను కాకినాడ పోర్టులోని స్టెల్లా నౌకలో లోడ్ చేసేందుకు అనుమతి ఇచ్చేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని పలువురు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

బియ్యం రవాణా చేసేందుకు అనుమతులు ఉన్నాయా ? అని హైకోర్టు ప్రశ్నించింది. షిప్‌లో బియ్యం లోడ్ చేయకుండా అడ్డుకునేందుకు ప్రభుత్వానికి ఉన్న అధికారాలు ఏంటని హైకోర్టు అడిగింది. తమ బియ్యాన్ని నౌకలో లోడ్ చేయకుండా అడ్డుకుంటున్నారని చిత్ర, యాగ్రీ ఎక్స్‌పోర్ట్, పద్మశ్రీ రైస్‌మిల్, సూర్యశ్రీ రైస్‌మిల్ యజమానులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. పూర్తి వివరాలు వివరాలు సమర్పించేందుకు సమయం కావాలని అడిషనల్ అడ్వొకేట్ జనరల్ న్యాయస్థానాన్ని కోరారు. ఏఏజీ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు తదుపరి విచారణను ఈనెల 19వ తేదీకి వాయిదా వేసింది. కాకినాడ తీరంలో లంగరు వేసిన ఖిస్టెల్లా ఎల్ పనామా నౌక కదలికపై గత కొద్ది రోజులుగా తర్జన భర్జన కొనసాగుతోంది. దీని కారణంగా భారీగా నష్టం వాటిల్లుతోంది. నిరీక్షణ రుసుము, డెమరేజ్ ఛార్జ్ రోజుకి 20 లక్షల రూపాయల చొప్పున 4 కోట్లకు పైగానే చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఎదురైంది. మరింత ఆలస్యమైతే ఎక్కువ నష్టపోవాల్సి వస్తుంది. ఖిస్టెల్లా ఎల్‌ఖి షిప్ హల్దియా నుంచి కాకినాడ తీరానికి నవంబర్ 11వ తేదీన వచ్చింది. కాకినాడ పోర్టు నుంచి పశ్చిమ ఆఫ్రికా తీరంలోని బెనిన్ దేశ ట్రేడ్ సెంటర్ కోటోనౌ పోర్టుకు బియ్యం చేరాల్సి ఉంది. ఇంపీరియల్ ఏజెంట్ ద్వారా నౌకలో 52 వేల 200 టన్నుల బియ్యం ఎగుమతి చేసేలా 28 ఎగుమతి సంస్థలు అగ్రిమెంట్ కుదుర్చుకున్నాయి. 32 వేల 415 టన్నుల బియ్యాన్ని షిప్ లోకి నింపిన తర్వాత కలెక్టర్ తనిఖీచేసి 640 టన్నుల రేషన్ బియ్యం ఉన్నట్లు ప్రకటించడంతో నౌక కదలికకు అడ్డంకులు తలెత్తాయి.



# కోతకు గురవుతున్న విశాఖ సముద్ర తీరం

## 20 అడుగుల మేర ముందుకు చొచ్చుకొచ్చిన కెరటాలు

### కొట్టుకుపోతున్న తీరం వెంబడి కొబ్బరి చెట్లు

**విశాఖపట్నం, డిసెంబరు 17, ప్రభాతవార్త:** వాతావరణం పెను మార్పులు కారణంగా విశాఖలోని సముద్ర తీరం అల్లకల్లోలంగా మారింది. ఒకవైపు అల్పపీడన ప్రభావం, మరోవైపు పశ్చిమ తీర గాలుల వలన సముద్రం లో పెద్ద ఎత్తున కెరటాలు తీరానికి దూసుకు వస్తున్నాయి. విశాఖ బీచ్ రోడ్ లోని కురుసుర మ్యూజియం నుంచి ప్యాలెస్ వరకు పెద్ద ఎత్తున కెరటాలు తీరాన్ని కోసేస్తున్నాయి. ఆర్కే బీచ్ లో నాటిన కొబ్బరి చెట్లు కెరటాలు తాకిడికి నేలకొరుకుతున్నాయి. దీంతో ఈ ప్రాంత ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. విశాఖ సముద్ర తీర పటిష్టతకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 200 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. దీనికి సంబంధించిన పనులు వెంటనే చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే ఆర్కే బీచ్ ప్రాంతంలో కొత్తగా అనేక మ్యూజియంలను ఏర్పాటు చేస్తున్నారు. తీరం కోతకు గురికావడం వలన మ్యూజియం నిర్వాహకులు ఆందోళన చెందుతున్నారు. గతంలో సముద్ర తీరం కోతకు గురైనప్పటికీ, ఇంత పెద్ద ఎత్తున కోతకు గురికావడం ఎప్పుడు జరగలేదు. తీరం వెంబడి నిర్మించిన గోడ కింద రాళ్లు కూడా ఈసారి కెరటాలు తాకిడికి బయటకు రావడం పట్ల స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

# నాణ్యమైన వైద్యం రూ.10కే

>> టెక్ సైన్స్ అయ్యిందన్నారు. డీప్‌టెక్ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానంపై వైద్య విద్యార్థులు పట్టు సాధించాలని, రోగులు తప్పనిసరి పరిస్థితుల్లో తప్ప ఆస్పత్రులకు రాకుండా వైద్య చికిత్స అందించేలా వైద్యరంగాన్ని సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దాలని చెప్పారు. మంగళవారం మంగళగిరి ఎయిమ్స్‌లో జరిగిన మొదటి స్నాతకోత్సవానికి హాజరైన ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి హాజరుకావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. స్నాతకోత్సవానికి హాజరైన వైద్య విద్యార్థులు అందరికీ ముందుగా అభినందనలు తెలిపారు. ఒడిశాలోని ఒక మారుమూల గ్రామంలోని గిరిజన కుటుంబం నుంచి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వచ్చారని, రాష్ట్రపతి స్థాయి వరకు ఎదగడం అందరికీ స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి కొనియాడారు. ఉపాధ్యాయురాలిగా ప్రస్థానాన్ని మొదలుపెట్టిన ఆమె ప్రొఫెసర్‌గా, జూనియర్ అసిస్టెంట్‌గా, కౌన్సిలర్‌గా, చైర్‌పర్సన్‌గా, ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా, గవర్నర్‌గా ఇలా పలు బాధ్యతలు నిర్వర్తించారని దేశానికి ప్రథమ పౌరురాలు అయ్యారని..అంతే పట్టుదలగా కష్టపడితే ఎవరైనా ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని రాష్ట్రపతి నిరూపించారని ముఖ్యమంత్రి అన్నారు. మంగళగిరి ఎయిమ్స్ దేశంలో మరే ఎయిమ్స్‌కు లేనట్లుగా 183 ఎకరాల భూమి ఇచ్చామని, అదికూడా అత్యుత్తమ ప్రాంతాన్ని ఎంపిక చేసి కేటాయించామని ముఖ్యమంత్రి చెప్పారు. భవిష్యత్ అవసరాల కోసం మరింత భూమిని ఇవ్వాల్సిందిగా ఇటీవల ఎయిమ్స్ అధికార వర్గాలు తనను కోరాయని, త్వరలోనే మరో 10 ఎకరాలు ఎయిమ్స్‌కు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రకటించారు. 2018లో తమ ప్రభుత్వ హయాంలోనే ఎయిమ్స్‌కు శంకుస్థాపన చేశామని, 960 బెడ్లతో రూ.1618 కోట్లతో దీనిని నిర్మించారని.. 9 ఏళ్లలో గుర్తింపు తెచ్చుకోవడం ఆనందదాయకమని చెప్పారు. ఎయిమ్స్‌కు అప్రోచ్ రోడ్డు, జాతీయ రహదారితో అనుసంధానించడం, విద్యుత్ సరఫరా, నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని, భవిష్యత్‌లో మరింతగా సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి అన్నారు. మంగళగిరి ఎయిమ్స్‌లో రోగులకు రూ.10కే వైద్య సేవలు అందించడాన్ని ఆయన అభినందించారు. మంగళగిరి ఎయిమ్స్ ప్రస్తుతం ర్యాంకింగ్‌లో దేశంలో 8వ స్థానంలో ఉందని, త్వరలోనే మొదటి స్థానంలో ఉండాలనేదే తన ఆకాంక్ష అని చెప్పారు.ఎయిమ్స్, ఐఐటీ, ఐఐఎం, గిరిజన విశ్వవిద్యాలయం, సెంట్రల్ యూనివర్సిటీ సహా పలు కేంద్ర విద్యా సంస్థలను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పాటు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. అమరావతి నగరాన్ని వచ్చే మూడేళ్లలో దాదాపు రూ. 50 వేల కోట్లు ఖర్చు చేసి అత్యద్భుతంగా నిర్మిస్తామని చెప్పారు. ఈ సభలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును సీఎం చంద్రబాబు ఘనంగా సత్కరించారు.ఆమె పలు జ్ఞాపికలు అందించారు.మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ ,ఆరోగ్యమంత్రి సత్యకుమార్ యాదవ్‌లు ఆమెను సత్కరించారు.



మంగళవారం గన్నవరం విమానాశ్రయంలో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలుకుతున్న డిప్యూటీ సిఎం పవన్. చిత్రంలో గవర్నర్ నజీర్, సిఎం చంద్రబాబు

# డాక్టర్లు గ్రామాలకు వెళ్లాలి

>>తులను బట్టి ప్రతీ మనిషి జీవనశైలి ఉండాలని వెల్లడించారు. మెడికల్ టెక్నాలజీ ఎడ్యుకేషన్‌తో అందరికీ ఉపయోగపడే సేవలు అందిస్తారని ఆశిస్తాన్నట్లు చెప్పారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా దేశ ప్రజలకు ఆరోగ్య సేవలు తేలిగ్గా అందించడమే ధ్యేయమన్నారు. ప్రపంచపటంలో భారతదేశం మెడికల్ సేవలలో అందుబాటులో ఉండే దేశంగా నిలవటానికి మన డాక్టర్ల సేవలు మరువలేనివని కొనియాడారు. ప్రతీ రోగికీ సేవలందించాలి.. వైద్య వృత్తిని ఎంచుకోవడం ద్వారా విద్యార్థులు మానవత్వంతో సేవ చేసే దారిని ఎంచుకున్నారు. ప్రజల ప్రాణాలు కాపాడి. వారి ఆరోగ్యం మెరుగుపరిచే అమూల్యమైన అవకాశం మీకు వస్తుంది. మీలాంటి యువ వైద్యులు, గ్రామీణ గిరిజన, మారుమూల ప్రాంత ప్రజలకు సేవ చేసేందుకు ప్రాధాన్యం ఇవ్వాలి. జాతి సమ్మిళిత ఆరోగ్య సంరక్షణలో ప్రత్యేకించి మీలాంటి యువ వైద్యులు కీలక పాత్ర పోషించాలి. ఈ దశలో మీరు చిత్తశుద్ధితో పనిచేసి దేశ ఆరోగ్యాభివృద్ధిలో పాలుపంచుకుంటారని ఆశిస్తున్నా అని రాష్ట్రపతి అన్నారుప్రతీ డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలి స్పష్టం చేశారు. యువ డాక్టర్లు సేవ చేయడానికే ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నానన్నారు. ఆరోగ్యకరమైన, అభివృద్ధి సాధించే భారతదేశం మనందరికీ కావాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు.ప్రతీ రోగికీ సేవలందించాలని, ప్రతీ డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మాట్లాడుతూ.. యువ వైద్యులుగా మీరందరూ అత్యుత్తమ సేవలందించాలి. ఇప్పుడు డాక్టర్లు అయిన వారిలో 2/3 వంతు మహిళా డాక్టర్లు ఉన్నారు. మన భారత మహిళలు, యువతులు అన్ని రంగాలలో ఉన్నతి సాధించాలి. ఎయిమ్స్ మొదటి బ్యాచ్ గా మీరందరూ గుర్తుంటారు. దేశ ప్రజలందరూ ఆరోగ్య వంతులుగా ఉండాలి. పూర్తి ఆరోగ్యంపై అందరూ దృష్టి పెట్టాలి. ప్రతీరోజూ ఆరోగ్యకరమైన వాతావ రణం ఉండేలా చూసుకోవాలి. యోగాసనాలు, ప్రాణాయామాలు. ఆరోగ్యంగా ఉండటానికి దోహదప డతాయి. సమయం, పరిస్థితులను బట్టి ప్రతీ మనిషి జీవనశైలి ఉండాల్సి అని అన్నారు.
మెడికల్ టెక్నాలజీ ఎడ్యుకేషన్ తో అందరికీ ఉపయోగపడే సేవలు వైద్యులు అందించాలి. అత్యుత్తమైన వైద్యసేవలను ఎయిమ్స్ ద్వారా ప్రభుత్వం అందిస్తోందన్నారు.అత్యాంత ఖరీదైన వైద్యసేవలను నూతన సాంకేతిక విజ్ఞానంతో శస్త్ర చికిత్సలకు ప్రభుత్వం పేద ప్రజలకు దాదాపు ఉచితంగా అందిస్తోందన్నారు.,ఆయుష్మాన్ భారత్ ద్వారా దేశ ప్రజలకు ఆరోగ్య సేవలు తేలిగ్గా అందించడమే ధ్యేయం. ప్రపంచ పటంలో భారతదేశం మెడికల్ సేవలలో అందుబాటులో ఉండే దేశంగా నిలవటానికి మన డాక్టర్ల సేవలు మరువలేనివి. ప్రతి రోగికీ సేవలందించాలి. ప్రతి డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలి. యువ డాక్టర్లు సేవ చేయడానికే ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నా. ఆరోగ్యకరమైన, అభివృద్ధి సాధించే భారతదేశం మనందరికీ కావాల్సి అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. కేంద్ర ఆయూష్ మంత్రి ప్రకాష్ రావు, మాట్లాడుతూ స్థాపించిన అతి స్వల్ప కాలంలోనే మంగళగిరి ఎయిమ్స్ మంచి ఫలితాలు సాధించిందన్నారు,ప్రతి పేదవాడికి వైద్యం అందించాలన్నది ప్రధాని మోడీ లక్ష్యం అన్నారు.ఆ దిశలో గ్రామీణ,వార్డుస్థాయిల నుంచి వైద్యం అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. స్నాతకోత్సవ కార్యక్రమానికి గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు, కేంద్ర ఆయూష్ మంత్రి ప్రకాష్ రావు, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్ , సత్య కుమార్ యాదవ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రత్యేక వైద్యనిపుణత కలిగిన నలుగురు వైద్యులను అభినందించారు. అనంతరం పట్టభద్రులైన వైద్యులు,మంత్రులు అధికారులతో ఆమె చాయా చిత్రాన్ని ఉమ్మడి సమూహంగా దిగారు.

# లోక్‌సభకు 'జమిలి'బిల్లు

>> తాను ఈ బిల్లుప్రవేశపెట్టిన తర్వాత మరింత సమగ్ర చర్చలకోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి నివేదిస్తున్నట్లు తెలిపారు. తద్వారా ఈ బిల్లుపై మరింత పారదర్శకత వస్తుందన్నారు. జెపిసి ఏర్పాటుకూడా పార్లమెంటులో నిర్ణయం జరిగిన వెనువెంటనే ఉంటెఉందని అన్నారు. ఇక కమిటీపరంగాచూస్తే అధికార బిజెపికి ఎక్కువ సీట్లు ఉన్నందున కమిటీలో ఎంపిలు కూడా ఎకునకవగానే ఉండే అవకాశం ఉంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ లోక్‌సభ చరిత్రలో మొట్టమొదటిసారి ఒక రాజ్యాంగసవరణ బిల్లుకు డివిజన్ ఓటు సాయంతో ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ బిల్లును 269 మంది ఎంపిలు అనుకూలంగాను, 198 మంది వ్యతిరేకంగాను ఓటువేసారు. మెజార్టీ ఓట్లు సానుకూలంగా రావడంతో బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లుద్వారానే ఇపుడు రాజ్యాంగ సవరణ తెచ్చి కేంద్ర, రాష్ట్రాల అసెంబ్లీలు, పార్లమెంట్‌కు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు వీలు ఏర్పడుతుంది. 129వ రాజ్యాంగ సవరణ బిల్లు నియంతృత్వంతో కూడి వ్యవస్థతో ప్రవేశపెట్టారని విపక్షాలు ఆరోపించాయి. లోక్‌సభలో మేఘ్‌వాల్ బిల్లుప్రవేశపెట్టిన తర్వాత విపక్షాలనుంచి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం అయింది. దీనితో సభను వాయిదావేసారు. కాంగ్రెస్ చంగీఘర్ ఎంపి మనీష్ తివారి మాట్లాడుతూ రాజ్యాంగ మౌలిక సూత్రాలనే ఉల్లంఘించేవిధంగా ఈ బిల్లు ఉందని ఆరోపించారు. రాజ్యాంగంలోని ఒకటవ అధికరణంలో భారత్ అంటే రాష్ట్రాల సమూహమని, లౌకిక తత్వానికి భంగం వాటిల్లకుండా ఉంటుందన్నారు. ఇపుడు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం అనేది రాష్ట్రాలో హక్కులు అధికారాలను సవాల్‌చేసినట్లేనన్నారు. ఏకకాలంలో ఎన్నికల నిర్వహణ రాజ్యాంగమౌలిక నిర్మాణక్రమాన్ని తగ్గించినట్లయిందని, అలాగే ఎన్నికయిన రాష్ట్రాలను తక్కువచేసి చూపించిందని ప్రజాస్వామ్య పునాదులను మరింత క్షీణింపచేస్తోందని అన్నారు. సమాజ్‌వాది పార్టీ ఎంపి ధర్మేంద్రయాదవ్, టిఎంసి కల్యాణ్‌బెనర్జీ, డిఎంకె టిఆర్‌బాలులు కూడా ఇదే నిరసన వ్యక్తంచేసారు. నియంతృత్వానికి రాజమార్గం ఏర్పాటుచేస్తున్నారని ఆరోపించారు. కల్యాణ్‌బెనర్జీ అయితే రాజ్యాంగ మౌలిక క్రమాన్ని దెబ్బతిస్తున్నారన్నారు. ఏకకాలంలో ఎన్నికల నిర్వహణఖు ఎన్నికల సంఘం 10 వేల కోట్లు అవసరం అవుతుందని, కొత్త ఈవీఎంలు ప్రతి 15 ఏళ్లకోసారి మార్చాల్సి ఉంటుందని కూడా వివరించిందని ఇది అధిక వ్యయం కాదా అని అన్నారు. ప్రభుత్వం ఈ బిల్లును వెంటనే జెపిసికి పంపించాలన్నారు. శివసేనఅధినేత మాజీ సీఎం ఉద్ధవ్‌థాకరే, ఎన్సీపీ నేత శరద్‌పవార్‌లు ఇద్దరూ కూడా వారి నిరసనను తెలిపారు. లౌకికతత్వంపై ప్రభుత్వం దాడిచేస్తోందని ఎన్సీపీ ఎంపి సూలే కూడా ఇదే బాటలో నడిచారు. మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ అయితే రాజ్యాంగానికి చేపట్టదలిచిన సంస్కరణలు మార్పులు రాష్ట్రాల స్వపరిపాలన, సుపరిపాలనను దెబ్బతీస్తున్నాయన్నారు. ఈ ఎన్నికలతో ప్రాంతీయ పార్టీలకు కాలం చెల్లుతుందని అన్నారు. ఇక బిజెపి మిత్రపక్షాలయితే బేషరతుదా మద్దతును ప్రకటించాయి. ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ, జనసేన, మహా రాష్ట్ర డిప్యూటి సిఎం షిండే శివసేనలు ఈ బిల్లును సమర్థించాయి. ఏకకాలంలో ఎన్నికలు ఆంధ్రప్రదేశ్‌లో కూడా జరిగాయని తద్వారా పాలనలో సుస్థిరత్వం నెలకన్నదన్నారు. ఏకకాలం ఎన్నికలు మాకు అనుభవం ఉందని అందువల్లనే మేం బేషరతుగా మద్దతిస్తున్నట్లు టిడిపి ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు.లోక్‌సభలో టిడిపికి 16 మంది ఎంపిలున్నారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ జెడియు అయితే 12 మంది ఎంపిలున్నారు. ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్‌తోపాటు నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగాయి. సిక్కిం, ఒడిశా, అరుణాచల్‌లో కూడా ఈ ఎన్నికలు జరిగాయి. ఏకకాలం ఎన్నికలు తమకు అనుభవమేనని ఈరాష్ట్రాలు చెపుతున్నాయి. ఆతర్వాత మహారాష్ట్ర, హర్యానా, జమ్ముకాశ్మీర్ ఎన్నికలు జరిగాయి. మిగిలిన రాష్ట్రాలు ఐదేళ్ల కాలపరిమితికి దూరంగానే ఉన్నాయి. కర్ణాటక, మధ్యప్రదేశ్; తెలంగాణ రాష్ట్రాలు గత ఏడాది వేరువేరు కాలాల్లో ఎన్నికలకు వచ్చాయి. ఇక ఢిల్లీ, బీహార్ రాష్ట్రాలు 2025లోను, తమిళనాడు, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలు 2026లోను ఎన్నికలకు వస్తున్నాయి. కేవలం పార్లమెంటు ఆమోదమే కాకుండా రాష్ట్రాల అసెంబ్లీలు కూడా ఈ బిల్లును ఆమోదించాలి. అనంతరం రాష్ట్రపతి ఆమోదంతో బిల్లు రాజ్యాంగసవరణకు నోచుకుంటుంది. 83వ అధికరణం పార్లమెంటు కాలపరిమితి, రాష్ట్రపతి చేతులమీదుగా లోక్‌సభ రద్దుకోసం 85వ అధికరణం, 172వ అధికరణం రాష్ట్రాల అసెంబ్లీల కాలపరిమితి, 174వ అధికరణం అసెంబ్లీల రద్దు 356వ అధికరణం రాష్ట్రపతి పాలన విధించేందుకు అధికారాలుంటాయి. ఈబిల్లులు ఆమోదం పొందడంలో విఫలం అయితే భారత లౌకిక నిర్మాణక్రమం ఉల్లంఘించినట్లవుతుందని న్యాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 17/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 863128
2nd Prize Rs.7000/- 45299
3rd Prize Rs.3500/-
04274 12081 21364 25066 28631
33376 35510 45856 53580 68647
4th Prize Rs.200/-
0566 3280 3456 4570 5480
5709 5803 6388 7065 9174
5th Prize Rs.100/-
1185 1355 1459 2954 5854
6522 6949 7932 8278 8676
6th Prize Rs.50/-
0067 1397 3191 4844 7791 8748
0068 1498 3269 5263 7794 8922
0181 1569 3500 5507 7822 8996
0187 1693 3557 5582 7937 9005
0200 1909 3651 5757 7993 9223
0263 1947 3769 5823 8048 9306
0302 2057 3903 6119 8053 9351
0442 2095 4104 6206 8073 9436
0567 2114 4313 6480 8079 9514
0699 2205 4379 6830 8241 9622
0723 2668 4396 7012 8281 9712
0843 2731 4441 7127 8326 9733
0909 2917 4550 7390 8423 9813
0939 2950 4569 7420 8459 9948
0997 3078 4656 7553 8580 9970
1040 3183 4749 7566 8592
1065 3185 4802 7667 8666

SINGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 537048
2nd Prize Rs.7000/- 76455
3rd Prize Rs.3500/-
02728 07035 23787 50899 52055
65803 79108 84237 93566 96379
4th Prize Rs.200/-
0995 2840 3254 3723 4660
7611 8689 9062 9160 9340
5th Prize Rs.100/-
0130 1287 2856 2935 4832
4861 9003 9556 9952 9954
6th Prize Rs.50/-
0044 2100 3456 5342 6924 8618
0207 2192 3557 5383 6933 8854
0326 2396 3785 5395 6937 8914
0452 2457 3804 5464 6954 9202
0570 2713 3821 5543 7087 9278
0705 2717 4027 5577 7314 9300
0810 2726 4052 5929 7347 9510
1005 2759 4380 5948 7355 9593
1089 2790 4548 6044 7381 9596
1258 2994 4612 6106 7433 9653
1396 3126 4758 6166 7534 9671
1645 3144 5020 6304 7753 9672
1709 3177 5069 6389 8130 9792
1737 3227 5161 6572 8285 9815
1744 3244 5286 6664 8363 9834
1823 3376 5287 6682 8457
1891 3437 5318 6903 8599

THE GOVERNMENT OF BODOLAND
Results of 17/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 663676
2nd Prize Rs.7000/- 84195
3rd Prize Rs.3500/-
03316 16466 25436 27172 46294
51489 54895 58950 65429 66517
4th Prize Rs.200/-
0257 0290 1885 3005 3127
4189 4198 6687 7640 9871
5th Prize Rs.100/-
0161 0652 1466 1794 5021
5044 6643 8808 8854 9691
6th Prize Rs.50/-
0048 1424 2853 5428 7248 8408
0098 1456 2896 5631 7286 8462
0232 1468 3060 5889 7302 8672
0274 1639 3212 5931 7334 8735
0321 1738 3276 6020 7415 8749
0392 1967 3356 6067 7427 8910
0582 2024 3432 6099 7455 9329
0744 2102 3463 6103 7543 9357
0785 2151 3475 6163 7545 9362
0903 2158 3496 6285 7606 9431
0907 2300 3859 6325 7621 9779
1005 2328 4215 6520 7834 9787
1110 2378 4349 6604 7863 9976
1215 2411 4402 6644 7983 9989
1238 2570 4657 6766 8099 9996
1245 2667 5263 6779 8289
1270 2838 5413 6923 8294

NALLANERAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 439767
2nd Prize Rs.7000/- 55557
3rd Prize Rs.3500/-
01466 21296 35391 44309 48420
48433 75355 77866 83204 98811
4th Prize Rs.200/-
0167 0877 1264 1505 1703
3828 4058 4521 7637 7927
5th Prize Rs.100/-
0704 0710 0881 1851 2231
5028 5342 6092 6644 9027
6th Prize Rs.50/-
0057 1402 2705 5369 6448 7952
0103 1510 2941 5374 6524 8397
0125 1515 3206 5409 6552 8429
0135 1577 3494 5437 6586 8623
0151 1659 3559 5457 6882 8637
0165 1730 3743 5480 6935 8677
0328 1763 3772 5485 7003 8732
0339 1833 3953 5494 7108 9098
0351 1925 4051 5587 7215 9107
0535 1966 4336 5593 7231 9172
0658 2230 4399 5758 7361 9280
0809 2357 4896 5932 7608 9518
0846 2528 4915 5988 7668 9836
0909 2648 5151 5995 7704 9847
1202 2663 5165 6055 7750 9937
1327 2688 5188 6136 7764
1340 2700 5215 6373 7885

KUIL SERIES Dr No:25
1st Prize Rs.100000/- 418335
2nd Prize Rs.7000/- 69984
3rd Prize Rs.3500/-
06521 08977 25581 45868 47399
56445 60158 62614 78156 87246
4th Prize Rs.200/-
0229 0288 0304 0501 1007
4638 4674 6359 8647 8789
[illegible]
0620 2689 4250 5977 7758 9300
0756 2716 4368 5989 7768 9346
0902 2791 4413 6008 7825 9426
1002 2809 4474 6174 7827 9504
1035 2814 4637 6241 7883 9670
1225 2856 4885 6275 7949 9741
1269 3088 4954 6386 8185 9815
1309 3129 4960 6443 8349 9929
1340 3475 5139 6786 8452 9937
1573 3502 5249 6939 8481
1979 3703 5267 7014 8484

ROSA SERIES Dr No:25
1st Prize Rs.100000/- 751584
2nd Prize Rs.7000/- 98771
3rd Prize Rs.3500/-
06600 07038 15118 22411 35621
47507 57385 61228 63742 98002
4th Prize Rs.200/-
1397 2330 2933 3915 5066
6669 6939 7193 8325 8965
[illegible]
0807 2642 4686 6208 7921 9488
0871 3235 4723 6223 7953 9595
1071 3340 5068 6266 7979 9685
1223 3358 5138 6318 8012 9749
1300 3420 5165 6429 8152 9792
1353 3508 5303 6462 8291 9813
1531 3561 5344 6845 8352 9877
1596 3564 5523 6856 8410 9958
1827 3903 5570 6906 8486 9964
2094 4104 5619 6917 8507
2131 4184 5731 6950 8744

KUMARAN SERIES Dr No:25
1st Prize Rs.100000/- 923676
2nd Prize Rs.7000/- 78298
3rd Prize Rs.3500/-
05777 29509 39577 41627 52594
57346 63874 83351 87431 88087
4th Prize Rs.200/-
0037 0071 1270 1738 2521
2607 3980 5502 6126 6360
[illegible]
0905 2179 4321 5921 7423 9370
0942 2237 4375 6076 7430 9443
0980 2356 4424 6146 7435 9470
1051 2393 4456 6205 7452 9525
1106 2630 4608 6265 7586 9578
1184 2943 4909 6298 7678 9753
1187 2979 4963 6323 7755 9861
1228 3140 5061 6401 7869 9868
1234 3444 5135 6567 8070 9925
1268 3538 5496 6605 8153
1290 3558 5535 6728 8603

VISHNU SERIES Dr No:25
1st Prize Rs.100000/- 336558
2nd Prize Rs.7000/- 56539
3rd Prize Rs.3500/-
22540 26743 27592 48712 52110
77926 83907 86990 92507 96940
4th Prize Rs.200/-
1603 3985 6328 7496 8533
8646 9080 9283 9406 9733
[illegible]
0784 2350 3840 5844 7494 9277
0837 2586 3996 5910 7501 9419
0858 2614 4107 5922 7506 9427
1007 2643 4121 6112 7580 9499
1288 2915 4124 6169 7638 9584
1344 2933 4484 6231 7719 9596
1423 3085 4589 6236 7754 9638
1473 3239 4923 6277 7809 9696
1535 3243 4999 6495 8121 9735
1562 3308 5243 6728 8340
1605 3382 5284 7063 8398

DEAR SERIES Dr No:25
1st Prize Rs.100000/- 338424
2nd Prize Rs.7000/- 29632
3rd Prize Rs.3500/-
01957 08245 08979 17850 31815
36173 36735 70253 78112 91294
4th Prize Rs.200/-
1005 1052 1910 3011 3234
6478 7823 8163 9463 9672
5th Prize Rs.100/-
0582 0789 1690 3109 4184
5655 6328 6418 8645 9914
6th Prize Rs.50/-
0071 2683 4737 5905 7857 9183
0093 2714 4795 5998 7867 9200
0119 2817 4801 6025 7937 9261
[illegible]

THANGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 199451
2nd Prize Rs.7000/- 19204
3rd Prize Rs.3500/-
19315 27046 45966 51394 51616
56446 58142 88077 88138 93919
4th Prize Rs.200/-
1131 3752 4142 5146 5297
6037 6482 7948 8696 9916
5th Prize Rs.100/-
0005 0132 0632 3662 3980
4162 4979 5905 6701 7626
6th Prize Rs.50/-
0013 1658 2831 4456 6582 8356
0239 1702 2866 4602 6654 8391
0289 1727 2919 4706 6684 8394
[illegible]

SWARNALAXMI SERIES Dr No:25
1st Prize Rs.100000/- 952226
2nd Prize Rs.7000/- 85530
3rd Prize Rs.3500/-
17408 28149 28604 39720 41736
52565 52750 63796 74406 96646
4th Prize Rs.200/-
3167 4066 4707 5822 5920
6058 7049 8307 9211 9916
5th Prize Rs.100/-
0472 0650 1438 2392 2548
3402 4165 5606 7336 8368
6th Prize Rs.50/-
0007 1913 3343 4546 6662 7926
0210 1942 3359 4627 7063 7991
0237 2246 3392 4689 7102 8202
[illegible]

LION SERIES Dr No:25
1st Prize Rs.100000/- 351584
2nd Prize Rs.7000/- 95867
3rd Prize Rs.3500/-
16335 16807 27985 38519 49360
51206 62213 62898 73776 84409
4th Prize Rs.200/-
0595 1481 3132 4760 5107
6753 7767 8457 9045 9920
5th Prize Rs.100/-
0494 2730 4923 5652 6432
6669 7054 7079 8914 9307
6th Prize Rs.50/-
0177 1774 3190 4691 6273 8263
0371 1908 3319 4886 6299 8383
0480 1925 3438 4951 6345 8421
[illegible]

# అల్పపీడనం: పలు జిల్లాల్లో భారీ వర్షాలు

**విశాఖపట్నం, డిసెంబరు 17, ప్రభాతవార్త:** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం వలన ఆంధ్రప్రదేశ్ కు భారీ ముప్పు పొంచి ఉంది. నైరుతి బంగాళాఖాతంలో ఏర్ప డిన అల్పపీడనం తమిళనాడు వైపు కదులు తోంది. దీని ప్రభావం వలన రానున్న మూ డునుంచి ఐదు రోజుల్లో రాయలసీమ, ఉత్త రాంధ్ర, దక్షిణకోస్తాజిల్లాలలో అనేక చోట్ల భారీనుంచి అతిభారీ వర్షాలుకురుస్తాయని విశాఖ తుఫాను హెచ్చరికల కేంద్రం తెలియజేసింది. బుధవారం విశాఖపట్నం, విజయనగరం, కాకినాడ జిల్లాలలో భారీ నుంచి అతిబారి వర్షాలు కురియనున్నాయి. అలాగే కృష్ణ, బాపట్ల, ప్రకాశం జిల్లాలో బుధ,గురువారాలలో ఒక మోస్తరు నుంచి భారీ, మరికొన్ని చోట్ల అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలియజేసింది. గురువారం అనకాపల్లి, కాకినాడ, విశాఖపట్నం, విజయనగరం ప్రాంతాలలో ఉరుములతో కూడిన జల్లులు మొదలుకొని భారీ వర్షాలు కురియనున్నాయి. మత్స్యకారులు చేపట వేటకు వెళ్లకూడదని హెచ్చరించింది. అలాగే తీరప్రాంత గ్రామాల్లో సముద్రపు అలల తాకిడి ఎక్కువగా ఉంటుందని, ఆయా ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేసింది. అదేవిధంగా భారీ వర్షాల కారణంగా ముంపు ప్రాంతాలను ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవాలని అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.



మంగళవారం రాష్ట్రపతి ముర్ముకు జ్ఞాపికను అందచేస్తున్న సిఎం చంద్రబాబు

## విక్రాంత్‌రెడ్డి అరెస్ట్ విషయంలో తొందరొద్దు

# సిఐడిని ఆదేశించిన హైకోర్టు

**విజయవాడ, డిసెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** కాకినాడ పోర్ట్‌లో తన వాటాను బలవంతంగా లాక్కున్నారంటూ కర్నాటి వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాద ఆధారంగా మంగళగిరి సీఐడీ పోలీసులు నమోదు చేసిన కేసులో దర్యాప్తునకు సహకరించాలని వైకాంగ్రెస్‌పార్టీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్‌రెడ్డికి హైకోర్టు తేల్చి చెప్పింది. పూర్తి వివరాలతో కౌంటర్ వేయాలని సీఐడీని ఆదేశిస్తూ విచారణనుఈ నెల 24కు వాయిదా వేసింది. అలాగే తదుపరి విచారణ వరకు విక్రాంత్‌రెడ్డి అరెస్ట్ విషయంలో తొందర పాటు చర్యలు వద్దని సీఐడీని ఆదేశించింది. ఈమేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వీఆర్‌కే కృపాసాగర్ సోమవారం ఉత్తర్వులిచ్చారు. కాకినాడ సీపోర్ట్స్ లిమిటెడ్, కాకినాడు సెజ్ లిమిటెడ్‌లోని తమకు చెందిన రూ.3609 కోట్ల విలువైన వాటాను బలవంతంగా లాక్కొని అరబిందో సంస్థ పరం చేశారంటూ కాకినాడు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కేవీఆర్ గ్రూప్ యజమాని కేవీ రావు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సీఐడీ కేసు నమోదు చేసింది ఈ కేసులో ముందస్తు బెయిలు మంజూరు చేయాలని కోరుతూ మొదటి నిందితుడు విక్రాంత్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు.



మంగళవారం రాష్ట్ర పతికి వీడ్కోలు పలుకుతున్న గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్

## వారం - వర్జ్యం

తేది : 18-12-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
తదియ ఉ.10.07
పుష్యమి రా.12.57
వర్జ్యం : ఉ.8.48-10.25
దు.ఉ.11.49-12.33
శుభసమయం : ఉ.6.00-7.00,
సా.6.30-7.15
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** తాత ముత్తాతల నుండి వచ్చిన కొన్ని ఆస్థిపాస్తులను అమ్మటానికి లేదా తనాఖా ఉంచటానికి మీపై వత్తిడి రావచ్చు.

**వృషభం :** ఇరుగు పొరుగు వారితో స్నేహం బలపడుతుంది. రాజకీయ రంగాలలోనికి అనుకూలం.

**మిథునం:** కార్మిక సంఘాలతో, పనిచేసే వారికి సంఖ్యాబలం మునుపటి కన్నా పెరుగుతుంది.

**కర్కాటకం :** వృత్తిపరంగా తలపెట్టిన కొన్ని పనులలో విజయాలను చవి చూస్తారు. శుభవార్తలు వింటారు.

**సింహం:** కొత్త కోర్సులు మరియు ఆధునిక విద్యా విషయ నిర్ణయాలను అమలుచేస్తారు.

**కన్య :** అప్పు ఇవ్వడం తీసుకోవడం రెండూకూడదు. షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**తుల :** అమ్ముడు పోకుండా ఉన్న స్థలముల విషయమై ఒక అవగాహనకు రాగలుగుతారు.

**వృశ్చికం:** సన్నిహితులు వారి సలహాలు, సూచనలతో మిమ్ములను విసిగించే వారు అధికంగా ఉంటారు.

**ధనున్సు:** కుటుంబ సభ్యుల ఆదరాభిమానాలు చాలా సంర్భాలలో కొండంత అండగా నిలుస్తాయి.

**మకరం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. భూవివాదాలు తీరి లబ్ది పొందుతారు.

**కుంభం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. భూవివాదాలు తీరి లబ్ది పొందుతారు.

**మీనం:** కోర్టుకేసుల నుండి బయట పడతారు. దూరపు బంధువుల నుండి శుభవార్తలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

18-12Pg3exHMNWJQERP.qxd:18-12Pg3exHMNWJQERP.qxd 1/1/02 7:01 AM Page 1






పెన్షనర్ల సమావేశంలో మాట్లాడుతున్న బొప్పరాజు

# పెన్షన్ భిక్ష కాదు.. మా హక్కు

**- పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి**

**- ఏపిజెఎసి అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు డిమాండ్**

**విజయవాడ, డిసెంబర్ 17, ప్రభాత'వార్త' :** ప్రభుత్వ ఉద్యోగం చేసి రిటైరైన తమకివ్వాల్సిన పెన్షన్ బిక్ష కాదు, మాహక్కు అంటూ ఏపిజెఎసి అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు స్పష్టం చేశారు. మంగళవారం పెన్షనర్స్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కార యక్రమంలో ఆయన పెన్షనర్స్‌కు ఏపిజెఎసి అమరావతి తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైరైన రోజునే ప్రభుత్వ ఉద్యోగికి, పెన్షనర్స్‌కు చెల్లించాల్సిన బెనిఫిట్స్ అన్ని చెల్లించాలన్నారు. ఏపిలో 4లక్షల మంది రిటైర్డ్ ఎంప్లాయిస్‌కు బకాయిపడ్డ డిఎ, పిఆర్‌సి అరియర్స్, గ్రాట్యూటి, ఎర్న్ లీవ్ తదితరాలను తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే విజయవాడ ఇందిరాగాంది స్టేడియంలో 75 నుండి 80 సంవత్సరాల పైబడిన రిటైర్డ్ ఉద్యోగులను బొప్పరాజు సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు, ఏపి గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శాస్త్రి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ లక్ష్మినారాయణ తదితరులు ప్రసంగించారు.

## మత్స్యవిశ్వవిద్యాలయ ఓఎస్‌డిగా సుగుణ

**విజయవాడ డిసెంబర్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:**మత్స్య విశ్వవిద్యాలయం ఓఎస్‌డీగా టెక్నికల్ అధికారి, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్‌గా పనిచేస్తున్న టి.సుగుణను నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులిచ్చింది. ఇప్పటి వరకు ఓఎస్‌డీగా వ్యవహరిస్తున్న సుధాకర్‌ను కాకినాడలోని మత్స్య పరిశోధనా కేంద్రం ముఖ్యశాస్త్రవేత్త, అధిపతిగా బదిలీ చేసింది. పంట ఉత్పత్తుల సేకరణకు బ్యాంక్ ఆఫ్ బరోడా నుంచి రూ.300 కోట్ల రుణం తీసుకునేందుకు ప్రభుత్వం హామీ ఇచ్చింది. కృషోన్నతి యోజన కింద ఆయిల్‌పామ్‌కు రూ.65.91 కోట్లు విడుదల చేస్తూ మరో ఉత్తర్వు ఇచ్చింది.

# బిజెపి కుల, మతాల ఆధారంగా పాలన చేస్తోంది

**సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా**



**విజయవాడ.డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** బీజేపీ కుల, మతాల విభజన ఆధారంగా పాలన చేస్తోందని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా విమర్శించారు. సీపీఐ రాష్ట్ర మహా సభల్లో పాల్గొనేందుకు విజయవాడకు ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఎన్నికలలో ప్రజలు వారికి తగిన విధంగా బుద్ధి చెప్పారని అన్నారు. అయినా చంద్రబాబు, నితీశ్ కుమార్ సహకారంతో అధికారంలోకి వచ్చారని తెలిపారు. ఏపీకి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోదీ మోసం చేశారని అన్నారు. అయినా చంద్రబాబు వారికే మద్దతు ఇచ్చారని తెలిపారు. ఏపీకి ప్రత్యేక హోదాతో పాటు, ఇతర ప్రాజెక్టులకు మోదీ నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ విధానాలకు అనుగుణంగా చంద్రబాబు పని చేస్తున్నారని అన్నారు. ?ఏపీకి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోదీ మోసం చేశారని అన్నారు. అయినా చంద్రబాబు వారికే మద్దతు ఇచ్చారని తెలిపారు. ఏపీకి ప్రత్యేక హోదాతో పాటు, ఇతర ప్రాజెక్టులకు మోదీ నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ విధానాలకు అనుగుణంగా చంద్రబాబు పని చేస్తున్నారని అన్నారు. భారత రాజ్యాంగానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని చెప్పారు. అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా మోదీ రాజ్యాంగాన్ని దేశంలో అమలు చేస్తున్నారని అన్నారు. అదానీ అనేక రూపాలలో వేల కోట్ల రూపాయల అవినీతి చేశారని చెప్పారు. దీనిపై మోదీ ఎందుకు విచారణ జరిపించడం లేదని అన్నారు. దేశ్ బచావ్, బీజేపీ హఠావ్ అనే నినాదంతో సీపీఐ ప్రజల్లోకి వెళ్తుందని చెప్పారు. పంజాబ్ చండీగఢ్‌లో వచ్చే ఏడాది సెప్టెంబరులో సీపీఐ జాతీయ మహా సభలు జరుగుతాయని తెలిపారు. డిసెంబరు 26న సీపీఐ ఆవిర్భావ దినోత్సవ సభ నిర్వహిస్తామని అన్నారు. శత వసంతాల సీపీఐ ప్రయాణంలో ఎన్నో పోరాటాలు, ఉద్యమాల్లో తమ పార్టీ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. రైతులు, కార్మికులు, ప్రజల పక్షాన నిలబడిన పార్టీ సీపీఐ అని అన్నారు. ఈ ఏడాది కాన్పూర్‌లో సీపీఐ శత వసంతాల సభ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఏడాది పాటు అన్ని రాష్ట్రాల్లో సమావేశాలు నిర్వహిస్తామని అన్నారు.భారత రాజ్యాంగానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని చెప్పారు. అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా మోదీ రాజ్యాంగాన్ని దేశంలో అమలు చేస్తున్నారని అన్నారు. అదానీ అనేక రూపాలలో వేల కోట్ల రూపాయల అవినీతి చేశారని చెప్పారు. దీనిపై మోదీ ఎందుకు విచారణ జరిపించడం లేదని అన్నారు. దేశ్ బచావ్, బీజేపీ హఠావ్ అనే నినాదంతో సీపీఐ ప్రజల్లోకి వెళ్తుందని చెప్పారు. పంజాబ్‌చండీగఢ్‌లో వచ్చే ఏడాది సెప్టెంబరులో సీపీఐ జాతీయ మహా సభలు జరుగుతాయని తెలిపారు. డిసెంబరు 26న సీపీఐ ఆవిర్భావ దినోత్సవ సభ నిర్వహిస్తామని అన్నారు. శత వసంతాల సీపీఐ ప్రయాణంలో ఎన్నో పోరాటాలు, ఉద్యమాల్లో తమ పార్టీ కీలక పాత్ర పోషించిందని తెలిపారు.

# రాష్ట్రంలో 9008 మంది నా అన్న వాళ్లు లేని అనాథ చిన్నారులు

**విజయవాడ డిసెంబర్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** తల్లిదండ్రులు లేని ఒంటరి చిన్నారులకు పింఛన్లు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల ప్రకటించారు.ఆయన ఆదేశాలకు అనుగుణంగా అధికారులు ఒంటరి చిన్నారులను గుర్తించే దిశలో చర్యలు చేపట్టారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న మిషన్ వాత్సల్య పథకానికి ఎంపిక చేసేందుకుగాను గతేడాది మహిళా శిశు సంక్షేమశాఖ రాష్ట్రవ్యాప్తంగా అనాథ చిన్నారుల వివరాలను సేకరించింది. తల్లిదండ్రులు ఇద్దరూ లేని పిల్లలు 9008 మంది ఉన్నట్లు అప్పట్లో అధికారులు గుర్తించారు. తాజాగా ప్రభుత్వం అనాథ పిల్లలకు పింఛన్లు ఇవ్వాలని నిర్ణయించినందున ఈ వివరాలను మరోమారు జిల్లా కలెక్టర్ల ద్వారా తనిఖీ చేయించనున్నారు. దీంతోపాటు ఇంకా ఎవరైన అర్హులుంటే వారి వివరాలు సేకరించనున్నారు. దీనిపై ఇప్పటికే గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ అధికారులు దృష్టి సారించారు. పథకం అమలు విధివిధానాల రూపకల్పనకు కసరత్తు చేపట్టారు. తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు, తల్లీలేదా తండ్రి ఎవరినో ఒకరిని కోల్పోయిన చిన్నారులకు మిషన్ వాత్సల్య పథకం కింద నెలకు రూ.4 వేల చొప్పున ఆర్థికసాయం అందిస్తున్నారు. ఇందులో 60 శాం కేంద్ర వాటా కాగా, రాష్ట్రం 40 శాతం భరిస్తోంది. ప్రస్తుతానికి ఈ పథకం కింద పది వేల మంది లబ్ధిదారులున్నారు. వారికి 18 ఏళ్ల వయసు వచ్చేవరకు ఈ పథకం వర్తిస్తుంది. అయితే గతేడాది ఆరు నెలలకు సరిపడా రూ.24 కోట్ల బడ్జెట్ మాత్రమే కేంద్రం నుంచి విడుదలైంది. ఆ మేరకే లబ్ధిదారులకు అందించారు. పైగా ఈ సాయం నెలనెలా కాకుండా విడతలవారీగా మంజూరవుతుంది. ఈ ఏడాది ఇదే పరిస్థితి. కరోనా సమయంలో రాష్ట్రంలో వేల మంది చిన్నారులు తల్లిదండ్రులను కోల్పోయినా కేంద్రం మిషన్ వాత్సల్య పథకానికి వారందరినీ పరిగణనలోకి తీసుకోలేదు. రాష్ట్రాలవారీగా కొంతమేర కోటా కేటాయించి ఆ మేరకు పథకాన్ని అమలుచేస్తోంది. చాలామందికి అర్హత ఉన్నా సాయం అందని పరిస్థితి. కనీస చేదోడు లేక వారందరూ అష్టకష్టాలు పడుతున్నారు. తాజాగా అనాథ చిన్నారులకు ఎన్టీఆర్ భరోసా కింద పింఛన్లు ఇవ్వాలని రాష్ట్రం నిర్ణ యించ డంతో ఇలాంటివారికి చేయూత లభించనుంది.

## ఇంటర్మీడియట్ విద్యా మండలి పునర్ వ్యవస్థీకరణ

**విజయవాడ డిసెంబర్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇంటర్మీడియట్ విద్యా మండలిని పునర్వ్యవస్థీకరించారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మండలికి విద్యాశాఖ మంత్రి ఛైర్మన్‌గా పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి వైస్ ఛైర్మన్‌గా ఉంటారు. కళాశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య , పాఠశాల విద్య, సాంకేతిక విద్య ఉపాధి శిక్షణ శాఖ తెలుగు అకాడమీ డైరెక్టర్లు, సెకండరీ విద్య బోర్డు కార్యదర్శి సార్వత్రిక విద్యా పీఠం కార్యదర్శులు ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌ను ఎక్స్ అఫిషియో సభ్యులుగా నియమించింది. ఇంటర్మీడియట్ విద్యామండలి కార్యదర్శి కన్వీనర్‌గా కొనసాగుతారు. ఆంధ్ర, ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ, డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యా లయాల ఉపకులపతులు, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కేజీబీవీ, రెసిడెన్షియల్ కళాశాలలు, ఆదర్శ పాఠశాల, నారాయణ జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్లను నామినేటెడ్ సభ్యులుగా నియమించారు.

## పదోతరగతి విద్యార్థుల 1969-1990 డేటా డిజిటలైజేషన్

**విజయవాడ డిసెంబర్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** పదో తరగతి విద్యార్థుల డేటాను 1969 నుంచి 1990 వరకు డిజిటలైజేషన్ చేసేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం రూ.1.68 కోట్లు విడుదల చేసింది. పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ఉ త్తర్వులు జారీ చేశారు. పదో తరగతి మార్కుల మెమోలను 2004 నుంచి 2024 వరకు డిజిలాకర్‌లో ఉంచగా వాటిని చేయలేదు. 1969 నుంచి 1990 వరకు డిజిటలైజేషన్ చేయనున్నారు.

# తిరుమల సమాచారం

## ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో పటిష్ఠ ఏర్పాట్లు

**- టిటిడి జెఇఒ గౌతమి**



**తిరుమల,డిసెంబర్ 17ప్రభాత వార్తప్రతినిధి:** ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్ ప్రయాగ్‌రాజ్‌లో జనవరి 13వతేదీ నుండి ఫిబ్రవరి 26వరకు జరగనున్న మహా కుంభమేళాలో పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని టిటిడి జెఇఒ గౌతమి అధికారులను ఆదేశించారు. మహాకుంభమేళాలో శ్రీవారి నమూనా ఆలయం ద్వారా ఉత్తరాది భక్తులు వేంకటేశ్వరస్వామి వైభవాన్ని సంతృప్తిగా తిలకించేలా పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మంగళవారం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో జరిగిన సమావేశంలో జెఇఒ పలు అంశాలపై స్పష్టమైన ఆదేశాలిచ్చారు. అలహాబాద్‌లో 45రోజులపాటు జరిగే మహాకుంభమేళాకు దాదాపు 2.50ఎకరాల విస్తీర్ణంలో టిటిడి నుండి విస్తృత ఏర్పాట్లు చేస్తోందన్నారు. తిరుమల తరహాలో శ్రీవారి ఆలయ నమూనా, స్వామివారికి కైంకర్యాలు చేపట్టాలని, టిటిడి అధికారులు సమన్వయంతో ఎప్పటికప్పుడు ఏర్పాట్లు చేయాలన్నారు. స్వామివారి కల్యాణోత్సవాలు, చక్రస్నానం తదితర కైంకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మహాకుంభమేళాలో ప్రధానరోజుల్లో రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో భద్రత, ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర అధికారులతో సమన్వయం చేసుకుని టిటిడికి కేటాయించిన స్థలంలో రాజీలేకుండా మరింత మెరుగైన ఏర్పాట్లుచేపట్టాలన్నారు. ఎస్వీబిసిద్వారా ప్రత్యక్షప్రసారాలు అందించాలని, టిటిడిలోని వివిధ శాఖలతో పిఆర్‌ఒ విభాగం సమన్వయం చేసుకుని విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, డిపిపి కార్యదర్శి రఘునాథ్, డిపిపి ప్రోగ్రామ్ అధికారి రాజగోపాల్, విద్యుత్ ఎస్‌ఇ వెంకటేశ్వర్లు, ఎస్‌ఇ జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఇఒలు ఆర్.సెల్వం, శివప్రసాద్, ప్రశాంతి, గుణభూషణ్‌రెడ్డి, ఏవిఎస్‌ఒ సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దజీయంగార్ మఠంలో తిరుప్పావై పారాయణం



**తిరుమల, డిసెంబర్ 17ప్రభాత వార్తప్రతినిధి:** ధనుర్మాసం ఆరంభంతో తిరుమల శ్రీవారి ఆలయానికి ఎదురుగా ఉన్న పెద్దజీయంగారి మఠంలో తిరుప్పావై పాశురాల పారాయణం మొదలైంది. గోదాదేవి తిరుప్పావై పాశురాళ్ళ ప్రవచనంతో ఆలయ అర్చకులు, జీయంగార్లు శ్రీవారిని మేల్కొలపడం ఆనవాయితీ. ధనుర్మాసం ఆరంభంతో తిరుప్పావై ప్రవచనాలు నెలరోజులు పాటు చేయనున్నారు. భక్తులందరూ పఠించేలా ఎస్వీబిసిలో ప్రత్యక్షప్రసారం చేస్తారు.

## పెద్దజీయరుకు తిరునక్షత్ర మర్యాద



**తిరుమల,డిసెంబర్ 17ప్రభాత వార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కైంకర్యాలు, పూజాకార్యక్రమాలు పర్యవేక్షించే పెరియ కోయిల్ కెల్విఅప్పన్ శఠగోప రామానుజ పెద్దజీయర్‌స్వామి 75వ తిరునక్షత్రం(జన్మదినం)సందర్భంగా మంగళవారం ఆలయ సాంప్రదాయం ప్రకారం తిరునక్షత్రం మర్యాద చేపట్టారు. పెద్దజీయర్‌కు పెద్దమర్యాదలో భాగంగా రాగిమానువద్ద స్వామికి ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికి మేళతాళాల మధ్య చిన్నజీయర్‌స్వామితో కలసి ఆలయం వద్దకు విచ్చేశారు. ఇక్కడ టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్‌ఒ శ్రీధర్ మహద్వారం వద్ద స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని తొలుత ధ్వజస్తంభం మొక్కారు. అనంతరం వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని,పెద్దజీయర్ మఠానికి చేరుకున్నారు. అక్కడ టిటిడి అధికారులకు పెద్దజీయర్‌స్వామి ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయపేష్కార్ రామకృష్ణ,అర్చకులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్‌పి ఎడమ కాల్వ కంచల మేజర్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ ఛైర్మన్‌గా ఎన్నికైన రాటకొండ చంద్రశేఖర్



రాటకొండ చంద్రశేఖర్‌ను ప్రభుత్వ విప్ సత్కరించిన దృశ్యం

**విజయవాడ,డిసెంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్ఎస్‌పీ ఎడమ కాల్వ కంచల మేజర్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ ఛైర్మన్ గా ఎన్టీఆర్ జిల్లా నందిగామ శివారు హనుమంతుపాలెం గ్రామానికి చెందిన రాటకొండ చంద్రశేఖర్ ను డబ్ల్యూ పి ఏ అధ్యక్షులు ఏకగ్రీవంగా మంగళవారం ఎన్నుకున్నారు ఇటీవల జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన నీటి సంఘం ఎన్నికల్లో ఏకపక్షంగా టిసి సభ్యులుగా ఎన్నికైన వారు డబ్ల్యు ఏ అధ్యక్షులను గత శనివారం సాయంత్రం మూడు గంటలకు ఎన్నుకున్నారు ఆ ఎన్నికల పరిశీలకులు శ్రీనివాసరావు వారికి నియామక పత్రాలను అందజేశారు మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ కే.బాలకృష్ణ. ఎన్నికల పరిశీలకులు వెంకట్,స్థానిక తహసీల్దార్ సురేష్ ల ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహించగా డబ్ల్యూ ఏ అధ్యక్షులుగా ఎన్నికైన వారు రాటకొండ చంద్రశేఖర్ ను ఏకగ్రీవంగా కంచల మేజర్ 2 డి సీ ఛైర్మన్ గా ఎన్నుకున్నారు డీసీ ఛైర్మన్గా ఎన్నికైన రాటకొండ చంద్రశేఖర్ ను పలువురు పూలమాలలు వేసి దుశ్యాలవాల తో సత్కరించారు అనంతరం స్థానిక శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి ఆమెకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య బీసీ ఛైర్మన్ గా ఎన్నికైన రాటకొండ చంద్రశేఖర రావు,వైస్ ఛైర్మన్ తుమ్మల నరసింహారావు తో పాటు డబ్ల్యూ పి ఏ అధ్యక్షులుగా ఎన్నికైన వారిని ఆమె అభినందించారు ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ల సుబ్బారావు,శాఖమూరి వంశీధర్,కాసర్ల లక్ష్మీనారాయణ,కత్తురోజు శ్రీనివాసచారి,20వ వార్డ్ కౌన్సిలర్ వెంకటకృష్ణ,రాట కొండ వెంకట్రావు,మంద జాన్ పీడర్,పెద్ద ఎత్తున హనుమంతుపాలెం గ్రామ ప్రజలు మరియు పట్టణానికి చెందిన ప్రముఖులు టిడిపి నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

# జనవరిలో వైకుంఠద్వార దర్శనాలకు 23న ఆన్‌లైన్‌లో శ్రీవాణి టిక్కెట్లు, 24న ఎస్ఇడి టిక్కెట్లు విడుదల

**- ఆఫ్‌లైన్‌లోనూ తిరుపతిలో జనవరి 9న టోకెన్లు**

**తిరుమల,డిసెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో అత్యంత పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సామాన్యభక్తులు సులభంగా టిక్కెట్లు బుక్‌చేసుకునేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా దేశం నలుమూలల ఉన్న శ్రీవారి భక్తులు సులభంగా పదిరోజుల వైకుంఠద్వార దర్శనాల టిక్కెట్లు అందుకునేందుకు వీలుగా ఈనెల 23వతేదీ ఉదయం 11గంటలకు శ్రీవాణి బ్రేక్‌దర్శన టిక్కెట్లు, 24వతేదీ ఉదయం 11గంటలకు 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నారు. రానున్న జనవరిలో 10వతేదీ నుండి 19వతేదీ వరకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తున్న విషయం విదితమే. పవిత్రమైన ధనుర్మాసంలో వచ్చే ఏకాదశి, ద్వాదశిఘడియల్లో వైకుంఠద్వారదర్శనం ముక్తికి మార్గంగా హిందూభక్తులు భావిస్తారు. అందుకోసం టిటిడి అధికారులు కూడా భక్తులకు దర్శనాలు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి ఏర్పాట్లు, టిక్కెట్లు విడుదల విషయంపై మంగళవారం సాయంత్రం తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ రానున్న జనవరి 10వతేదీ వైకుంఠ ఏకాదశి ఘడియలు రావడంతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వారాన్ని పదిరోజుల పాటు తెరచి ఉంచి భక్తులకు మోక్షమార్గం ప్రవేశం కల్పిస్తామన్నారు. ఈ సారి కూడా తిరుమల ఆలయంలో జనవరి 10వ తేదీ నుండి 19వతేదీ వరకు వైకుంఠద్వారదర్శనం కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించిందన్నారు. ఇందుకు అవసరమైన దర్శన టిక్కెట్లను ఆన్‌లైన్,ఆఫ్‌లైన్‌లోవిడుదల చేయడానికి సిద్ధమైంది. వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి ఈనెల 24వతేదీ ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు 2.25లక్షలు, శ్రీవాణి విఐపి బ్రేక్ దర్శనాలను రోజుకు వెయ్యిటిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది.భక్తులు శ్రీవాణి ట్రస్ట్‌కు 10వేల రూపాయలు విరాళమిచ్చినా 500 రూపాయలు దర్శన టిక్కెట్లు కొనుగోలుచేయాల్సి ఉంటుంది. ఇక ఆఫ్‌లైన్‌లో తిరుపతిలోని 9కేంద్రాలలో 10 ప్రాంతాల్లో జనవరి 9వతేదీ నుండి 10రోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు విడుదల చేయనున్నారు.జనవరి 10వతేదీనుండి 19వరకు ఆలయంలో ప్రత్యేక దర్శనాలు చంటిపిల్లలు, దివ్యాంగులు,వృద్ధులు, ఎన్ఆర్ఐలు దర్శనాలను రద్దుచేయడం జరిగిందని ఇఒ శ్యామలరావు వెల్లడించారు. ఆ పదిరోజులు టిక్కెట్లు, టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే ఆలయంలోనికి అనుమతినిస్తామన్నారు.



**- ఏకాదశిన ఉదయం 4,45గటంలకు ప్రోటోకాల్ దర్శనాలు :** జనవరి 10వతేదీ శుక్రవారం కావడం, ఆ రోజు ఏడుకొండల వేంకటేశ్వర స్వామికి 3.30గంటలకు అభిషేకం నిర్వహిస్తారు. ఈ పవిత్రమైన సేవ అనంతరం స్వామివారికి అలంకరించి ఆ తరువాత ఏకాదశిరోజు ఉదయం 4.45గంటలకు ప్రోటోకాల్ దర్శనాలు ప్రారంభమవుతాయి.

# హాస్టళ్లలోనికి బయట ఆహారం రానివ్వొద్దు

**- బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత**



**సచివాలయం,డిసెంబర్ 17,ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా బిసి హాస్టళు ్ళ,గురుకుల పాఠశాలల్లోకి బయట ఆహారాన్ని తీసుకురానివ్వొద్దని బిసి సంక్షేమ శాఖాధికారుల,హాస్టల్ సిబ్బందిని రాష్ట బిసి,ఈడబ్ల్యూఎస్ సంక్షేమ,చేనేత,జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు.సత్యసాయి జిల్లా పెనుకొండ మండలం రాంపురం బిసి గురుకుల పాఠశాలకు చెందిన 13మంది బాలికలు స్వల్ప అస్వస్థతకు గురయ్యారు.రాంపురం ప్రాథమిక వైద్యశాల్లో ప్రథమ చికిత్స అందజేసిన అనంతరం మంగళవారం ఉదయం డిశ్చార్జి చేశారు.విషయం తెలుసుకున్న మంత్రి సవిత...విద్యార్థినులతో, వైద్యులతోనూ,గురుకుల సిబ్బందతోనూ ఫోన్లో మాట్లాడారు.కలుషిత ఆహారం తీసుకోవడం వల్లే విద్యార్థినులు స్వల్ప అస్వస్థతకు గురయ్యారని మంత్రితో వైద్యులు తెలిపారు.విద్యార్థినులంతా కోలుకున్నారని,వారిని డిశ్చార్జి చేశామని వైద్యులు వెల్లడించారు.ప్రస్తుతం హాస్టల్లోనే విద్యార్ధినులు విశ్రాంతి తీసుకుంటున్నాట్లు గురుకుల సిబ్బంది తెలిపారు.బాలికలను డిశ్చార్జి చేసినా హాస్టల్లోనే వైదు యల పర్యవేక్షణలోనే ఉంచాలని,ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పరిస్థితి నివేదికలు ఇవ్వాలని మంత్రి ఆదేశించారు.గురుకుల పాఠశాలల మిగిలిన విద్యార్థినుల పరిస్థితిపైనా మంత్రి ఆరా తీశారు.వారంతా బాగున్నారని,ఆదివారం కావడంతోహాస్టల్ చుట్టుపక్కల ఉన్న షాపుల నుంచి కూడా ఆహార పదారా ్థలను కొనుగోలు చేసి విద్యార్థినులు తిన్నారని తెలిపారు.అటువంటి వారే అస వ్యస్థతకు గురయ్యారని తెలిపారు.దీనిపై మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు.హాస్టల్‌లోనికి బయట ఆహారం తీసుకురానివ్వోద్దని ఆదేశించారు.విద్యార్థినులను ఎట్టి పరిస్థితుల్లో హాస్టల్ నుంచి బయటకు వెళ్ళనీయోద్దని మంత్రి సవిత ఆదేశించారు.

## విద్యుత్ డైరెక్టర్ల నియామకంలో వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు: మంత్రి గొట్టిపాటి రవికుమార్

**విజయవాడ డిసెంబర్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్ సంస్థల్లో డైరెక్టర్ల నియామకం పారదర్శకంగా నిర్వహిస్తామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. డబ్బులు ఇచ్చి పోస్టింగ్ పొందాలని ఎవరు ప్రయత్నించినా ఉపేక్షించేది లేదన్నారు. ఎవరైనా డబ్బులు తీసుకున్నట్లు తెలిసిన తీవ్ర చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రతిభ ఆధారంగానే ఎంపిక ఉంటుం దని చెప్పారు. మౌఖిక పరీక్ష ద్వారా ఒక్కొక్క డైరెక్టర్ పోస్టుకు ముగ్గురి పేర్లతో ప్రతిపాదన తీసుకుని అందులో ఒకరిని నియమించ నున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఎవరైనా డబ్బులు ఇచ్చినట్లు తమ దృష్టికి వస్తే మౌళిక పరీక్షకు అనర్హుడిగా ప్రకటిస్తామన్నారు. విద్యుత్ సంస్థల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం ఉన్న వారినే ప్రకటిస్తామన్నారు. విద్యుత్ సంస్థల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం ఉన్న వారినే నియమిస్తామని, ఎలాంటి అవక తవకలకు అవకాశం లేకుండా చేపడతామని పేర్కొన్నారు. విద్యుత్ సంస్థల్లో డైరెక్టర్ పోస్టుల ఎంపిక ప్రతిభ ఆధారంగానే పారదర్శకంగా నిర్వహిస్తామని విద్యుత్ సంస్థలు ఒక ప్రకటనలో తెలిపాయి. ఎవరైనా వసూళ్లకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే ఏపీ ట్రాన్స్‌కో విజిలెన్స్ విభాగం నంబరు 94901 54179 కు సమాచారం అందించాలని సూచిం చాయి. డైరెక్టర్ల నియామకంలో జరుగుతున్న వ్యవహారంపై ఒక్కో పోస్టు రూ.2 కోట్లకు పై మాటే శీర్షికన ఈనాడులో సోమవారం ప్రచురితమైన కథనం పై విద్యుత్ సంస్థలు స్పందించాయి. డైరెక్టర్ల పోస్టుకు డబ్బులు వసూలు చేస్తున్న వారి గురించి సమాచారం ఇస్తే విచారణ జరిపి చట్టప్రకారం చర్యలు తీసు కుంటామని పేర్కొన్నాయి. ప్రతిభ ఆధారంగానే నియామకం ఉంటుందని, తప్పుడు ప్రచారాలు నమ్మి మోసపోవద్దని సూచించాయి.

## మళ్లీ ఇలా జరగకుండా జాగ్రత్త పడతా

**సిఎం చంద్రబాబుకు,టిడిపి కార్యకర్తలకు సారీ చెప్పిన మంత్రి పార్థసారథి**

**విజయవాడ డిసెంబర్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ సీఎం చంద్రబాబుకు, టీడీపీ కార్యకర్తలకు మంత్రి కొలుసు పార్థసారథి మరోసారి క్షమాపణలు చెప్పారు. ఏలూరు జిల్లా నూజివీడులో ఆదివారం జరిగిన సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో వైకాంగ్రెస్‌పార్టీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్‌తో కలిసి పాల్గొనడంపై పార్టీలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. దీంతో పార్థసారథి సీఎం చంద్రబాబుకు నిన్ననే క్షమాపణలు చెప్పారు. తాజాగా మీడియా సమావేశం నిర్వహించి కార్యకర్తలకు సారీ చెప్పారు. చంద్రబాబు లోకేశ్ ఇచ్చిన గౌరవాన్ని మర్చిపోను. సిద్ధాంతాలను దెబ్బతీసే వ్యక్తిని మాత్రం కాదు.

# కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత లావు కృష్ణదేవరాయలు



నిర్మలా సీతారామన్ కు బొకే అందిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్, లావు కృష్ణదేవరాయలు

**ఉరవకొండ, డిసెంబర్ 17 ప్రభాతవార్త** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కలిసారు. దేశ రాజధాని ఢిల్లీలో మంగళవారం ఆయన టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత లావు కృష్ణదేవరాయలతో కలిసి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు. రాష్ట్ర బడ్జెట్ ను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఇటీవలే ప్రవేశ పెట్టింది. రాష్ట్ర ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పయ్యావుల కేశవ్ తొలిసారి రాష్ట్ర బడ్జెట్ ను ప్రవేశ పెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర మంత్రిని కలిసి సమావేశమైన మంత్రి పయ్యావుల కేశవ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, కేంద్ర ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు పై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో చర్చించారు.

# గత పాలనలో జరిగిన భూ అక్రమాలను నివారించేందుకే రెవెన్యూ సదస్సులు: మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**సంబేపల్లి డిసెంబర్ 17 ప్రభాతవార్త..** ప్రజల భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని 35 రోజుల్లో వినుతులకు పరిష్కారాలు చూపుతామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు మంగళవారం సంబేపల్లి మండలం గుట్టపల్లి శెట్టి పల్లెలో జరిగిన గ్రామ రెవెన్యూ సదస్సులో మండల నాయకులు అధికారులతోకలిసి మంత్రి పాల్గొన్నారు ప్రజల నుండి వినతల స్వీకరించారు కార్యక్రమంలో ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని నోడల్ ఆఫీసర్ డమా పీడీ వెంకటరత్నం చదివి వినిపించారు ఈ సందర్భంగా మంత్రి మండేపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత పాలనలో ఎక్కడా జరిగిన విధంగా మన రాష్ట్రంలో భూ అక్రమంలో జరిగాయని వాటిని నివారించేందుకే గ్రామ సభలో నిర్వహించడం జరుగుతుందన్నారు ఇది రైతుల సంక్షేమం కోరే ప్రభుత్వమని రైతుల మేడకు ఉరితాడు బిగించే ల్యాండ్ టైటిలింగ్ ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల్లోనే రద్దు చేయడం జరిగిందన్నారు ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని పేదల భూములు ఆక్రమించుకున్న గుండాలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారుఈ రెవెన్యూ సదస్సులో ప్రజలు ఇచ్చిన అర్జీలలో సత్వర పరిష్కారానికి వీలైన వి వెంటనే పరిష్కరిస్తామన్నారు తక్షణమే పరిష్కరించలేనివి పరిశీలించి 35 రోజుల్లో తప్పక పరిష్కరిస్తామని తెలియజేశారు గడిచిన 5 ఏళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా భూ సమస్యలు అధికమయ్యాయి అన్నారు కొందరు దౌర్జన్యాలతో తమ భూములు ఆక్రమించుకుంటున్నారు అంటూ బాధితులు తమ ప్రభుత్వానికి వివిధ కార్యక్రమాల ద్వారా వినతి పత్రాలు అందజేశారన్నారు భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించారన్నారు ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యల శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు శ్రీకారం చుట్టిందన్నారు ఈ సదస్సులో గ్రామీణ ప్రజలకు రైతులకు గొప్ప సదవకాశమని ఈ సదస్సులను ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగంచేసుకోవాలని కోరారు జిల్లాలోనే రెవెన్యూ అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసే భూ సమస్య పరిష్కారానికి సిద్ధ శుద్ధితో పనిచేయాలన్నారు.

## జగన్‌కు ఇచ్చిన ఫర్నిచర్ విషయంలో కౌంటర్ వేయండి - హైకోర్టు

**విజయవాడ డిసెంబర్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం కోసం ప్రభుత్వం ఇచ్చిన ఫర్నిచర్‌ను వెనక్కి తీసుకెళ్లాలని వాటిలో కొన్నింటి విలువ ఖరారు చేస్తే సొమ్ము చెల్లిస్తామంటూ తాము చేసిన విజ్ఞప్తిని జీఏడీ అధికారులు స్పందించడం లేదంటూ వైకాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యంపై పై హైకోర్టు విచారణ జరిపింది. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు ప్రభుత్వం ఈ అంశంపై స్పందించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసిందిజపూర్తి వివరాలతో కౌంటర్ వేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాధారణ పరిపాలనశాఖ ముఖ్యకార్యదర్శి, డిప్యూటీ సెక్రటరీకి నోటీసులు జారీ చేసింది. విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ ఈ ఉత్తర్వులిచ్చారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌లు..

**విజయవాడ డిసెంబర్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** అంగన్‌వాడీ కేంద్రాల్లో వంట నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ఇండక్షన్ స్టవ్‌లను అందుబాటులోకి తీసుకురానుంది. తొలి విడతగా 11400 కేంద్రాలకు వీటి సేకరణకు అనుమతిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకుగాను ఒక్కో కేంద్రానికి రూ.8344 ఖర్చు చేయనుంది. ఇండక్షన్ స్టవ్‌ల నిర్వహణకు గాను లోడ్ డెవలప్‌మెంట్ ఛార్జీల కింద ఒక్కో కేంద్రానికి రూ.2050 కేటాయించింది. ఈ స్టవ్‌ల సేకరణ బాధ్యతను ఈఈసీఎల్‌కు అప్పగించనుంది. ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఇంధన వినియోగంలో భాగంగా ఇండక్షన్ స్టవ్‌లను ప్రోత్సహిస్తుంది. ఈ విషయాన్ని స్వయంగా సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## పైప్డ్ గ్యాస్ రాజధానిగా అమరావతి

### - ప్రభుత్వాధికారులతో పీఎన్‌జీఆర్‌బీ ప్రతినిధుల భేటీ

**విజయవాడ.డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే మొత్తం పైప్డ్ గ్యాస్ వినియోగించే రాజధాని నగరంగా అమరావతిని చేస్తామని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అధికారులు ప్రతిపాదనలతో ముందుకొచ్చారు. పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ రెగ్యులేటరీ బోర్డు (పీఎన్‌జీఆర్‌బీ) సభ్యులు ఎ. రమణ కుమార్ నేతృత్వంలో ప్రతినిధుల బృందం మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్‌కుమార్ ప్రసాద్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రంలో తాము చేపడుతున్న గ్యాస్ పైపులైన్ల నిర్మాణం తదితర ప్రాజెక్టుల గురించి చర్చించారు. అమరావతి రాజధాని నగరాన్ని దేశంలో మొట్టమొదటి పూర్తి పైప్డ్ గ్యాస్ నగరంగా చేయాలని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రతిపాదించిన విషయాన్ని ప్రభుత్వం ముందుంచారు. గుజరాత్ గాంధీనగర్ జిల్లాలోని గుజరాత్ ఇంటర్నేషనల్ ఫిన్‌టెక్ సిటీ (గిఫ్ట్) నగరంలో గ్యాస్ మొదలు విద్యుత్తు, టెలికాం కేబుళ్ల వరకు అన్నీ కూడా అండర్ గ్రౌండ్ లో ఉంటాయని, అక్కడ ఆవాసాలకు, వ్యాపార సముదాయలకు, సంస్థలు అన్నిటికీ కూడా పూర్తి పైప్డ్ గ్యాస్ అందించబడుతోందని చెప్పారు.

అదే తరహాలో అమరావతి రాజధాని నగరంలో కూడా పూర్తిగా పైప్డ్ గ్యాస్ అందించి రాజధానిని దేశంలో మొట్టమొదటి పైప్డ్ గ్యాస్ రాజధానిగా చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని పీఎన్‌జీఆర్బీ ప్రతినిధులు తెలిపారు. దీనికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ సమ్మతి తెలియజేశారు.

## విజయసాయిరెడ్డి పై పోరాడుతున్నందుకు బదలీ చేయించారు

### - నాభార్యను లోబర్చుకొని రూ.1500ల కోట్ల భూములు కొల్లగొట్టారు
### - మంత్రి నారా లోకేష్‌కు కళింగిరి శాంతి భర్త మదన్మోహన్ వినతి




**మంగళగిరి,డిసెంబర్ 17,ప్రభాతవార్త :** ఎంపి విజయసాయిరెడ్డి తన భార్యను లోబర్చుకొని విశాఖపట నంలోని రూ.1500కోట్ల విలువైన భూములు కొల్లగొట్టారని, ఆయన అక్రమాలు, అసాంఘీక కార్యకలాపాలపై పోరాడుతున్నందుకు తనను ఇటీవల హైదరాబాద్ నుంచి కోల్‌కత్తాకు బదిలీ చేయించారని సస్పెన్షన్ కు గురైన దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కళింగిరి శాంతి భర్త మదన్మోహన్ ఆవేదన వ్యక్తంచేశారు. ఉండవల్లి నివాసంలో ప్రజాదర్బార్‌కు విచ్చేసిన మదనో మ్హన్ ...మంత్రి నారా లోకేష్‌ను కలసి తనగోడును వెళ్ళబోసుకున్నారు. నేను ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్యాకింగ్ (ఐఐపి)లో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాను. ఎంపి విజయసాయిరెడ్డి, అడ్వకేట్ సుభాష్‌లు తన భార్య కళింగిరి శాంతిని లోబర్చుకొని విశాఖలో ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు పెద్దఎత్తున భూములు కొల్లగొట్టారని ఆరోపించారు. ఎంపి విజయసాయిరెడ్డి నా భార్య శాంతితో రహస్యంగా సహజీవనం చేసి మగబిడ్డను కన్నారని ఆరోపించారు. తనకు న్యాయం చేయాల్సిందిగా రాష్ట్రపతి, ప్రధాని కార్యాలయాలతో పాటు రాష్ట్ర హోంమంత్రి, డిజిపిలను కలసి విన్నవించాను. ఇప్పటివరకు నాకు న్యాయం జరగలేదని నారా లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. ఎంపి విజయసాయిరెడ్డి కి డిఎన్ఎ పరీక్షలు నిర్వహిస్తే నిజాలు బయటపడతాయని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో శాంతి అసిస్టెంట్ కమీషనర్‌గా పనిచేసిన కాలంలో రూ.20కోట్లకు పైగా అక్రమాస్తులు సంపాదించింది. కుంచనపల్లిలో రూ.4కోట్ల విలువైన విల్లా, జగన్ ఇంటి సమీపంలో రూ.3కోట్ల విలువైన ఇల్లు, విశాఖ సాగర్ నగర్లో ట్రిపుల్ బెడ్‌రూమ్ ప్లాట్‌తో పాటు ఆమెకు విలాసవంతమైన కార్లు ఉన్నాయి. విశాఖలో విజయసాయి, సుభాష్. తన భార్య శాంతి కలసి కొట్టేసిన రూ.1500కోట్ల భూములపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

## మార్చిలోపు పంచాయతీలకు బ్రాడ్ బ్యాండ్ సర్వీసులు భారత్ నెట్2 ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తాం :ఫైబర్‌నెట్ ఎండీ కె. దినేష్ కుమార్




ప్రాజెక్టు పనుల ప్రగతి గురించి జరిగిన సమీక్షలో ఏపీ ఫైబర్‌నెట్ ఎండి కె. దినేష్ కుమార్

**విజయవాడ.డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** మార్చి నెలాఖరులోపు రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలకు బ్రాడ్ బ్యాండ్ సేవల సదుపాయం కల్పిస్తామని భారత్ డిజిటల్ నిధి అధికారులకు ఏపీ ఫైబర్‌నెట్ ఎండీ కె. దినేష్ కుమార్ తెలిపారు. రాష్ట్రంలో డిజిటల్ భారత్ నిధి నిధులతో చేపడుతున్న భారత్‌నెట్2 ప్రాజెక్టు పనుల ప్రగతి గురించి మంగళవారం విజయవాడలోని బీఎస్ ఎన్ ఎల్ ప్రధాన కార్యాలయంలో సమీక్ష జరిగింది. ఈ సమావేశంలో ఏపీ ఫైబర్ నెట్ ఎండీ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో భారత్ నెట్ ప్రాజెక్టు పనుల ప్రగతి గురించి వివరించారు. 2025 మార్చి నెలాఖరులోపు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని గ్రామ పంచాయతీలకు బ్రాడ్ బ్యాండ్ సర్వీసుల సదుపాయం కల్పించాలనేది రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని, ఈ మేరకు పనులు వేగవంతంగా చేపడుతున్నామని తెలిపారు. భారత్ నెట్ పథకంలో భాగంగా ఇప్పటికే రాష్ట్రంలోని 15వేల మందికి ఫైబర్ నెట్ ద్వారా బ్రాడ్ బ్యాండ్ కనెక్టివిటీ కల్పించామన్నారు. వచ్చే ఏడాది మార్చి నెలాఖరులోపు మరరో 11,254 పంచాయతీలకు బ్రాడ్ బ్యాండ్ కనెక్టివిటీ కల్పిస్తామని తెలిపారు. భారత్‌నెట్2 పథకం కింద అన్ని పంచాయతీలకు బ్రాడ్ బ్యాండ్ కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం దేశంలో ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని తెలిపారు. డిజిటల్ పంచాయతీల దిశగా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని చెప్పారు. భారత్ నెట్ అమలు భేష్ ఆంధ్రప్రదేశ్‌లో భారత్ నెట్ ప్రాజెక్టు పనులు అమలు తీరుపై కేంద్ర ప్రభుత్వం సంతృప్తి వ్యక్తం చేసింది. డిజిటల్ భారత్ నిధి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సంజయ్ కుమార్ వర్షనే మాట్లాడుతూ ఏపీలో భారత్‌నెట్2 ప్రాజెక్టు పనులు బాగా జరుగుతున్నాయన్నారు. నిర్దిష్ట లక్ష్యామేరకు ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలన్నారు.

## అంతరాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్ల ముఠాలో ముగ్గురు ప్రధాన స్మగ్లర్లు అరెస్టు

### - సుమారు రూ. 3.5 కోట్ల విలువ గల 155 ఎర్రచందనం దుంగలు స్వాధీనం - ఎస్పి ఎల్. సుబ్బరాయుడు

**తిరుపతి కార్పొరేషన్, డిసెంబర్ 17, ప్రభాతవార్త** అంతరాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్ల ముఠాలో ముగ్గురు ప్రధాన స్మగ్లర్లను అరెస్టు చేసి సుమారు 3.5 కోట్ల విలువ గల 155 ఎర్రచందనం దుంగలు, మారుతీ బ్రీజా కారును స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పి ఎల్. సుబ్బరాయుడు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా ఎస్పి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎర్రచందనం టాస్క్‌ఫోర్సు ఎస్పి పి. శ్రీనివాస్ వారి పర్యవేక్షణలో టాస్క్‌ఫోర్సు సిబ్బంది అన్నమయ్య జిల్లా సానిపాయ ప్రాంతంలో ఇద్దరు ఎర్రచందనం ముద్దాయిలను అరెస్టు చేసి విచారించగా, వారి ద్వారా గుజరాత్ గోడౌన్ పై సమాచారం తెలిసింది. స్థానిక పోలీసులు సహాయంతో గుజరాత్‌లోని దీసా పట్టణానికి చెందిన ఉత్తమ్ కుమార్ నందకిషోర్ అలియాస్ సోని, అతని స్నేహితులు జోషి హన్స్ రాజ్ విర్జాయ్ అలియాస్ జోషి హన్స్ రాజ్, పటాన్ పట్టణానికి చెందిన పరేష్ జీ కాంతిజీ ఠాకూర్ అలియాస్ ఠాకూర్

పెరేష్ జీలను అరెస్టు చేసారు. ప్రధాన స్మగ్లర్లను అరెస్టు చేయడానికి దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. ఈ అంతరాష్ట్ర ముద్దాయిలపై దర్యాప్తు చేస్తున్నామని అవసరమైతే వీరిపై పిడి యాక్ట్ ప్రయోగించి, ఎర్రచందనం స్మగ్లింగ్‌కు అడ్డుకట్ట వేస్తామన్నారు.

# మంగళగిరి చేనేతకు బ్రాండ్ అంబాసిడర్ మంత్రి లోకేష్

### - రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు మంగళగిరి శాలువా బహూకరణ



**మంగళగిరి,డిసెంబర్ 17,ప్రభాతవార్త :** మంగళగిరి చేనేతలంటే ఆయనకు వల్లమాలిన అభిమానం. చేనేతలు తమ ఆత్మబంధువులని చెప్పేమంత్రి నారా లోకేష్ కేవలం మాటలకు మా త్రమే పరిమితం కాకుండా ఆచరణలో అభిమానాన్ని చూపుతుంటారు. ఒక్కమాటలో చెప్పాలంటే మంగళగిరి చేనేతలకు మంత్రి లోకేష్ తోపాటు ఆయన భార్య బ్రాహ్మణీ, తల్లి భువనేశ్వరీ అనధికార బ్రాండ్ అంబాసిడర్లుగా మారారు. అవకాశం వచి్చన ప్రతిసారీ మంగళగిరి చేనేత వస్త్రాలను ప్రమోట్ చేస్తున్నారు. తాజాగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎయిమ్స్ లో కాన ్వకేషన్ కార్యక్రమానికి విచ్చేశారు. ఈ సందర్భంగా మంగళగిరి చేనేతలు నేసిన శాలువాను ఆమెకు బహుకరించారు. గతంలో ప్రధాని నరేంద్రమోడీ, ఇతర ప్రముఖులను కలసినప్పుడు కూడా ఆయన మంగళగిరి శాలువాలతోనే వారిని సత్కరించారు. లోకేష్ భార్య బ్రాహ్మణీ, తల్లి భువనేశ్వరీ మంగళగిరి చీరలను ధరిస్తూ వాటి ప్రాశస్త్యాన్ని ప్రమోట్ చేస్తూ వస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రతిపక్షంలో ఉండగానే మంత్రి లోకేష్ మంగళగరిలో వీవర్స్ శాలను ఏర్పాటుచేసి, ఇక్కడి చేనేతలు తయారుచేసిన వస్త్రాల మార్కెటింగ్‌కోసం టాటా టనేరియాతో అనుసంధాన వ్యవస్థను ఏరా ్పటుచేశారు. పతనావస్థకు చేరుతున్న మంగళగిరి చేనేతను పునరుజ్జీవింప చేసేందుకు మంత్రి లోకేష్ చేస్తున్న కృషి మంగళగిరిలోని చేనేతలు మురిసిపోతున్నారు.

## గిరిజన గురుకుల ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయుల వినూత్న నిరసన - భిక్షమెత్తుతూ ప్రదర్శన



**విజయవాడ, డిసెంబర్ 17, ప్రభాత'వార్త' :** రాష్ట్ర ప్రభుత్వంకు తామెన్ని సార్లు మొరపెట్టుకున్నా తమ గోడు వినటం లేదని వాపోతున్న గిరిజన గురుకుల ఉపాధ్యాయులు మంగళవారం వినూత్నరీతిలో నిరసన ప్రదర్శన చేశారు. తాడేపల్లి గిరిజన గురుకుల హెడ్ ఆఫీస్ వద్ద వారు ఈ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా తమను ఔట్‌సోర్సింగ్ నుండి కాంట్రాక్టు పద్దతిలోకి మార్చాలని, తమ న్యాయమైన సమస్యలు నెరవేర్చాలని, 2022 పిఆర్‌సి ప్రకారం జీతాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రటరీ మల్లికార్జున నాయక్, రాష్ట్ర సలహాదారులు పరమేశు, రామకృష్ణ, మల్లికా తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా రోడ్ల మరమ్మతు పనులు :మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి

**విజయవాడ.డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** జనవరి తొలి వారం నాటికే లక్ష్యాన్ని చేరుకునే విధంగా ప్రణాళికలు రచించుకోవాలని రోడ్లు భవనాల శాఖా మంత్రి బిసి జనార్ధనరెడ్డి స్పష్టం చేసారు. రోడ్డుమరమ్మతు పనుల్లో వెనుకబడ్డ డివిజన్ లలో పనులు తిరిగి పుంజుకునే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సంక్రాంతి నాటికి రహదారుల మరమ్మతు పనులను పూర్తి చేయాలన్నారు. గుంతల రహిత రహదారుల లక్ష్యం ఖచ్చితంగా చేరుకోవాల్సిందేనరన్నారు. ఆర్ అండ్ బీ శాఖ అధికారులకు రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.. మంగళవారం మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్ అండ్ బీ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన రహదారులను అందించాలనే ఆలోచనతో ప్రభుత్వం పనిచేస్తోందని, కాబట్టి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని క్షేత్రస్థాయి అధికారులకు సూచించారు.

రోడ్ల మరమ్మతుల పనులకు సంబంధించి డివిజన్ల వారీగా క్షేత్రస్థాయి నుంచి అందుతున్న రోజు వారి ప్రగతి వివరాలపై ఆయా డివిజన్ల అధికారులతో మంత్రి మాట్లాడారు. కొత్త ఏడాదిలో ప్రజలకు మంచి రోడ్లు అందించాలనే ఆలోచనతో జనవరి తొలి వారం నాటికే పనులు పూర్తి చేయాలనే ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. నూతన సంవత్సరంలో ప్రజల నుంచి రోడ్లకు సంబంధించి ఏ విధమైన విమర్శలకు తావులేకుండా పనిచేయాలన్నారు.

## దుర్గమ్మ భక్తుల సేవలో బ్యాటరీకార్



హైకోర్టు న్యాయమూర్తికి దుర్గమ్మవారి జ్ఞాపిక నందిస్తున్న ఇఓ

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 17, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ దర్శనానికి వచ్చే దివ్యాంగ భక్తులకు సేవలందించడానికి గాను బ్యాటరీ కార్‌ను సిటీయూనియన్ బ్యాంక్ విరాళంగా అందించింది. మంగళవారం భవానీపురం బ్యాంక్ రీజనల్ మేనేజర్ వేమూరి రమేష్‌కుమార్, బ్యాంక్ మేనేజర్ హరిహరన్, బ్యాంక్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరుగురు కూర్చొనే ఈ బ్యాటరీకార్ పనితీరును ఇఓ పరిశీలించారు. టెస్ట్ డ్రైవ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సిటీయూనియన్ బ్యాంక్ ఎండి, సిఇఒ ఎన్ కామకోడి ను అభినందిస్తూ ఆయనకు ఎల్లప్పుడు శ్రీ అమ్మవారి కృపాకటాక్షలు వుండాలని ఆకాంక్షించారు. అనంతరం బ్యాంక్ అధికారులకు దుర్గమ్మ వారి దర్శన ఏర్పాట్లు చేసి, ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మవారిని మంగళవారం కేంద్రమంత్రి ప్రతాపరావు జాదవ్ దర్శించుకున్నారు. అలాగే రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యాం సుందర్ దుర్గమ్మవారిని దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను ఇఓ కెఎస్ రామారావు అందించారు. వేదపండితులు ఆశీర్వచనా లందించారు. దుర్గమ్మ ఆలయంలో మంగళవారం తిరుపతి జిల్లా గూడూరుకు చెందిన శ్రీ శివ లలిత భారతనాట్య కళాక్షేత్రం బృందం, ఆచార్యులు పిండి మల్లికా నేతృత్వంలో ముదాకరం, పుష్పాంజలి, అఖిలాండేశ్వరి, వీణాపుస్తక ధారిణే, శివతాండవం, కాలభైరవఅష్టకం, మూషిక వాహనం, నాగస్తుతి, గరుడగమన, ప్రణవంలో కొలువైన, అయిగిరి నందిని లకు అనుగుణంగా ఐశ్వర్య, నిక్షిత, దేదీప్య, సాయిజశ్విత, లాస్య, హేమశ్రీ, పూర్విక, ఛాయాదీప్తి, లోహిత, తన్వి, కాలేక్య, హృషికేష్, తన్మయి, ప్రజ్ఞ, సుహర్షిణి లు నృత్యనీరాజనాలర్పించి భక్తులను ఆకట్టుకున్నారు

## ఐదేళ్లలో అన్నీ విద్యుత్ బస్సులే- ఆర్టీసి ప్రణాళిక సిద్ధం

**విజయవాడ డిసెంబర్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీఎస్‌ఆర్టీసీ విద్యుత్ బస్సులను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకుని రావాలని భావిస్తోంది. అందుకు అనుగుణంగా కార్యచరణ రూపొందిస్తుంది. వచ్చే ఐదేళ్లలో డీజిల్ బస్సులన్నీ పక్కన పెట్టి వాటి స్థానంలో విద్యుత్ బస్సులు తీసుకోవాడానికి ప్రణాళిక సిద్ధం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఒక్కో బస్సుకు రూ.35 లక్షల మేర ఆయా కంపెనీలకు నేరుగా సబ్సీడీ ఇస్తుంది. కేంద్ర గృహ పట్టణాభివృద్ధి వ్యవహారాలశాఖ వీటికి టెండర్లు పిలిచి , బస్ కంపెనీలను ఎంపిక చేసి ,వాటికి కి.మీ కు ఎంత ధర చొప్పున చెల్లించాలో నిర్ణయిస్తుంది. ఈ పథకం కింద పుణ్యక్షేత్రమైన తిరుపతికి అదనంగా 300 విద్యుత్ బస్సులను మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర గృహ, పట్టణాభివృద్ధి వ్యవహారాలశాఖ మంత్రికి లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తెచ్చిన విద్యుత్ వాహనాల విధానం 2024-29కి అనుగుణంగా 2029 నాటికి సంస్థలో అన్నీ విద్యుత్ బస్సులే నడపాలని భావిస్తున్నారు. అప్పటికల్లా ఆర్టీసీ సొంత బస్సులు 10155 అద్దెవి 2562 కలిపి మొత్తం 12717 బస్సులూ విద్యుత్‌వే ఉండాలని ప్రణాళిక రూపొందిస్తున్నారు. ప్రస్తుత మోటారు వాహన చట్టం ప్రకారం 15 ఏళ్లు దాటిన ప్రభుత్వ వాహనాలను తుక్కు గా మార్చాలి. వచ్చే ఐదేళ్లలో 2537 బస్సులకు 15 ఏళ్లుదాటుతుంది . వీటిని తుక్కుగా మార్చి , వాటి స్థానే విద్యుత్ బస్సులు తీసుకోనున్నారు. 12 లక్షల కి.మీ తిరిగిన ఏసీ బస్సులు 10 లక్షల కి.మీ తిరిగిన సూపర్ లగ్జరీ, అల్ట్రా డీలక్స్‌లు, 8 లక్షల కి.మీ నడిచిన ఎక్స్‌ప్రెస్‌లు. 6.5 లక్షల కి.మీ ప్రయాణించిన తిరుమల ఘాట్ సర్వీసులు, 8లక్షల కి.మీ పూర్తియిన మెట్రో ఎక్స్‌ప్రెస్‌లు, 12 లక్షలకి.మీ దాటిన పల్లెవెలుగు, 13 లక్షల కి.మీ తిరిగిన సిటీ ఆర్డినరీ బస్సులను పక్కన పెట్టాలి. వచ్చే ఐదేళ్లలో ఇలాంటివి 5731 బస్సులను పక్కనపెట్టనున్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా 53 బార్లకు నోటిఫికేషన్

**విజయవాడ.డిసెంబరు 17,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సంవత్సర కాలపరిమితితో రాష్ట్రవ్యాప్తంగా 53 బార్ల లైసెన్స్ ల కొరకు వేలము ద్వారా మంజూరు చేయనున్నట్లు మద్యనిషేద మరియు అబ్కారీ శాఖ కమిషనర్ నిశాంత్ కుమార్, ఐఏఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. =ఒక సంవత్సర కాల పరిమితితో గల బార్ల లైసెన్స్ లను అనగా 01.12.2024 నుండి 31.08.2025 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 53 బార్లకు వేలము నిర్వహిస్తున్నామని ఆసక్తి గల ఔత్సాహికులు ఈ వేలంలో పాల్గొనాలని కోరారు. లైసెన్స్ ఫీజు, నాన్ రిఫండబుల్ రిజిస్ట్రేషన్ ఛార్జీలు మరియు బిడ్ అమౌంట్ ను చెల్లించడంలో ఎవరైతే విఫలమయ్యారో వారి బార్లను వేలం ద్వారా ఔత్సాహికులకు ఇవ్వనున్నామన్నారు. బార్ల కేటాయింపు పూర్తిగా ఈ వేలం మరియు ఆన్ లైన్ లాటరీ పద్దతిలో జరుగుతుందన్నారు. బార్ల లైసెన్స్ ల కొరకు అభ్యర్థులు 1612 2024 వ తేదీ నుండి వారి పేర్లను నమోదు మరియు రిజిస్ట్రేషన్ ఆన్ లైన్ ద్వారా చేసుకోవాలని కోరారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ 22122024 తో ముగుస్తుందన్నారు. 50వేల జనాభా వరకు రూ. 5లక్షలు, 50వేల పైన 5 లక్షల లోపు జనాభా వరకు రూ. 7.5 లక్షలు, 5లక్షల జనాభా పైన ఉన్న నగరాలకు రూ. 10లక్షలు దరఖాస్తు రుసుంను(నాన్ రిఫండబుల్) ఈ నెల 23వ తారీఖు లోపు చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. ఈ నెల 24122024న ఆన్ లైన్ ప్రక్రియ ద్వారా హెచ్చు మొత్తంలో పాడుకున్న అభ్యర్థికి సదరు బార్ ను కేటాయించడం జరుగుతుందన్నారు. ఇతర వివరాలకు వెబ్ సైట్ ను సందర్శించాల్సిందిగా కోరారు. వెబ్ సైట్‌లో మరింత సమాచారం తీసుకోవచ్చున్నారు. సాధ్యకానప్పుడు 8074396416 నెంబర్ ను సంప్రదించాల్సిందిగా సూచించారు.

## మంత్రి లోకేశ్‌ను కలిసిన ఎమ్మెల్సీ గోపీమూర్తి

**విజయవాడ డిసెంబర్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉభయగోదావరి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇటీవల విజయం సాధించిన గోపీమూర్తి మరో శాసనమండలి సభ్యుడు కెఎస్ లక్ష్మణరావుతో కలిసి మంత్రి నారా లోకేశ్‌ను కలిశారు. ఈ సందర్భంగా గోపీమూర్తిని మంత్రి అభినందించారు. పాఠశాల విద్యావ్యవస్థలో తెస్తున్న సంస్కరణల గురించి వివరించారు. ఇందుకు సహకరించాలని కోరారు. అయితే ఉపాధ్యాయ సమస్యల పరిష్కరించాలని ఎం ఎల్‌సీలు ఇద్దరు విద్యామంత్రి నారా లోకేష్‌ను కోరారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించాలని, డీఎస్సీ నిర్వహించాలని కోరారు.

## జనవరి నుంచి తెలుగు రాష్ట్రాల్లో తిరిగే పాసింజర్ రైళ్లకు కొత్త నెంబర్‌లు!

**గుంతకల్లు రైల్వే.డిసెంబరు 17,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే పలు రైలు సర్వీసులకు 2025జనవరి 1 నుంచి ప్రస్తుతం అమలులో ఉన్న రైలు నెంబర్‌ల స్థానంలో కొత్త నెంబర్‌లను కేటాయిస్తున్నట్లు సంబంధిత ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. కాచిగూడ నుంచి మహబూబ్‌నగర్ వెళ్లే పాసింజర్ కొత్త నెంబర్ 67781, మహబూబ్‌నగర్ నుంచి కాచిగూడ వెళ్లే రైలు సర్వీసు కొత్త నెంబర్‌గా 67782గాను, కాచిగూడ-రాయచూర్-కాచిగూడ మద్య తిరిగే ప్రత్యేక రైలు సర్వీసులకు సంబంధించి 77647/48గా కొత్త నెంబర్‌లను కేటాయించారు. అలాగే గద్వాల నుంచి రాయచూరు వెళ్లే రైలు సర్వీసు కొత్త నెంబర్‌గా 67784, రాయచూరు నుంచి గద్వాల వెళ్లే పాసింజర్ రైలు కొత్త నెంబర్‌గా 67783, తిరుపతి నుంచి కాట్పాడి వెళ్లే రైలు కొత్త నెంబర్ 67207, తిరుపతి నుంచి కాట్పాడి వెళ్లే రైలు కొత్త నెంబర్ 67205, కాట్పాడి-తిరుపతి-కాట్పాడి మద్య తిరిగే ప్రత్యేక రైలు సర్వీసులకు సంబంధించి కొత్త నెంబర్‌గా 67208/09,క ాట్పాడి-తిరుపతిల మద్య తిరిగే రైలు సర్వీసులకు కొత్త నెంబర్లుగా 67206,672 10గా నిర్ణయించారు. గూడూరు-రేణిగుంట-గూడూరుల మద్య తిరిగే రైలు సర్వీసులకు 67203/04లను కేటాయించినట్లు తెలిపారు.

## ఆర్ 5 జోన్ లో పట్టాలు పొందిన వారికి సొంత ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు: మంత్రి నారాయణ

**విజయవాడ,డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలోని ఆర్ 5 జోన్ లో పట్టాలు పొందిన వారికి గుంటూరు,ఎన్టీఆర్ జిల్లాల్లో స్థలాలు మంత్రి నారాయణకేటాయిస్తామన్నారు ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం అమరావతిని నాశనం చేయాలనే ఉద్దేశంతో ఇష్టానుసారంగా వ్యవహరించి చింద న్నారు... త్వరలోనే అమరావతి రైతుల సమ స్యలు పరిష్కరిస్తామని స్పష్టం చేసారు.ఎన్నో ఏళ్లుగా పేదలకు సేవ చేస్తున్న ఎంజీఆర్ ట్రస్ట్ ను మంత్రి నారాయణ అభినందించారు... పేదల కోసం విద్య,వైద్య సేవలందించడాన్ని అభినందించారు..ప్రభుత్వం కూడా ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందిస్తున్నారు.. మంగళగిరిలో ఎయిమ్స్ ను గత టీడీపీ ప్రభుత్వంలోనే ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకున్నామని...రాబోయే రోజుల్లో ప్రఖ్యాత వైద్య సంస్థలు అమరావతికి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు మంత్రి... రాజధాని కోసం భూములిచ్చిన రైతులను గత ప్రభుత్వం అనేక ఇబ్బందులు పెట్టిందన్నారు మంత్రి నారాయణ..అయితే గత ప్రభుత్వం అమరావతి పనులు చేయలేదన్నారు.

18-12Pg5.qxd:18-12Pg5.qxd 1/1/02 6:08 AM Page 1



# రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశానికి ఓటింగ్




## 'వన్‌నేషన్ వన్ ఎలక్షన్' కోసం రాజ్యాంగ సవరణ బిల్లు

## 269 మంది అనుకూలం, 198మంది వ్యతిరేకం

### సభలో ప్రవేశపెట్టిన న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** 'వన్‌నేషన్ వన్ ఎలక్షన్' కోసం నిర్దేశించిన రాజ్యాంగసవరణ బిల్లును ఓటింగ్ మెజార్టీతో ఎన్డీయే సర్కారు లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఈబిల్లుకు అనుకూలంగా 269 మంది ఎంపిలు ఓటువేయగా 198 మంది వ్యతి రేకిస్తూ ఓటువేసారు. మెజార్టీ ఎంపిలు రాజ్యాం గసవరణ బిల్లుకు మద్దతు ఇవ్వడంతో న్యాయ శాఖమంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ మంగళ వారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ఆమోదం పొందడం ద్వారా పార్లమెంటు, అసెం బ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహణకు వీలు కలుగుతుంది. మొత్తం 461 ఓట్లలో మూడింట రెండొంతులమెజార్టీ అవసరం అవుతుంది. అంటే 307మంది మద్దతు రావాలి. అయితే ప్రభుత్వం 269 ఓట్లు మాత్రమే సాధించింది. ఇక విపక్షం 198ఓట్లు సాధించింది. వన్‌నేషన్ వన్ ఎలక్షన ప్రతిపాదన మూడింట రెండొంతుల మెజార్టీని సాధించడంలో విఫలం అయిందని కాంగ్రెస్ ఎంపి మాణిక్కం ఠాగూర్ ప్రకటించారు. అంతే కాకుండా ఓటింగ్‌కు సంబంధించిన స్క్రీన్‌షాట్‌ను కూడా ఆయన పోస్టు చేసారు. ఠాగూర్ సహచ ఎంపి శశిథరూర్ కూడా ఓటింగ్ గణాంకాలను లేవనెత్తుతూ మెజార్టీ కూడగట్టలేకపోయిందని విమర్శించారు. నిజానికి బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమికి 293 మంది ఎంపిలున్నారు. విపక్ష కాంగ్రెస్‌కూటమి ఇండియాకు 234 మంది ఉన్నారు. ఎన్డీయేకు ఉన్న పూర్తి బలం కూడా మెజార్టీకి సరిపోదు. అయినా కూడా పాలకపక్షం నియంతృత్వంతో బిల్లులను ప్రవేశపెడుతోందని అన్నారు. మెజార్టీ తగ్గుతున్నందువల్లనే బిజెపి మిత్రపక్షాలు వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌నుంచి నలుగురు ఎంపిలు, అకాలిదళ్ నుంచి ఒకరు మద్దతుని చ్చారు. దీనితో ప్రధాని మోడీకి మరో తొమ్మిది మంది ఓట్లు అవసరం అయ్యాయి. ఇందుకోసం వ్యూహాత్మకంగా వ్యవహరించిన బిజెపి ముందు బిల్లును ప్రవేశపెట్టి ఆ బిల్లును జాయింట్ పార్ల మెంటరీ కమిటీకి పంపిస్తున్నట్లు ప్రకటించింది. పార్టీ లోక్‌సభ సభ్యుల సంఖ్య ఆధారంగా ఈ కమిటీలో సభ్యులుంటారు. మంగళవారం మధ్యాహ్నం 129వ సవరణ బిల్లును లోక్‌సభలో న్యాయశాఖమంత్రి ప్రవేశపెట్టారు. విపక్షాల తీవ్ర నిరసనల నినాదాల మధ్య ఈ బిల్లు ప్రవేశ పెట్టారు. కాంగ్రెస్‌నుంచి మనీష్ తివారి, సమాజ్ వాది ఎంపి ధర్మేంద్రయాదవ్, టిఎంసి నుంచి కల్యాణ్ బెనర్జీ, డిఎంకె నుంచి టిఆర్ బాలులు ఈ బిల్లుప్రవేశ పెట్టిన తీరుపై విరుచుకుపడ్డారు. థాకరే శివసేన అధినేత ఉద్ధవ్‌థాకరే, ఎన్సీపీ శరద్‌పవార్ అధినేత శరద్‌చంద్ర పవార్‌లు కూడా ఈబిల్లును వ్యతిరేకించారు. టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ ఈ బిల్లుపై ఆగ్రహం వ్యక్తం చేసారు. రాజ్యాంగ మౌలిక స్వరూపస్వభావాన్నే ఈ సవరణ బిల్లు మార్చివేస్తోందని లౌకికతత్వ వ్యతిరేక కసరత్తు అని మరింత నియంతృత్వ పోకడలకు దారితీస్తుందని అన్నారు. ప్రతి 15 ఏళ్లకు పదివేలకోట్లుకావాలనడం అధిక వ్యయం కాదా? ఎక్కడ ఖర్చు కట్టడిచేసినట్లని చెప్పిన టిఆర్‌బాలు జెపిసికి నివేదించాలని డిమాండ్ చేశారు. బిజెపి మిత్రపక్షాలు తెలుగుదేశం, షిండే శివసేన,జెడియు నితీష్ కుమార్‌పార్టీలు సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఏకకా లంలో ఎన్నికలు జరుపుకున్న అనుభవం ఉం దని,సంపూర్ణ మద్దతిస్తున్నట్లు లావు శ్రీకృష్ణదేవ రాయలు అన్నారు. కేవలం ఎన్నికల ప్రక్రియలో సంస్కరణల కోసమే ఈ చట్టాలను తెస్తున్నామని దీనివల్లసులభతరం అవుతుందని, రాజ్యాంగా నికి,రాష్ట్రాలకు ఎలాంటి నష్టం ఉండబోదన్నారు.




## నిన్న పాలస్తీనా, నేడు బంగ్లాదేశ్ బ్యాగ్‌లు

### విన్నూత్నంగా ప్రియాంక గాంధీ సంఘీభావం

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** పార్లమెంటులో అరం గేట్రంచేసిన కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి, వాయ నాడు ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా రోజురోజుకూ కొత్త గెటప్‌తో వస్తున్నారు. ముం దురోజు పాలస్తీనా బ్యాగ్‌ను చేతధరించి వచ్చిన ప్రియాంక రెండోరోజు అంటే మంగళవారం బంగ్లాదేశ్ అని రాసి ఉన్న చేతిబ్యాగ్‌ను ధరించి పార్లమెంటు ఆవరణలో కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచారు. బంగ్లాదేశ్‌లో దాడులకు గురవు తున్న హిందూ, క్రిస్టియన్ మైనార్టీలకు న్యాయం చేయాలని డిమాండ్‌చేస్తూ ఈ బ్యాగ్‌లను ధరించి పార్లమెంటుకువచ్చారు. ఈచేతిబ్యాగ్‌లతోనే ఎంపిలు కూడా నిరసన ప్రదర్శననిర్వహించారు. బంగ్లాదేశ్ మైనార్టీల వెన్నంటే మేం అన్న నినా దాలు రాసి ఉన్న బ్యాగ్‌లు ధరించి ప్రదర్శనలో పాల్గొన్నారు. వాయనాడు ఎంపి ప్రియాంక గాం ధీ ఈఉదారంగా బ్యాగ్‌ను ధరించి పార్లమెంటులో కనిపించారు. ఆ బ్యాగ్‌పై బంగ్లాదేశ్‌లోని హిం దూ, క్రిస్టియన్ల వెన్నంటే మేం ఉంటామని నినా దాలు రాసి ఉన్నాయి. ముందురోజు పాలస్తీనా వాసులకు సంఘీభావం ప్రకటించిన ప్రియాంక మంగళవారం బంగ్లాదేశ్‌లోని హిందూ క్రిస్టియన్ మైనార్టీలకు సంఘీభావం ప్రకటించారు. జీరో అవర్‌లో కూడా ప్రియాంక మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో దాడులకు గురవుతున్న మైనార్టీలకు రక్షణ కల్పించాలని డిమాండ్‌చేసారు. బంగ్లాదేశ్ ప్రభుత్వంతో వెంటనే చర్చించి ఆ వర్గాలకు న్యాయం చేయాలన్నారు.

## రష్యా లెఫ్టినెంట్ జనరల్ హత్యలో ఉక్రెయిన్ హస్తం



**కీవ్, డిసెంబరు 17:** సాయుధ బలగాల్లో ఓ ఉన్న తస్థాయి అధికారి బాంబు పేలుడులో ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. జీవ రసాయన ఆయుధాల రక్షణ దళానికి చీఫ్‌గా ఉన్న లెఫ్టి నెంట్ జనరల్ ఇగోర్ కిరిలోవ్‌ను హత్య చేసింది తామేనని సెక్యూరిటీ సర్వీసెస్ ఆఫ్ ఉక్రెయిన్ (ఎస్‌బియు) వెల్లడించింది. స్పెషల్ ఆపరేషన్‌లో కిరిలోవ్‌ను అంతం చేశామని ఎస్‌బియు చెప్పి నట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. ఉక్రెయిన్ సైన్యంపై నిషేధిత రసా యన ఆయుధాల వినియోగానికి లెఫ్టినెంట్ జనరల్ కిరిలోవ్ అనుమతులు జారీ చేశారని ఉక్రెయిన్ ఇటీవల ఆరోపించింది. ఆయనను యుద్ధ నేరస్తుడిగా పరిగణిస్తున్నామని పేర్కొంది. ఇలా ప్రకటించిన కొన్ని గంటల్లోనే లెఫ్టినెంట్ జనరల్ లక్ష్యంగా దాడి జరిగింది. ఈ ఘటనలో కిరిలోవ్‌తోపాటు ఆయన సహాయకుడు ప్రాణాలు కోల్పోయారు. ఉక్రెయిన్‌పై దాదాపు మూడేళ్లుగా సాగుతున్న యుద్ధంలో రష్యా కోల్పోయిన అత్యంత సీనియర్ స్థాయి అధికారి ఈయనే కావడం గమనార్హం. ఇటీవల రష్యాకు చెందిన ఓ ఆయుధాల నిపుణుడు కూడా తన సొంత ఇంట్లో హత్యకు గురయ్యాడు.
2017 నుంచి రష్యా జీవ రసాయన ఆయుధాల రక్షణ దళానికి చీఫ్‌గా లెఫ్టినెంట్ ఇగోర్ కిరిలోవ్ కొనసాగుతున్నారు. ఉక్రెయిన్‌పై రసాయన ఆయుధాలను ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. డ్రోన్ల సహాయంతో ఉక్రెయిన్ సైని కులపై రసాయనాలు విడుదల చేస్తున్నారని, దీంతో అనేకమంది అనారోగ్యం బారినపడ్డారని ఉక్రెయిన్ భద్రతా విభాగం ఎస్‌బియు గతంలో పేర్కొంది. ఈ క్రమంలోనే జనరల్ కిరిలోవ్‌పై బ్రిటన్‌కూడా ఆంక్షలు విధించింది. రష్యా తర పున అసత్యప్రచారాలు చేస్తున్న వ్యక్తిగా పేర్కొం ది. అయితే, ఉక్రెయిన్‌పై రసాయన ఆయు ధాలను ఉపయోగిస్తున్నట్లు విన్పిస్తున్న వార్తలను ఖండి స్తోన్న రష్యా జెలెన్స్కీ సేనల ఈ తరహా దాడు లకు ప్రయత్నాలు చేస్తున్నాయని మండిపడింది. ఇదిలా ఉంటే, మాస్కోకు సమీపంలో రిజి యాన్స్కీ ప్రాస్పెక్టెలోని నివా సముదాయం వద్ద ఈ పేలుడు జరిగింది. ఓ స్కూటర్‌లో పేలుడు పదార్థాలు అమర్చినట్లు రష్యా దర్యాప్తు కమిటీ గుర్తించింది. ఈ పేలుడు ప్రదేశం అధ్యక్ష భవనం క్రెమ్లిన్‌కు కొంత దూరంలోనే ఉంది.

## వనౌటు ద్వీపంలో భారీ భూకంపం..ఎంబసీలు ధ్వంసం




**పోర్టువిలా, డిసెంబరు 17:** పసిఫిక్ ద్వీప దేశం వనౌటులో మంగళవారం భారీ భూకం పం సంభవించింది. దక్షిణ పసిఫిక్ మహాస ముద్రంలోఉన్న వనౌటు తీరంలో ఈ విపత్తు చోటు చేసుకుంది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 7.3గా నమోదైంది. దేశంలో అతిపెద్ద నగరమైన పోర్ట్‌విలాకు పశ్చిమాన 57 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్న ట్లు అధికారులు వెల్లడించారు. ఈ భూకంపం తర్వాత పలుమార్లు ఇదే ప్రాం తంలో 5.5 తీవ్రతతో ప్రకంపనలు సంభ వించాయి. కొన్ని సెకన్లపాటు తీవ్రంగా కంపిం చడంతో దేశవ్యాప్తంగా ప్రజలు భయాందోళనకు గురయ్యారు. భూకంపం ధాటికి పలుచోట్ల భవ నాలు నేలకూలాయి. పోర్ట్‌విలాలోని పలు దేశాల రాయబారకార్యాలయాలు ఉన్న భవనం తీవ్రంగా ధ్వం సమైంది. ఈ భవనంలోని గ్రౌండ్‌ఫ్లోర్‌లో అమె రికా, ఫ్రాన్స్ సహా పలు దేశాల ఎంబసీలు కార్యకలాపాలు సాగిస్తున్నాయి. భూకంపం వల్ల పైఅంతస్తులు కూలిపోవడంతో ఆ ఆఫీసులు భారీగా దెబ్బతిన్నాయి. దీంతో తమ కార్యకలా పాలను నిలిపి వేసినట్లు ఆయా ఎంబసీలు ప్రకటించాయి.
భూకంపం కారణంగా ఇప్పటివరకు ఒకరు మృతి చెందినట్లు తెలుస్తోంది. పలువురు గాయప డినట్లు సమాచారం. పూర్తి నష్టంపై ఇప్పుడే అంచనాకు రాలేమని అధికారులు చెబుతున్నారు. ప్రకంపనల నేపథ్యంలో ప్రభుత్వ వెబ్‌సైట్లు ఏవీ పనిచేయడంలేదు. పోలీసు స్టేషన్లు, ఇతర ప్రభుత్వ ఏజెన్సీల ఫోన్లు కలవడం లేదని పలు అంతర్జాతీయ మీడియాల్లో కథనాలు వెలు వడుతున్నాయి. భూకంపం సమయంలో ప్రజలు పరుగెడుతున్న దృశ్యాలు సామాజిక మాధ్య మాల్లో వైరల్‌గా మారాయి.
పసిఫిక్ మహాసముద్రంలోని 80 చిన్నచిన్న దీవుల సముదాయమే వనౌటు. ఇక్కడ 3.30 లక్షల మంది జనాభా ఉన్నారు. ఇది రింగ్ ఆఫ్ ఫైర్‌జోన్‌లో ఉండటంతో ఇక్కడ తరచూ ప్రకం పనలు సంభవిస్తుంటాయి. తాజా భూకంపంతో తీరంలో సునామీ హెచ్చరికలు కూడా జారీ చేశారు. అయితే, కొంతసేపటి తర్వాత వాటిని వెనక్కి తీసుకున్నారు.

## రేపు కాంగ్రెస్ ఎంపిలతో రాహుల్‌గాంధీ భేటీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ కెంపి రాహుల్‌గాంధీ ఈ నెల 19న తమ పార్టీ ఎంపిలతో భేటీ కాను న్నారు. పార్లమెంట్ హౌస్ అన్నెక్సేలో ఈ భేటీ జరగనుంది. వన్ నేషన్, ఎన్ ఎలక్షన్ బిల్లు, రైతులకు కనీస మద్దతు ధర, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం తదితర అంశాలపై పార్లమెంట్‌లో అనుసరించాల్సిన విధానంపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి ఉభయ సభల్లో వాయిదాల పర్వం కొనసాగుతున్నది. గౌతమ్ అదానీ అంశం, రైతులకు కనీస మద్దతు ధర తదితర అంశాలపై చర్చకు విపక్షాలు పట్టు బట్టడంతో సభలు వాయిదా పడుతూ వచ్చాయి. చివరకు ఈ నెల 13, 14 తేదీల్లో లోక్‌సభలో, ఈ నెల 16, 17 తేదీల్లో రాజ్యసభలో రాజ్యాం గంపై చర్చ జరిగింది. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 యేళ్ల పూర్తయిన సందర్భంగా పార్లమెంట్ ఉభయసభల్లో వాడీవేడి చర్చ జరిగింది. రాజ్యాంగాన్ని దేశ పరిస్థితులకు అనుకూలంగా మార్చకుండా కాంగ్రెస్ పాలకులు వందలకొద్ది సవరణలు చేస్తూ వచ్చారని ప్రభుత్వం విమర్శించింది. దేశం కోసం ఇంతవరకు ఏమీ చేయని బిజెపి మాకు రాజ్యాంగం గురించి పాఠాలు చెప్పడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ మండిపడింది. ఈ క్రమంలో ఈ నెల 19న రాహుల్‌గాంధీ కాంగ్రెస్ ఎంపిలతో భేటీ కానుండ డటం ప్రాధాన్యం సంతరించుకుంది. రాజ్యాం గంపై చర్చ జరిగిన రెండు రోజులు మినహా ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఇంతవరకు ఉభయ సభలు సజావుగా సాగలేదు. ఇకముం దైనా సభాకార్యకలాపాలు సజావుగా సాగు తాయా లేదా? అనేది అనుమానంగా ఉన్నది.

## అధినేతల చేతుల్లో కీలుబొమ్మను కానేకాను..

### ఎన్సీపీ అజిత్ వర్గంనేత చగన్ భుజబల్ అసమ్మతిగళం



**నాసిక్, డిసెంబరు 17:** మహారాష్ట్ర మహాయుతి లో లుకలుకలు పతాకస్థాయికి చేరుతున్నాయి. మొదటగా షిండేశివసేనలో సీనియర్ ఎమ్మెల్యే తనకు బెర్త్‌రాకపోవడంతో పార్టీలోని అన్ని పదవులకు రాజీనామాచేసిన సంగతి తెలిసిందే. మరో 24గంటలకే ఇపుడు అజిత్‌పవార్ ఎన్సీ ఎ లో బయలుదేరింది. సీనియర్ ఎన్సీపీ ఎమ్మెల్యే, సమతా పరిషద్ వ్యవస్థాపకుడు చగన్ బుజబల్ మంగళవారం పార్టీ అధ్యక్షుడు డిపూనయటి సిఎం అజిత్‌పవార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రఫుల్ పటేల్‌లను విమర్శించారు. నేనేమీ వారిచేతిలో బొమ్మను కాదని కీలుబొమ్మను అసలే కాదని భుజబల్ స్పష్టంచేసారు. అసెంబ్లీ శీతాకాల సమావేశాలకు వెళ్లకూడదన్న లక్ష్యంతోనే ఆయన మంగళవారం తన సొంత ప్రాంతం నాసిక్‌కు వెళ్లిపోయారు. అనేకమంది తన మద్దతుదారు లను కలిసిన చగన్ సమావేశం అయి ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతారని చెపుతున్నారు. ముఖ్యమంత్రి ఫడ్నవిస్ తనకు బెర్త్ ఇచ్చేందుకు సుముఖంగానే ఉన్నా అడ్డుకున్నది ఎవరన్నది తేల్చాల్సిందేనని చగన్ బాహాబాహీకి సిద్ధం అవుతున్నారు. అజిత్‌ఫవార్, ప్రఫుల్‌పటేల్‌లు తనతో మాట్లాడతామని చెప్పారని కానీ కనీసం తనను పిలవలేదని, అజిత్ లేదా ప్రఫుల్ కార్యా లయాల నుంచి ఎవ్వరూ కూడా తనను పిల వలేదని, నేనేమీ వారి చేతిలో కీలుబొమ్మను కాదని, నేను రాజీనామాచేస్తే తన నియోజకవర్గ ప్రజలకు నష్టం జరుగుతుందని, వారిచ్చిన ఆఫర్ మేరకు రాజ్యసభకు వెళితే తన ప్రజలను నష్టంచేసినవాడిని అవుతానన్నారు. వాళ్లిద్దరూ కూర్చోమంటే కూర్చుని, నిల్చోమంటే నిలుచునే వాడిని మాత్రం కాదని పార్టీ మొత్తం కార్యకర్త లందరితోను చర్చిస్తానని, తదుపరి ముం దుకువెళ్లే విషయమై మాట్లాడతానని చగన్ భుజబల్ అన్నారు. కేబినెట్ బెర్త్ ఇచ్చేందుకు తనపేరును ఎవరు తిరస్కరించారో ముందు స్పష్టం చేయాలన్నారు. ఏపార్టీలో అయినా పార్టీచీఫ్ నిర్ణయం తీసుకుంటారని, బిజెపికి ఫడ్నవిస్ అయితే షిండే సేనకు ఏక్‌నాథ్‌షిండే, ఎన్సీపీకి అజిత్‌పవార్‌లు మాత్రమే నిర్ణయాధి కారాలతో ఉంటారని భుజబల్ చెప్పారు. లోక్‌సభకు అడిగానని, నాపేరు లేదని, రాజ్యసభకు అడిగానని, తనపేరు అప్పుడు కూడా రాలేదన్నారు. పార్టీ ఎమ్మెల్యే మక్రంద్ పాటిల్ సోదరుడు నితిన్‌పాటిల్‌కు నామినేషన్ ఇచ్చారన్నారు. 40 ఏళ్లుగా తాను రాజకీయాల్లో ఉన్నానని ఆసమయంలోనే పార్టీ నాయకులు తనను రాష్ట్రానికఅ వసరమని, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయాలనికోరారన్నారు. పోటీచేసి గెలిచి చూపించానన్నారు. ఇపుడు పార్టీ తనకు రాజ్యసభ ఇస్తానంటున్నదని, మకరంద్‌పాటిల్‌కు కేబినెట్ పదవి ఇచ్చారని, ఆతని సోదరుడు నితిన్‌పాటిల్‌ను ఎంపిగా రాజీనామాచేయాలని కోరతామని చెపుతున్నారన్నారు. తమ ప్రాణా లను పణంగా పెట్టి యాలావా ప్రజలు తనను గెలిపించారని అలాంటి వారికి ఎలా నష్టం చేస్తా నని మండిపడ్డారు. ప్రతి ఒక్కరికీ మంత్రిపదవి పొందాలనే ఉంటుందని, తన సమస్య కేబినెట్ బెర్త్‌గురించి కాదని, తనను కించపరిచిన తీరు, అవమానించిన తీరే తనకు బాధకలిగిస్తోంద న్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తనంత తానుగా చగన్‌భుజబల్ నాసిక్ సీటునుంచి పోటీ చేస్తారని భావించారని,అన్ని ఏర్పాట్లు జరిగా యని, మద్దతదారులు వచ్చితనను కలిసారని, ఒక నెలరోజులు సమయం గడిచిన తర్వాత నాసిక్‌నుంచి తనపేరును ఉపసంహరిస్తున్నట్లు చెప్పారని భుజబల్ తనకు పార్టీ ఎలా గిఫ్ట్ ఇచ్చిందో చెప్పుకుంటూ వాపోయారు.

## తోషాఖానా కేసులో ఇమ్రాన్‌కు బెయిల్ పొడిగింపు




**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఆయన భార్య బుష్రా బీబీకి రెండో తోషాఖానా కేసులో మంజూరుచేసిన బెయిల్‌ను జనవరి ఏడోతేదీవరకూ పొడిగించింది. 72 ఏళ్ల క్రికెట్‌నుంచి రాజకీయాల్లోకి వచ్చిన ఇమ్రాన్ ఖాన్‌పై మరికొన్ని కేసులు విచారణ జరుగు తున్నాయి. ఆయన భార్యను గత అక్టోబరులోనే విడుదలచేసారు. ఇస్లామా బాద్ హైకోర్టు ఆమె బెయిల్ అభ్యర్థనను మన్నించింది. అలాగే ఇస్లా మాబాద్ కేంద్రంగా ఉన్న జిల్లాకోర్టున్యాయమూర్తి ముహ్మద్ అఫ్జల్ ముజోకా ఈబెయిల్‌పిటిషన్లను విచారించి బెయిల్‌ను పొడిగించారు. ప్రధాన మంత్రికి విదేశాలనుంచి అందిన విలువైన బహు మతులను తక్కువ మొత్తం ముట్టచెప్పి నిబం ధనలకు విరుద్ధంగా వాటిని ప్రైవేటు వ్యక్తులకు అధికధరలకు విక్రయించారన్న అభియోగాలు ఇమ్రాన్‌పై ఉన్నాయి. వాస్తవానికి ఈ విదేశీ విలువైన బహుమతులను తోషాఖానాలో డిపాజిట్ చేయాలి. ఈకేసులో భార్యాభర్తలిద్దరినీ చేర్చారు. ప్రత్యేక జడ్జి షారూక్ అర్జుమండ్ వారిద్దరిపైనా ఉన్న ఛార్జిషీట్‌ను కోర్టులో చదివి వినిపించారు. ఇద్దరిని చేర్చినతర్వాత ఈ కేసు విచారణనను డిసెంబరు 18కి వాయిదావేసారు. ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ మొత్తం 28 మంది సాక్షుల్లో నలుగురిని హాజరుపరుస్తామని చెప్పింది. సౌదీ అరేబియా పర్యటనకువెళ్లినపుడు మాజీ ప్రధానికి బుల్గారీ ఆభరణాల సెట్‌ను బహుమతిగా ఇచ్చారు. వాటిలో వేలి ఉంగరం, బ్రాస్‌లెట్, నెక్లెస్, చెవిరింగులు కూడా ఉన్నాయి. వీటి విలువ పాకిస్తానీ కరెన్సీలో సుమారు 75.7 మిలియన్‌రూపాయలుగా ఉంది. అయితే ఈ దంపతులు వీటి విలువను కావాలనే తక్కుచేసి చూపించారని, దీనివల్ల 32.9 మిలియన్ రూపా యలు ఖజానాకు నష్టం కలిగించారని ఆరోపిం చారు. ప్రభుత్వం గద్దెదిగిన తర్వాత ఇమ్రాన్‌పై కొన్ని డజన్లకొద్దీకేసులు నమోదయిన సంగతి తెలిసిందే. వాటిలోనే కొన్ని ఇపుడు విచారణకు వస్తున్నాయి. వాటిలో ఈ తోషాఖానా కేసు కూడా ఉంది.

## భావ్‌నగర్‌హైవేపై ప్రమాదం ఆరుగురు మృతి, పదిమందికి గాయాలు

**భావ్‌నగర్, డిసెంబరు 17:** ప్రైవేటు బస్సు డంపర్‌ట్రక్‌ను ఢీకొనడంతో ఆరుగురు చనిపోగా మరో పదిమందికి తీవ్ర గాయాలయ్యాయి. గుజ రాత్‌లోని భావ్‌నగర్‌జిల్లా హైవేపై మంగళవారం ఉదయం ఈ ఘోర ప్రమాదం జరిగింది. త్రాపాజ్ గ్రామం వద్ద ఉదయం ఆరు గంటలకు జరిగిన ఈప్రమాదంలో బస్సుకు తీవ్రనష్టం జరిగింది. మహువానుంచి భావ్‌నగర్‌కు ఈ బస్సు వెళుతున్నట్లు ఎస్పీ హర్షద్‌పటేల్ తెలి పారు. ఈ బస్సు డంపర్‌ట్రక్కును వెనుక నుంచే వచ్చి ఢీకొట్టింది. తీవ్ర గాయాలపాల యినవారికి సమీపంలోని ఆసుపత్రిలో చికిత్స జరుగుతున్నదని, వారంతా ప్రమాదంనుంచి కోలుకుంటున్నారని అన్నారు. బస్సు కుడివైపు ముందుభాగంతీవ్రంగా దెబ్బతిన్నదని అందువల్ల ఎక్కువ మంది చనిపోయారని ఎస్పీ తెలిపారు.

## సమాజంలో ప్రతికూల అంశం ఒకటి జరిగితే 40 రెట్లు మంచి జరుగుతోంది

### ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్



**ముంబయి, డిసెంబరు17:** ప్రతి ఒక్కరు ఇగోను పక్కన పెట్టాలని లేకపోతే అగాధంలో పడిపోతారని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ హితవు పలికారు. శాశ్వతమైన ఆనందాన్ని గుర్తించినప్పుడే నిస్వార్థమైన సేవ చేస్తారని, అదే ఇతరులకు సహాయపడే ధోరణిని పెంచుతుందని అన్నారు. మహారాష్ట్రలో జరిగిన ఓ కార్యక్ర మంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సమాజంలో ప్రతిదీ తప్పుగా జరుగు తోందనే అభిప్రాయం కూడా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో ఒక ప్రతికూల అంశం జరిగితే దానికి 40 రెట్లు మంచి కార్యక్రమాలు జరుగుతున్నాయి. సానుకూల అంశాల గురించి అవగాహన కల్పించడం అవసరం. సేవ అనేది సమాజంలో శాశ్వతమైన నమ్మకాన్ని పెంచుతుంది. రామకృష్ణ పరమహంస అభిప్రాయం ప్రకారం మనలో రెండు 'నేను'లు ఉంటాయి. ఒకటి ముడిపదార్థం కాగా, మరొకటి పరిపక్వత చెందినది. పరిపక్వతతో కాకుండా ముడిపదార్థం గానే ఉంటా మంటే అగాధంలో పడిపోతాం అని అన్నారు. అలాగే అన్ని వర్గాల సాధికారతే దేశం అభి వృద్ధిని నిర్ధారిస్తుందని తెలిపారు. దేశ పురోగతికి దోహదపడేలా యువతను తీర్చిదిద్దాలని సూచించారు. గతంలో భగవత్ ఈ తరహా వ్యాఖ్యలు చేశారు. దేవుళ్లమని మనకు మనం స్వయంగా ప్రకటించుకోకూడదని ఆ విషయాన్ని ప్రజలే నిర్ణయిస్తారు. కొంతమంది మెరుపులా మెరవాలని కోరుకుంటారు. కానీ పిడుగు పడిన తర్వాత మరింత చీకటిగా మారుతుందని గుర్తించరు అని నేతలను ఉద్దేశించి అన్నారు.

## బిజెపిలో సంస్థాగత ఎన్నికల ప్రక్రియ జోరు

### వచ్చే ఫిబ్రవరికల్లా నడ్డా స్థానంలో కొత్త అధ్యక్షుడు



**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** బిజెపిలో సంస్థాగత ప్రక్రియ జోరందుకుంది. కొత్త అధ్యక్షుడి నియా మకం అనివార్యం అవుతోంది. జోడుపదవుల నిర్వహణ బిజెపిలో విరుద్ధం కావడంతో ఇపుడు పార్టీజాతీయ అధ్యక్షుడుగాను, కేంద్ర ఆరోగ్య మంత్రి గాను కొనసాగుతున్న జగత్‌ప్రకాష్ నడ్డా కొనసాగుతున్నారు. అందువల్ల ఇపుడు కొత్త అధ్యక్షుడి నియామకం అనివార్యం అవుతోంది. ఇందుకోసం రాష్ట్రాల్లో సంస్థాగత ప్రక్రియ జోరం దుకుంది. 60శాతం బిజెపి రాష్ట్ర అధ్యక్షుల పదవీకాలాలుముగిసాయి. వీటన్నింటికీ జనవరి లోనే ఎన్నికలు నిర్వహించి ఫిబ్రవరికల్లా జాతీ య అధ్యక్షుడిని ఎన్నుకోవాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారు. అన్ని సజావుగా సాగితే బిజెపి జాతీయ అధ్యక్షుడిగా నడ్డాస్థానంలో కొత్తవ్యక్తి వస్తారు. తెరపైకి పలువురి సీనియర్ల పేర్లు ఉన్నప్పటికీ మహిళా నేతలు కూడా ఈ రేసులోకి వస్తున్నారు. కేంద్ర మంత్రిగా పనిచేసిన స్మృతి ఇరాని, రాజస్థాన్‌మాజీ సీఎం వసుంధరరాజే పేర్లు ఉన్నాయి. ఇప్పటికే బిజెపిలో పటిష్టంగా విధులు నిర్వహిస్తున్న వినోద్‌తావ్డేపేరు కూడా వస్తోంది. ఇక మధ్యప్రదేశ్‌కు ప్రాధాన్యతనిస్తే కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌చేత రాజీనామాచేయించి ఆ పదవిని కట్టబెడతారన్న ప్రచారం కూడా సాగుతోంది. పలు రాష్ట్రాలకు ఇన్‌ఛార్జిగా పనిచేసిన మరో సీనియర్ నాయకుడు సునీల్ బన్సాల్‌లు కూడా ఈ పదవికోసం ఆశప డుతున్నట్లు సమాచారం. రాష్ట్రాల్లో పోలింగ్ ప్రక్రియ జనవరిలోనే పూర్తయిపోతుంది. దీనితో ఫిబ్రవరి నెలాఖరుకల్లా నడ్డాస్థానంలో కొత్త అధ్యక్షుడు రానున్నారు. 2020లో నియమితుల యిన జెపినడ్డా మూడేళ్ల పదవీకాలం పూర్తి అయినా లోక్‌సభ, కొన్ని అసెంబ్లీల ఎన్నికలు కావడంతో ఆయన పదవీకాలాన్ని పొడిగించారు. అంతేకాకుండామూడోసారి మోడీ ప్రభుత్వం వచ్చినతర్వాత ఆయన్ను కేంద్రకేబినెట్‌లోకి కూడా తీసుకున్నారు. దీనితో నడ్డాస్థానంలో కొత్త అధ్యక్ష ఎన్నిక అనివార్యం అయింది. జెపినడ్డా హయాంలో పార్టీ జాతీయ స్థాయిలోకార్యక్ర మాలు సజావుగానే కొనసాగించింది. ప్రతిపక్ష రాష్ట్రాల్లో పర్యటించి పార్టీకి పునరుత్తేజం కల్పించడంలో నడ్డా కీలకంగా వ్యవహరించారు. అనూహ్యంగా కేంద్ర మంత్రిపదవినుంచి తప్పిం చి మళ్లీ నడ్డాకే ఆ పదవిని అప్పగించినా ఆశ్చ ర్యంలేదని బిజెపి నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

## మణిపూర్‌లో సిఎం ప్రైవేట్ నివాసం వద్ద బాంబు.. నిర్వీర్యం చేసిన పోలీసులు

**ఇంఫాల్, డిసెంబరు 17:** మైతేయ్, కుకీ తెగల మధ్య చెలరేగిన ఘర్షణల తో ఈశాన్య రాష్ట్రం మణిపుర్ ఏడాదిన్నరగా అతలాకుతలమవుతూనే ఉంది. పటుచోట్ల హింసాత్మక ఘటనలు, బాం బుదాడులు, ఆందోళనలతో అట్టుడుకుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా ముఖ్యమంత్రి నివాసం వద్దే బాంబు కనిపించడం తీవ్ర కలకలం సృష్టించింది. మణిపుర్‌లోని కొయిరెంగేయ్ ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌కు ప్రైవేట్ నివాసంఉంది. ఈ ఇంటికి కొన్ని మీట ర్ల దూరంలో మంగళవారం తెల్లవారుఝామున ఓ మోర్టార్ బాంబును గుర్తించారు. దీంతో స్థాని కులు భయాందోళనకు గురై పోలీసులకు సమా చారమిచ్చారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు బాంబును నిర్వీర్యం చేశారు. అయితే ఘటన సమయంలో సిఎం నివాసంలో లేరని సమాచారం.

## విస్కాన్సిన్ మాడిసన్ స్కూలులో కాల్పులు: ఐదుగురు మృతి




**విసాన్సిన్, డిసెంబరు 17:** అగ్రరాజ్యం అమెరికా లో మరోసారి తుపాకుల మోత మోగింది. విస్కాన్సిన్‌లోని మాడిసన్‌లో ఉన్న అబండంట్ క్రైస్తవ పాఠశాలలో కాల్పులు చోటుచేసు కున్నా యి. 12వ తరగతి చదువుతున్న ఒక అమ్మాయి ఈ ఘటనకు కారణమైనట్లు పోలీసులు తెలి పారు. ఈ కాల్పుల్లో ఐదుగురు చనిపోయారు. మరో ఐదుగురు గాయపడ్డారు. వారిని స్థానిక ఆసుపత్రులకు తరలించారు. నిందితురాలు మృతుల్లో ఉందని పోలీసులు తెలిపారు. మృ తులు విద్యార్థులా లేదా సిబ్బందా అనే విషయం తెలియాల్సి ఉంది. కాల్పులు ఘటనకు సం బంధించి దేశాధ్యక్షుడు బైడెన్‌కు అధికారులు సమాచారం అందించారు. 400 మంది విద్యా ర్థులు చదువుతున్న పాఠశాలలో కాల్పుల ఘటనతో ఒక్కసారిగా భయాందోళనలు చోటు చేసుకున్నాయి. భారీ ఎత్తున పోలీసులు వాహా నాలు, అంబులెన్స్, ఫైరింజన్లు పాఠశాలలో మొహరించాయి. ఘటనపై మాడిసన్ పోలీసులు దర్యాప్తుచేపట్టారు. తాజా ఘటనతో అగ్రరాజ్యం లో మరోసారి తుపాకి సంస్కృతిపై చర్చ సాగింది. తుపాకీ నియంత్రణ పాఠశాలలభద్రత యుఎస్‌లో ప్రధాన రాజకీయ సామాజిక సమ స్యగా మారింది. ఇటీవల కాలంలో అమెరికాలో పాఠశాలల్లో కాల్పుల ఘటనలు పెరుగుతూ వస్తున్నాయి. ఈ ఏడాదిలో మొత్తం 322 కాల్పుల ఘటనలు చోటుచేసుకున్నట్లు తేలింది.

## అమృత్‌సర్ పోలీస్‌స్టేషన్ సమీపంలో పేలుడు, తమ పనేనంటూ గ్యాంగ్‌స్టర్ జీవన్ ఫౌజీ పోస్ట్



**పంజాబ్, డిసెంబరు 17:** పంజాబ్‌లో పేలుడు కల కలం సృష్టిస్తోంది. అమృత్‌సర్‌లోని పోలీస్‌స్టేషన్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఒక్క సారిగా పెద్ద శబ్దం రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం తెల వారుఝామున 3 గంటలకు పోలీస్‌స్టేషన్ సమీ పంలో పేలుడు సంభవించింది. అయితే స్టేషన్ లో ఎటువంటి పేలుడు జరగలేదని ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని పోలీసులు స్పష్టం చేశారు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీ సులు దర్యాప్తు ప్రారంభించారు. మరోవైపు ఈ పేలుడు తమ పనేనంటూ జర్మనీకి చెందిన గ్యాం గ్‌స్టర్ జీవన్ ఫౌజీ సామాజిక మాధ్యమాల్లోపోస్ట్ చేశారు. దీంతో పోలీసులు 10 మంది అను మానితులను అదుపులోకి తీసుకుని విచారి స్తున్నారు. ఇదిలా ఉండగా ఈ నెల 4న అమృ త్‌సర్‌లోని మజితా పోలీస్‌స్టేషన్‌లోనూ పేలుడు సంభవించింది. రాష్ట్రంలోని పోలీస్‌స్టేషన్‌లలో ఇటువంటి ఘటనలు చోటుచేసుకోవడం ఇది ఆరోసారి కావడం గమనార్హం.

# ఏపీని వణికిస్తున్న అల్పపీడనం

(మొదటి పేజీ నుంచి)

భారీ వర్షాలు కురుస్తాయని విశాఖ తుఫాను హెచ్చరికల కేంద్రం తెలియజేసింది. బుధవారం విశాఖపట్నం, విజయనగరం,కాకినాడ జిల్లాలలో భారీ నుంచి అతిబారి వర్షాలు కురియ నున్నాయి. అలాగే కృష్ణ, బాపట్ల, ప్రకాశం జిల్లాలో బుధ,గురువారాలలో ఒక మోస్తరు నుంచి భారీ, మరికొన్ని చోట్ల అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలియజేసింది. గురువారం అనకాపల్లి, కాకినాడ, విశాఖపట్నం, విజయనగరం ప్రాంతాలలో ఉరుములతో కూడిన జల్లులు మొదలుకొని భారీ వర్షాలు కురియనున్నాయి. మత్స్యకారులు చేపట వేటకు వెళ్లకూడదని హెచ్చరించింది. అలాగే తీరప్రాంత గ్రామాల్లో సముద్రపు అలల తాకిడి ఎక్కువగా ఉంటుందని, ఆయా ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేసింది. అదేవిధంగా భారీ వర్షాల కారణంగా ముంపు ప్రాంతాలను ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవాలని అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# కోతకు గురవుతున్న విశాఖ సముద్ర తీరం



(మొదటి పేజీ నుంచి)

ఆందోళన చెందుతున్నారు. గతంలో సముద్ర తీరం కోతకు గురైనప్పటికీ, ఇంత పెద్ద ఎత్తున కోతకు గురికావడం ఎప్పుడు జరగలేదు. తీరం వెంబడి నిర్మించిన గోడ కింద రాళ్లు కూడా ఈసారి కెరటాలు తాకిడికి బయటకు రావడం పట్ల స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

# రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేస్తాం



(మొదటి పేజీ నుంచి)

6,688 గ్రామాల్లో రీ సర్వే జరిగిందని, అక్కడ కొన్ని తప్పులు దొర్లాయని వాటిని సరి చేసేందుకు వీలుగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజల ఆమోదంతో, సంక్లిష్టమైన ప్రక్రియలను సరళతరం చేస్తూ మరళా రీ-సర్వేను కొనసాగిస్తామని మంత్రి స్పష్టం చేశారు. తాజాగా మరొక తొమ్మిది వేల గ్రామాల్లో రీ-సర్వే చేసేందుకు ప్రణాళికలు తయారు చేశామన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తోన్న రెవెన్యూ సదస్సుల్లో సుమారు 2.80 లక్షల వినతులు వచ్చాయన్నారు. వీటిలో అధిక శాతం రిజిస్ట్రేషన్, రెవెన్యూ అంశాలకు సంబంధించే ఉన్నాయని తెలిపారు. గతంలో చేసిన రీ-సర్వే ప్రక్రియలో తప్పిదాలు జరిగాయని, ఈ సారి అలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్త వహిస్తామని పేర్కొన్నారు. రీ-సర్వేకు సంబంధించి ప్రతి అంశాన్నీ ప్రజల ముందు ఉంచుతామని, ఎస్.ఎం.ఎస్.లు, ఫోన్ కాల్స్ రూపంలో సమాచారం అందిస్తామని పేర్కొన్నారు. ప్రతి గ్రామ, వార్డు సచివాలయం పరిధిలో రెవెన్యూ పరమైన అంశాలను, భూముల వివరాలను, మ్యాపులను డిస్ప్లేలో పెడతామని వెల్లడించారు. భవిష్యత్తులో రెవెన్యూ పరమైన సమస్యలు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపతామని మంత్రి పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సుల్లో అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు కూడా భాగస్వామ్యం కావాలని, విజయవంతం చేయాలని ఈ సందర్భంగా మంత్రి విజ్ఞప్తి చేశారు.

**విశాఖ ఐటీ హబ్..**

**ఇక్కడ సమస్యలు రాకుండా చూడాలి**

విశాఖ నగరం మంచి ఐటీ హబ్ అని.. ఇక్కడ రెవెన్యూ పరమైన సమస్యలు రాకుండా జాగ్రత్త వహించాలని రెవెన్యూ మంత్రి సూచించారు. ఫ్రీ హోల్డ్ విషయంలో జాగ్రత్త వహించాలని, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ సులభతరంగా జరిగేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. ప్రజాప్రతినిధులు, సాధారణ పౌరులు ఇచ్చే వినతులకు సత్వర పరిష్కారం చూపాలని, ప్రజల పట్ల అధికారులు సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు.


**కోర్టు కేసుల విషయంలో త్వరితగతిన స్పందించాలి**


రెవెన్యూ పరమైన అంశాలు, భూముల వివాదాలకు సంబంధించి ఉన్న కోర్టు కేసుల్లో అధికారులు త్వరితగతిన స్పందించాలని, సంబంధిత చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి(రెవెన్యూ) ఆర్.పి. సిసోడియా సూచించారు. ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ప్రస్తావించిన అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లు త్వరితగతిన చర్యలు చేపట్టి నివేదించాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్లో వచ్చే వినతులకు నాణ్యమైన పరిష్కారం చూపాలని సూచించారు.

**ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు**

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ఆధ్వర్యంలో జరిగిన కాన్ఫరెన్స్ లో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పలు అంశాలపై మాట్లాడారు. ఆయా జిల్లాల పరిధిలో ఉన్న రెవెన్యూ సమస్యలను ప్రస్తావించారు. 22ఏ జాబితా విషయంలో సడలింపులు తీసుకురావాలని, దేవాదాయ, ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. పట్టా భూముల క్రమబద్ధీకరణ, ప్రాజెక్టులు చేపట్టిన ప్రాంతాల్లో నష్ట పరిహారాలు అందజేత, ఇనాం భూములు, పట్టా భూముల క్రమబద్ధీకరణ విషయంలో సరళతర విధానాలు అనుసరించాలని కోరారు. మ్యుటేషన్ ప్రక్రియపై, సాధా బై నామా విధానంపై పునరాలోచన చేయాలని అభిప్రాయపడ్డారు. సమావేశంలో , ప్రభుత్వ విప్ లు గణబాబు, వేపాడ చిరంజీవి రావు, ఎమ్మెల్సీలు దువ్వారపు రామారావు, సురేష్ బాబు, రఘురాజు, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ బాబు, సుందరపు విజయ్ కుమార్, బండారు సత్యనారాయణ, పంచకర్ల రమేష్ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు, పార్వతీపురం ఎమ్మెల్యే విజయ చంద్ర, శ్రీకాకుళం జిల్లాలోని ఎమ్మెల్యేలు కూన రవికుమార్, గోండు శంకరరావు, నడుకూటి ఈశ్వరరావు, మామిడి గోవింద రావు, గౌతు శిరీష, విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి భాగస్వామ్యమయ్యారు. విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎస్. హరేంధిర ప్రసాద్, అనకాపల్లి కలెక్టర్ విజయ్ కృష్ణన్, పార్వతీపురం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, విజయనగరం జిల్లాల కలెక్టర్లు శ్యామ్ ప్రసాద్, స్వప్నిల్ దినకర్ పుండర్కర్, దినేశ్ కుమార్, బీఆర్ అంబేద్కర్, విశాఖ జేసి మయూర్ అశోక్, అనకాపల్లి జేసి జాహ్నవి, విశాఖపట్నం జిల్లా రెవెన్యూ అధికారి బి.హెచ్. భవానీ శంకర్, ఆర్డీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో బీచ్ రోడ్లో.. నేవల్ హెలికాప్టర్ మ్యూజియం





(మొదటి పేజీ నుంచి)

తీసుకువచ్చిన హెలికాప్టర్లో కి వీఎంఆర్డీఏ చైర్మన్, కమిషనర్లు వెళ్లి పరిశీలించారు. నేవల్ హెలికాప్టర్ మ్యూజియంతో పాటు మల్టి లెవల్ కార్ పార్కింగ్ ప్రాజెక్టు పనులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూవిశాఖ పర్యాటక అభివృద్ధిలో భాగంగా నేవల్ హెలికాప్టర్ మ్యూజియం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మల్టి లెవల్ కార్ పార్కింగ్ ప్రాజెక్టు కూడా త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాం అని తెలియజేశారు.నిర్మాణ పనుల విషయంలో రాజీ పడవద్దని ప్రణవ గోపాల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# విశాఖ్‌లో రివర్ మొదటి స్టోర్ ప్రారంభం

విశాఖపట్నం, డిసెంబర్, 17, ప్రభాతవార్త




బెంగళూరుకు చెందిన ఎలక్ట్రిక్ స్కూటర్ల తయారీ సంస్థ రివర్ డెస్టినీ సిటీ విశాఖలో తమ మెఉదటి స్టోర్‌ను పెదవాల్తేర్ మెయిన్‌రోడ్డు లో ప్రారంభించింది. ఈసందర్భంగా రివర్ స్టోర్ హెడ్ అరవింద్ మణి మాట్లాడుతూ ఇది ఇండీ స్కూటర్లు యాకెసరీస్ సరుకులతో సహా రివర్ వారి అన్ని ఆఫర్లను ప్రదర్శిస్తుందన్నారు. విస్టీర్ణంలో శ్రీరామ్ మెఆటార్స్ సహకారంతో ఈస్టోర్ ను ప్రారంభించామన్నారు. డెలివరీ కస్టమర్లకు ప్రత్యేకమైన ఇండీ స్కూటర్ తాలుకా సేవలు అందిస్తామన్నారు. విశాఖ నుంచి మాకు చాలా ఫ్రీ ఆర్డర్లు వచ్చాయన్నారు. రివర్‌స్టోర్ ను ఏపీ రాష్ట్రానికి తీసుకురావడానికి సంషిస్తున్నామని రివర్ ఇండీని ఒక విలక్షణమైన వాహనంగా అందించడం తమ లక్ష్యం అన్నారు. వచ్చే రెండు నెలల్లో కోయంబత్తూరు హుబ్లీ కొచ్చి, బెల్గాం వేలూరు, మైసూరు ఉప్పల్: లలో స్టోర్లను ప్రారంబించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 2025మార్చి నాటికి దేశవ్యాప్తంగా 25రివర్ స్టోర్లను ఏర్పాటు చేయాలని బావిస్తున్నాం అని చెప్పారు. టెస్ట్ రైడ్‌లు చేయవచ్చునని మర్కండెజ్ ద్వారా బ్రౌజ్ చేయవచ్చు అని చెప్పారు. టెస్ట్ రైడ్స్ కోసం తమ స్టోర్ ను నేరుగా గాని డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.రిడ్కెర్‌విర్.ఇన్ లో కానీ సందర్శించాలని కోరారు.

# కోరమాండల్ ఇంటర్నేషనల్ మహీంద్రా క్రిష్ ఇ ఎంఓ యు

విశాఖపట్నం, డిసెంబర్, 17, ప్రభాతవార్త

భారతదేశపు సుప్రసిద్ధ వ్యవసాయ పరిష్కారాల ప్రదాత కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ మహీంద్రా అండ& మహీంద్రా లిమిటెడ్ ఫార్మ్ ఎక్విప్‌మెంట్ సెక్టార్ బిజినెస్ విభాగం క్రిష్ ఇ ఈరోజు కోరమాండల్ డ్రోన్ స్ప్రేయింగ్ సేవ, గ్రోమెఆర్ డ్రైవ్ ను భారతీయ రైతుల వద్దకు తసీఉకువెళ్ళటానికి వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని చేసుకున్నట్లు ప్రకటించాయి. ప్రస్తుతం ఏడు కీలక రాష్ట్రాలు ఏపీ తెంగాణ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర , మధ్యప్రదేశ్ ఉత్తరప్రదేశ్ కార్యకలాపాలను నిర్వహిస్తున్న గ్రోమర్ డ్రైవ్ కార్యకలాపాలకు ఆర్‌టిపిఓ శిక్షణ పొందిన పైలట్‌ల బృందం మద్దతు ఇస్తుందన్నారు. కోరమాండల్ డ్రోన్‌సేవలు విపణిలో ప్రత్యేకంగా ఉంచబడ్డాయిని డ్రోన్ సరఫరా, పైలట్ శిక్షణ సేవా మద్దతు కోసం దాని అనుబంద సంస్థ ధక్ష ఆన్ మ్యానెడ్ సిస్టమ్స్ మద్దతు ఇస్తుందన్నారు. ఈ ఏకీకరణ, ఈ అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌లో పోటీ పరంగా కోరమాండల్ ను ముందు ఉంచుతుందని రైతుల ఆదాయాన్ని స్థిరంగా పెంచడం విస్తృత వ్యవసాయ వాల్యూచెన్‌కు ప్రయెఆజనం చేకూర్చడం లక్ష్యంగా మహీంద్రా ఎఫ్ఈఎస్ అందించే ఇతర సాంకేతికత ఆధారిత వ్యవసాయ పరిష్కారాలతో పాటుగా క్రిష్ ఇ ఖేతీ కే లియేఆయాప్ ద్వారా ఈ సేవలను పొందేందుకు ఈ భాగస్వామ్యం మరిన్ని అవకాశాలను అందిస్తుంది

# జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు-2024



విశాఖపట్నం, డిసెంబర్, 17, ప్రభాతవార్త

జాతీయ ఇంధన పోదుపు వారోత్సవాలు సందర్భంగా మంగళవారం అల్లూరి సీతారామరాజు నగర్‌లో అల్లూరి సీతారామరాజు కమ్యూనిటీ హాల్‌లో డ్వాక్రా సిఓ రత్నకుమారి ఆద్వర్యంలో డ్వాక్రా మహిళ సభ్యులు తో నిర్వహించిన కార్యక్రమం లో ఏపిఈపీడీసిఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ జి శ్యామ్‌బాబు ఎక్టిక్యూటివ్ ఇంజనీర్ బి కె నాయుడు, డిప్యూటీ ఈఈ శివ సత్యనారాయణ, మురళినగర్ ఏఈ ఎం రాజేష్& ఇతరేఈ లు , సిబ్బంది పలుగునారు. ఈకార్యక్రమంలో విద్యుత్ పొదుపు , సోలారు రూఫ్ టాప్ మీద అవగాహన కల్పించడం జరిగింది.

# మంత్రి సత్యప్రసాద్‌ని ఘనంగా సత్కరించిన గౌడ రాష్ట్ర ఫైనాన్స్ ఏపి గౌడ సంఘం

విశాఖపట్నం, డిసెంబర్, 17, ప్రభాతవార్త



విశాఖ నోవాటెల్ హోటల్ మంగళవారం ఉదయం అనగాని సత్యప్రసాద్ రెవిన్యూ స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖా మంత్రిని వీరంకి రంగారావు గౌడ్ రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరీ ఆంధ్రప్రదేశ్ గౌడ్ సంఘం గీత బంధు చైర్మన్ ఆద్వర్యంలో మార్యాదపూర్వకంగా విశాఖ జిల్లా గౌడ్ సంఘం నాయకులు కలిసి చిరుసత్కారం నిర్వహించారు.. విశాఖ జిల్లా గౌడ్ సంఘం సమస్యలు గురించి తెలియజేయగా సానుకూలంగా స్పందించి కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆద్వర్యంలో అనగాని సత్యప్రసాద్ రెవెన్యూ , స్టాంప్స్ రిజిస్ట్రేషన్ రెవెన్యూ సదస్సులకు ప్రజలు నుంచి మంచి స్పందన వచ్చింది. ఈనేపధ్యంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ ఏపీ గౌడ్ సంఘం తాతా కృష్ణారావు గౌడ్ గౌడ్ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ఏపీ ఉత్తరాంధ్ర గౌడ్ సంగం కన్వీనర్ కామన వెంకట సుబ్బారావుగౌడ్, మార్గాన రామారావు గౌడ్ అధ్యక్షులు జెర్రిపోతుల ప్రసాద్ గౌడ్ అధ్యక్షులు జిల్లా గౌడ్ సంగం ప్రదాన కార్యదర్శి దీవినారాయణరావు గౌడ్, మట్టా అనందరావు గౌడ్ పరసా నాగరాజుగౌడ్ ప్రొఫెసర్ మతి బలగా భరత్ లక్ష్మి, గౌడ్ యరకల భవాణీ గౌడ్, పడమటి దుర్గా ప్రసాద్ గౌడ్, ఏవిఎస్ఎన్ మూర్తిగౌడ్ , పడమటి శ్రీనివాసరావు, పుష్పలత పార్వతీపురం తదితరులు పాల్గొన్నారు.

# ఏపిటిడబ్ల్యుఆర్ స్కూలులో ఇంధన పొదుపు వారోత్సవాలు

మధురవాడ, డిసెంబర్, 17, ప్రభాతవార్త



మారికవలస లోని ఏపీటిడబ్ల్యుఆర్ స్కూల్ నందు ఈనెల 14నుంచి 20వరకు ఇంధన పొదుపు వారోత్సవములో భాగంగా విద్యార్థులచే పెయింటింగ్ పోటీలు విద్యుత్తు శాఖ నిర్వహించారు. విజేతల్కైన విద్యార్థులకు బహుమతులు , ప్రశంసా పత్రాలు పోలాకి శ్రీనివాసరావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏపిఈపిడిసిఎల్ జోన్ 3 అందజేశారు. ఆయన విద్యుత్ పొదుపు ఆవశ్యకతను పొదుపు చేసే చిట్కాలు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి కిరణ్‌కుమార్, డిఈఈ ఎండిడబ్ల్యుఎల్ ఏపీటిడబ్ల్యుఆర్ స్కూల్ ప్రిన్సిపాల్ శివప్రసాద్, విద్యుత్తు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫోటో ఉంది 6 అల్లిపురం,

# సాంకేతిక విద్యా పరిషత్‌లో విద్యుత్తు పొదుపు అవగాహన సదస్సు

మధురవాడ, డిసెంబర్, 17, ప్రభాతవార్త




పీఎంపాలెంలో సాంకేతిక విద్యాపరిషత్ ఇంజనీరింగ్ కాలేజీ లో విద్యుత్ పొదుపు పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జోన్ 3ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు కాలేజీ విద్యార్థులకు , కాలేజీ సిబ్బందికి విద్యుత్ పొదుపు పై పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమానికి సాంకేతిక కాలేజీ ప్రిన్సిపాల్ డా. టివిరామాకృష్ణ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.కిరణ్‌కుమార్‌కాలేజీ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ హెచ్‌ఓడి పి మురళి, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్ చక్రధర్ ఏఈ ఏ శ్కెలజ కొమ్మాది డి నరేష్, పిఎంపాలెం ఏఈ అప్పలనాయుడు కాలేజీ ఫ్యాకల్టీ తదితరులు పాల్గొన్నారు.

# రాయల్‌ఎన్‌ఫీల్డ్ మోటర్ సైకిల్ విస్తరణ

విశాఖపట్నం, డిసెంబర్, 17, ప్రభాతవార్త

మిడ్ సైజ్‌మెఆటర్ సైకిల్ విభాగంలో గ్లోబల్ లీడర్‌గా రాయల్‌ఎన్‌ఫీల్డ్ నేడు తన ప్రి ఓన్డ్ మెఆటార్‌సైకిల్ వ్యాపారం రీఓన్ విస్తరింస్తున్నట్లు ప్రకటించింది. 236నగరాలలో వినియెఆగదారులు రాయల్ ఎన్‌ఫీల్డ్ ఔత్సాహికులు ఇప్పుడు ప్రస్తుత మెఆటార్ సైకిళ్లనుసౌకర్యవంతంగా విక్రయించుకోవడంలో తేలికగా అప్‌గ్రేడ్ చేసుకునే అవకాశాన్ని పొందుతారు. నెట్ వర్క్ విస్తరణతో పాటు రాయల్ ఎన్‌ఫీల్డ్ ఎక్చేంజ్ ప్రయెఆజనాలతో పరిచయం చేసింది. రీఓన్ విస్తరణపై రాయిల్ ఎన్‌ఫీల్డ్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ యద్వీంధర్‌సింగ్ గులేరియా మాట్లాడుతూ రైడిరగ్ ఔత్సాహికులకు పెరుగుతున్న అభిరుచిని కోరికను, నెరవేర్చేందుకు అనువుగా రీఓన్‌ను రూపొందించారు. మెఆటార్ సైకిల్ మార్పిడిని సులభం చేసేందుకు ఆడ్రోయిట్ ఆటో సమిల్‌అండ్ ఇన్‌స్టాబిడ్‌తో కూడా భాగస్వామ్యం కలిగి ఉంది. 200ప్లస్ టెక్నికల్ మెకానికల్ చెక్‌లు చేయబడి అధీకృత రాయల్, ఎన్‌ఫీల్డ్ సేవలో కేంద్రాలలో జెన్యూన్ విడిభాగాలను ఉపయెఆగించి పునరుద్ధరించబడుతుంది.ఈప్రోగ్రామ్ గురించి మరింత తెలుసుకునేందుకు లేదా కొనుగోలు విక్రయానికి ఇక్కడ లాగిన్ అవ్వాలని రాయల్డ్‌ఎన్‌ఫీల్డ్.కమ్/రీఓన్ పరిశీలించాలని ఒక ప్రకటనలో కోరారు.

## భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా

# జిల్లాలో రెవిన్యూ సదస్సులు

## ౹జిల్లా కలెక్టర్ ఎం.ఎస్.హరేంధిర ప్రసాద్

ఆనందపురం, డిసెంబర్, 17, ప్రభాతవార్త



భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జిల్లాలో నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎస్.హరేంధిర ప్రసాద్ అన్నారు. జిల్లాలో భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మంగళవారం ఉదయం ఆనందపురం మండలం శోతాం గ్రామంలో ఏర్పాటుచేసిన రెవిన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ ఎం.ఎస్.హరేంధిర ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ భూ-సమస్యలకు సంబంధించిన పరిష్కారానికి దరఖాస్తులను ఈ రెవెన్యూ సదస్సులలో చేసుకోవచ్చన్నారు. విలేజ్ రెవెన్యూ అధికారులు సచివాలయ సిబ్బంది ఈ రెవెన్యూ సదస్సులో పాల్గొంటున్నారన్నారు. రేషన్ కార్డులలో పేర్లు తొలగించుట మరియు చేర్చుట, జనన, మరణ ధ్రువపత్రాలకు సంబంధించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. భూమి కొలతలలో హెచ్చుతగ్గులు ఉంటే ఈ సభలో దరఖాస్తు చేసుకుని దానిని పరిష్కరించుకోవచ్చన్నారు. గ్రామాలలో భూ సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించడానికి మరల భూమి కొలతలు తదితర పనులను చేపట్టవలసి ఉంటున్నందున, అటువంటి వాటిని 45 రోజుల్లో పరిష్కరించడం జరుగుతుందన్నారు. గతంలో ఏమైనా తప్పుగా డాక్యుమెంట్లు పంపిణీ చేసి ఉంటే, అటువంటి వాటిని మరలా క్షుణ్ణంగా తనిఖీ చేసి వాస్తవంగా అర్హులకు మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కుటుంబ సభ్యులకు సంబంధించి ఆస్తి తగాదాలు, భూ సమస్యలు కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామల్లో నిర్వహించే రెవిన్యూ సదస్సులలో ప్రజలు పాల్గొని తమ భూములకు సంబందించిన సమస్యలను తెలియజేసి పరిష్కారం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి సంగీత్ మహదుర్, మండల రెవెన్యూ అధికారి శ్యామ్, విలేజ్ రెవెన్యూ అధికారులు సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లా ఆశా నోడల్ అధికారులకు సమీక్షా సమావేశం

మధురవాడ, డిసెంబర్, 17, ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పి జగదీశ్వరరావు ఆధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సమావేశ మందిరం నందు జిల్లా ఆశా నోడల్ అధికారులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి రాష్ట్ర నుంచి ప్రోగ్రాం అధికారి బి రాజు జిల్లా సమన్వకర్త గా హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా వైద్య శాఖాధికారి డా. పి జగదీశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న వైద్య ఆరోగ్య సేవలు ఐఎంరాన, ఎంఎంఆర్, గర్భిణీ సేవలు సపోర్టు సూపర్ విజన్ వ్యాధి నిరోధక టీకాలు మీద ముఖ్యంగా కిల్కారీ సేవలు ఐఇసి గోడపత్రికను ఆవిష్కరించారు. బిడ్డకు ఒక సంవత్సరం వచ్చే వరకు గర్భిణీ స్త్రీ సేవలు ఆరోగ్య సమాచారం నిమిత్తం 01244451660 కిల్కారీ నెంబర్ ద్వారా వస్తుందని ఒకవేల ఆ సమయంలో మెఉబైల్ అందుబాటులో లేనట్లయితే 14423 టోల్ ఫ్రీ నెంబర్‌కు డయల్ చేయాలని సూచించారు. ఆశా కార్యకర్తల ద్వారా గర్భవతులకు పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని సూచించారు. దీనికి సంబందించిన పోస్టర్స్ ను కరపత్రాలను జిల్లా ప్రోగ్రామం అధికారుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ప్రతీ గర్భిణీ కి కిల్కారీ సేవల విషయంలో తెలియపర్యాలని తెలిపారు. ఈ సమావేశానికి డా. ఎస్ జీవనరాణి, డిఐఒ, బి నాగేశ్వరావు డెమెఆ డా. ఎన్ వి సమత, ఆర్‌బిఎస్‌కె జిల్లా సమన్వయ కర్త ధర్మేంద్ర హెచ్‌ఈఈఓ మణికుమారి, డిసిఎం ఆశా నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ కమిషనర్ సంపత్‌కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రణవ్‌గోపాల్

విశాఖపట్నం, డిసెంబర్, 17, ప్రభాతవార్త



స్థానిక నగర జీవీఎంసీ కమిషనర్ సంపత్‌కుమార్‌ని మంగళవారం మర్యాదపూర్వకంగా విఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్‌గోపాల్ కలిసారు. అనంతరం వీరిద్దరూరూ భేటీ అయ్యారు. విశాఖ అభివృద్ది లో భాగంగా విఎంఆర్‌డిఏ కి సహకారం అందించాలని కోరారు. విఎంఆర్‌డిఏ చేపడుతున్న ప్రాజెక్టుల గురించి వివరించారు. జీవీఎంసీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.

# తుఫాను కారణంగా వరిపంట కోతలు, నూర్పులు నిలిపి వేయాలి.

పద్మనాభం, డిసెంబర్, 17, ప్రభాతవార్త

బంగాళాఖాతంలో పశ్చిమ వాయువు దిశగా ఏర్పడిన తుఫాను వల్ల కురిసే వర్షం వల్ల మండలంలో వివిధ గ్రామాలలో వరిపంట కోతలు,వరినూర్పులు నిలిపివేయాలని మండల వ్యవసాయ అధికారి చలం చెప్పారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వాతావరణం కేంద్రం సమాచారం మేరకు ఈనెల 19,20 తేదీలలో కురియనున్న బారీ వర్షాల కారణంగా ప్రస్తుతం పంట దశకు చేరుకొన్న వరిపంట కోతలను, కల్లాలలో వేయనున్న నూర్పులను వాయిదా వేసుకోవాలని ఆయన సూచించారు.కల్లాలలో ఉన్న ధాన్యం తడవకుండా కప్పడానికి రైతుసేవా కేంద్రంలో ఉన్న తార్పలీనలను ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. అలాగే తుఫాను వల్ల పలు రకాల వ్యవసాయ పనులను కూడా నిలిపివేయాలని ఆయన రైతులను కోరారు.

# ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ

## రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

### రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

విశాఖపట్నం, డిసెంబర్, 17, ప్రభాతవార్త

రెవెన్యూ సమస్యల శాశ్వత పరిష్కారానికై ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు లేకుండా ప్రక్షాళన చేస్తామని, రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. విశాఖపట్టణం కలెక్టరేట్ విసి హాలులో మంగళవారం రాత్రి జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రీ సర్వే పై గ్రామ సభలు, రెవెన్యూ సదస్సు లు నిర్వహిస్తున్నామన్నారు. రీ సర్వే పై 6,680 గ్రామాలలో గ్రామ సభలు పెట్టామని ఇప్పటి వరకు రెండు లక్షలు పైగా వినతులు వచ్చాయని, రీ సర్వే ప్రతిష్టాత్మకంగా చేయాలని కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. రీ సర్వే సమస్యలు ప్రత్యేక ప్రణాళిక ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు. 20వ తేదీన కృష్ణాజిల్లాలో నిర్వహించే జోనల్ రెవెన్యూ సదస్సు లో సీఎం చంద్రబాబు పాల్గొంటారని చెప్పారు. రెవెన్యూ సదస్సులో పంచ గ్రామాలు, 22ఏ సమస్యలు పై సుదీర్ఘంగా చర్చ జరిగిందని, ఫ్రీ హోల్డ్ పై విచారణ జరిపి అధికారులు తప్పు ఉంటే వారిపై చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు. 150 గజాలు లోపు ఉన్న వాటిని క్రమబద్ధీకర చేయాలని అర్జీలు వచ్చాయని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి క్రమబద్దీకరణ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలనే కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. విశాఖ లో 22ఏ లో ఇల్లు ఎక్కువగా ఉన్నాయని వినతులు వచ్చాయని, ప్రత్యేకంగా వీటిపై దృష్టి పెట్టి పరిష్కరనికి కృషి చేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం లో అద్భుతమైన రిసర్వే చేస్తామని,త్వరలో పంచగ్రామల సమస్యను పరిష్కరం చేస్తామన్నారు. తప్పు చేస్తే ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని మంత్రి తెలిపారు. ఈ పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవి రావు, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ తాతయ్య బాబు, కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి వి జి కుమార్ పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య

ఆనందపురం, డిసెంబర్, 17, ప్రభాతవార్త



అనందపురం మండలం లొడగలవానిపాలెం పంచాయితీ పరిధిలోని శ్రమజీవుల కాలనీకి చెందిన ఓ యువకుడు ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సి ఐ చింతా వాసు నాయుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. లొడగలవానిపాలెం గ్రామానికి చెందిన కంచు బోయిన రాంబాబు (31) కు విజయనగరం జిల్లా అలమండ సమీపంలో గల తిమ్మాపురం గ్రామానికి చెందిన కొండమ్మతో వివాహం కాగా వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. రాంబాబు గొర్రెలు కాపరిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇదిలా ఉండగా మాడుగులలో గొర్రెల మందను కాస్తున్న రాంబాబు శనివారం లొ డగలవానిపాలెంలో గల తన ఇంటికి వచ్చాడు. గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్న రాంబాబు చికిత్స తీసుకుంటూ ఇంటి వద్ద ఉన్నాడు. కాగా మంగళవారం కొండమ్మ బయటికి వెళ్లి తిరిగి వచ్చేసరికి ఇంటి తలుపులు వేసి ఉన్నాయి. తలుపులు తట్టినా తీయక పోవడంతో ఇంటి వెనుక వైపు గల కిటికీ వద్దకు వెళ్లి చూడగా రాంబాబు ఇంటి సీలింగ్ పైపుకు చీరతో ఉరి వేసుకుని కనిపించాడు. దీంతో కొండమ్మ కేకలు వేయడంతో బంధువులు వచ్చి తలుపులు పగలగొట్టి లోపలికి వెళ్లి చూడగా రాంబాబు అప్పటికే మృతి చెందాడు. ఈ మేరకు కొండమ్మ పోలీసులకు ఫిర్యాదు చేయగా సిఐ వాసు నాయుడు శవాన్ని పోస్టమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసుని హెచ్ సి గాంధీ దర్యాప్తు చేస్తున్నారు.



# కోతకు గురవుతున్న విశాఖ సముద్ర తీరం..

- 20 అడుగుల మేర ముందుకు చొచ్చుకొచ్చిన కెరటాలు
- కొట్టుకుపోతున్న తీరం వెంబడి కొబ్బరి చెట్లు

6లో

విశాఖపట్నం, డిసెంబర్, 17, ప్రభాతవార్త

వాతావరణం పెను మార్పులు కారణంగా విశాఖలోని సముద్రతీరం అల్లకల్లోలంగా మారింది. ఒకపక్క అల్పపీడన ప్రభావం, మరొక పక్క పశ్చిమ తీర గాలుల వలన సముద్రం లో పెద్ద ఎత్తున కెరటాలు తీరానికి దూసుకు వస్తున్నాయి. విశాఖ బీచ్ రోడ్ లోని కురుసుర మ్యూజియం నుంచి పా%శీ%బీచ్ వరకు పెద్ద ఎత్తున కెరటాలు తీరాన్ని కోసేస్తున్నాయి. ఆర్కే బీచ్ లో నాటిన కొబ్బరి చెట్లు కెరటాలు తాకిటికి నేలకొరుకుతున్నాయి. దీంతో ఈ ప్రాంత ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. విశాఖ సముద్ర తీర పటిష్టతకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 200 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. దీనికి సంబంధించిన పనులు వెంటనే చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే ఆర్కే బీచ్ ప్రాంతంలో కొత్తగా అనేక మ్యూజియంలను ఏర్పాటు చేస్తున్నారు. తీరం కోతకు గురికావడం వలన మ్యూజియం నిర్వాహకులు



# రెవెన్యూ.. రికార్డులను ప్రక్షాళన చేస్తాం..

- రెవెన్యూ సమస్యలకు చెక్ పెడతాం
- ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాంతీయ రెవెన్యూ సదస్సులో మంత్రి అనగాని సత్యప్రసాద్



విశాఖపట్నం, డిసెంబర్, 17, ప్రభాతవార్త

ప్రజలకు భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని రకలా చిక్కుముళ్లను విప్పుతూ రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేస్తామని, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు చేపడతామని రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. సులభతర రీతిలో భూముల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ జరిగేలా చర్యలు చేపడతామని చెప్పారు. ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతామని, ఆరోగ్యకర వాతావరణంలో ప్రజలకు సేవలు అందిస్తామని పేర్కొన్నారు. విశాఖపట్టణం కలెక్టరేట్ మీటింగు హాలులో మంగళవారం జరిగిన ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాంతీయ రెవెన్యూ కాన్ఫరెన్స్లో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. 22ఏ, ఫ్రీ హోల్డ్, ప్రభుత్వ భూముల పరిరక్షణ, రెవెన్యూ సదస్సులు, గ్రామ సభలు, పీజీఆర్ఎస్ తదితర అంశాలపై రోజంతా సుదీర్ఘంగా సమీక్షించారు. రెవెన్యూ సమస్యల శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగనుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. దీనిలో భాగంగా 33 రోజుల పాటు రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రయత్నిస్తోందని గుర్తు చేశారు. గతంలో

తరువాయి 6లో

# మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఒక్కొక్క లిక్కర్ స్టోర్ ఏర్పాటు

## ప్రజలకు మెరుగైన రిటైల్ అనుభవం

విశాఖపట్నం, డిసెంబర్, 17, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎక్సైజ్ విదానం లో భాగంగా ప్రజలకు మెరుగైన , ఉన్నత స్థాయి రిటైల్ అనుభావాన్ని అందించడం కోసం , ప్రీమియం లిక్కర్ స్టోర్లులను మంజూరు చేసింది. ప్రస్తుతం విజయవాడ, రాజ మహేంద్ర వరం, కాకినాడ, గుంటూరు, కాకినాడ,కర్నూల్, కడప అనంతరపురం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఒక్కొక్క స్టోర్ ఏర్పాటు చేయడానికి ఆమెఆదం. వీటి కోసం ప్రభుత్వం ఇటీవలే రూల్స జారీ చేసిందన్నారు. తొమ్మిది జిల్లాల మధ్య నిషేధ అబ్కారీ అధికారులు గెజిట్ను జారీ చేశారు. వీటి వ్యవధి 5సంవత్సరాలు, మెఆదటి సంవత్సరం ల్కెసెన్సు దారులు చెల్లించాల్సిన వార్షికపన్ను రూ.కోటి రెండవ సంవత్సరం నుంచి 10శాతం పెరుగుదల వుందన్నారు. ప్రీమియం స్టోర్ కనీస కార్పొట్ వైశాల్యం 4వేల చదరపు అడుగులు , మధ్యపానం అనుమతించబడదు. స్టోర్లలో వివిద బ్రాండ్ లను ప్రదర్శించడానికిప్రత్యేకమైన అల్మారాలతో షాప్ ఇన్ షాప్ కాన్సెప్టెను కలిగి ఉండవచ్చు ఇది కస్టమర్ లు ప్రీమియం స్టోర్ నందు ఐఎంఎఫ్ఎల్ కనీస బేస్ ధరరూ.1,200, బీర్ రూ.400పైన స్టాక్స్ మాత్రమే విక్రయాలు జరుగుతాయి. మద్యం సిగార్లు సిగరెట్లు మద్యానికి సంబంధించిన ఉపకరణాలు శీతల పానీయాలు విక్రయించవచ్చునని తెలిపారు. ప్రీమియం స్టోర్ దరఖాస్తు కై హెచ్టిటిపిఎస్:/ఏపిఎస్బిసిల్.ఏపీ.జీవో.ఇన్ నందు అప్లికేషన్ ను డౌన్లోడ్ చేసుకునేందుకు అవకాశం వుంది. దరఖాస్తు రుసుము రూ.15లక్షల కారణంగా ఆన్లైన్ లో తప్పిదాలు జరిగే ఆస్కారం ఉంది ఆఫ్లైన్ విధానం అమలు చేయబడుతుంది అని తెలిపారు. గెజిట్ మంగళవారం జారీ చేశారు. దరఖాస్తు సమర్పించుటకు ఆఖరి తేదీ ఈనెల 31వ తారీఖు వరకు వుంటుందని తెలిపారు. ఎంపిక ప్రక్రియ లో భాగంగా ప్రతి దరఖాస్తును నిర్ణీత తేదీ సమయానికి ముందు సమర్పిస్తే పరిగణనలోకి తీసుకొనబడుతుంది. జత చేసిన డాక్యుమెంట్లతో పాటు దరఖాస్తును డిపార్ట్ మెంట్ అధికారులతో కూడిన కమిటీ తనిఖి చేస్తుందన్నారు. ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ , ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ అధ్యక్షతన పరిశీలన కార్యక్రమం వుంటుందన్నారు. అనంతరం మూల్యాంకన కమిటీ ప్రతిపాదనను పరిశీలించి ముందస్తు అనుమతి కోసం తన సిఫార్సులను ప్రభుత్వానికి సమర్పిస్తుంది. ప్రభుత్వం మూల్యాంకన కమిటీసిఫార్సులను ఆమెఆదించి ముందస్తు క్లియరెన్స్ జారీ చేస్తుంది అని ఒక ప్రకటనలో తెలిపారు.



# ఏపీని వణికిస్తున్న అల్పపీడనం

- రానున్న మూడు నుంచి ఐదు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు
- పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలు
- తీర ప్రాంత గ్రామాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం

విశాఖపట్నం, డిసెంబర్, 17, ప్రభాతవార్త

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం వలన ఆంధ్రప్రదేశ్ కు భారీ ముప్పు పొంచి ఉంది. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తమిళనాడు వైపు కదులుతోంది. దీని ప్రభావం వలన రానున్న మూడు నుంచి ఐదు రోజుల్లో రాయలసీమ, ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తా జిల్లాలలో అనేకచోట్ల భారీ నుంచి అతి

6 లో..



# త్వరలో బీచ్ రోడ్లో.. నేవల్ హెలికాప్టర్ మ్యూజియం

- విఎంఆర్డిఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ వెల్లడి

విశాఖపట్నం, డిసెంబర్, 17, ప్రభాతవార్త

స్థానిక ఆర్కే బీచ్ లో భారత నౌకాదళం ఇప్పటికే పలు మ్యూజియంలో ఏర్పాటు చేసింది. తాజాగా మరొక కొత్త మ్యూజియంలో ఏర్పాటు చేయటానికి రంగం సిద్ధం చేస్తోంది. బీచ్ రోడ్ లో విఎంఆర్డిఏ సహకారంతో నావెల్ హెలికాప్టర్ మ్యూజియం ఏర్పాటుకు తూర్పు నౌకాదళం ఏర్పాట్లు చేస్తోంది. ఈ ఏర్పాట్లను విఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ గోపాల్, విఎంఆర్డిఏ కమిషనర్ తో కలిసి మంగళవారం ప్రాజెక్టు పనితీరును తెలుసుకున్నారు. ఇప్పటికే మ్యూజియంలో ఏర్పాటు చేయటానికి అందుబాటులోకి

వివరాలు 6లో..

# సిలికాన్ ల్యాబ్స్ కేంద్రం ఏర్పాటుకు ఒప్పందం


విశాఖపట్నం, డిసెంబర్, 17, ప్రభాతవార్త

SILICON LABS

యు.ఎస్.ఎ కు చెందిన బహుళ జాతి సెమీకండర్స్ తయారీ డిజైనింగ్ సంస్థ సిలికాన్ ల్యాబ్స్ స్థానిక గీతం డీమ్డ్ యూనివర్సిటీలో ఇన్నోవేషన్ ల్యాబ్స్ నెలకొల్పేందుకు ముందుకు వచ్చింది. సెమీ కండక్టర్ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సిలికాన్ ల్యాబ్స్ గీతం డీమ్డ్ యూనివర్సిటీలో ఇన్నోవేషన్ ల్యాబ్స్ నెలకొల్పేందుకు ముందుకు వచ్చింది. దీనికి సంబంధించి గీతం ఇన్చార్జి ఆచార్య వై.గౌతమ్ సమక్షంలో మంగళవారం రిజిస్టర్ ఆచార్య డి.గుణశేఖరన్, సిలికాన్ ల్యాబ్స్ సీనియర్ డైరెక్టర్ ఎన్.వెంకటేష్ అవగాహన ఒప్పందాలు మార్చుకున్నారు. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా మానవ వనరులను తీర్చిదిద్దడంతో పాటు పరిశోధనలకు గీతం వర్సిటీ అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. సీనియర్ డైరెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ గీతంలో ఏర్పాటు చేస్తున్న ఈ ఇన్నోవేషన్ కేంద్రం ద్వారా నూతన సాంకేతిక పరిజ్ఞానం పై అధ్యాపకులకు, విద్యార్థులకు శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కే.నాగేంద్రప్రసాద్, వంశీ కిరణ్, సోమయాజులు, డీన్ డాక్టర్ కే.ప్రసాద్ రావు, ఎన్.క్రిష్, విభాగాతిపతులు డాక్టర్ భరణి చంద్ర కే.ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# 23న విశాఖకు రానున్న మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు

విశాఖపట్నం, డిసెంబర్, 17, ప్రభాతవార్త



మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు ఈ నెల 23వ తేదీన విశాఖపట్నం రానున్నారు. ఆరోజు ఉదయం 8: 45 నిమిషాలకు అగర్తలానలో రాజభవన్ నుంచి బయలుదేరి అక్కడ ఎయిర్పోర్ట్ కు చేరుకుంటారు. 9.55 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి 11 గంటల ఐదు నిమిషాలకు కోల్కత్తాలోని ఎన్ ఎస్ సి బి ఐ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. 12: 50కి అక్కడ నుంచి బయలుదేరి మధ్యాహ్నం రెండు గంటలు 20 నిమిషాలకు విశాఖపట్నం ఎయిర్పోర్ట్ కు వస్తారు. ఈనెల 24వ తేదీ నుంచి జనవరి 7వ తేదీ వరకు ఆయన విశాఖలోని బస్సు చేస్తారు.

# 'ప్రావిడెంట్ ఫండ్' చెల్లింపులలో తాత్సారంపై నేడు నిరసన

విశాఖపట్నం, డిసెంబర్, 17, ప్రభాతవార్త



:విశాఖ ఉక్కు ఉద్యోగులకు పదవీ విరమణ అనంతరం కేంద్ర ప్రావిడెంట్ ఫండ్ సంస్థ నుంచి రావలసిన పూర్తి వేతనం మీద పెన్షన్ నిబంధనల ప్రకారం వందల కోట్లాది రూపాయల డబ్బు చెల్లించి నేటికీ 14 నెలలు అయినప్పటికీ పూర్తి వేతనం మీద పెన్షన్ చెల్లించ కుండా ఎంప్లాయ్ ప్రోవిడెంట్ ఫండ్ సంస్థ తాత్సారం చేస్తోంది. దీనికి నిరసనగా కూర్మన్నపాలెం జంక్షన్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద 18 వ తేదీ ఉదయం 8 గంటలనుంచి 12 గంటల వరకూ రిటైర్డ్ స్టీల్ ఎగ్జిక్యూటివ్ సంఘం పిలుపు మేరకు స్టీల్ ఎగ్జిక్యూటివ్ సంఘం మద్దతు తో ధర్నా జరుగుతుంది. ప్రెసిడెంట్ , రిటైర్డ్ స్టీల్ ఎగ్జిక్యూటివ్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఈపీఎస్ 95 పెన్షనర్లు అసోసియేషన్ ప్రెసిడెంట్ మాటూరి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి గాజువాక శాసనసభ్యులు, తెలుగు దేశం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ స్టీల్ పెన్షనర్లను ఉద్దేశించి ప్రసంగిస్తారని చెప్పారు.

# అత్యంత వైభవంగా పునర్వసు హోమం

సింహాచలం, డిసెంబర్, 17, ప్రభాతవార్త



శ్రీ వరహాలక్ష్మి నరసింహస్వామి ఉప ఆలయం రామాలయంలో మంగళవారం శ్రీరాముని జన్మ నక్షత్రం సందర్భంగా పునర్వసు నక్షత్రం పురస్కరించుకొని అర్చక స్వాములు, వేద పండితులు నాదస్వర వేదమంత్రాలతో శ్రీరామ షడక్షరి , మరియు సంక్షిప్త రామాయణం పారాయణం అత్యంత వైభవంగా జరిపించారు. హోమం సందర్భంగా శ్రీరాముని సంక్షిప్త రామాయణం పారాయణం శ్రీరాముని షడక్షరి పారాయణం స్వామివారి ఆలయ వేద పండితులు మరియు అర్చక స్వాములు అత్యంత వైభవంగా నిర్వహించారు భక్తులందరూ ఈ సందర్భంగా శ్రీరామచంద్రమూర్తిని ఒకసారి ఆయన గుణగణాలను బాలరాముని స్మరించుకుంటూ శ్రీ సంక్షిప్త రామాయణం మరియు శ్రీరాముని షడక్షరి పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కార్య కార్య నిర్వహణ ఎన్ ఆనంద్ కుమార్ పర్యవేక్షణ అధికారి త్రిమూర్తులు ఉద్యోగులు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### గ్రామాల అభివృద్ధికి అధికారులు

# చిత్త శుద్ధితో పనిచేయాలి

ఆనందపురం, డిసెంబర్, 17, ప్రభాతవార్త






గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అధికారులు చిత్త శుద్ధితో పనిచేయాలని పలువురు ప్రజా ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఆ విషయాన్ని అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లారు. ఆనందపురం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో డాక్టర్ బి.జానకి ఆధ్వర్యంలో ఎంపీపీ మజ్జి శారదా ప్రియాంక అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు మాట్లాడుతూ అధికారులు ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్తేనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు జరుగుతాయని చెప్పారు. వ్యవసాయాధికారి సంధ్యా రత్న ప్రభ మాట్లాడుతూ రబీలో వివిధ పంటలు వేసుకునే రైతుల ప్రయోజనార్థం విత్తనాలు, ఎరువులు రైతు సేవా కేంద్రాలలో సిద్ధం చేస్తున్నామని చెప్పారు. పశు వైద్య ఆరోగ్యాధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ పాడి రైతుల కోసం ఉపాధి హామీ పథకం నిధులతో బహువార్షిక పశుగ్రాసం సాగు పథకాన్ని ప్రభుత్వం అమలు పరుస్తోందని చెప్పారు. గడ్డి పెంపకానికి అయ్యే మొత్తం కూలీల ఖర్చు, సంరక్షణ ఖర్చులను ప్రభుత్వమే అందిస్తుందని రైతులు వినియోగించుకోవాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎం.గంగు నాయుడు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో 32 మంది క్షయ రోగులు ఉన్నట్టు గుర్తించామన్నారు. ఆ వ్యాధి మరింత ప్రబలకుండా బీసీజీ వ్యాక్సిన్ ను వేస్తున్నామని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఉపాధి హామి పథకం సాంకేతిక సహాయకుడు తిరుమలరావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నిధులతో మండలంలోని ఆరు చెరువులను అమృత సరోవర్ పథకం కింద అభివృద్ధి చేయడానికి నిర్ణయించి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దీని వలన భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. గృహ నిర్మాణ శాఖ ఏఈ శ్యామసుందర్ మాట్లాడుతూ సొంత స్థలాలు ఉండి అర్హత గల వారికి కాలనీ ఇల్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని అలాంటి లబ్ధిదారులకు రూ.2.50లక్షల చొప్పున బిల్లులను ప్రభుత్వం అందిస్తుందన్నారు. విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈఈ సురేష్ కుమార్ మాట్లాడుతూ మండలంలో సోలార్ ఘర్ పథకం అమలు జరపడానికి వెల్లంకి, గంభీరం, వేములవలస గ్రామాలను ఎంపిక చేసామన్నారు. అందుకు కేంద్ర ప్రభుత్వం భారీగా రాయితీ అందిస్తుందని అందరూ వినియోగించుకోవాలని కోరారు. మండల ఇంజనీర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మొదటి విడతగా విడుదలైన ఉపాధి పథకం నిధులతో చేపట్టిన పనులు సాగుతున్నాయని, రెండో విడత నిధులు రానున్న దృష్ట్యా ఇప్పటికే వివిధ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉంచామని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు మాట్లాడుతూ తమకు చాలా కాలం నుంచి గౌరవ వేతనాలు అందడం లేదని సభ దృష్టికి తీసుకొని వచ్చారు. ఎంతో ముఖ్యమైన మండల సమావేశానికి సగం మంది అధికారులు హాజరు కాకపోవడం పట్ల జడ్పిటిసి సభ్యుడు కోరాడ వెంకటరావు అసంతృప్తిని వ్యక్తం చేశారు. వచ్చే సమావేశానికి అందరూ హాజరయ్యేటట్టు చూడాలన్నారు. ఈ సమావేశంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలన అందరి బాధ్యత

### గాజువాక తహసీల్దార్ తోట శ్రీవల్లి

గాజువాక, డిసెంబర్, 17, ప్రభాతవార్త



దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో 65 వ వార్డు గిరిజా కోలనీలో వేస్ట్ పికర్లకు ప్రత్యేక అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా గాజువాక తహశీల్దార్ తోట శ్రీవల్లి,స్థానిక కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ వీధుల్లో పడేసి ఉన్న వ్యర్థాలను ఏరుకుంటూ కాలం గడుపుతున్న మహిళలకు కొంత తోడ్పాటు అందించాలనే ఉద్దేశ్యంతో ఇక్కడ సదస్సు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. వారి జీవనోపాధికి అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. డిబిఆర్ఎస్ సంస్థ మురికివాడల్లో ఇటువంటి చైతన్య కార్యక్రమాలు నిర్వహించి మహిళల్లో ఉత్తేజాన్ని,చైతన్యాన్ని నింపడం గొప్ప విషయమని పేర్కొన్నారు. కంచరపాలెం,పెందుర్తి,గాజువాక మండలాల్లో గుర్తించిన గ్రామాల్లో తరచూ ఇటువంటి కార్యక్రమాలు అమలు చేస్తూ ఉండాలని సూచించారు. ప్రత్యామ్నాయ జీవనోపాధిలో భాగంగా 30 మంది మహిళలకు సిల్వర్ సామాన్లు,చీపుర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో 64వ వార్డ్ కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు, గాజువాక డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాస్,మృణాళిని, డిబిఆర్ఎస్ ఫీల్డ్ కో ఆర్డినేటర్ నిఖిల,కమ్యూనిటీ మొబలైజర్,ధనలక్ష్మి, అజయ్,గురునాథ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 33వ వార్డులో జరిగిన రెవెన్యూ సదస్సు

జగదాంబ, డిసెంబర్, 17, ప్రభాతవార్త



ఈరోజు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సులలో భాగంగా జీవీఎంసీ 33 వ వార్డు ఎంజీఎం స్కూల్ సమీపంలోని సచివాలయంలో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖ టిడిపి పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, వెంకటేశ్వర మెట్ట హౌస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వే నంబర్ 1450, 1261 భూ సమస్యపై వినతి పత్రాలను రెవెన్యూ అధికారి, ఎండోమెంట్ సూపరిండెంట్ కు సమర్పించడం జరిగింది. అనంతరం విల్లూరి మాట్లాడుతూ 2002వ సంవత్సరంలో శ్రీ వెంకట గౌరీ గ్రంథాలయం వద్ద ఉచిత న్యాయ సలహా సదస్సు నిర్వహించి మా యొక్క గోడును విల్లూరి డాక్టర్ చక్రవర్తి విన్నవించారు, అప్పటినుండి నేటివరకు వివిధ ముఖ్యమంత్రిలను , దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రులను, స్థానిక ఎమ్మెల్యేలను అధికారులను కలిసి టిడిపి పార్టీ తరపున వినతి పత్రాలు సమర్పించామని తెలిపారు . అనంతరం విల్లూరి మాట్లాడుతూ వెంకటేశ్వరమెట్ట నివాసితులను రెగ్యులైజ్ చేయాలసిందిగా కోరామన్నారు. ఈ కార్యక్రమంలో 33 వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి బిశెట్టి వసంత లక్ష్మి వెంకటేశ్వర మెట్ట హౌస్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు బొడ్డేటి ప్రసాద్, బిశెట్టి శ్రీనివాసు , శరగడం మోహన్, కోరుబిల్లి శ్యాము హౌస్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# సమాజంలో స్ఫూర్తి నింపిన జర్నలిస్టు కుటుంబం

### బ్రెయిన్ డెడ్ అయిన జర్నలిస్ట్ అవయవాలు దానం

### మరో నలుగురికి కొత్త జీవితం ప్రసాదించిన కుటుంబం

ఆరిలోవ, డిసెంబర్, 17, ప్రభాతవార్త





నిరంతరం సమాజంలో జరిగే అన్యాయాలు, అక్రమాలు మంచి చెడుల కోసం వార్తలను రాసి ప్రజలను మేల్కొల్పే జర్నలిస్టు.. మరణించి కూడా నలుగురు జీవితాల్లో వెలుగులు నింపాడు.. తన కథనాల ద్వారా సమాజంలోని అపోహలను పోగొట్టే జర్నలిస్టు.. తన మరణంతో అవయవాలను దానం చేసి ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించేందుకు ప్రయత్నించారు... ఇంటి పెద్దను కోల్పోయిన జర్నలిస్టు కుటుంబం.. మరో నాలుగు కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ముందుకు వచ్చి సమాజంలో అందరికీ స్ఫూర్తిదాయకమయ్యారు..సింహాచలం ప్రాంతంలో పలు పత్రికల్లో జర్నలిస్టుగా పనిచేసిన మురళీ కృష్ణ (52) ఈ నెల 14వ తేదీన ద్విచక్ర వాహనంపై బంధువుల ఇంట్లో ఒక కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో స్టీల్ ప్లాంట్ వద్ద స్పీడ్ బ్రేకర్ వద్ద జారి పడటంతో స్పృహ కోల్పోయరు.. తీవ్రంగా బ్రెయిన్ లో రక్తస్రావం జరగడం వలన దగ్గరలో ఉన్న కిమ్స్ ఐకాన్ హాస్పిటల్‌కి తరలించారు. అతన్ని రక్షించడానికి రెండు రోజుల పాటు వైద్యులు ఎంతో శ్రమించారు,అయినప్పటికీ అతని ఆరోగ్య పరిస్థితి పూర్తిగా క్షీణించటంతో మంగళవారం బ్రెయిన్ డెడ్ అయినట్లుగా వైద్యులు ప్రకటించారు. ఆ తర్వాత అవయవదానంపై వైద్య బృందం వారి కుటుంబ సభ్యులు భార్య, , కుమార్తె, కుమారుడు, బంధువులకు అవగాహన కల్పించిన అనంతరం.. వారి అంగీకారం తెలిపారు... ఈ విషయాన్ని రాష్ట్ర జీవన్ దాన్ కోఆర్డినేటర్ డాక్టర్ రాంబాబుకు సమాచారం ఇవ్వగా ఆయన అవయవాలు సేకరించేందుకు అనుమతులను జారీ చేశారు.. మురళి నుంచి రెండు కిడ్నీలు (మూత్రపిండాలు), కాలేయమూ, గుండె వైద్య బృందం సేకరించింది. సేకరించిన అవయవాలను జీవన్ దాన్ ప్రోటోకాల్ ప్రకారం సీనియార్టీ జాబితాను అనుసరించి అవయవాలను కేటాయించడం జరిగింది...గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసిన నగర పోలీస్ శాఖ సహకారంతో అవయవాలను ఇతర ఆస్పత్రికి తరలించారు.. రాష్ట్ర ప్రభుత్వం తరపున విశాఖపట్నం ఆర్డీవో.. , రాష్ట్ర జీవన్ దాన్ కోఆర్డినేటర్ డాక్టర్ కే రాంబాబు ఆస్పత్రికి చేరుకొని మురళీకృష్ణ పార్థవదేహానికి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మురళీకృష్ణ అంతక్రియలకు రూ . 10 వేలు, ప్రశంసా పత్రాన్ని అందజేశారు.. చనిపోతూ మరో నలుగురు జీవితాల్లో వెలుగులు నింపినందుకు గర్వంగా ఉందని మృతిని కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానిక ప్రజలు వారి కుటుంబ సభ్యులను అభినందించారు.

**అపోహలు వీడి అవయవ దానం చేయాలి...**

**-డాక్టర్ కె రాంబాబు, జీవన్ దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్**

అవయవ దానంపై విస్తృతంగా ప్రచారం జరుగుతున్నప్పటికీ ఇంకా ప్రజల్లో ఏదో తెలియని అపోహ ఉంది.. తద్వారా బ్రెయిన్ డెడ్ అయినా సరే అవయవాలు దానం చేసేందుకు ముందుకు రావడం లేదు.. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది అవయవాల కోసం ఎదురుచూసే వారి సంఖ్య పెరుగుతుంది.. మురళీ కుటుంబ సభ్యుల వలె ప్రతి ఒక్కరూ అపోహలను వీడి అవయవాల కోసం ఎదురుచూసే మరికొందరికి అవయవ దానం చేసి వారి జీవితాల్లో నూతన వెలుగులు నింపేందుకు ముందుకు రావాలి. . అవయవ దానం కు ముందుకు వచ్చిన మురళి కుటుంబ సభ్యులతో పాటు వారిని ప్రోత్సహించిన వైద్య బృందం.. అవయవాలు తరలించేందుకు సహకరించిన పోలీస్ శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# వరి పంట కోతలను వాయిదా వేసుకోవాలి

ఆనందపురం, డిసెంబర్, 17, ప్రభాతవార్త



మరలా తుఫాను ప్రభావం ఉండడం వలన వరిపంట కోతలను రైతులు వాయిదా వేసుకోవాలని వ్యవసాయాధికారి సంధ్యా రత్న ప్రభ సూచించారు. తుపాను అప్రమత్తత చర్యల్లో భాగంగా పలు సూచనలు చేశారు. రైతులందరూ తుపాను తీవ్రత తగ్గే వరకు వరి పంట కోతలను వాయిదా వేసుకోవాలని, ఒకవేళ కోసిన ఎడల వాటిని పనల్లో ఉంచకుండా, వెంటనే కుప్పల్లో పెట్టుకోవాలని, నూర్పు అయిపోయిన ధాన్యం ఉంటే వెంటనే రైస్ మిల్లులకు పంపించాలని చెప్పారు. కుప్పలగా పెట్టిన ధాన్యాన్ని వెంటనే తార్పలినులు తో కప్పాలని లేదంటే ధాన్యం మొలకెత్తే అవకాశాలు ఉన్నాయని వివరించారు. ప్రస్తుతం తార్పాలినులు మండలలోని బోని రైతు సేవ కేంద్రంలోను ఆనందపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలోను అందుబాటులో ఉన్నాయన్నారు. వాటిని ఉచితంగానే వినియోగించుకొని ధాన్యం మిల్లులకు పంపిన తర్వాత తార్పాలినులు తిరిగి వెనక్కి ఇచ్చి వేయాలని చెప్పారు.

# గిరిజన మహిళలు పారిశ్రామిక వేత్తలు ఎదగాలి

### విడివికె ఉత్పత్తులకు బ్రాండింగ్ చేయండి

### గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు ఎస్. భార్గవి





విశాఖపట్నం, డిసెంబర్, 17, ప్రభాతవార్త

గిరిజన మహిళలు పారిశ్రామిక వేత్తలు ఎదగాలని గిరిజన సంక్షేమ శాఖ సంచాలకలు ఎస్. భార్గవి అన్నారు. విడివికె సభ్యులకు ఉపాధి పెరిగి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని చెప్పారు. మంగళవారం రుషికొండ గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణా సంస్థ కార్యాలయం సమావేశ మందిరంలో పాడేరు, పార్వతీపురం, సీతంపేట, చితూరు, కె. ఆరపురం ఐటిడిఏల ప్రాజెక్టు అధికారులు, వెలుగు అధికారులు, జిసిసి అధికారులతో సమావేశం నిర్వహించారు. వన్ ధన్ వికాస కేంద్రాల నిర్వహణ, వన్ ధన్ వికాస కేంద్రాల సభ్యులకు అందించిన శిక్షణలు, ఉత్పత్తులు, భవన నిర్మాణాలు, మౌలిక యంత్ర పరికరాల కొనుగోలుపై సమీక్షించారు. వివిద విడివికెలు చేస్తున్న ఉత్పత్తులను, మార్కెటింగ్ సదుపాయాలను ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విడివికెలను బలోపేతం చేయాలని ఆదేశించారు. సేకరించిన అటవీ ఉత్పత్తులకు అదనపు విలువలు జోడించి మంచి బ్రాండింగ్ చేయాలని సూచించారు. అడ్డాకులతో తయారు చేసిన ప్లేట్లును పరిశీలించి నిర్ణయించిన ధరలను అడిగి తెలుసుకున్నారు. విస్తారకులతో తయారు చేసిన వస్తువులను సింహచలం, టిటిడి దేవస్థానాలకు సరఫరా చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. విడివికెల నిర్వహణకు అవసరమైన యంత్ర పరికరాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలని చెప్పారు.పి.యం జన్ మన్ మంజూరు చేసిన పథకాలను త్వరతగతిన పూర్తి చేయాలని చెప్పారు. పాడేరు ఐటిడి ఏ పి. ఓ వి. అభిషేక్ మాట్లాడుతూ పాడేరు ఐటిడి ఏ పరిదిలో 106 విడివికెలు ఉన్నాయని చెప్పారు. రూ.3.1కోట్ల నిధులను విడివికెలకు విడుదల చేసి విడివికెలకు యంత్ర పరికరాలు సమకూర్చి సభ్యులకు అవసరమైన శిక్షణను అందించామన్నారు. రూ.1 కోటి 50 లక్షలకు యూటిలైజేషన్ సర్టిఫికేట్లను సమర్పించామన్నారు. రూ.1.51 కోట్ల నిధులు విడివికెల ఖాతాలలో ఉన్నాయని చెప్పారు. 36 విడివికెలు ఉత్పత్తులు ప్రారంభించడం జరిగిందని తెలియ జేసారు. ఈ సమావేశంలో జి.సి.సి. ఎం.డి. కల్పనా కుమారి, రంపచోడవర పి. ఓ కట్టా సింహచలం, చింతూరు పి. ఓ అపూర్వ భరత్, డి ఆర్ డి ఏ పిడి వి.మురళి, తదితరులు పాల్గొన్నారు.

### గ్రామాభివృద్ధి సుస్థిర పాలనలో

# ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.

పద్మనాభం, డిసెంబర్, 17, ప్రభాతవార్త






కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యం నెరవేర్చడానికి గ్రామాభివృద్ధి సుస్థిర పాలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీపీ.కె.రాంబాబు పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో రాష్టీయ గ్రామ స్వరాజ్య అభియాన్ పై గ్రామ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, సర్పంచులకు, మండలస్థాయి అన్నిశాఖల అధికారులకు ఎండిఒ. ఎం.విజయకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణలో ఆయన మాట్లాడారు. శిక్షణలో నేర్చుకొన్న ప్రతి అంశాన్ని గ్రామాభివృద్ధిలో ఆచరించాలని ఆయన అన్నారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ శిక్షణను మొక్కుబడిగా ఆచరించకూడదని అన్నారు. అలాగే ఈ శిక్షణా శిబిరాన్ని సందర్శించిన డిప్యూటీ సీ.ఈ.ఒ.కె.రాజుకుమార్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి సుస్థిర పాలనకి ప్రణాళికలను రూపొందించాలని అన్నారు. అనంతరం తాగునీరు, పారిశుధ్యం, పేదరికం నిర్మూలన, ఆరోగ్యం, స్త్రీ,పురుషుల తారతమ్యాలు,తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ.ఓ.పి.ఆర్.డి.మీనాకుమారి,సూపరింటెండెంట్ జయమ, సర్పంచులు, పాల్గొన్నారు.

# రైతుల సాగులోనే భూములు...

### కానీ లేవు వారికి హక్కులు...! బోని రైతుల దీనస్థితి

### కూటమి ప్రభుత్వంపైనే కోటి ఆశలు

ఆనందపురం, డిసెంబర్, 17, ప్రభాతవార్త



ఆ గ్రామంలో 1286 ఎకరాల భూములు ఉన్నాయి. అవన్నీ తాత ముత్తాతల నుంచి రైతుల చేతుల్లోనే సాగవుతున్నాయి. కానీ అవి సంస్థాన భూములగా రికార్డులలో నమోదు కావడంతో రైతులకు ఎటువంటి హక్కులు లేకుండా పోయాయి. దీంతో ఆ భూములపై రైతులు పంట సాగు చేసుకోవడమే తప్ప వారికి ఎటువంటి హక్కులు లేకపోవడంతో కేవలం సాగుదారులుగానే కొనసాగుతున్నారు. దీనివలన ఎటువంటి హక్కులు లేకపోవడంతో అక్కడ రైతులు ప్రభుత్వ ప్రయోజనాలు, వ్యక్తిగత ప్రయోజనాలు పొందలేకపోతున్నారు. ఇది ఆనందపురం మండలంలోని బోని రైతుల దీనస్థితి. కాగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతులకు మేలు చేసే పలు కార్యక్రమాలు చేపట్టడంతో అక్కడ రైతులు ప్రభుత్వంపై కోటి ఆశలు పెట్టుకున్నారు. ఆనందపురం మండలంలోని బోని గ్రామంలో మొత్తంగా 1286 ఎకరాలు భూములు ఉన్నాయి. అందులో 541 ఎకరాల ప్రభుత్వ భూమి, 613 ఎకరాల మాన్సాస్ భూమి, 11 ఎకరాల వ్యక్తిగత యినాం, 15 ఎకరాల సర్వీసు యినాం, 346 ఎకరాల ఎండోమెంట్ భూములు ఉన్నాయి. కాగా ఇంతవరకు ఆ గ్రామంలో ఏ భూములకి కూడా సెటిల్ మెంట్ జరగలేదు. కాగా ఇటీవల నిర్వహించిన రీ సర్వే లో వ్యక్తిగత యినాంగా ఉన్న 111 ఎకరాలను, సర్వీస్ యినాం భూమిగా నమోదైన 15 ఎకరాలను మాత్రమే పరిగణలోకి తీసుకొని హక్కుదారులను గుర్తించి నివేదికలను రూపొందించారు. మిగతా భూములన్నీ అన్ సెటిల్ గానే ఉన్నాయని వాటిని సర్వే చేయలేదు. దీంతో రైతుల చేతిలో సాగుతున్న 613 ఎకరాల మాన్సాస్ భూమికి మోక్షం కలగలేదు. ఆ భూములు రెవెన్యూ రికార్డులలో విజయనగరం సంస్థానాదీశుడు పూసపాటి విజయరామ గజపతిరాజు పేరున యినాం ఎస్టేట్ భూములగా నమోదై ఉన్నాయి. ఆ మేరకు 1958లోనే ఆయన పేరిట టిడి పట్టా ప్రభుత్వం జారీ చేసింది. దీంతో ఆ భూములు నేటికీ ట్రస్ట్ పేరుతోనే కొనసాగుతున్నాయి. కాగా బోని గ్రామంలో ఉన్న భూములలో సింహభాగం మాన్సాస్ భూములే కావడంతో రైతులు పరిస్థితి అయోమయంగా మారింది. గత ప్రభుత్వం హయామంలో మాన్సాస్ భూములు సెటిల్ చేసి రైతులకు అందిస్తామని ప్రకటించినా కార్యరూపం దాల్చలేదు. దీంతో ప్రస్తుతం కూటమి ప్రభుత్వంపై బోని రైతులు కోటి ఆశలు పెట్టుకున్నారు. కాగా బుధవారం బోనిలో జరగనున్న రెవెన్యూ సదస్సుకు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పాల్గొననుండడంతో మాన్సాస్ భూముల వ్యవహారం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# రెండవ త్రైమాసికం లో 99.04% క్లెయిమ్‌లను పరిష్కరించిన ఐసిఐసిఐ ప్రూ లైఫ్

ఆరిలోవ, డిసెంబర్, 17, ప్రభాతవార్త

ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ జూలై 2024 నుండి సెప్టెంబర్ 2024 వరకు పరిశ్రమలో అత్యధికంగా 99.04 శాతం క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిష్పత్తిని ప్రకటించింది. ముఖ్యంగా, డెత్ క్లెయిమ్‌ను సెటిల్ చేయడానికి తీసుకున్న సగటు సమయం కేవలం 1.2 రోజులు మాత్రమే అని ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ అమిష్ బ్యాంకర్ తెలిపారు. "క్లెయిమ్‌లు నిజం యొక్క అంతిమ క్షణం, మరియు మేము ప్రతి క్లెయిమ్‌ను అత్యంత సున్నితత్వంతో నిర్వహిస్తున్నామన్నారు.క్యూ 2- ఎఫ్ వై 2025లో, తాము 99.04 శాతం క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిష్పత్తిని కలిగి ఉన్నామన్నారు. చివరిగా స్వీకరించిన తేదీ నుండి దర్యాప్తు చేయని క్లెయిమ్‌ల కోసం సగటు క్లెయిమ్ సెటిల్‌మెంట్ టర్న్‌అరౌండ్ సమయం కేవలం 1.2 రోజులు మాత్రమే వుందని చెప్పారు. అంతేకాకుండా, ఇదే కాలంలో తాము మొత్తం రూ. 451 కోట్లు. పైగా డెత్ క్లెయిమ్‌లను సెటిల్ చేసాము" అని తెలిపారు .

# పాండ్రంగి గ్రామంలో జోరుగా సాగుతున్న సి.సి.రోడ్లు,డ్రెయినేజీ నిర్మాణాలు.



పద్మనాభం, డిసెంబర్, 17, ప్రభాతవార్త

ఇటీవల కూటమి ప్రభుత్వం పల్లెపండగ కార్యక్రమంలో విడుదల చేసిన లక్షలాది రూపాయలతో మండలంలో పాండ్రంగి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. సుమారు పదిహేను లక్షల రూపాయలతో గ్రామంలో నెయ్యిలవారి వీధిలో గ్రామ టీడీపీ నాయకుడు రామరాజు చొరవతో సి.సి.రోడ్లు,డ్రెయినేజీ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి.గత మూడు దశాబ్దాల నుండి ఈ వీధిలో డ్రెయినేజీ లేక వర్షం కురిసినపుడు నీరు నిల్వ ఉండిపోవడంతో ప్రజలు పడిన బాదలు చూసి మొదటిసారిగా అభివృద్ధి చేస్తున్నట్లు రామరాజు చెప్పారు. ఇకపై కూడా ప్రజా అవసరం ఉన్నచోట ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సహాయంతో పలు రకాల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు.

# ముస్లిం చిన్నారులకు ఉర్దూ, అరబ్బి భాషపై శిక్షణ

ఆరిలోవ, డిసెంబర్, 17, ప్రభాతవార్త



స్థానిక 11వ వార్డు ఆరిలోవ ముస్తఫా కాలనీ లో ఉన్న సామాజిక భవనంలో ఐదు మసీదుల కమిటీ సభ్యులు సహాయ సహకారంతో ముస్లిం పిల్లలకు ఉర్దూ , అరబ్బీ భాష నేర్పించేందుకు ఇద్దరు ఉపాధ్యాయులను ఏర్పాటు చేసి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు హాజరై ఆయన చేతులు మీదుగా ఉర్దూ పుస్తకాలను చిన్నారులకు అందజేశారు. అనంతరం 5 మసీదుల కమిటీ ప్రతినిధులు వారి వారి సమస్యలను ఎమ్మెల్యేకు తెలియపరచగా వెంటనే ఆయన సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఒమ్మి సన్యాసిరావు, ఏడువాక సన్యాసిరావు, ముగడ రాజారావు, గాడి సత్యం, మూది అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో ప్రారంభమైన సంక్రాంతి శోభ

ఎలమంచిలి, డిసెంబర్ 17, ప్రభాతవార్త



నెల గంట మొదలుకొని సంక్రాంతి పండగ వరకు ధనుర్మాసమంతా పల్లెల్లో సంక్రాంతి ఉత్సవాలు జరుగుతూనే ఉంటాయి. ఈనెల 16వ తేదీ రాత్రి నెల గంట పెట్టడంతో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం రావడం ప్రతి గ్రామంలోని తెల్లవారే మేలుకొలుపు నగర సంకీర్తనలు ఘనంగా ప్రారంభమ య్యాయి. ఈ ధనుర్మాసంలో ప్రతి దేవాల యంలోనూ మంగళ వాయిద్యాలతో భగవంతుని మేలుకొలుపి, ఆ శ్రీమన్నారాయణని నగర సంకీర్తన ద్వారా ప్రతి ఇంటికి దర్శన భాగ్యం కలిగించే ఘట్టం మేలుకొలుపులు, శ్రీమన్నారాయణని తమ ఇంట్లోకి ఆహ్వానించేందుకు ప్రతి ఒక్కరు తమ ఇంటి లోగిళ్ళలో కల్లాపులు చల్లుకొని అందమైన రంగవల్లికలు అందులో గొబ్బెమ్మలు పెట్టి భగవంతుని ఇంటికి ఆహ్వానిస్తారు. ఇలా నగర సంకీర్తనతో గ్రామస్తులంతా వేకుజామునే లేచి శ్రీమన్నారాయణ దర్శనం చేసుకోవడం ఆనవాహితీ, సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేలుకొలుపులు జరగని గ్రామాల్లో కూడా ప్రారంభించి జనవరి 12న స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని సామూహికంగా మేలుకొలుపుల బృందాలు ఒకచోటే కలిసి సమ్మేళనం ఏర్పాటు చేసుకోవడం గత ఆరు సంవత్సరాల నుండి ప్రతి ఏటా జరుగుతుంది.

## ఘనంగా శ్రీ పడమటమ్మ నెల పండుగ

కసింకోట, డిసెంబర్ 17, ప్రభాతవార్త



మండలంలోని విస్సన్నపేట కొండల నడుమ వెలసియున్న శ్రీ పడమటమ్మ నెల పండుగ మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని జమాదుల పాలెం విస్సన్నపేట కసింకోట గ్రామాల్లో అమ్మవారి పండుగ ఘనంగా జరిపారు. మండల కేంద్రమైన కసింకోటలో గల కస్పా వీధిన ప్రత్యేక పందిరి ఏర్పాటు చేసి పండ్లు, పుష్పాలు, తిను బండారాలతో, రాగుల వెన్నులతో ప్రత్యేక అలంకరణ చేశారు. కసింకోట లో గల ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి పూజ అనంతరం విసన్నపేట లోవల్లోకి అమ్మవారిని సాగనంపారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో డాన్స్ బేబీ డాన్స్, బుర్రకథలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## రెవెన్యూ మంత్రి దృష్టికి సర్వేనెం.237/2 గ్రామ కంఠం సమస్య

నక్కపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త



నక్కపల్లి పట్టణంలోని దీర్ఘకాలికంగా ఉన్న సర్వేనెంబర్ 237/2 గ్రామకంఠం భూమి 22(ఏ) రికార్డులో నమోదయిందని, ఇది దేవదాయ శాఖ రికార్డుల్లో కనిపిస్తుందని, దీని వల్ల గ్రామస్తులు చాలా నష్టపోతున్నారని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత సమక్షంలో విశాఖకు వచ్చిన రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి టిడిపి మండల శాఖ అధ్యక్షులు కుప్పిశెట్టి వెంకటేష్ తీసుకువెళ్లారు. ఈ సమస్యపై వెంకటేష్ రెవెన్యూ మంత్రికి వినతి పత్రం అందజేశారు. మండల అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఎన్నో సంవత్సరాలగా ఉన్న సమస్యకు పరిష్కార మార్గం కనిపించడం లేదని రెవెన్యూ అధికారులు తాత్సారం చేస్తున్నారని, దీనివల్ల అనేక మంది నష్టపోతున్నారని ఆయనకు వివరించారు. స్పందించిన రెవెన్యూ మంత్రి తక్షణమే పూర్తిస్థాయి రికార్డులు పరిశీలించి సమస్య లేకుండా చూడాలని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత సమక్షంలో అధికారులకు ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు పూర్తిస్థాయి వివరాలను అధికారులకు వెంకటేష్ తెలిపారు. నక్కపల్లి గ్రామకంఠం సర్వే నెంబర్ 237/2 నందు ఎన్నో సంవత్సరాలుగా పూర్వీకుల నుండి సదరు గ్రామకంఠం భూమి యందు నివాస గృహములు ఏర్పాటు చేసి నివసిస్తున్నారు. సర్వేనెం. 237/2రు గల భూమిని క్రయ విక్రయాలు చేసుకొంటూ ఉన్నారు. అయితే ఇటీవల కాలంలో దేవాదయ శాఖ అధికారులు వారి అధీనంలో ఉన్నదని సమాచారంతో స్థానిక ప్రజల్లో అలజడి మెదలైందని వెంకటేష్ వివరించారు. సానుకులంగా స్పందించిన మంత్రి తక్షణమే సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. హెూం మంత్రి అనిత, రెవెన్యూ మంత్రి సత్యప్రసాద్ కొప్పిశెట్టి వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎల్ఎస్డిజిలకు అనుబంధంగా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు..

ఎలమంచిలి, డిసెంబర్ 17, ప్రభాతవార్త



పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎల్ఎస్డిజిపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో డిఎల్డివో అధికారి ఎస్.మంజులవాని, ఎంపీపీ బోదుపు గోవింద్ వైస్ ఎంపీపీ రాజాన శేషు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్ఎస్డిజిపై శిక్షణా తరగతులు నిర్వహించారు ఈ శిక్షణలో దిమ్స్, లోకల్ ఇండికేటర్ ఫ్రేమ్ వర్క్స్, కాంపోనెంట్ భాగాలతో పాటు సాక్ష ప్రణాళిక ఆధారంగా గ్రామపంచాయతీలు అవసరాలు విశ్లేషణ వివరాలతో పంచాయితీ డెవలప్మెంట్ ఇండెక్స్ను ఎంటపిఆర్ అభివృద్ధి చేసిందని, 2030 నాటికి ప్రణాళిక, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి గ్రామపంచాయతీ దిమ్ ను ఎంచుకోవడానికి ఇది ప్రాతిపదికగా పనిచేస్తుందని తెలిపారు. ఒకటి పేదరికం లేదు మెరుగైన ఉపాధి గ్రామం, 2 ఆరోగ్యం అంతమైన గ్రామం, 3 చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్ 4 తగినంత నీరు ఉన్న గ్రామం 5 క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్, 6 స్వయం సమృద్ధి మౌలిక వసతులు ఉన్న గ్రామం,7 సామాజికంగా న్యాయమైన గ్రామం8 సుపరిపాలన్నతో గ్రామం 9 ఉమెన్ ఫ్రెండ్లీ విలేజ్, వీటిపై గ్రామ వార్డు మెంబర్లు ఎంపీటీసీలు జడ్పిటిసిలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, పంచాయతీ ప్రెసిడెంట్లు పాల్గొన్నారు.

## ఆడపిల్లలను చిదిమేయకండి..

అనకాపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త



ఆడపిల్లలను చిదిమేయకుండా ఉజ్వల భవిష్యత్తును అందించాలని ఎస్ఐ రాములమ్మ అన్నారు. మంగళవారం చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నిర్వహించిన మండల్ లెవెల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ బేటి బచావో, బేటి పడావో, కిషోర్ వికాసం అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆడపిల్ల చదువుకుంటే కుటుంబానికి అన్ని విధాలా చేయూతగా ఉంటుందని అన్నారు. మగవారితో సమానంగా నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. నేడు భార్య భర్తలు ఇద్దరూ ఉద్యోగాలు చేసుకుంటూ చక్కని ఆర్థిక ప్రగతిని సాధిస్తున్నారని అన్నారు. బాలికలు, మహిళల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను తీసుకువచ్చి వారికి అండగా ఉంటున్నారని అన్నారు.

## బకాయి వేతనాలు చెల్లించాలంటూ కార్మికుల ధర్నా


అనకాపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త



బకాయి పడ్డ వేతనాలు వెంటనే చెల్లించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అనకాపల్లి జివిఎంసి కార్యాల యం వద్ద ధర్నా జరిగింది. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గంటా శ్రీరామ్ మాట్లాడుతూ కాంట్రాక్టర్ ఔట్సోర్సింగ్ కార్మికులు వేతనాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెలలో ఇప్పటికి 17 రోజులైనప్పటికీ వేతనాలు వేయకపోవడం దుర్మార్గం అన్నారు. ఇప్పటికైనా జీవిఎంసీ అధికారులు వెంటనే స్పందించి వెంటనే వేతనాలు వెయ్యాలని లేదంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనకాపల్లి జోన్లో పనిచేసే ఏరియా పెరిగిందని దానికి తగ్గ పారిశుద్ధ్య కార్మికులు 450 మంది ఉండవలసిన కార్మికులు 200 మంది మాత్రమే ఉన్నారని జనాభా తగ్గ పరిశుద్ధ కార్మికులును నియమించాలని డిమాండ్ చేశారు. కొత్తగా నియమించిన15 మంది కార్మికులకు ఎనిమిది నెలల బట్టి వేతనాలు ఇవ్వలేదని వారందరికీ వేతనాలు వెంటనే ఇవ్వాలని లేదంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎర్రంశెట్టి శివ, నిమ్మకాయల అజయ్, ఎర్రంశెట్టి ఏసు రాజు, నాగరాజు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సంతోషిమాత ఆలయ హుండీ లెక్కింపు

అనకాపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త



గవరపాలెంలో కొలువైన శ్రీ సంతోషి మాత అమ్మవారు దేవస్థానంలో మంగళ వారం హుండీ లెక్కింపు జరిగింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు ఈవో రాజా సులోచన ఆధ్వర్యంలో అమ్మవారి హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ ఉండి లెక్కింపులో సుమారు 93 రోజులకు 51.656 రూపాయలు అమ్మవారికి భక్తులు సమర్పించడం జరిగినది. ఈ కార్యక్రమం విశాఖపట్నం దేవదాయ శాఖ నుండి ఇన్స్పెక్టర్ బి వసంత్ పర్యవేక్షణ చేసారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత ఆలయ చైర్మన్ మారిశెట్టి భాస్కరరావు, ధర్మకర్తలు బుద్ధ ఈశ్వరరావు, ఆళ్ల రవికుమార్ దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్ రెడ్డి వరహాలకు సత్కారం.. డిపిఓ శిరీషరాణికి ప్రశంసలు

నక్కపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త



జిల్లాలో రెండు గ్రామ పంచాయతీలకు రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ పంచాయతీ అవార్డులు తీసుకోవడం చాలా సంతోషకర విషయమని అంటూ అది కూడా పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలోని న్యాయం పూడి సర్పంచ్ రెడ్డి వరహాలకు దక్కడం ఎంతో ఆనందాన్ని నింపిందని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత అంటూ రెడ్డి వరహాలను సత్కరించారు. ఈ సందర్భంగా కృషిచేసిన డిపిఓ శిరీష రాణి కో-ఆర్డినేటర్ నాగలక్ష్మి, ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఈవో పి ఆర్డి మజ్జి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి నరసింహరాజులను అభినందించారు. ఈ సందర్భంగా జాతీయస్థాయిలో ఉత్తమ పంచాయతీగా అనకాపల్లి జిల్లా నుంచి న్యాయం పూడి, తగరంపూడిలతోపాటు నక్కపల్లి మండలం డిఎల్ పురం అనకాపల్లి మండలం తుమ్మపాల పంచాయతీలకు నాలుగో స్థానంలో ఉత్తమ పంచాయతీలుగా ధ్రువ పత్రాలు కూడా అందజేశారని, అవార్డులు పట్టికలో వీటిని



కూడా చేర్చారని డిపిఓ శిరీష రాణి ముందుగా హెూం మంత్రి వంగలపూడి అనితకు వివరించారు. అనంతరం భారత రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ పంచాయతీ అవార్డులు (దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ శతత్ వికాస్ పురస్కారం -2024) పొందిన అవార్డులను షీల్డ్ గ్రామానికి కేటాయించిన నిధులను ఆమెకు చూపించారు. ఈ మేరకు సంతోషం వ్యక్తం చేసిన ఆమె ఇదే స్ఫూర్తితో జిల్లాలో ఉన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, పనిచేసి మంచి పేరు తీసుకురావాలని భవిష్యత్తు లో ఇటువంటి అవార్డులు ఎన్నో పాయకరావుపేట నియోజకవర్గంతో పాటు జిల్లాలో అనేక పంచాయతీ లకు రావాలని ఆమె అన్నారు. అనంతరం నక్కపల్లి మండలం న్యాయంపూడి గ్రామ పంచాయతీ సర్పంచ్ రెడ్డి వరహాలుబాబు, అనకాపల్లి మండలం తగరంపూడి గ్రామ పంచాయతీ సర్పంచ్ యాదగిరి అప్పారావులను మంత్రి సత్కరించారు. హెూమ్ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రజా ప్రతినిధులు మరింత బాగా పనిచేసి జిల్లాకు అనేక అవార్డులు సాధించాలని, ప్రతి పంచాయతీని ఉత్తమ పంచాయతీగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ల ఆధ్వర్యంలో తీర్చిదిద్దాలని తెలిపారు. జిల్లాలో గల అన్ని గ్రామపంచాయతీలు అవార్డులు పొందిన గ్రామపంచాయతీలను ఆదర్శంగా తీసుకొని పనిచేయాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం చేసే విషయంలో అధికారులు కీలక భూమి పోషిస్తున్నారని ఇటువంటి అధికారులు జిల్లాలో ఉండడం సంతోషంగా ఉందన్నారు. శాఖలకు ఇచ్చిన లక్ష్యాలకు మించి పనిచేయాలని, అన్ని రంగాలలో జిల్లాను ఉత్తమ స్థానంలో నిలపాలన్నారు. మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, కొప్పిశెట్టి బుజ్జి, పిక్కి గంగరాజు, పిక్కీ సత్తయ్య, మహిళా నాయకురాలు రమాకుమారి తదితరులు ఉన్నారు.

## పూడ్చిన గుంతలు

వార్త ప్రభావం

నక్కపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త



ప్రమాదకరంగా మారిన ఆ రహదారి గుంతలు పట్టించుకోని అధికారులు అనే "ప్రభాతవార్త" శీర్షిక విషయమై స్పందించిన ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో నక్కపల్లి ఈవో మూర్తి సారథ్యంలో మంగళవారం ఆ గోతులను పూర్తిస్థాయిలో పూడ్చారు. రహదారి ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. గుంతలు పూడ్చే విషయమై స్పందించిన అధికారులకు అభినందనలు తెలిపారు.

## ఆ.. రహదారికి నిధులు కేటాయించండి..

నక్కపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త



మండలంలోని నక్కపల్లి పంచాయతీ శివారు అప్పల పాయకరావుపేట శివారు గ్రామీణ కొత్తపేటకు వెళ్లేందుకు సరైన రహదారి లేక ఇబ్బంది పడుతున్నామని ఆ గ్రామానికి చెందిన ఆ కాలనీవాసులు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీకి వినతి పత్రం అందజేశారు. ఇదే కాకుండా రాత్రి సమయంలో చీకట్లో గడుపుతున్నామని విద్యుత్తు సౌకర్యం కల్పించాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. స్పందించిన వీసం నానాజీ తప్పనిసరిగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పంచాయతీ ఈవో మూర్తికి వినతిపత్రం అందజేశారు.

## లక్ష్యాలకు అనుగుణంగా సమిష్టిగా పని చేద్దాం..

నక్కపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త



గ్రామపంచాయతీలో అందరూ సమిష్టిగా పనిచేసి అనుకున్న లక్ష్యాలకు అనుగుణంగా ఆ లక్ష్యాన్ని సాధించేటట్లు ప్రణాళికలు ఉండాలని మండల పరిషత్ అధ్యక్షురాలు ఏనుగుపల్లి రత్నం పిలుపునిచ్చారు. ఎండిఓ దెందుకూరు సీతారామరాజు అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి లక్ష్యాలు అనే విషయంపై పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో సర్పంచులకు మండల స్థాయి అధికారులకు శిక్షణ తరగతులను నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన శిక్షణ తరగతుల్లో భవిష్యత్తు పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణకు హాజరైన వారికి కోర్స్ డైరెక్టర్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, వైద్య ఆరోగ్య శాఖకు చెందిన ఉపమాక శ్రీనివాసరావు, ఈవోపీఆర్డి మజ్జి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## రెడ్డి వరహాలను అభినందించిన తహశీల్దార్ నరసింహమూర్తి

నక్కపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త



మండలంలోని న్యాయం పూడి పంచాయతీకి జాతీయ స్థాయిలో ఉత్తమ పంచాయతీ అవార్డు రావడం పట్ల ఆ గ్రామ సర్పంచ్ రెడ్డి వరహాలను తహశీల్దార్ ఆర్.నరసింహమూర్తి అభినందించారు. ఈ సందర్భంగా వచ్చిన ఉత్తమ అవార్డులను ఆయనకు చూపించారు. ఆ గోల్డ్ మెమొంటాను చూసినా ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఆయనతోపాటు వరహాలు అభినందించిన వారిలో ఎంపీటీసీ కొండ్రకాసులు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణలు ఉన్నారు.

## భూముల మార్కెట్ విలువను పెంచండి..

నక్కపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త




మా గ్రామంలో రెవెన్యూ పరిధిలో ఉన్న 2000 ఎకరాల భూములకు ప్రభుత్వం ప్రస్తుతం నిర్దేశించిన ధర కంటే రెండింతల పెంచాలని ఆ గ్రామానికి చెందిన రైతుల తోపాటు సర్పంచ్ మైలపల్లి శ్రీనివాసరావు, ఎంపిటిసి మెరుగు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గోసల చిన్న తాతారావు, పిక్కి కొర్లయ్య, సత్యం తదితరులు తహశీల్దార్ ఆర్.నరసింహమూర్తికి వినతి పత్రం అందజేశారు. మంగళవారం ప్రతిష్టాత్మంగా గ్రామాల్లో జరుగుతున్న రెవెన్యూ సదస్సులో భాగంగా మండలంలోని పెద్దతీనార్ల రెవెన్యూ గ్రామం లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ భూములు విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని రికార్డులు పక్కా ఉండాలని, ఆ విధంగా లేకపోతే వాటిని తక్షణమే సరిచేసుకునేందుకే జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, ఆయన చెప్పారు ఎక్కడైనా ఏ సమస్య ఉందని తెలిసినా ఆ సమస్యను పూర్తిస్థాయిలో రెవిన్యూ సిబ్బంది పరిశీలించి 15 రోజుల్లోగా పూర్తి చేస్తామని




ఆయన చెప్పారు. ఈ రెవెన్యూ సదస్సులను ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం భూములు సరిహద్దులు, పట్టాదారు పాస్ పుస్తకాలు లతోపాటు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాలు అందజేశారు. సర్వేర్ సత్తిబాబు, ఆర్ఐ కన్నబాబు వీఆర్వో తదితరులు ఉన్నారు.




## ఆంజనేయ వాహనంపై స్వామి వారి తిరువీధి సేవ

నక్కపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త



నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవములలో భాగంగా రెండవ రోజు మంగళ వారం ఉదయం ఆంజనేయ వాహనంపై తిరువీధి కార్యక్రమం జరిగినది. ఆలయంలో ఉదయం నిత్య కార్యక్రమాలు అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులను ఆంజనేయ వాహనము పైన గోదాదేవి అమ్మవారి ఉత్సవమూర్తులను పల్లకిలోనూ అధిష్టింప చేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. తరువాత గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ సన్నిధి వద్ద తిరుప్పావైలోని వైయత్తు వాల్ వీర్ గాళ్ నామం నంప్పావైక్కు రెండవ పాశురంతో ప్రత్యేక నీరాజన మంత్రపుష్పములు సమర్పించారు. అనంతరం తీర్థ గోష్టి భక్తులందరకు ప్రసాదం వినియోగం నిర్వహించారు.

## భూమి కోల్పోయిన లబ్ధిదారులకు భూ సమస్యలపై వెంటనే పరిష్కారం చూపాలి..

ఎలమంచిలి, డిసెంబర్ 17, ప్రభాతవార్త



విశాఖపట్నం కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రకట నాగేశ్వరరావు మాట్లాడుతూ స్థానిక సెజ్, ఎన్ఏఓబిలో గల భూ సమస్యలను వివరించారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న ఎలమంచిలి నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు అక్రమనకు గురి అవుతున్నాయని వీటిపై ప్రభుత్వం ఎంతైనా దృష్టి సారిం చాల్సిన అవసరం ఉందని, ఏపీఐఐసీలో భూమి కోల్పోయిన లబ్ధిదారులకు భూ సమస్యలపై వెంటనే పరిష్కారం చూపాలని, ఆర్ అండ్ ఆర్, ప్యాకేజీని కూడా త్వరగా తిన అందించాలని కోరారు.

## చెరువుల్లో అక్రమ తవ్వకాలు..

ఎలమంచిలి, డిసెంబర్ 17, ప్రభాతవార్త




మండలంలోని పులపర్తి గుండ్రుబిల్లి గ్రామాల మధ్య ఉన్న చెరువులో మంగళ వారం మిషన్ల సహాయంతో మట్టి తవ్వకాలు చేపట్టారు. ప్రభుత్వం ఒక ప్రక్కన అభివృద్ధి లక్ష్యంతో ముందుకు వెళుతుంటే కొందరు చేపట్టే పనుల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే విధంగా ప్రవర్తిస్తున్నారు. చెరువులు సాగునీటి కాలవల్లో మిషనుతో మట్టిని తవ్వకాలు జరపకూడదనేది ఉండగా ఇక్కడ మాత్రం మిషన్ల సహాయంతో మట్టిని తవ్వేస్తున్నారు. ఇప్పటికైనా ఇలాంటి తవ్వకాళ్లపై నీటి పారుదుల శాఖ అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రభుత్వ భూముల్లో అక్రమ ఇసుక తవ్వకాలు- చోద్యం చూస్తున్న అధికారులు

మాకవరపాలెం, డిసెంబర్ 17, ప్రభాతవార్త



మాకవరపాలెం మండలం జంగాలపల్లి సమీప సర్పానది అనుకొని భారీ స్థాయిలో ఇసుక అక్రమ రవాణా జరుగుతుంది. లక్షలాది రూపాయలు విలువ చేసే ఇసుక ఉండడంతో పార్టీలకు అతీతంగా ఇసుక అక్రమ చేస్తూ స్థానిక నాయకులు వ్యాపారులతో ఉమ్మకై సొమ్ము చేసు కుంటున్నారు. సర్పానది ఆనుకొని సుమారు 15ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంది. నది ప్రవాహానికి ఆనుకొని ఉండడంతో ఇసుక నిలువలు భారీ స్థాయిలో ఉన్న విషయం గమనించిన అక్రమార్కులు అధికారులను ప్రసన్నం చేసుకొని యదేచుగా ఇసుక రవాణా సాగిస్తున్నారు. జంగాలపల్లి గ్రామం మీదుగా అక్రమ ఇసుక తరలిస్తున్న వారితో గ్రామంలో ఇరు పార్టీల నాయకులు అక్రమ రవాణా దారులతో చర్చలు జరిపారు. జంగాలపల్లి గ్రామానికి 15 లక్షలు ఇచ్చేందుకు ఒప్పందం కుదిరినట్లు తెలిసింది. మాకవరపాలెం మండలంతో పాటు నర్సీపట్నం మండలాలకు సైతం పట్టపగలే ట్రాక్టర్లతో తరలిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణా విషయమై అధికారులకు కొంతమంది స్థానికులు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వాపోతున్నారు. సర్పానది ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూముల్లో సుమారు 30 నుంచి 40 అడుగుల లోతులో ఇసుక తవ్వుతున్నారు. దీంతో చుట్టుపక్కల ఉన్న రైతులు తమ భూములకు ముప్పు వాటిల్లుతుందని అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు అంటున్నారు. జంగాలపల్లి రైతులకు చెందిన జిరాయితి భూమి అనుకుని ఉన్న ప్రభుత్వ భూములో 40 అడుగుల లోతులో ఇసుక తీయడం వలన పంట పొలాలు దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు చెప్తున్నారు. అక్రమ ఇసుక తరలిస్తున్న వారిని గ్రామానికి చెందిన అల్లు రామునాయుడు అనే రైతు ప్రశ్నించగా అతనిపై అక్రమార్కులు దాడి చేశారు. ఈ సందర్భంగా రామునాయుడు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ డిసెంబర్ నెల 17న తాను అక్రమ ఇసుక తరలించడంపై ప్రశ్నించారని, కొంతమంది దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు తెలియజేశాడు. అక్రమ ఇసుక తరలిస్తున్న వారు తనపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని మాకవరపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు రామునాయుడు తెలిపారు. నాపై దాడి జరిగి వారం రోజులు కావస్తున్న, కనీసం పోలీసులు పట్టించుకోలేదని రైతు వాపోతున్నాడు. అక్రమ ఇసుక తరలింపు పై, దాడి చేసిన విషయమై సోమవారం జిల్లా కలెక్టర్కు గ్రీవెన్స్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా గనుల శాఖ అసిస్టెంట్ జువాలజిస్ట్ రమణ ఆధ్వర్యంలో విచారణ జరిపారు. విచారణ అధికారికి సంఘటనా స్థలంలో జరిగిన విషయం ఫిర్యాదుదారులు తెలియజేశారు. అధికారులు వచ్చి చూసే సమయానికి నెలరోజులుగా భారీ స్థాయిలో ప్రోక్లైన్లు సహాయంతో ఇసుక తరలించినట్టు గుర్తించారు. నెలరోజులుగా ఇసుక అక్రమ రవాణా జరుగుతుంటే, స్థానిక అధికారులు ఏం చేస్తున్నారు అంటూ ప్రశ్నించారు. విచారణ బృందంలో ఎండిఓ సీతామహాలక్ష్మి నర్సీపట్నం డి ఎల్ పి ఓ మూర్తి సంఘటన స్థలం పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో జువాలజిస్ట్ రమణ మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలోని ఇసుక నిల్వలను స్థానిక ప్రజలు వారి అవసరాల మేరకు ఉచితంగా తీసుకెళ్లేందుకు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. స్థానిక రైతుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపి వాస్తవ పరిస్థితులను కలెక్టర్ కి నివేదించనున్నట్లు రమణ తెలిపారు. పట్టపగలే ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని స్థానికులు విచారణ అధికారికి తెలియజేశారు. మంగళవారం ఉదయం నుంచి అధిక మొత్తంలో ట్రాక్టర్లతో ఇసుక తరలించడం, అధికారులు వచ్చే సమయానికి ప్రోక్లైను, ట్రాక్టర్లు అక్కడ నుంచి తరలించడం విశేషం.కార్యక్రమంలో జి.కోడూరు జంగాలపల్లి గ్రామ రెవెన్యూ అధికారులు కమల, సూర్యనారాయణ వీఆర్ఏలు పాల్గొన్నారు.

**ఆంధ్రప్రదేశ్ స్టేట్ వక్స్ బోర్డ్ చైర్మన్గా ఎన్నికైన జనాబ్ అబ్దుల్ అజిత్ని మేనేజింగ్ కమిటీ జనరల్ సెక్రెటరీ జనాబ్ షేక్ కన్నా సాహెబ్, ఇతర సభ్యులు (ఎలమంచిలి, ప్రభాతవార్త)**



## పెన్షనర్స్ ఉద్యమకారుడు నకరాకు ఘన నివాళులు



పాడేరు,డిసెంబర్17,ప్రభాతవార్త

పెన్షనర్స్ ఉద్యమకారుడు డి.ఎస్.నకరాకు ఘన నివాళులర్పించారు. 43వ జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక పెన్షనర్స్ భవనంలో రిటైర్డ్ ఎంఈఓ నాగభూషణం రాజు, రిటైర్డ్ ఎస్టీ.సీ. టి.అప్పారావు నకరా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ దేశంలో పెన్షనర్స్ సాధనకు నకరా విశేష కృషి చేశారని అన్నారు. పెన్షనర్లకు చిరస్మరణీయుడని కొనియాడారు. పలువురు రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మన్యం గజ...గజ!



పాడేరు, డిసెంబర్16,ప్రభాతవార్త

అల్లూరి సీతారామ రాజు పాడేరు ఏజెన్సీలో చలితీవ్రత పెరుగుతూ ఉష్ణోగ్రత రోజు రోజుకు పడిపోతూ ఉండటంతో మన్య ప్రజలు గజ గజ వణుకు తున్నారు.చలి తీవ్రత పెరగటంతో చేతులు,కాళ్ళు చల్లబడిపోతు తిమ్మిర్లు వస్తున్నాయి. దీంతో మన్యంలో చలి తీవ్రత ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.మన్యంలో దారుణంగా ఉష్ణోగ్రత పడిపోతుంది. మన్యంలో చలితో పాటు మంచు సాయంత్రం ఐదు గంటల నుండి కురుస్తూ మరుసటి రోజు ఉదయం సుమారు 10 గంటల వరకు సూర్యుడు కనిపించటంలేదు. దీంతో మన్య ప్రజలు చలి తీవ్రతకు తట్టుకోలేకపోతున్నారు. ఏజెన్సీలో చలి ఎక్కువ కావడంతో మన్య ప్రజలు స్వెట్టర్లు, జర్కీనీలు, మంకీ టోపీలు, శాలువాలు, మఫ్లర్లు ధరిస్తూ చలికి జాగ్రత్తలు తీసుకుంటున్నారు.వీటితో కొంత ఉపసమనం పొందుతున్నారు. మన్యంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది చలి తీవ్రతం పెరుగుతూ వస్తూ ఉంది. అంతేకాకుండా మన్యంలో ఎన్నడూ లేని విధంగా సోమవారం ఉదయ మన్యంలో మంచు వర్షం కురిసింది.మంచు కురుస్తూ దట్టమైన పొగ మంచు కురుస్తుండటంతో ఆర్టీసీ బస్సు డ్రైవర్లు చాలా అప్రమత్తంగా ఉంటూ రహదారి క్లీయరెన్స్ లేక ఫ్లడ్లైట్లు వేసుకుంటూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తున్నారు. ఒకవేళ వాహన చోదకులు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలకు అవకాశం కల్పించే వారవుతారు. వాహన దారులు ఎల్లో లైట్లు వేసుకుంటూ వచ్చినా దగ్గరకు వచ్చె వరకూ ఎదురుగా వచ్చె వాహనాలు లేదా మనుషులు కనిపించే పరిస్థితులు మన్యంలో ప్రస్తుతం నెలకొని ఉన్నాయి.వరి పొలాలు కోతలకు వెళ్లె రైతులు శాలువాలు కప్పుకుంటు తలకు మంకీ టోపీలు ధరిస్తూ పొలాల్లోకి వెళ్లి కోతలను కోస్తున్నారు. అయితే స్కూల్ వెళ్లె విద్యార్థులు స్వెట్టర్,మంకీ టోపీలు ధరిస్తూ చలి వెళుతున్నారు. గిరిజన మహిళలైతే ఇంటి పనులు అలాగే త్రాగునీరు తెచ్చుకోవడానికి సుదూర ప్రాంతాలకు వెళ్లె చలిలో త్రాగునీటిని తెచ్చుకుంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగస్తులు మాత్రం ఏజెన్సీలో చలి తీవ్రత ఎక్కువగా ఉన్న చలికి వణుకుతూ విధులకు వెళ్లాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ద్విచక్రవాహన దారులైతే క్యాంపులకు వెళ్లాలనుకుంటే జర్కీనీలు చేతులకు గ్లౌజులు ధరించి హెల్మెట్ పెట్టుకుంటూ క్యాంపులు వెళుతున్నారు. ద్విచక్ర వాహన దారులకు మాత్రం ఎదురెదురు వచ్చె వాహనాలు మంచుకు కనిపించకపోవడంతో అప్రమత్తంగా లైట్లు వేసుకుంటూ వెళుతున్నారు. పాడేరు ఘాట్ రోడ్డులో మధ్యాహ్నం నుంచే మంచు పొగ పూర్తిగా రహదారులను కమ్మేయడంతో వాహన చోదకులు అలాగే ఆర్టీసీ బస్సుల అప్రమత్తంగా డ్రైవింగ్ చేస్తున్నారు. చలి తీవ్రతతో మన్యంలో ఎక్కడ చూసినా మంటలు వేసుకుంటూ ఉపశమనం పొందుతున్నారు. మన్యంలో చలి తీవ్రత పెరుగుతూ ఉష్ణోగ్రత పడిపోతుండటంతో 0 ఉష్ణోగ్రత నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయని పర్యావరణ శాస్త్రజ్ఞులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పాడేరు ఏజెన్సీలో సోమవారం నమోదు ఉష్ణోగ్రత వివరాలు ఈ విధంగా ఉన్నాయి.పాడేరులో 11 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు కాగా, చింతపల్లి ఏడు డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా,అరకులో 4.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా జి.మాడుగులలో అతి తక్కువ 4.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా గూడెం కొత్తవీధి 7.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా హుకుంపేట 7.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, పెదబయలు 9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా అనంతగిరి 9.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, కొయ్యూరు 11.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది.ఇదే చాలి కొనసాగితే జీరో ఉష్ణోగ్రత నమోదు అయ్యేవకాశాలు ఉన్నాయి.

## మూడు జిల్లాల రెవెన్యూ సదస్సులో గిరిజన ప్రాంత రెవెన్యూ సమస్యలపై చర్చ

పాడేరు,డిసెంబర్17,ప్రభాతవార్త



విశాఖపట్నం కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ హోంమంత్రి అనిత అధ్యక్షతలో జరిగిన ఉమ్మడి మూడు జిల్లాల జిల్లా కలెక్టర్లు ఆర్డీవోలు ఇతర ఉన్నత స్థాయి అధికారులతో జరిగిన రెవెన్యూ సదస్సులో మాజీ మంత్రి, రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఉన్న రెవెన్యూ సమస్యలను రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, హోం మంత్రి అనిత దృష్టికి గిరిజన ప్రాంత రెవెన్యూ సమస్యలను రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా కిడారి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్య పరిష్కారం అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం మంచి కార్యక్రమాన్ని చేపడుతుందని ఏళ్ల తరబడి నుండి భూ సమస్యతో అనేకమంది బాధపడుతున్నారని రెవెన్యూ సదస్సుల ఒక పరిష్కారం వేదికగా దొరికిందని రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల భూ సమస్యలు పరిష్కారం అవుతున్నాయని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. విశాఖపట్నం కలెక్టరేట్లో జరిగిన సదస్సులో మూడు ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కిషోరబాలికల వికాసం.. భవిష్యత్తుకు ప్రకాశం

## కిశోర వికాసంపై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం

కొయ్యూరు, డిసెంబర్ 17 ప్రభాతవార్త



కిషోర బాలికల వికాసం వారి భవిష్యత్తుకు ప్రకాశం వంటిదని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో కొయ్యూరు ప్రాజెక్టు పరిధి అంగన్వాడీ కార్యకర్తలకు కిశోర వికాసంపై సిడిపిఓ విజయ కుమారి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్య లక్ష్మి హాజరయ్యారు. ముఖ్యంగా శిక్షకులకు శిక్షణ కార్యక్రమంలో భాగంగా బాలికల విద్య, వైద్యం, బాల్యవివాహాల నిర్మూలన, కిశోర బాలికలలో ఆత్మస్థైర్యం పెంచటం, కిశోరవికాసం, 11 సంవత్సరాల నుండి 18 సం.ల బాల బాలికలకు మంచి మార్గదర్శకం చూపటం, కిశోర బాలికలకు గ్రూప్ గా అనగా సమూహాలుగా తయారుచేసి వారి సమస్యలు గుర్తించి కౌన్సెలింగ్ చేయటం వంటి అంశాలపై కార్యకర్తలకు వివరించారు. ఈ కిశోర వికాసం పై ప్రతినెల సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీపీ బడుగు రమేష్ బాబు, రాజేంద్రపాలెం సర్పంచ్ పీట సింహాచలం, ఎంపిడిఓ ఎస్ కె వి ప్రసాద్, ఎంఈఓ రాంబాబు, మంప ఎస్ఐ శంకర్రావు, ఆర్ ఐ దొర, చైల్డ్ రైట్స్ ఫోరం మండల కన్వీనర్ ఎస్,ఎంపిహెచ్ఈఓ ఎస్, వెలుగు ఏపిఎం రామారావు ,వెల్ఫేర్ అసిస్టెంట్ మోహన్, అన్ని సచివాలయాల మహిళా పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలు అందరూ సూపర్వైజర్లు, బివిసి సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా సున్నం రాజులు

వి.ఆర్.పురం,డిసెంబర్ 17, ప్రభాతవార్త



మండలంలోని సున్నంవారిగూడెం గ్రామానికి చెందిన సున్నం.రాజులు, సిపిఎం జిల్లా కార్యాదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. మంగళవారం రంపచోడవరంలో సిపిఎం జిల్లా మహాసభలు ముగిశాయి. మహాసభల్లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు 19.మందిని ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నికైన వారి నుండే, జిల్లా కార్యాదర్శిని, జిల్లా కార్యాదర్శి వర్గ సభ్యులను ఎన్నుకుంటారు. జిల్లా కమిటీలో వి.ఆర్.పురం మండలం నుండి బొప్పిన.కిరణ్ కుమార్, సున్నం.రాజులు, పులి.సంతోష్ కుమార్, సోయం.చిన్నబాబు, ముసురు.రాజేశ్వరి ఉన్నారు. ఇక జిల్లా కార్యాదర్శి వర్గం నుండి ఇద్దరికి స్థానం దక్కింది. వీరిలో జిల్లా కార్యాదర్శి బొప్పిన.కిరణ్ కుమార్ ఒకరు కాగా, మరొకరు సున్నం రాజులు. జిల్లా కార్యదర్శిగా రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన బొప్పిన కిరణ్ కుమార్, వి.ఆర్.పురం మండలం, అడవివెంకన్నగూడెం గ్రామానికి చెందిన వారు కావటం విశేషం. జిల్లా కార్యాదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికైన సున్నం రాజు (రాజులు మాస్టర్) రిటైర్డ్ టీచర్. వీరు తొలి సారిగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. రాజులు భద్రాచలం మాజీ ఎమ్మెల్యే దివంగత నేత సున్నం రాజయ్యకు వరసకు సోదరుడు. రాజులకు క్రమశిక్షణ గల మంచి వ్యక్తిగా పేరుంది. ఆయన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడిగా ఎన్నిక కావటం పట్ల పలువురు హర్షం వ్యక్తంచేసి రాజులకు అభినందనలు తెలిపారు.

## గిరిజనులు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

గూడెంకొత్తవీధి, డిసెంబర్ 17, ప్రభాతవార్త



గిరిజనులు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ధారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ డీకే హిమబిందు అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి దారకొండ పంచాయతీ ఇ కొత్తూరు, పెంట్లగెడ్డ గ్రామాల్లో ఫ్యామిలీ ఫిజీషియన్ లో భాగంగా వైద్య సిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. రెండు గ్రామాల్లో వైద్యాధికారి 182 మంది కి సాధారణ ఆరోగ్య తనిఖీలు చేశారు. పెంట్లగొంది గ్రామంలో తీవ్ర అస్వస్థతతో బాధపడుతున్న బాలుడికి ఆరోగ్య తనిఖీలు చేసి మెరుగైన చికిత్స కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, వాతావరణంలో కలిగిన మార్పుల వల్ల గిరిజన గ్రామాల్లో జ్వరాలు, అతిసార, జలుబు దగ్గు ఇతర చర్మ సంబంధమైన వ్యాధులు ప్రబలుతున్నాయి అన్నారు. నాటు వైద్యానికి దూరంగా ఉండాలన్నారు. అలాగే చిన్నారులు శిశువులపై పసర మందులు ప్రయోగించరాదని, శీతాకాలం చిన్నారుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. చల్లగాలులు మంచులో తిరగకుండగా చూసుకోవాలన్నారు. చిన్నారులపై ప్రయోగించరాదని ఆమె తెలిపారు.గర్భిణీలు క్రమంగా ఆరోగ్య తనిఖీలు చేసుకోవాలని, ప్రసవ సమయానికి 10 రోజులు ముందుగా ఆసుపత్రిలో చేరాలన్నారు. గర్భిణీలు ఆసుపత్రిలోనే ప్రసవం పొందాలన్నారు. గృహాల్లో ప్రసవం పొందడం తల్లి బిడ్డ ఆరోగ్యానికి సురక్షితం కాదని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఈశ్వరి కృష్ణ కుమారి పాల్గొన్నారు.

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఐటీడీఏని ముట్టడించిన ఉపాధ్యాయులు

రంపచోడవరం, డిసెంబర్ 17, ప్రభాతవార్త



గిరిజన గురుకులాల ఔట్సోర్సింగ్ టీచర్లకు మద్దతుగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో రంపచోడవరం ఐటీడీఏ ముట్టడి గత 32 రోజుల నుంచి1659 గిరిజన ఔట్సో ర్సింగ్ ఉపాధ్యాయులు చేస్తున్న ధర్నాకు మద్దతుగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఈరోజు రంపచోడవరం ఐటీడీఏ ప్రధాన గేటు వద్ద బయటాయించి అధికారుల ను ఎవరిని లోపలికి వెళ్లకుండా ముట్టడించడం జరిగింది. గిరిజన గురుకుల ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్లు ఔట్సోర్సింగ్ విధానం నుంచి కాంటాక్ట్ విధానంలో లోనికి మార్పు చేయుట, 2022పిఆర్సి ప్రకారం జీతాలు చెల్లించాలని 2024, డీఎస్సీ నుంచి వారి పోస్టులు మినహాయించాలని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులు చేస్తున్న వారి న్యాయమైన డిమాండ్లకు ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని, రాష్ట్రంలో ఏ గురుకులాల్లో కూడా ఈ ఔట్సోర్సింగ్ విధానం అనేది లేదని ఒక్క ఈ గిరిజన గురుకులాల్లో మాత్రమే ఈ విధానం అమలవుతుందని టీచర్స్ కి ఎక్కడ అమలులో లేని ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు పరచి సిఆర్టి కాంట్రాక్ట్ విధానంలోకి మార్చాలని సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఈ గురుకులాల్నే నమ్ముకుని గత 15-20 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నామని గురుకుల ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులు ఆవేదన చెందుతున్నారు. వీరి నిరసనలకు సిపిఎం కూడా మద్దతు ప్రకటించడం జరిగింది. ప్రభుత్వం ఔట్సోర్సింగ్ టీచర్లకు న్యాయం చేయకుండా ధర్నాలు చేస్తున్న వారి స్థానాల్లో ఆశ్రమ పాఠశాల టీచర్లను ఇతర జిల్లాలు పంపడం సరికాదని వెంటనే డిప్యూటేషన్ రద్దు పరచాలని యుటిఎఫ్ రంపచోడవరం అధ్యక్షులు సనాతన బాబు కోరారు. యుటిఎఫ్ నాయకులు ఐటీడీఏ సబ్ కమిటీ కన్వీనర్ కే ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణ యుటిఎఫ్ మండల నాయకులు, యుటిఎఫ్ కార్యకర్తలు సిపిఎం నాయకులు లోత రామారావు ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయుల నాయకులు శామ్యూల్, తాతా జి.అనంత కుమారి తదితర ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులు, విద్యార్థి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ గౌరవ అధ్యక్షులు ఐవి రమణ తదితరులు పాల్గొన్నారు.

## లెనోర ఇంజనీరింగ్ కాలేజీలో విద్యుత్ వారోత్సవాలు

రంపచోడవరం. డిసెంబర్ 17 ప్రభాతవార్త



విద్యుత్ పొదుపు వారోత్సవాలలో భాగంగా ఈరోజు లేనోరా ఇంజనీరింగ్ కాలేజ్ రంపచోడవరం నందు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.గాబ్రియేల్ ఆధ్వర్యంలో ఇంధన పొదుపుపై ??అవగాహన వర్క్షాప్ నిర్వహించడం జరిగింది. విద్యుత్ను పొదుపుగా ఉపయోగించడం వలన ఉపయోగాలు,ఎనర్జీ ఎఫిసియెంట్ పరికరాల ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేసారు. లేనోరా ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ ధనరాశి గౌతమ్, రంపచోడవరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.గాబ్రియేల్, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లికార్జున రావు, రంపచోడవరం రూరల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.దివాకర్, అసిస్టెంట్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

## మంపలో ప్రశాంతంగా గ్రామ రెవెన్యూ సదస్సు

కొయ్యూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త



మంగళవారం మండలంలోని మంప గ్రామ సచివాల యంలో నిర్వహించిన గ్రామ రెవిన్యూ సదస్సు ప్రశాంతంగా సాగింది. ప్రజల నుండి మొత్తం 61 వినతులు రాగా, వీటిలో ఎఫ్ లైన్ కొరకు 2, మ్యుటే షన్స్ 51, డి-పట్టాల కొరకు 5, వెబ్ ల్యాండ్లో నమోదు కొరకు 3 చొప్పున వినతులు వచ్చాయి. ఈ సదస్సులో ఎంపీపీ బడుగు రమేష్ బాబు, తహశీల్దార్ ప్రసాద్, సర్పంచ్ త్రినాధ్ మూర్తి పడాల్, డిప్యూటీ తహసీల్దార్ కుమార స్వామి, రీ సర్వే డీటీ పి.అప్పన్న, ఆర్ఐ రాజన్న దొర, మండల సర్వేయర్, వీఆర్వో సత్యనారాయణ, గ్రామ కార్యదర్శి, పలువురు రెవిన్యూ సిబ్బంది, రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మన్యంలో రోడ్లకు మహర్దశ



రంపచోడవరం. డిసెంబర్ 17 ప్రభాతవార్త

తొలి దశలో రూ.30 కోట్లతో రంపచోడవరం నియోజకవర్గ మన్యం రోడ్లకు మహర్దశ అని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి అన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అతికొద్ది కాలంలోనే రంపచోడవరం నియోజకవర్గ రోడ్లు, ఇతర సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పి నియోజకవర్గ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు తయారు చేసి అందించడం జరిగిందన్నారు.. అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం రంపచోడవరం నియోజకవర్గానికి తొలి విడతగా రూ.30 కోట్లతో ఏడు రోడ్లు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి అన్నారు. అందులో భాగంగానే రంపచోడవరం మండలంలో ఆకూరు గ్రామం నుంచి దేవీపట్నం మండలం బడిగుంట గ్రామం వరకు మెటల్ రోడ్డు వేయడం జరుగుతుంది అన్నారు. రంపచోడవరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చిన్నం బాబు రమేష్, తెలుగుయువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్, తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు, పార్టీ ప్రధాన కార్యదర్శి పెంటపాటి మోహన్, అన్నిక అప్పారావు, జనసేన పార్టీ నాయకులు రవి, బిజెపి నియోజకవర్గ నాయకులు భారతి, బుల్లి కొండలు దొర, ప్రజా ప్రతినిధులు, ఎంపిడివ, ఎమ్మార్వో గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, కూటమి పార్టీల పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఇంకా ఆచూకీ తెలియని గురుకుల విద్యార్థి..!

కొయ్యూరు, డిసెంబర్ 17 ప్రభాతవార్త

ఈ శుక్రవారం నుండి అదృశ్యమైన కొయ్యూరు గురుకుల పాఠశాల పదవ తరగతి విద్యార్థి వంతల మనోజ్ తేజ్ (14) ఆచూకీ ఇంకా తెలియ రాలేదు. విద్యార్థి మనోజ్ తేజ్ ఇటు పాఠశాలలో ఉండక, ఆటో స్వగ్రామమైన పాడేరు మండలం, పాత పాడేరు వెళ్లక మరి ఎక్కడికి వెళ్లాడో? తెలియక పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు తనమునకలవుతున్నారు. మరోవైపు కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ తమకు అందిన ఫిర్యాదు మేరకు తమదైన శైలిలో విద్యార్థి ఆచూకికై వాకబు చేస్తున్నారు. విద్యార్థి ఆచూకీ తెలిసినవారు 9440904241 సెల్ నెంబర్కు కాల్ చేయాలని సోషల్ మీడియా వేదికగా కోరుతున్నారు. అలాగే పాఠశాల యాజమాన్యం, విద్యార్థి తల్లిదండ్రులు ఎవరికివారుగా విద్యార్థి ఆచూకీకై గాలిస్తూ, ఆచూకీ తెలిసినవారు తమకు తెలియజేయాలని కోరుతున్నారు. ప్రస్తుతం విద్యార్థి అదృశ్య విషయం మిస్టరీగా మారింది.


## ఘనంగా మెగా క్రిస్మస్-2024 వేడుకలు

పాడేరు,డిసెంబర్17,ప్రభాతవార్త

యునైటెడ్ క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగవారం అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో జూనియర్ కళాశాల వద్ద గ్రౌండ్లో మెగా క్రిస్మస్-2024 ఘనంగా నిర్వహించారు. యుసివైఎ ఫౌండర్ చీఫ్ జాన్ రీమలి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకకు రాజమండ్రీ హొసన్నా మినిస్ట్రీస్ నుంచి అంతర్జాతీయ ప్రసంగీకులు, సింగర్ పాస్టర్ జాన్ వెస్లీ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షమాగుణం, పరిశుద్ధత కలిగి జీవించాలని అన్నారు. క్రిస్మస్ శుభ్కాంక్షలు తెలుపుతూ క్రైస్తవ గీతాలను ఆలపించారు. మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, టిడిపి నాయకులు కిల్లు రమేష్ నాయుడు, అరకు నియోజకవర్గ వైసిపి సీనియర్ నేత బి.రవిప్రసాద్, కాంట్రాక్టర్ ఒ.శామ్యూల్, 11 మండలాల పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు, యుసివైఎ నాయకులు ఎలీషారావు, చిన్ని, సైమన్, సత్యారావు, స్టీవెన్ శ్రీనివాస్, రవి, అరుణ్, సంజీవ్, గ్లోరియస్, రాకేష్, ఆయా చర్చిల నుండి 3 వేల మంది సభ్యులు, పాల్గొన్నారు.

## ధాన్యం తేమశాతం 17కు మించరాదు..!

కొయ్యూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త



మంగళవారం మండలంలోని ఎం.మాకవరం రైతు సేవ కేంద్రంలో 'పొలం పిలుస్తుంది' కార్య క్రమ నిర్వహణలో భాగంగా మండల వ్యవసాయ అధికారిణి ఉమాదేవి ధాన్యం కొనుగోలు కేంద్రం ను సందర్శించారు. ఇందులో భాగంగా వ్యవ సాయ అధికారిణి ఉమాదేవి మాట్లాడుతూ రైతులు ఎవరైతే ధాన్యం అమ్మకానికి ఇవ్వదలుచుకున్నారో, వారు తమ ధాన్యం తేమ శాతాన్ని 17%నికి మించకుండా జాగ్రత్త వహించాలన్నారు. అటుపై సంబంధిత కేంద్రానికి ఇవ్వవలసిందిగా కోరారు. అలాగే ఈ క్రాప్లో నమోదు తప్పనిసరని వివరించారు. అదేవిధంగా ఇప్పటివరకు సంబంధిత కేంద్రాలు ద్వారా 5గురు రైతులుకు సొమ్ము వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్ర సిబ్బంది చెప్పే సూచనలు రైతులు పాటించాలని కోరారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర ఒక క్వింటాకు రూ.2300లు అని తెలిపారు. సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది సంధ్య, ఉష పాల్గొన్నారు.

## 22,23న పెదదేవుడి పండుగ ఉత్సవాలు

డుంబ్రిగుడ రూరల్, డిశంబర్ 17ప్రభాతవార్త

మండలంలోని పోతంగి శ్రీశ్రీశ్రీ పెద దేవుడి పండగ ఉత్సవాలను ఈనెల 22,23న నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ముకుంద్, గోపాల్, మదన్ రావు తెలిపారు. మంగళవారం వారి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ పండగ ఉత్సవాన్ని పురస్క రించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు గిరిజన సంస్కృతిక కార్యక్రమా లను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. గిరిజనులు తరలివచ్చి ఉత్సవాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు విశ్వనాథం అప్పలరాజు పాల్గొన్నారు.




## రెవెన్యూ సదస్సులు భూ సమస్యలు పరిష్కరించుకోండి..

డుంబ్రిగుడ రూరల్, డిశంబర్ 17 ప్రభాతవార్త



ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు పరిష్కరించుకోవాలని ప్రత్యేక అధికారి నందు చెప్పారు. మండలంలోని కించమండ గ్రామ సచివాలయంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పంచాయతీ గ్రామాల్లోని గిరిజనులు ఎదుర్కొంటున్న భూ సమస్యలపై వినతి పత్రాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించేందుకే ఈ సదస్సులను నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరు ఈ సదస్సులను ఉపయోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. స్థానిక మండల ఇన్చార్జి తాసిల్దార్ ముజీబ్, వీఆర్వో ఎస్.సింహాచలం, గ్రామ సచివాలయ సిబ్బంది, గిరిజనులు పాల్గొన్నారు.

## భూ సమస్యలను పరిష్కరిస్తాం..

పాడేరు,డిసెంబర్17, ప్రభాతవార్త



రెవెన్యూ సదస్సులో స్వీకరించిన ఫిర్యాదులను పరిష్కరిస్తామని తహశీల్దార్ వి.త్రినాధరావు నాయుడు పేర్కొన్నారు. మంగళవారం డి.గొందూరు, కాడేలి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు.ఆయన ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. భూ సమస్యలు, భూ సరిహద్దులు సమస్యలు, భూ ఆక్రమణలు, మ్యూటేశన్ల సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డి.గొందూరులో 55 ఫిర్యాదులు, కాడేలి గ్రామంలో గ్రామంలో 48 ఫిర్యాదులు అందాయని చెప్పారు. ప్రతి ఫిర్యాదుకు పరిష్కార మార్గం చూపిస్తామని అన్నారు. జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు, డిప్యూటీ తహసిల్దార్ పి.పోలరాజు, ఎంపీటీసీ లకే రామకృష్ణ, సర్పంచ్ బసవన్న దొర పాత్రుడు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం కేసులో డ్రైవర్కి పదేళ్లు జైలు శిక్ష

గూడెంకొత్తవీధి డిసెంబర్ 17 ప్రభాతవార్త

మండలంలో ఆర్వి నగర్ గ్రామంలో ఏడు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదం జరిగి ఆరుగురు మృతికి కారణమైన లారీ డ్రైవర్కి నేరం రుజువు కావడంతో పదేళ్లు జైలు శిక్ష పడింది. గూడెంకొత్తవీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్, సబ్ ఇన్స్పెక్టర్ అప్పలసూరి మీడియా సమావేశంలో తెలిపిన వివరాల ఆర్ వి నగర్ వద్ద 2017 ఏప్రిల్ నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు చనిపోవడంతో ఈ ఘటనపై జీకేవీధి పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి ఇన్వెస్టిగేషన్ అధికారి డిఎస్పి అనిల్ పులిపాటి ఆధ్వర్యంలో ముద్దాయి అయినటువంటి ఒరిస్సా రాష్ట్రానికి చెందిన లారీ డ్రైవర్ తరుణ్ హల్దార్ కేసును అదనపు జిల్లా కోర్టు విశాఖపట్నంలో చార్జి సీటు ఫైల్ చేశారు. పోలీసు వారు తరపున బి.వీరభద్రరావు అడిషనల్ పీపీ కోర్టులో వాదించారు. విచారణకు హాజరైన ప్రస్తుత సబ్ ఇన్స్పెక్టర్ అప్పల సూరి, సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్, సంఘటన స్థలంలో జరిగిన ప్రమాదంపై సాక్షులను హాజరు పరచగా వాదనలు పరిశీలించిన కోర్టు నేరం రుజువు కావడంతో ముద్దాయి అయినా లారీ డ్రైవర్ తరుణ్ హల్దార్కి పదేళుజైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. డ్రైవర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడమే ఆరుగురు ప్రాణాలు కోల్పోవడానికి కారణమైందని కోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తూ సీఐ వరప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. అతివేగంతో వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమైన వారికి ఇటువంటి శిక్షలు తప్పవని అతివేగంతో నిర్లక్ష్యంతో వాహనాలు నడిపితే కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ట్రాఫిక్ విధానాలను తప్పనిసరిగా అందరూ పాటించాలని అప్పుడే ప్రమాదాల నివారణకు అడ్డుకట్ట వేస్తామని వాహనదారులకు సూచించారు.

## అరకులోయలో ఇంధన పొదుపు వారోత్సవాల ర్యాలీ

అరకులోయ, డిసెంబర్ 17, ప్రభాతవార్త



అరకులోయ మండల కేంద్రంలో మంగళ వారం తూర్పు విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో పాడేరు ఈఈఏవిఎన్ ఎం. అప్పారావు నేతృత్వంలో ఇంధన పొదుపు వారోత్సవాల ర్యాలీ జరిగింది. అరకులోయ ప్రధాన రహదారి మీదుగా కొనసాగిన ర్యాలీ స్థానిక విద్యుత్ కార్యాలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఈఈఏవిఎన్ ఏం అప్పారావు మాట్లాడుతూ ఇంధన ప్రాముఖ్యతను, ఆదా చేయవలసిన విధానాలను వివరించారు. విద్యుత్ను పొదుపుగా వాడడం వలన భావితరాలవారికి వెలుగునిచ్చే వారమవుతామన్నారు. ప్రతి ఒక్కరూ విద్యుత్ ను పొదుపుగా వాడుకోవాలని పిలిపించారు. అలాగే విద్యుత్ను పొదుపుగా వినియోగించడం వలన విద్యుత్ బిల్లు తక్కువగా వస్తుందని చెప్పారు. 14న మొదలైన ఇంధన పొదుపు వారోత్సవాలు ఈనెల 20 వ తేదీతో ముగుస్తాయని తెలియ జేశారు. కాగా ర్యాలీలో ఇంధన పొదుపుకి సంబంధించిన ప్లే కార్డులను ప్రదర్శించారు. అరకు ఉప కార్యాలయం డిప్యూటీ ఈఈ వై సురేష్ కుమార్, చింతపల్లి డిప్యూటీ ఈఈ కె సన్ని రాంబాబు, అరకు ఏఈ కే సత్యనారాయణ, చింతపల్లి ఏఈ వి.ప్రభాకరరావు విద్యుత్ సిబ్బంది, పాల్గొన్నారు.

## భూమి పత్రాలు మార్చేందుకు మ్యుటేషన్ తప్పనిసరి



గూడెంకొత్తవీధి, డిసెంబర్ 17, ప్రభాతవార్త

భూ యజమాని మరణాంతరం భూమి పత్రాలను భార్య లేదా వారసుల పేరిట మార్చాలంటే మ్యు టేషన్ ద్వారా సాధ్యమని తహశీల్దార్ టీ.రామకృష్ణ అన్నారు. మంగళవారం సంకాడ పంచాయితీ గ్రామ సచివాలయం వద్ద జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టాదారులు చనిపోయిన తర్వాత వారి భార్యకు లేదా వారసుల పేరిట భూమి పత్రాలను మార్చేందుకు మ్యూటేషన్ తప్పనిసరి అన్నారు.మ్యుటేషన్ చేసేందుకు మరణించిన భూయజమాని మరణ ధృవపత్రం, కుటుంబ సభ్యుల ధ్రువపత్రాలు తప్పక అవసరమవుతాయని అన్నారు. రెవెన్యూ సదస్సులలో మ్యూటేషన్, వెబ్లాండ్ నమోదు,వంటి భూ సమస్యలపై రైతుల ద్వారా అర్జీలు స్వీకరించి వెంటనే ఆన్లైన్ చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దీంతో రైతులు ప్రభుత్వం అందించే రైతు భరోసా, ఈ క్రాప్ పంట రుణాలు పొందేందుకు అవకాశం ఉందని తెలిపారు. పట్టాదారులు వారి సొంత భూములలోనే సాగు చేసుకోవాలని పక్కవారి భూములను ఆక్రమించరాదని అలా చేస్తే ల్యాండ్ గ్రాబింగ్ చట్టం ప్రకారం 14సంవత్సరాల జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని తెలియజేశారు. ప్రభుత్వ భూములను ఆక్రమణ చేయరాదన్నారు.రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంకాడ రెవెన్యూ గ్రామంలో రైతుల నుండి భూ సమస్యలపై అర్జీలు స్వీకరించి అక్కడికక్కడే ఆన్లైన్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహదేవ్, వీఆర్వో తరుణ్, సీనియర్ అసిస్టెంట్ చిన్నయ్య పడాల్, మండల సర్వేయర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల ద్వారా పట్టా డివైడ్ చేసుకునే వారికి మేలు జరుగుతుంది..

ముంచంగిపుట్టు డిసెంబర్ 17, ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం దారేలా గ్రామ పంచాయతీ చీవుకుచింతగ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లడుతూ రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజా భూ సమస్య పరిస్కారం అవుతుందని పట్టా డివైడ్ అవుతుందని భూ సమస్య పరిస్కార వేదిక అంటే రెవెన్యూ సదస్సు అన్ని చంద్రబాబు నాయుడు మంచి కార్యక్రమం నీ ఏర్పాటు చేసారని అధికారులు గ్రామాల్లో వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకొంటున్నారని రెవిన్యూ సదస్సుల ద్వారారెవెన్యూ సమస్యలు పరిస్కారం అవుతుందని సర్పంచ్ పాంగి పాండురంగస్వామి అన్నారు. మండల డిప్యూటీ రెవెన్యూ తసీల్దార్ వీఆర్వో సర్వేర్ కిల్లో లైకోన్ చవిర్య గోపాలం దేవేంద్రుడు రుక్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ

చింతపల్లి డిసెంబర్ 17 ప్రభాతవార్త

చింతపల్లి మండలం సమావేశ మందిరంలో మండల పరిధి అధికారులు, సచివాలయ సిబ్బంది (స్థిరమైన అభివృద్ధి) లక్ష్యాలపై 17,18వ తేదీలలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించటం జరిగింది. ఇందులో భాగంగా17వతేదీ మొదటిరోజుశిక్షణా కార్యక్రమం ఎంపీడీవోకార్యాలయంలో జరిగింది. సచివాలయం సిబ్బందితో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శిక్షణ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మధుసూదన్ రావు, విశాఖపట్నం నుండి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల ట్రైనింగ్ మేనేజర్ చిన్నారావు ముఖ్య అతిథులుగా పాల్గొని సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై అవగాహన కల్పించారు. ఎంపీడీవో శ్రీనివాసరావు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష పేపర్లను పోలీస్ స్టేషన్లో లాకర్‌లో పెడుతున్న విద్యాశాఖ అధికారులు..



ఎలమంచిలి, డిసెంబర్ 17, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు జరిగే సమ్మేటివ్ వన్ పరీక్ష పత్రాలను పట్టణ పోలీస్ స్టేషన్ లాకర్లో భద్రపరిచారు. ఏ రోజు ప్రశ్న పత్రాలు ఆ రోజు ఉదయం పట్టుకెళ్లే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేశారని విద్యాశాఖ అధికారులు తెలియజేశారు.

## పట్టణంలోని ఆపరేషన్ స్వేచ్ఛ..

ఎలమంచిలి డిసెంబర్ 17 ప్రభాతవార్త



ఆపరేషన్ స్వేచ్ఛలో భాగంగా పట్టణంలోని లేబర్ అఫీసర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో చైల్డ్ లేబర్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. దీనిలో భాగంగా పట్టణంలో ఉన్న పలు షాపులు వస్త్ర దుకాణాలు హోటల్స్ మెకానిక్ షాపులు తనిఖీలు నిర్వహించారు. షాపు యజమానులకు 14సం.లు లోపు పిల్లలను పని నిమిత్తం షాపుల్లో నియమించుకున్నట్లయితే చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని షాపు యజమానులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ ఎస్.వెంకటేశ్వర్రావు, ఏఎస్ఐ నాయుడు బాబు, జిల్లా బాలల సంరక్షణ ప్రతినిధులు లోవరాజు, సోషల్ వర్కర్ రూప, మహిళా పోలీస్ కుమారి, అంగన్వాడి టీచర్ రమ్య, పాల్గొన్నారు.

## ఇంధన పొదుపుకు వినియోగదారుడు బాధ్యత వహించాలి



మాకవరపాలెం డిసెంబర్ 17 ప్రభాతవార్త

విద్యుత్ పరికరాలు సమర్థవంతంగా నిర్వహణ చేసి వినియోగించడం వలన విద్యుత్ శక్తి ఆదా చేయవచ్చునని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ అన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ సి.మోహన్‌రావు అధ్యక్షతన విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొదుపు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రామకృష్ణ విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం- వినియోగానికి పెద్దగా వ్యత్యాసం వచ్చే అవకాశం ఉంటున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇంధన పొదుపుపై వినియోగదారులకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో అవంతి ప్రిన్సిపల్ సి మోహన్ రావు మాట్లాడుతూ మనం సౌకర్యంగా జీవించేందుకు విద్యుత్ శక్తి, ఇందనం ఎంతో అవసరమన్నారు. భావితరాల వారికి అదే సౌకర్యాన్ని అందించాలంటే ఇప్పటి నుంచే మనం విద్యుత్తు శక్తి వినియోగంలో మెలకువలు పాటిస్తూ పొదుపు చేయడం ద్వారా భావితరాల వారికి అదే సౌకర్యాన్ని అందించిన వాళ్ళం అవుతామన్నారు. ఏడిఈ,త్రినాథ్ మాట్లాడుతూ విద్యుత్ శక్తిని వినియోగించడమే కాదని, దాన్ని ఆదా చేయవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. మాకవరపాలెం ఏఈ బాలకృష్ణ మాట్లాడుతూ మనం ఒక్క యూనిట్ విద్యుత్ ఆదా చేసినట్లయితే, రెండు యూనిట్లు విద్యుత్తును ఉత్పత్తి సమానంగా భావించవచ్చు అన్నారు. అవంతి కళాశాల ఏవో డానియల్ రాజు అధ్యాపకులు సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాల సమగ్రాభివృద్ధికి సర్పంచులే కీలకం

మాకవరపాలెం, డిసెంబర్ 17, ప్రభాతవార్త



గ్రామాలు సర్వతో ముఖాభివృద్ధి సాధించాలంటే సర్పంచ్, కార్యదర్శులు పాత్ర కీలకమని ఎంపీడీవో సీతామహాలక్ష్మి అన్నారు. ఈ మేరకు మంగళవారం సర్పంచులు పంచాయతీ కార్యదర్శుల రెండు రోజుల శిక్షణ కార్యక్రమం పూర్తయింది. ఆమె మాట్లాడుతూ గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే గ్రామ సర్పంచ్ తో పాటు పంచాయతీ కార్యదర్శులు అవగాహనతో పని చేయాలన్నారు. ప్రభుత్వ మంజూరు చేస్తున్న అభివృద్ధి పనులను నిబంధనలో బడి నిర్దేశ కాలంలో పూర్తి చేయాలన్నారు. మరి ముఖ్యంగా గ్రానైట్, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన సౌకర్యాలు పట్ల పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు బాధ్యతతో పని చేయాలన్నారు. పంచాయతీ సర్పంచులు అల్లు రామా నాయుడు పోలిరెడ్డి అప్పయ్యమ్మ మండలంలోని అన్ని పంచాయతీ సర్పంచులు కార్యదర్శులు హాజరయ్యారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు లక్ష్మీసాయి ఉపాధి పథకం ఏపీవో వరలక్ష్మి వెలుగు ఏపిఎం మంగ పంచాయతీ కార్యదర్శులు బాలదొర అన్ని పంచాయతీలకు కార్యదర్శులు హాజరయ్యారు.

## ఘనంగా అఖిలభారత్ పెన్షనర్స్ డే



ఎలమంచిలి, డిసెంబర్ 17, ప్రభాతవార్త

అఖిలభారత్ పెన్షనర్స్ డే సందర్భంగా మంగళవారం పట్టణంలో స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్.సోమేశనా రావు, సబ్ ట్రెజరీ ఆఫీసర్ టి. ఉదయ భాస్కరరావు, స్టేట్ బ్యాంక్ మేనేజర్ జి.రవికుమార్, విశాఖపట్నం కోపరేటివ్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఎం.వి గణేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిహెచ్.సోమేశ్వరరావు మాట్లాడుతూ, డి. యస్. నకారా, 30/35 సంవత్సరాలు పనిచేసిన, ఉద్యోగులు వృద్ధాప్యంలో ఆర్థిక ఇబ్బందులు పడకుండా పెన్షన్ పొందే విధంగా పోరాటం చేసి సుప్రీంకోర్టు ద్వారా చారిత్రాత్మకమైన తీర్పును పొందాలని, అందుకు ప్రతిఫలంగా ప్రతి సంవత్సరం పెన్షనర్స్ డేను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సబ్ ట్రెజరీ ఆఫీసర్ టి. ఉదయభాస్కరరావు మాట్లాడుతూ పెన్షనర్స్‌కి ఏ విధమైన సమస్య ఉన్న తన పరిధిలో ఉన్న సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జి.రవి కుమార్ మాట్లాడుతూ వారి బ్యాంకుల్లో పెన్షనర్లకు సీనియర్ సిటిజన్లకు వారు కల్పిస్తున్న సౌకర్యాలు గురించి వివరించారు. ఈ సమావేశంలో 75 సంవత్సరాలు నిండిన సర్వీస్ పెన్షనర్లను 10 మందిని ఘనంగా సత్కరించడం జరిగింది, అంతేకాకుండా గతంలో వివిధ ఉద్యోగ సంఘాలలోను, ఉపాధ్యాయ సంఘాలలోను పనిచేసి 80 సంవత్సరాలు నిండిన 5 గురు సభ్యులను ఘనంగా సత్కరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్లు హాజరయ్యారు.

## గ్రామ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

చోడవరం, డిసెంబరు 17, ప్రభాతవార్త



చోడవరం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సచివాలయం ఇంజినీరింగ్ అసిస్టెంట్స్‌కు, మహిళా సంక్షేమ కార్యదర్శులకు (మహిళా పోలీసు) అగ్రికల్చర్ అసిస్టెంట్స్‌కు, హార్టికల్చర్ అసిస్టెంట్స్‌కు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు – గ్రామ అభివృద్ధి ప్రణాళిక అమలు విషయంలో మూడవ బ్యాచీ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్ర మంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు గ్రామ అభివృద్ధి ప్రణాళిక అమలు విషయంలో గ్రామ స్థాయిలో ప్లానింగ్ గురించి తెలియజేశారు. పిఓపిఆర్డి ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఆంజనేయులు, మండల స్థాయి అధికారులు, ఆర్‌డబ్లూఎస్ ఇంజనీర్, పి.ఆర్. ఇంజనీర్ అధికారులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనం బోల్తా .. ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు



చింతపల్లి డిసెంబర్ 17 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు గాయపడిన సంఘటన కొయ్యూరు మండలంలోని బొంతువలస గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై పర్యాటక ప్రాంతాలైన లంబసింగి, తాజంగి, కొత్తపల్లి జలపాతాలు సందర్శించి తిరుగుప్రయాణంలో ప్రమాదానికి గురయ్యారు. మంగళవారం కొయ్యూరు మండలం శరభవరం గ్రామానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు కాకర అఖిల్, కాకర సాయి చంద్ ద్విచక్రవాహనంపై పర్యాటక ప్రాంతాలు సందర్శించారు. తిరుగు ప్రయాణంలో పెదవలస, బూదరాళ్ల ఘాట్రోడ్డులో బొంతువలస గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనం బ్రేకులు ఫెయిల్ అయ్యి, అదుపు తప్పి ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ఇద్దరు అన్నదమ్ములకు తీవ్ర గాయాల య్యాయి. ఇద్దరిని చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తీసుకురాగా వైద్యాధికారి రమేష్ ప్రథమ చికిత్సను అందించారు. అఖిల్ తలకు తీవ్రంగా గాయమైందని, సాయి చంద్ సోల్డర్ బోను విరిగిపోయిందని, మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం కింగ్ జార్జ్ ఆసుపత్రికి తరలించడం జరిగిందని వైద్యాధికారి తెలిపారు.

## క్రిస్మస్ వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర



ముంచంగిపుట్టు డిసెంబర్ 17, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో కెందుగూడా గ్రామంలో ఒకప్పుడు అస్థిరత ఐక్యత లేనితనం స్పష్టంగా కనిపించేదని కానీ నేడు దానికి భిన్నమైన పరిస్థితులు ఇక్కడ చూస్తు న్నట్లు ఎంతో సంతోషంగా ఉందని దానికి ఆ ప్రభువు చూపిన మార్గమే కారణమని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లపల్లి సుభద్ర అన్నారు. ముంచంగిపుట్టు మండలం లక్ష్మీపురం పంచాయతీ కెందు గూడా గ్రామంలో పాస్టర్ జగన్నాథం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో సుభద్ర ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామంలో ప్రజలు బలహీనతలకు లోనై ఇబ్బందులు పడుతున్న తరుణంలో వారిని సరైన మార్గంలో నడిపించిన క్రీస్తుకు ధన్యవాదాలు తెలిపారు. తాను జడ్పిటిసిగా పోటీ చేసిన దగ్గర నుంచి ఈ గ్రామంలో జరుగుతున్న వేడుకల్లో పాల్గొనడం జరుగుతుందని కొన్ని పరిస్థితుల్లో పాల్గొనక పోయిన ఈ ఏడాది గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు పాస్టర్ జగన్నాథం పిలుపుమేరకు పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ముంచంగిపుట్టు మండల పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ కె.మోహన్ రావు, పాస్టర్స్ భరణ బోష్, ఎం సురేష్ కుమార్, పి జాను, వి.ప్రసాద్ తదితర 80 మంది మండల పాస్టర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అరబీరు జగబంధు పార్టీ అధ్యక్షులు పద్మారావు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## సాదాసీదాగా జరిగిన కూనవరం మండల సర్వసభ్య సమావేశం

కూనవరం, డిసెంబర్ 17, ప్రభాతవార్త



కూనవరం మండలం సర్వసభ్య సమావేశం ఎంపీపీ కార్యాలయంలో మంగళవారం సాదాసీదాగా జరిగింది. ఈ సమావేశానికి ఎంపీపీ అధ్యక్షురాలు పాయం రంగమ్మ అధ్యక్షత వహించారు. ఆర్డబ్ల్యూఎస్ పద్దు పై ఏఈ భాను ప్రకాష్ మాట్లాడారు. మండలంలో 18 గ్రామాల్లో జలజీవన్ మిషన్ పనులు జరుగుతున్నాయన్నారు. ఇంటింటికి కొళాయి ద్వారా నీరందించే ఈ పనులు జరుగుతున్నట్లు వివరించారు. తర్వాత వ్యవసాయ పద్దు పై ఇన్చార్జి వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు మాట్లాడారు.మండలంలో నాలుగు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.చిన్నర్కూర్, పెదా ర్కూర్, చూచిరేవుల గూడెం, కరకగూడెం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాధారణ ధాన్యం ఎం టి యు 1120 రకం క్వింటాల్ 2,300 రూపాయలు, ఏ గ్రేడ్ రకం 2,320 రూపాయలకు కొనుగోలు చేస్తున్నట్లు వివరించారు.

## నేడు అరకలోయలో పర్యటించనున్న ఒడిషా డిప్యూటీ సీఎం ప్రవతి పరిదా

అరకులోయ, డిసెంబర్ 17, ప్రభాతవార్త

ఒడిషా రాష్ట్రం ముఖ్యమంత్రి ప్రవతి పరిదా నేడు బుధవారం అరకలోయ లో పర్యటించనున్నారు. ఉదయం 10:30 గంటల సమయంలో ఒడిషా ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక హెలికాప్టర్ లో అరకులోయ కు చేరుకోనున్నారు. పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ ముఖేష్ కుమార్ తో కలిసి సుంకరమెట్ట కాఫీ ప్లాంటేషన్, ప్రముఖ సందర్శిత ప్రాంతమైన గిరిజన మ్యూజియం, గిరి గ్రామ దర్శినిని సందర్శించనున్నట్లు అధికారులు తెలియజేశారు. అలాగే మండలంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో కూడా ఒడిస్సా డిప్యూటీ సీఎం పాల్గొననున్నట్లు తెలిసింది. కాగా ఒడిస్సా డిప్యూటీ సీఎం పర్యటన నేపథ్యంలో మండలంలోని రవ్వల గుడ గ్రామం వద్ద ఉన్న హెలిఫేడ్ ను సిద్ధం చేస్తున్నారు.



## కూటమి మాటలు నీటి మూటలేనా?

చోడవరం, డిసెంబర్ 17, ప్రభాతవార్త

గోవాడ షుగర్ ఫ్యాక్టరీలో సభ్య రైతులకు చెల్లించాల్సిన కోట్లాది రూపాయల బకాయిలు దసరా నాటికే చెల్లిస్తామన్న కూటమి నాయకుల మాటలు నీటి మూటలుగా మిగిలిపోయాయని, ఈ సీజన్ క్రషింగ్ ప్రారంభమవుతున్న, ఎదురుగా సంక్రాంతి కనిపిస్తున్న బకాయిలు చెల్లించేందుకు ఎటువంటి ప్రయత్నాలు జరగలేదని చోడవరం మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ మాజీవిప్ కరణం ధర్మశ్రీ మండిపడ్డారు. మంగళవారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫ్యాక్టరీలో ఇప్పటివరకు సభ్య రైతులకు సిబ్బందికి కలిసి సుమారు 16 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉందని చెప్పారు. గతంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో రైతుల బకాయిలు దసరాల్లోగా చెల్లిస్తామని స్థానిక ఎమ్మెల్యే హామీ ఇచ్చారని, అలాగే ప్రభుత్వం నుంచి కూడా గతం కంటే ఎక్కువ నిధులు తెస్తామని చెప్పారు అన్నారు. కానీ దసరా దీపావళి నాగుల చవితి కార్తీకమాసం వంటి పుణ్యకాలాలు వెళ్లి పోయాయని త్వరలో ఈ సీజను క్రషింగ్ కూడా ప్రారంభమవుతుందని సంక్రాంతి కూడా ఎదురుగా ఉందని అయినప్పటికీ వారికి చెల్లించాల్సిన బకాయిలు చెల్లించేందుకు కూటమి నాయకులు ఎలాంటి శ్రద్ధ కనబరచకపోవడం విచారకర్మన్నారు. తమ ప్రభుత్వంలో గత ఐదేళ్లపాటు డిసెంబర్ రెండు, మూడు వారంలోనే క్రషింగ్ ప్రారంభించే వారిమని కానీ ఈసారి డిసెంబరు 20వ తేదీ వస్తున్నప్పటికీ క్రషింగ్ ప్రారంభం కాలేదు అన్నారు. తమ పాలనలో మూడు లక్షల 75 వేల టన్నులు నుంచి మూడు లక్షల వరకు క్రషింగ్ చేయడం జరిగిందని చెప్పారు. అయితే గత ఏడాది 1,70,000 టన్నులు గాను గాడిందని మరి ఈ ఏడాది పరిస్థితి ఏంటి అన్నది కనిపిస్తుంది అన్నారు. సభ్య రైతులకు టన్నుకు 350 రూపాయలు చొప్పున ఏడు కోట్ల 16 లక్షల రూపాయలు చెల్లించాల్సి ఉందన్నారు. ఇవి కాకుండా టన్ను 50 రూపాయలు చొప్పున గేట్ ఏరియా డబ్బులు కూడా చెల్లించాల్సి ఉందన్నారు. అలాగే సిబ్బందికి సుమారు 6.50 కోట్ల రూపాయలు జీతభత్యాలు చెల్లించాల్సి ఉందన్నారు. ఇవి కాకుండా ఈ ఏడాది ఫ్యాక్టరీ నిర్వహణకు సుమారు మూడు కోట్ల రూపాయల వరకు ఖర్చు అవుతుందని అయినప్పటికీ ప్రభుత్వపరంగా ఇటువంటి స్పందన లేదన్నారు. తమ పాలనలో 88 కోట్ల రూపాయలు గ్రాండ్ తీసుకొచ్చామని దీంతో ఫ్యాక్టరీకి ఊపిరి పోసామన్నారు. కనీసం సీజన్ ప్రారంభం ముందుగా ఐదారు కోట్ల రూపాయలు ప్రభుత్వం నుంచి తీసుకొచ్చి బకాయిలు చెల్లిస్తే రైతుల్లో ఆనందాన్ని చూస్తామని, కార్మికుల్లో సంతోషాన్ని చూస్తామని చెప్పారు ఈ విషయంలో చోడవరం మాడుగుల ఎమ్మెల్యేలు చొరవ చూపాలని(?) అన్నారు. తాము అధికారంలోకి వచ్చేటప్పటికి 175 కోట్లు అప్పు ఉండేదని తాము అధికారంలోకి వచ్చాక ఐదేళ్ల కాలంలో 89 కోట్లు గ్రాండ్ తాగా వడ్డీతో కలిపి ఇంకా 48 కోట్లు బకాయిలు ఉన్నాయన్నారు. ఫ్యాక్టరీలో పంచదార మొలాసిస్ కో జనరేషన్ అమ్మకాలు చేపడితే రూ.9 కోట్ల వరకు ఆదాయం లభిస్తుందని చెప్పారు. ఈ మొత్తాన్ని వసూలు చేసేందుకు కూడా చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది సీజన్ ప్రారంభించలోగా రైతులకు కార్మికులకు బకాయిలు చెల్లించకపోతే కాటాలవారీగా రైతు సమావేశాలు ఏర్పాటు చేసి రైతులను సమాయత్తం చేయడంతో పాటు దశలవారి ఆందోళన చేపట్టి ప్రభుత్వ విధానాలను ఎండగడదామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏడువాక సత్యారావు, బొడ్డేడ సూర్యనారాయణ, వెంపలి ఆనందేశ్వరరావు, చందు రాంబాబు, పుల్లేటి వెంకటరావు, ఓరుగంటి నెహ్రూ బాబు పాల్గొన్నారు

## జడ్డంగి పెట్రోల్ బంకు స్థలాన్ని ఐ.ఓసి డి.ఎం పరిశీలన



రాజవొమ్మంగి, డిసెంబరు 17, ప్రభాతవార్త

జడ్డంగి గ్రామ శివారున 516 ఈ జాతీయ రహదారి ప్రక్కన జి.సి.సి. పెట్రోల్ బంకు నిర్మాణ స్థలాన్ని విశాఖపట్నం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ డి.యం బుచ్చయ్య, అనకాపల్లి ఐ ఓ.సి మేనేజర్ దినేష్ తో కలిసి పరిశీలించారు. బంకు నిర్మాణ స్థలానికి సమీపంలో నిర్మిస్తున్న జాతీయ రహదారి వంతెనను పరిశీలించారు. అవంతెన పూర్తి అయిన తరువాత మరొకసారి చూస్తామని డి.ఎం.అన్నారు. జాతీయ రహదారి కాకుండా బంకు స్థలానికి 300 మీటర్లు సమీపంలో వేరొక రహదారి ఉండకూడదని అన్నారు. బంకు నిర్మాణానికి ఇప్పటివరకూ జరిగిన శాఖల వారీగా చేసిన పనులు, సర్వే పనులపై రాజవొమ్మంగి జి.సి.సి.బ్రాంచ్ మేనేజర్ విజయలక్ష్మి డి.ఎం.కు వివరించారు. బంకు నిర్మాణానికి గ్రామ పెద్దలు, ప్రజలు సహకారం ఉంటుందని టిడిపి నేతలు బారంగి అనుదీప్, చెక్కా పండుబాబు అన్నారు. బంకుకు వాహనాలు వచ్చి వెళ్ళడానికి ఇరుప్రక్కల రహదారిని చూసారు. బంకు స్థల ప్రాంతంలో జాతీయ రహదారి పనులు నుండి వంతెన ప్రాంతానికి మధ్య దూరాన్ని కూడా కొలతలను వేయించారు. శివాలయానికి వెళ్లే బి.టి.రహదారి వెడల్పుతో బాటు అక్కడ నుండి హైవే రహదారి దూరాన్ని కూడా కొలతలు వేయించి పరిశీలించారు. మరొకసారి పరిశీలనకు వస్తామని బుచ్చయ్య అన్నారు. ఐ.ఓ.సి ఆధ్వర్యంలో 400 పెట్రోల్ బంకులు కొనసాగుతున్నట్లు డి.యం. అన్నారు. ఈకార్యక్రమంలో ఐ.ఓ.సి డి.ఎం.బుచ్చయ్య, అనకాపల్లి మేనేజర్ దినేష్, రాజవొమ్మంగి జి.సి.సి.బ్రాంచ్ మేనేజర్ విజయలక్ష్మి, టిడిపి నాయకులు చెక్కా పండుబాబు, బారంగి అనుదీప్ పాల్గొన్నారు.

## పీసా గ్రామసభలను విజయవంతం చెయ్యండి..

రాజవొమ్మంగి, డిసెంబరు 17, ప్రభాతవార్త



ఈనెల 19 తేదీ నుండి ప్రారంభమయ్యే పీసా గ్రామసభలను పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు విజయవంతం చెయ్యాలని మండల విద్యాధికారి కె. వి.వి.సత్యనారాయణదొర అన్నారు. మండల వెలుగు మీటింగ్ హాలులో పంచాయితీ కార్యదర్శులు, డిజిటల్, వెల్ఫేర్ అసిస్టెంట్స్ తో సమావేశం ఎంపీడీఓ. లోకుల యాదగిరేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈసందర్భంగా యం.ఇ.ఓ మాట్లాడుతూ పీసా గ్రామసభలకు పూర్తి స్థాయిలో ప్రజలు అందరూ హాజరు కావాలన్నారు. సభకు 50 శాతం గిరిజనులు హాజరు తప్పని సరి అని అన్నారు. పీసా సభల సమాచారాన్ని ప్రజాప్రతినిధులకు కూడా తెలుపాలని ఎంపీడీఓ అన్నారు. మాస్టర్ అప్ ట్రయనర్ చెక్కా రమేష్ బాబు మాట్లాడుతూ ఆధార్ లేనివారికి నూతనంగా చేయించడం, అప్డేట్ చేయించాలన్నారు. ఈనెల 18 తేదీ నుండి 21 తేదీ వరకూ బడదనాంపల్లి, 23 తేదీ నుండి 28 వరకూ జడ్డంగి, 30, 31 తేదీల్లో అమినాబాద్ సచివాలయాలు వద్ద ఆధార్ మొబైల్ కేంద్రాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మండలంలో 3,350 మంది హౌస్ హోల్డ్ మ్యాపింగ్ కాలేదని, వారిలో ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఉన్నారని రమేష్ బాబు వెల్లడించారు. మ్యాపింగ్ పూర్తి కావాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు, యం.ఇ.ఓ లు కె. వి.వి.సత్యనారాయణదొర, టి.సూరయ్యరెడ్డి, మాస్టర్ ఆఫ్ ట్రయనర్ సి.హెచ్.రమేష్ బాబు,ఇన్ ఛార్జి ఇ.ఓ.పి.ఆర్.డి కోటేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శులు శ్రీనివాసరావు, కిషోర్, వంశీ, శిరీష, బాలురెడ్డి, నాగూర్ వల్లీ, రాంబాబు, శ్రీనివాస్, రాంబాబు, హేమశ్రీ, కృష్ణమూర్తి, డిజిటల్ అసిస్టెంట్స్, వెల్ఫేర్ అసిస్టెంట్స్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## 2030 సం. నాటికి అన్ని రంగాల్లో సుస్థిరాభివృద్ధి చెందాలి

రాజవొమ్మంగి, డిసెంబరు 17, ప్రభాతవార్త



2030 సం. నాటికి గ్రామస్థాయిలో అన్ని విధాలుగా సుస్థిరాభివృద్ధి చెందటానికి అన్ని శాఖల వారు 17 లక్ష్యాలను చేరువకావాలని శిక్షకులు కోటేశ్వరరావు అన్ని శాఖల అధికారులకు శిక్షణలో వివరించారు. రాజవొమ్మంగి మండల పరిషత్ మీటింగ్ హాలులో సుస్థిరాభివృద్ధిపై సర్పంచులు, మండలస్థాయి అధికా రులు, అన్ని శాఖల వారికి మొదటి రోజు శిక్షణా కార్యక్రమం మంగళవారం ఎంపీడీఓ. లోకుల యాదగిరేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలు కనీస అవసరాలను ప్రాముఖ్యతను ఇస్తూ భవిష్యత్ తరాలకు కనీస వనరులు మిగిలేలా చూడాలన్నారు. అవసరాలకు సరిపడా నీటి వినియోగం, వ్యవసాయం, ఆరోగ్య సమాజం, పేదరిక నిర్మూలన, వంటి 17 లక్ష్యాలను ఛేదించినప్పుడే సుస్థిరాభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రతీ కుటుంబం జీవనోపాదులు మెరుగు దలకు వెలుగు ద్వారా అందించే తక్కువ వడ్డీకి ఇచ్చే మహిళా సంఘాలభివృద్ధికి ప్రభుత్వం అందించే తోడ్పాటును ఏ.పి.ఎం. రామాంజనేయులు వివరించారు. లాక్ పతి దీదీపై ఏ. పి.ఎం అవగాహనను కల్పించారు. ఐ.సి.డి.ఎస్.సూపర్ వైజర్ అరుణ లత మాట్లాడుతూ బాల్య వివాహాలను నిర్మూలనకు అన్ని శాఖల ఉద్యోగులు సహకారం కావాలన్నారు. బాల్య వివాహాలు వల్ల జరిగే అనర్థాలు, అనారోగ్య సమస్యలను వెల్లడించారు. ఉపాధి హామీ ఏ.పి.ఓ సురేష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా రోజువారీ జీవనోపాధితో సుస్థిరంగా ప్రభుత్వ పథకంలో ఇల్లు నిర్మాణ పనులు, భూములు అభివృద్ధి, రహదారులు, అనేక పనులు చేసుకోవచ్చునని అన్నారు. ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు, సర్పంచులు ఆగూరి సుబ్బలక్ష్మి, మిరియాల సత్యవతి, బూసరి సత్యనారాయణ, ఎం.ఇ.ఓలు కె.వి.వి.సత్యనారాయణదొర, టి.సూరయ్యరెడ్డి, ఏ.పి.ఓ.సురేష్‌కుమార్, ఏ.పి.ఎం. రామాంజనేయులు, ట్రయినర్ కోటేశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అరుణలత, ఇన్‌ఛార్జి ఇ.ఓ.పి.ఆర్.డి కోటేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శులు శ్రీనివాసరావు, కిషోర్, వంశీ, శిరీష, బాలురెడ్డి, నాగూర్ వల్లీ, రాంబాబు, శ్రీనివాస్, రాంబాబు, హేమశ్రీ, కృష్ణమూర్తి, సచివాలయ ఉద్యోగులు, పాల్గొన్నారు.

## మొండిగడ్డ పంచాయితీలో పొలం పిలుస్తుంది కార్యక్రమం..

గూడెంకొత్తవీధి, డిసెంబర్ 17, ప్రభాతవార్త



వ్యవసాయ పద్ధతులపై రైతులు అవగాహన కలిగి ఉండాలని వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు అన్నారు. మంగళవారం మొండిగడ్డ పంచాయితీ గుడివాడ గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.వ్యవసాయ పంటలపై అధిక లాభాలు అర్జించేందుకు మెలకువలతో కూడిన అవగాహన అవసరమన్నారు. లాభ సాటి వ్యవసాయం కోసం రైతులు పనిముట్లు సబ్సిడీ ద్వారా రైతులు ఎలా పొందాలో వివరించారు. తెగుళ్ల బారి నుండి పంటలను రక్షించేందుకు అవగాహన అవసరమని సూచించారు. అగ్రికల్చర్ అసిస్టెంట్ శాశంక్, సూపర్ సర్పంచ్ గబులంగి హరిబాబు, వార్డ్ మెంబర్ కందుల లక్ష్మణరావు, గుడివాడ గ్రామస్తులు పాల్గొన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి. నెం.9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
1. పలుకుర్తి విజయలక్ష్మి, భర్త: సుబ్బారావు లేటు, డి.నెం.2 33, రామాలయం వెనుక, రావరాల, పామర్రు, ఆంధ్రప్రదేశ్.
2. శీలం కృష్ణకుమార్, ... విశాఖపట్నం - 530016.

SARFAESI ...

తేది: 12-12-2024, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda
రింగ్ రోడ్డు బ్రాంచ్
...విజయనగరం-535002. ఫోన్: 08922-232714, 232715, మొబైల్: 7995565170, ఇ-మెయిల్: rinviz@bankofbaroda.co.in

... SARFAESI ...

తేది : 18.12.2024, ప్రదేశం: రింగ్ రోడ్డు, విజయనగరం — సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా


## పాడేరుప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోస్టర్ మేకింగ్ స్లోగన్ రైటింగ్, ముగ్గులు

పాడేరు,డిసెంబర్17,ప్రభాతవార్త

మహిళా సాధికారిక శాఖ వారి ఆధ్వర్యంలో పాడేరుప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జండర్ ఈక్వాలిటీలో భాగంగా నాలుగో వారంలో పోస్టర్ మేకింగ్ స్లోగన్ రైటింగ్, ముగ్గులు పోటీలను ఘనంగా మంగళవారం నిర్వహించారు. దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.వనం చిట్టిబ్బాయి మాట్లాడుతూ కళాశాల విద్యా కమిషనర్ వారి ఆదేశాల మేరకు జండర్ ఈక్వాలిటీ లో భాగంగా యువతలో ఆడ మగ అనే తారతమ్యం లేకుండా అందరూ విధిగా వారి లక్ష్యానికి చేరుకోవడానికి సమర్థవంతంగా కృషి చేయాలని ఆయన అన్నారు. మహిళా సాధికారిక కన్వీనర్ టి.సుమిత్ర మాట్లాడుతూ ఈ నాలుగు వారాలు కళాశాలలో వివిధ పోటీలు నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించమన్నారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి.సౌజన్య మాట్లాడుతూ వ్యాసరచన వకృత్వ క్విజ్ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.టి.ఎన్ రసూల్, ఐక్యూ ఏసీ కో-ఆర్డినేటర్ పి.కోటేశ్వరరావు, కే.నిర్మల డా.సునీత, ఎం.రాధా కుమారి, జయలక్ష్మి, లావణ్య, హిమబిందు ప్రసన్న విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచితంగా 87 మందికి కంటి పరీక్షలు



చీపురుపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త

చీపురుపల్లికి చెందిన మానవీతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నాడు చీపురుపల్లి మండలం పేరిపి గ్రామంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు బి.వి గోవిందరాజులు సారథ్యంలో నిర్వహించిన ఈ వైద్య కేంద్రంలో విజయనగరానికి చెందిన పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించారు. స్వచ్ఛందంగా ఉచితంగా నిర్వహించిన ఈ శిబిరంలో గ్రామానికి చెందిన 87 మంది కంటి పరీక్షలు జరిపించుకున్నారు. వీరిలో సుమారు 38 మందికి శస్త్ర చికిత్సలు అవసరం కానుండగా విజయనగరం పుష్పగిరి నేత్ర వైద్యాలయం ఆధ్వర్యంలో శస్త్ర చికిత్సలు జరిపించిన కోసం వారిని విజయనగరం తరలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సొగసుపేట సంఘం అధ్యక్షుడు ఎలకల అప్పారావు, ఎంపిటిసి మోపాడ తేజేశ్వరరావు కరణం సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆస్తుల రక్షణ కోసం రెవెన్యూ సదస్సులు

శృంగవరపుకోట, డిసెంబర్ 17 ప్రభాతవార్త



ప్రజల ఆస్తుల రక్షణ కోసం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. మంగళవారం మండలంలోని దర్మవరం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే కోళ్ళ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో భూములు అక్రమాలు కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని అందువల్ల గ్రామ స్థాయిలో భూతగాదాలు రీసర్వే అవకతవకలను పరిష్కరించడం కోసం కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు జి.ఎస్.నాయుడు, యూనిట్ ఇన్చార్జి లగుడు తిరుపతిరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## మాతుమూరులో ఘనంగా జరుపుకున్న పోలితల్లి గ్రామదేవత

పాచిపెంట, డిసెంబర్ 17 ప్రభాతవార్త



మాతుమూరు గ్రామ ఆరాధ్య దేవత అయిన పోలితల్లి గ్రామ దేవత పండుగను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం గ్రామ వలు వీధుల్లో అమ్మవారి ఘటాలను వీధుల్లో ఊరేగింపు చేసి అమ్మవారి మొక్కులను చెల్లించుకున్నారు. అమ్మవారికి గ్రామానికి చెందిన నైదాన శ్రావణ్‌కుమార్ ప్రభుత్వ అసిస్టెంట్ న్యాయవాదిగా సతీసమేతంగా ఆయన కుటుంబ సభ్యులు గ్రామ దేవతను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ గ్రామ దేవత పండుగ ప్రతి యేటా జరుపుకోవడం పూర్వీకుల నుంచి వస్తున్న ఆనవాయితీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైకోర్టు అసిస్టెంట్ న్యాయవాది శ్రావణ్‌కుమార్ తెలిపారు. పోలితల్లి గ్రామదేవత గ్రామ ఆరాధ్యదైవమని నమ్ముతునారికి కొంగుబంగారమని ఆయన అన్నారు. పండుగను ప్రతి యేటా గ్రామస్తులు చాలా ప్రతిష్టాత్మకంగా జరుపుకుంటామని ఆయన అన్నారు. గ్రామ దేవత పండుగ తిలకించేందుకు మండలంలో గల వివిధ గ్రామాల నుంచి భక్తులు గ్రామ ఆడపడుచులు హాజరయ్యారు.

## వాగ్దేవి విద్యా సంస్థల ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలు

కొత్తవలస, డిసెంబర్ 17 ప్రభాతవార్త



మండల కేంద్రంలో స్థానిక తుమ్మికాపల్లి గ్రామ వద్ద ఉన్న వాగ్దేవి విద్యా సంస్థలలో అధినేత కోట్ని మహేశ్వరరావు ఆధ్వర్యంలో దీరా ఫౌండేషన్ అధినేత డాక్టర్ బొత్స సందీప్ బాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల అధినేత కోట్ని మహేశ్వరరావు మాట్లాడుతూ ముందుగా ఉదయం స్థానిక శివాలయం, హనుమాన్ కృష్ణ మందిరంలో సందీప్ బాబు పేరు మీద ప్రత్యేకంగా పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్థానిక చైతన్య మానసిక వికలాంగుల పాఠశాలలో పిల్లలకు అల్పాహారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, అలాగే పేదలకు వస్త్రాలు కూడా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సి.హెచ్.ప్రవీణ్‌కుమార్, ప్రిన్సిపాల్ ఎస్.ఈ కుమార్ బాబు, ఎం.లక్ష్మణరావు, ఎ.శంకరరావు జి.ప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలి



దత్తిరాజేరు, డిసెంబర్ 17 ప్రభాతవార్త

రైతులు పెండింగ్ భూములను రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కారం జరుగుతుందని తహశీల్దార్ విజయభాస్కర్ అన్నారు. మండలంలోని వంగర విందావాని గ్రామాలలో రెవెన్యూ సదస్సులను మంగళవారం నిర్వహించారు. రైతులు భూ సమస్యలపై రెవెన్యూ సిబ్బందికి దరఖాస్తులు అందజేశారు. వాటిని ఆన్‌లైన్ చేసి 45 రోజుల్లో రైతుల సమస్యలు పరిష్కారం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారాయణప్పలనాయుడు, వైసిపి మండల యువజన అధ్యక్షుడు చిరంజీవి, టీడీపీ నాయకులు కేశవ్, రైతులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం పరుచుకోవాలి

గరివిడి, డిసెంబర్ 17 ప్రభాతవార్త



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగపరుచుకోవాలని మాజీ వైస్ ఎంపిపి జిల్లా రైస్ మిల్లర్ల సంఘ అధ్యక్షుడు బలగం వెంకటరావు కోరారు. సమస్యల పరిష్కార వేదికగా సదస్సులు నిలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని తోండంగి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడుతూ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్ళిన పక్షం రోజుల్లోనే పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నారన్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను అధికారులు స్వీకరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ చింత బంగార్రాజు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు రక్తదానానికి ముందుకు రావాలి

గజపతినగరం, డిసెంబరు 17 ప్రభాతవార్త



రక్తదానానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని గాంధీ బ్లడ్‌డోనర్స్ క్లబ్ కార్యనిర్వాహక సభ్యుడు ముక్కా సాయినాథ్ రెడ్డి సూచించారు. స్థానిక సిద్దార్థ జూనియర్ , డిగ్రీ కళాశాలల్లో రక్తదానం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సాయినాథ్‌రెడ్డి మాట్లాడుతూ రక్తదానం ఆవశ్యకతను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. రక్తదానం చేసి మరొకరి ప్రాణాన్ని కాపాడాలని అన్నారు. గాంధీ బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపకులు అబ్దుల్ రవూఫ్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే రక్తదానం చేయడం అలవాటు చేసుకోవాలని అన్నారు. రక్తదానం చేయడం వల్ల గుండె సంబంధిత వ్యాధుల దరి చేరకుండా, ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ శేఖర్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఆర్మీ ఉద్యోగి మృతితో బీమరంలో అలుముకున్న విషాదం

గరివిడి, డిసెంబర్ 17 ప్రభాతవార్త :



సెలవుల్లో కన్న తల్లిదండ్రులు చెంతకు వచ్చిన ఆర్మీ ఉద్యోగి రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడటంతో ఆ ఇంట రోదనలు మిన్నంటాయి. ఒకానొక్క కొడుకు ఆధారమై జీవిస్తున్న తల్లిదండ్రులు తన కుమారుడు విగతజీవిగా మారి కన్నీరుమున్నీరయ్యారు. ఆర్మీ నుంచి వచ్చి రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు కన్న కొడుకుని కబళించడంతో కన్నవారు గుండె అవిసేలా విలపిస్తున్న తీరు అక్కడివారిని కంట తడి పెట్టిస్తోంది. భర్తను కోల్పోయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మృతుని భార్య పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. ఒక పక్క గాయం, మరోపక్క పెనిమిటి మృతితో భార్య రోదిస్తున్న తీరు చూపరులను కంట తడి పెట్టిస్తోంది. మండలంలోని కప్ప శంబాం గ్రామ సమీపంలోని సోమవారం రాత్రి జరిగిన ప్రమాదంలో మెరకముడిదాం మండలం బీమరం గ్రామానికి చెందిన ఆర్మీ ఉద్యోగి బంటుపల్లి కృష్ణ ప్రసాద్ ('38) మృతి చెందాడు. ఆయన భార్య విసిత్ర క్షతగాత్రురాలయ్యారు. గుర్తు తెలియని వాహనం మృతుడు నడుపుతున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. వివాహమై రెండేళ్ళయిన ప్రసాద్, విసిత్ర దంపతులకు ఇంకా సంతానం లేదు. తన తల్లిదండ్రులు చిన్నమ్మ, వెంకయ్యలను చూసేందుకు బీహార్‌లో ఆర్మీ ఉద్యోగం చేస్తూ సెలవుపై వచ్చిన ప్రసాద్ రోడ్డు ప్రమాదంలో ఆకస్మిక మృతితో ఆ కుటుంబం దిక్కు లేనిదైంది. అందరితో ఆప్యాయంగా ఉండే ప్రసాద్ రోడ్డు ప్రమాదంలో ఆకస్మికంగా మృతి చెందడంతో బీమరంలో విషాదం చోటు చేసుకుంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పాఠశాలను పరిశీలించిన ఎంపిడిఒ




మక్కువ, డిసెంబర్ 17 ప్రభాతవార్త

పనసభద్ర పంచాయతీ గిరిశిఖర గ్రామ బాగుజోల పాఠశాలను ఎంపిడివో డి.డి స్వరూపారాణి సందర్శించారు. ఈ నెల 16న ప్రచురితమైన శిథిలావస్థకు చేరిన పాఠవాల అనే కథనం ప్రచురితమైన వార్తకు స్పందించి ఆమె మంగళవారం పాఠశాలను సందర్శించారు. పాఠశాలను పరిశీలించి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు పాఠశాల భవనానికి సంబందించి నివేదికను తయారు చేయాల్సిందిగా ఆదేశించామని ఆమె తెలిపారు. స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు పోలినాయుడును అడిగి తెలుసుకున్నారు. ఇంజనీరింగ్ అధికారుల రిపోర్ట్ ఆధారంగా తరువాత నిర్ణయం తీసుకుంటామని ఆమె తెలిపారు. అనంతరం మెండంగి రహదారి పనులను పరిశీలించారు. దుగ్గేరు గ్రామంలో చేపడుతున్న మినీ గోకులం నిర్మాణ పనులను ఏపివో ఈశ్వరమ్మతో పాటు ఎంపిడివో పరిశీలించారు. ఎంపిడివోతో పాటు ఉపాధి హాఈ టెక్నికల్ అసిస్టెంట్ మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ, హెల్త్, వెల్నెస్ కేంద్రాలు తనిఖీ

పార్వతీపురం, డిసెంబర్ 17 ప్రభాతవార్త :



అనారోగ్య సమస ్యలు ముందుస్తుగా గుర్తించే లక్ష్యంగా ఆరోగ్య సర్వేలు పక్కాగా, పారదర్శకంగా నిర్వహించాలని వైద్యశాఖ జిల్లా పోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు పేర్కొన్నారు. మండ లంలో బాలగుడబ, కృష్ణపల్లి గ్రామాల్లో హెల్త్, వెల్నెస్, అంగన్వాడీ కేంద్రాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎన్సిడి, స్కూల్ హెల్త్ అంగన్వాడీ హెల్త్ స్క్రీనింగ్ సర్వేలు ఏ మేరకు చేపడతున్నారో రికార్డులు, ఆన్‌లైన్‌లో నమోదు తీరు పరిశీలించారు. 18 ఏళ్ళ పైబడిన వారికి నిర్వహిస్తున్న ఎన్సిడి సర్వే ద్వారా కొత్తగా దీర్ఘకాలిక రోగ లక్షణాలు, అలాగే క్షయ, లెప్రిషీ ఇతర ఆరోగ్య సమస్యల సర్వే వివరాలపై ఆరా తీశారు. క్యాన్సర్ ముందుగా గుర్తించడం అవశ్యకమని నోటి, రొమ్ము గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ ఎంత మందికి చేపట్టాలని అడిగి తెలుసుకున్నారు. స్కూల్ హెల్త్ స్క్రీనింగ్ ద్వారా విద్యార్థుల్లో ఏవైనా ఆరోగ్య సమస్యలు గర్తించారా అని రికార్డులు పరిశీలించారు. హెల్త్ వెల్నస్ కేంద్రంలో ప్రతిర ఓజు ఎం మందికి ఆరోగ్య తనిఖీలు, వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారో ఓపి రికార్డుల్లో పరిశీలించారు. రోగుల ఆరోగ్య సమస్యలు స్పష్టంగా తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ డెమె యోగీశ్వరరెడ్డి, ఎపిడిమిక్ ఈఓ సత్తిబాబు, వైద్య సిబ్బంది జగన్నాథరావు, శిరీష, రామలక్ష్మి, అంగన్వాడీ సిబ్బంది జయలక్ష్మి రాజేశ్వరి, తదతరులు పాల్గొన్నారు.

## వర్షానికి పంట నష్టపోకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి



లక్కవరపుకోట, డిసెంబర్ 17 ప్రభాతవార్త

మండలంలో రానున్న నాలుగు రోజులు వర్షాలు పడతాయనే సమాచారం వాతావరణశాఖ ద్వారా తెలిసిన కారణంగా రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయశాఖాధి కారిణి స్వాతికుమారి తెలిపారు. రైతులు నూర్పులు వేయవద్దని నూర్పు వేసి ఉంటే ఆర్‌బికె కేంద్రం ద్వారా నాణ్యతను చూసుకుని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని టార్పాలిన్‌లు వాడి దాన్యం తడిచిపోకుండా చూసుకోవాలని అన్నారు. అలాగే మినుములు పెసలు పంటలకు సంబందించి రైతులు ఇన్సూరెన్స్ చేసుకునేందుకు ఈ నెల 31 వరకు ప్రభుత్వం పెంచిందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ప్రకృతి వ్యవసాయ రైతులతో ముఖాముఖి

గరుగుబిల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త



జిల్లా వ్యవసాయ శాఖ డైరెక్టర్ కె.రాబర్ట్ పాల్ మండలంలోని రావివలస, క్రవలస గ్రామంలోని ఎం.విజయం కోసం కె.వెంకటనాయుడు, వై.శ్రీనివాస రావు తదితరులు రైతులతో ముఖాముఖి మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయానికి రసాయనిక వ్యవసాయానికి ఉన్న వ్యత్యాసాలను గురించి చర్చించడం నవధాన్యాలు వేయటం వల్ల పొందు లాభాలపై చర్చించడం జరిగింది. మొదటి సంవత్సరం తొమ్మిది రాకాలు నవధాన్యాలు విత్తనాలు వేసి 45 రోజులులోపు భూమిలో కలియదున్ని శ్రీ పద్దతిలో వరినాట్లు వేసిన రైతుకంటే రెండు సంవత్రఆలు 15 నుంచి 30 రకాలు నవధాన్య విత్తనాలు వేసి 40 నుంచి 45 రోజుల్లోపు భూమిలో కలియ దున్ని ప్రదాన పంట శ్రీవరి వేసుకోవడం వల్ల అధిక దిగుబడులు సాధించడానికి అవకాశం ఉందని ఏ విధమైన రసాయనక ఎరువులు, పురుగు మందులు వాడకుండా ఖర్చులు పూర్తిగా తగ్గించడం జరుగుతుందన్నారు. ఈ కార్య్కమంలో ఎంఎఒ విజయబారతి, ఎన్ఎఫ్ఎ జి.అన్నపూర్ణ, వి.పోలినాయుడు, పాల్గొన్నారు.

## రాష్ట్రపతికి అపూర్వ స్వాగతం పలికిన మంత్రి



సాలూరు, డిసెంబర్ 17 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ మంగళవారం నిర్వహించిన మొదటి స్నాతకోత్సవం మంగళగిరికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్వాగతించే ఆరుదైన అవకాశం మహిళా శిశు గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణికు లభించడం విశేషం. అందులో భాగంగా మంత్ర సంధ్యారాణి చేతుల మీదుగా రాష్ట్ర ముర్ముకు ఆరుదైన అరుకు కాఫీ బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమం అనంతరం విజయవాడ నుంచి హైదరాబాద్‌కు విమానశ్రమానికి బయలుదేరిన రాష్ట్రపతి ముర్ముకు గవర్నర్ నజీర్, ఇంకా మంత్రి సంధ్యారాణి, ఉన్నతాధికారులు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు.

## స్వంత సొమ్ముతో అభివృద్ధి పనులు ఆదర్శనీయం



### నగర పంచాయితీ చైర్‌పర్సన్ సరోజిని

నెల్లిమర్ల, డిసెంబరు 17 ప్రభాతవార్త

స్వర్గధామంలో అభివృద్ధి పనులకు స్వంత సొమ్ము వెచ్చించడం ఆదర్శనీయ కార్యక్రమాలని నగర పంచాయితీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని అన్నారు. నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేట గ్రామ స్వర్గధామంలో (స్మశాన వాటిక) ఆ గ్రామానికి చెందిన అవనాపు అన్నపూర్ణ, ఆమె కుమారుడు అవనాపు మురళీకృష్ణ. ఆయన సోదరులు లక్షలాది రూపాయిల స్వంత సొమ్ముతో నిర్మించిన విశ్రాంతి భవనాన్ని చైర్‌పర్సన్ బంగారు సరోజిని లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. గ్రామ మాజీ ఉపసర్పంచ్ స్వర్గీయ మద్దిల ఆదినారాయణ, స్వర్గీయ అవనాపు సూర్యనారాయణ ల జ్ఞాపకార్ధం ఈ భవనాన్ని నిర్మించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ , జనసేన నాయకుడు చనమల్లు వెంకటరమణ మాట్లాడుతూ జరజాపుపేట గ్రామస్తులు చైతన్య వంతులని , స్వంత సొమ్ము తో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుకున ్న ఘనత ఈ గ్రామస్తులకు ఉందని అన్నారు. గ్రామ సమస్యలను ఎంఎల్ఎ లోకం నాగమాధవి దృష్టిలో పెట్టి నిధుల మంజూరుకు కృషిచేస్తానని అన్నారు. విశ్రాంతి భవనం నిర్మించిన మురళీకృష్ణ ,సోదరులు అభినందనీయుల ని అన్నారు. పార్టీ నాయకుడు బంగారు శంకరరావు మాట్లాడుతూ నగర పంచాయితీ కి వచ్చే నిధులను జరజాపుపేటకు కేటాయించేందుకు తన వంతు కృషిచేస్తానని అన్నారు. నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావుతో పాటు టిడిపి, జనసేన, వైసిపి నాయకులు లెంక అప్పలనాయుడు, అవనాపు సత్యనారాయణ,ఎం.ఎం.నాయుడు, రవ్వా నాని, బయిరెడ్డి కళ్యాణ్ చక్రవరి్త,నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి, నల్లి బంగారు చంద్రశేఖర్,మద్దిల వాసు,తుమ్ము వెంకటరమణ, అవనాపు మురళీకృష్ణ, కాళ్ల సత్యవతి, పోలుబోతు సత్యనారాయణ తదితరులు పాల్గొని ప్రసంగించారు.



## ఘనంగా షర్మిళ జన్మదిన వేడుకలు

గజపతినగరం, డిసెంబరు 17 ప్రభాతవార్త

రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిళ 50వ జన్మదిన వేడుకలు మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజక వర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ దుర్గాప్రసాద్ ఏర్పాటుచేసిన కేక్ ని కట్ చేసి షర్మిళకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. షర్మిళ సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్ధించారు. అలాగే ఈ సందర్భాన్ని పురస్కరించుకుని సాధువులు, నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుచ్చిరాజు,రవితేజ, రాంబాబు,కపిల్ తదితరులు పాల్గొన్నారు.



## నెల్లిమర్ల ఎస్ఐ గణేష్‌కు ఎస్పి జిందల్ ప్రశంసలు

నెల్లిమర్ల,డిసెంబరు 17 ప్రభాతవార్త

నెల్లిమర్ల ఎస్ఐ బి.గణేష్‌ను జిల్లా ఎస్పి వకుల్ జిందల్ మంగళవారం తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఇటీవల మిమ్స్ మెడికల్ కళాశాలలో సంకల్పం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడంతో పాటు విజయవంతం చేయడంలో ఎస్ఐ గణేష్ కీలక పాత్ర పోషించినందుకు ఎస్ఐని ఎస్పి జిందల్ దుశ్శాలువ కప్పి సత్కరించారు.జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పి సౌమ్యలత పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో పైడిరాజు ప్రతిభ..నాలుగు పతకాలు సాధన

నెల్లిమర్ల,డిసెంబరు 17 ప్రభాతవార్త



కృష్ణాజిల్లా గుడివాడ ఎన్‌టిఆర్ స్టేడియంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ రాష్ట్ర స్థాయి పోటీల్లో నెల్లిమర్లకు చెందిన క్రీడాకారుడుపోలిపల్లి పైడిరాజు సత్తా చాటి 4 పతకాలు సాధించాడు.5 కిలో మీటర్ల నడక పోటీల్లోనూ, 50ప్లస్ కేటగిరీ 400 మీటర్ల రిలే పరుగు పందెం లోనూ ద్వితీయ బహుమతులు, లాంగ్ జంప్, 400 మీటర్ల పరుగు పందెం పోటీల్లో తృతీయ బహుమతి సాధించారు.అలాగే ఫిబ్రవరిలో జరుగునున్న జాతీయ స్థాయి పోటీలకు కూడా ఎంపికయ్యారు.ఈ సందర్భంగా పైడిరాజును ఎంఎల్‌సి ఇందుకూరి రఘురాజు, ఎపి టూరిజం కార్పొరేషన్‌డైరెక్టర్ సుధారాజు దంపతులు అభినందించారు. అలాగే విద్యుత్ శాఖ ఉద్యోగి అయిన పైడిరాజును విద్యుత్ శాఖ ఎస్ఇ ఎం.లక్ష్మణరావుతో పాటు పలువురు అధికారులు అభినందించారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు



లక్కవరపుకోట, డిసెంబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని రైతులు ఇతర భూ యజమానుల భూ సమస్యలు పరిష్కరించేందుకే ఈ రెవెనూ ్య సదస్సులు ప్రభుత్వం నిర్వహిస్తుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎల్‌కోట మండల తహశీల్దార్ ప్రసాదరావు అన్నారు. మంగళవారం గనివాడ గ్రామంలో రెవెన్యూ సదస్సు తహశీల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించగా గనివాడ నుంచి 11నిడిగట్టు గ్రామాల నుంచి నాలుగు ఆర్జీలు రైతుల నుంచి వచ్చాయని వీటిని పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ఆయా గ్రామాలలో జనవరి మొదటి వారం 4వతేదీ వరకు జరుగుతాయని అన్ని ఆధారాఉల సక్రమంగా ఉంటే వెంటనే సమస్య పరిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. బుధవారం రంగారాయపురం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తామన్నారు.

## బార్స్ ఏర్పాటుకు ఈ వేలానికి షెడ్యూల్ విడుదల : ఎక్సైజ్ సిఐ



శృంగవరపుకోట, డిసెంబర్ 17 ప్రభాతవార్త

బార్ ్స ఏర్పాటుకు ఎక్సైజ్‌శాఖ ఈ వేలానికి సంబందించి షెడ్యూల్ విడుదల చేసిందని ఎస్.కోట ఎక్సైజ్ సిఐ సి.హెచ్.రాజేష్ తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని ఎస్.కోట పట్టణంలో భారీ ఏర్పాటుకు ఈ వేలంలో పాల్గొనే వ్యక్తులు తమ వివరాలను ఈ నెల 22వ తేదీలోగా నమోదు చేసుకోవాలని సిఐ తెలిపారు. నాన్ రిఫండ్‌బుల్ ఫీజు చెల్లించేందుకు ఈ నెల 23వరకు సమయం ఉందన్నారు. ఇక ఈ వేలం 24వ తేదీన వేస్తామని ఆయన తెలిపారు. ఇంకా వివరాలకు ఎస్.కోటలో ఉన్న ఎక్సైజ్ కార్యాలయాన్ని సంప్రదించాలని సిఐ కోరారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

దత్తిరాజేరు, డిసెంబర్ 17 ప్రభాతవార్త :



రైతులు పండించిన దాన్యాన్ని ప్రభుత్వం క్వింటా 2300 రూపాయలకే కొనుగోలు చేస్తుందని రైతులు దళారులకు అమ్మి మోసపోవద్దని వ్యవసాయ అధికారి అనురాధ అన్నారు. మండలంలోని లింగరాజపురం చెరుకుపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుందని కార్యక్రమం మంగళవారం నిర ్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు సంస్కరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు మిల్లుకి పంపించిన 48 గంటల్లో మీ బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు ప్రశాంత్, రాము, రాజు రైతులు పాల్గొన్నారు.

## మన సంస్కృతిని పరిరక్షించుకోవాలి



నెల్లిమర్ల,డిసెంబరు 17 ప్రభాతవార్త

మన సంస్కృతిని పరిరక్షించుకోవల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మహారాజ ప్రభుత్వ సంస్కృత కళాశాల అధ్యాపకులు టి.రమణ అన్నారు. మంగళవారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రాచీన భారతీయ విజ్ఞానం (ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్)లో భాగంగా సంస్కృతం మరియు సంస్కృతి అనే అంశంపై ఆయన ప్రసంగించారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు రామాయణం, మహాభారతం, భగవద్గీత బోధనలను నొక్కి చెప్పారు. మెరుగైన జీవితాన్ని గడపడానికి ఇది విలువైన మార్గదర్శకత్వాన్ని అందిసు ్తందన్నారు. నేటి ప్రపంచంలో సంస్కృతాన్ని సంరక్షించడం ,దాని సాంస్కృతిక జ్ఞానాన్ని అర్ధం చేసుకోవడం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్ కన్వీనర్ దేవికా రాణి, ఐక్యూ ఎసి హెడ్ ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు పాల్గొన్నారు.


బైంక ఆఫ బడౌదా Bank of Baroda 117 బ్యాంక్ ఆఫ్ బరోడా

రింగ్ రోడ్డు బ్రాంచ్

సాయిరాం టిఫిన్స్ ప్రక్కన, విజయనగరం-535002. ఫోన్: 08922-232714, 232715, మొబైల్: 7995565170, ఇ-మెయిల్: rinviz@bankofbaroda.co.in

టు:

(1) శ్రీమతి. కొత్తపల్లి అప్పల కనక సుందరి (ఋణగ్రహీత - హౌసింగ్ లోన్ & హోమ్ ఇంప్రూవ్‌మెంట్), భర్త: కె సత్య శ్రీనివాస్, డోర్ నెం.10-38-22/5, 2వ అంతస్తు, సిటీ వ్యూ అపార్ట్‌మెంట్స్, రామ్‌నగర్, కేర్ హాస్పిటల్ దగ్గర, విశాఖపట్నం-530003. (2) శ్రీ. కొత్తపల్లి సత్య శ్రీనివాస్ (సహ-ఋణగ్రహీత - హౌసింగ్ లోన్ & హోమ్ ఇంప్రూవ్‌మెంట్), తండ్రి: కె వెంకట నారాయణ, డోర్ నెం.10-38-22/5, 2వ అంతస్తు, సిటీ వ్యూ అపార్ట్‌మెంట్స్, రామ్‌నగర్, కేర్ హాస్పిటల్ దగ్గర, విశాఖపట్నం-530003.

డియర్ సర్/మేడమ్,

విషయం: సర్ఫేసి చట్టం, 2002 నందలి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) క్రింద నిర్దేశించిన 30 రోజుల ముందస్తు అమ్మకం నోటీసు.

మీ అందరికీ తెలిసినట్లుగా, బ్యాంక్ ఆఫ్ బరోడా, రింగ్ రోడ్డు బ్రాంచ్ తరుపున రింగ్ రోడ్డు బ్రాంచ్ యొక్క అధీకృత అధికారిగా నేను సంబంధిత రుణ ఖాతాలలో క్రింద పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాలని కోరుతూ దిగువ తెలిపిన సంబంధిత ఋణగ్రహీత/తనఖాదారు మరియు హామీదారులకు దిగువ తేదీలో డిమాండ్ నోటీసులను జారీ చేయడమైనది.

తదనంతరం, బ్యాంక్ ఆఫ్ బరోడాకు చెల్లించవలసిన బకాయిని చెల్లించుటలో మీరు విఫలమైనందున బ్యాంక్ ఆఫ్ బరోడా తరుపున రింగ్ రోడ్డు బ్రాంచ్ అధీకృత అధికారి గారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు తనఖా ఆస్తులను లాంఛనంగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఆ స్వాధీనత నోటీసును SARFAESI చట్టం ప్రకారం దిగువ తెలిపిన తేదీలో ఆంధ్రప్రభ (తెలుగు) మరియు ది టైమ్స్ ఆఫ్ ఇండియా (ఇంగ్లీష్) దినపత్రికలలో ప్రచురించడమైనది.

కావున, సదరు చట్టం క్రింద రూపొందించిన నిబంధనల ప్రకారం, దిగువ వివరించిన తేది నాటికి చెల్లించవలసిన మొత్తం బకాయిని చెల్లించి మీ తనఖా ఆస్తులను విడిపించుకోవల్సిందిగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(6) ప్రకారం 30 రోజుల ముందస్తు అమ్మకం నోటీసును మీకు జారీచేస్తున్నాము.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు చెల్లించవలసిన బకాయి, వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలను కలిపి మొత్తమును చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసి చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది. (ఎ) అటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

| ఋణ సౌకర్యం వివరములు | డిమాండ్ నోటీసు తేది | స్వాధీనత నోటీసు తేది | స్వాధీనత నోటీసు ప్రచురించిన తేది | తేది 29.07.2023 నాటికి చెల్లించవలసిన మొత్తం (తేది 29.07.2023 వరకు వడ్డీ కలుపుకొని) |
| --- | --- | --- | --- | --- |
| హోమ్ లోన్ – 55880600002277 & హోమ్ ఇంప్రూవ్‌మెంట్ – 55880600003825 | 07.08.2023 | 14.11.2023 | 20.11.2023 | రూ. 18,53,737.56 + తేది 07.08.2023 నుండి వర్తించని వడ్డీ మరియు మొత్తం చెల్లించేంతవరకు అగు లీగల్ మరియు ఇతర ఛార్జీలు ఏమైనా ఉంటే అవి. |

స్థిరాస్తి వివరములు

షెడ్యూలు-ఎ: విజయనగరం జిల్లా, విజయనగరం మున్సిపాలిటీ, 1వ బిట్, రవిరాజ్ లేఅవుట్, ప్రదీప్ నగర్ దగ్గర, ఎస్.నెం.51/4, డోర్ నెం.8-18/1-1, ప్లాట్ నెం.11 & 12 నందు 418.639 చ॥గ॥ లేదా 350.03 చ॥మీ॥ ఖాళీ స్థలం (రోడ్డు వెడల్పుకు తీసిన తరువాత 403.12 చ॥గ॥ లేదా 337.06 చ॥మీ॥). మొత్తం స్థలానికి హద్దులు: తూర్పు: లేఅవుట్ రోడ్డు మరియు ఖాళీ ఆస్తి, దక్షిణం: ఖాళీ ఆస్తి, పడమర: ఖాళీ ఆస్తి, ఉత్తరం: లేఅవుట్ రోడ్డు. (పై "ఎ" షెడ్యూలు మొత్తం స్థలంలోని అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా స్థలం 51 చ॥గ॥ లేదా 42.63 చ॥మీ॥). షెడ్యూలు-బి: పై "ఎ" షెడ్యూలు మొత్తం స్థలంలో నిర్మించిన "గణపతి రెసిడెన్సీ" అనే పేరు గల ఆర్.సి.సి. స్లాబ్ బిల్డింగ్, మొదటి అంతస్తులో ఉమ్మడి ఏరియాలు మరియు బాల్కనీలు కలుపుకొని ప్లింత్ ఏరియా 900 చ॥అ॥ మరియు స్టిల్ట్ ఫ్లోర్ లోని 80 చ॥అ॥ కార్ పార్కింగ్ ఏరియా గల ఆర్.సి.సి. రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.2A (దక్షిణం) ఇది "బి" షెడ్యూలు ఆస్తి. ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: శూన్యాకాశం, దక్షిణం: శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: వరండా, మెట్లు మరియు లిఫ్ట్.

తేది : 18.12.2024
ప్రదేశం: రింగ్ రోడ్డు, విజయనగరం

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా



## ఎల్ఎస్‌డీజీపై శిక్షణ

**కంచిలి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎల్ఎస్‌డిజీపై రెండురోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్‌లు,మండలస్థాయి అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు మరియు సచివాలయం ఉద్యోగులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎ.తులసయ్య, పంచాయతీ కార్యదర్శి వై.విశ్వనాథం, పంచాయతీ కార్యదర్శి అను, ఎంఒటిలు ఎల్ఎస్‌డిజిపై పిపిటి ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## సీతయ్య ఫౌండేషన్‌లో విశ్రాంత ఉద్యోగ సంఘ వన భోజన కార్యక్రమం

**కంచిలి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



డిసెంబర్ 17 జాతీయ పెన్షనర్స్‌డే సందర్భంగా సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమంకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగ సంఘం సోంపేట, కంచిలి, కవిటి మండలాల గౌరవ సభ్యులు వారి కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులతో సామూహికంగా విచ్చేసి వన భోజన కార్యక్రమంను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగసంఘ సభ్యులకు చేరువు కావల్సిన సేవలపై చర్చిస్తూ సూచనలు, సలహాలను అందజేశారు. సోంపేటకు చెందిన సభ్యులు దుద్ది కృష్ణమూర్తి, నారాయణమ్మ దంపతులు వృద్ధాశ్రమం సేవార్థం 7వేల రూపాయల విరాళంను సహాయంగా అందజేశారు. సంఘ సభ్యులు స్వహస్తాలతో ఆశ్రమ వృద్ధులకు అన్నదాన సేవ సమర్పించారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగ సంఘం సభ్యులకు మరియు పెద్దలకు సీతయ్యఫౌండేషన్ తరపున ఆశ్రమ నిర్వాహకులు గ్ల రమేష్, మోహనరావులు ధన్యవాదాలు తెలిపారు.

## ఆధార్ స్పెషల్ డ్రైవ్ పరిశీలించిన ఎంపీడీఓ

**కంచిలి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



మండల పరిధిలో గల డీజీపురం గ్రామసచివాలయంలో జరుగుతున్న ఆధార్ స్పెషల్ డ్రైవ్‌ను ఎంపీడీఓ వి.తిరుమలరావు సందర్శించి ప్రజలు, విద్యార్థులు ఈ ఆధార్ స్పెషల్ డ్రైవ్‌ను వినియోగించుకోవాలని సూచించారు. మరియు పోలేరు గ్రామ సచివాలయంను సందర్శించి సచివాలయం ఉద్యోగుల సమయపాలన పాటించాలని పౌర సేవలు సకాలంలో అందించాలని తెలిపారు. అనంతరం పోలేరు అంగన్వాడీ కేంద్రంను తనిఖీ చేశారు.

## పల్లెల సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా పని చేయండి

**సంతకవిటి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



మండలంలో పది అంశాలే లక్ష్యంగా 2047 ధ్యేయంగా కృషి చేయాలి... మండలంలో ప్రతి పంచాయతీ, ప్రతి గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి ధ్యేయంగా పని చేయాలని మండల ప్రత్యేక అధికారి చిట్టిరాజు ఎంపీడీఓ సురేష్‌కుమార్ సూచించారు. మంగళవారం వారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలో గల సచివాలయ సిబ్బందితో 2047 లక్ష్యంగా చేపట్టనున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో మౌలిక వసతులు, సదుపాయాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై సంపూర్ణంగా, సమగ్రమైన నివేదిక అందించాలని వారు ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు పల్లెల అభివృద్ధి, పల్లెల ప్రగతి లక్ష్యంగా ప్రతి అధికారి, ప్రతి ఉద్యోగి పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓతో పాటు ఏపీఎం, ఇతర శాఖల అధికారులు, మండల పంచాయతీ విస్తరణ శాఖ అధికారి రఘునాదాచారి, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలనకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి



### విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపినాద్ జట్టి

**కోటబొమ్మాళి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

గంజాయి అక్రమ రవాణ, క్రయ విక్రయాలపై పూర్తి స్థాయిలో నిర్మూలనకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని విశాఖపట్నం రేంజ్ డీఊజీ గోపినాధ్ జట్టి అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఆయన మంగళవారం జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డితో కలిసి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నమోదైన క్రైం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామ పోలీసులు మాదక ద్రవ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, దీని కోసం గ్రామాల్లో, కళాశాలల్లో, పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించి విద్యార్థులకు, యువతకు చైతన్యం తీసుకు రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి డీఎస్పీ మూర్తి, సీఐ కె.శ్రీనివాసరావు, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, నౌపడ ఎస్సైలు వి.సత్యనారాయణ, సింహాచలం, జి.నారాయణస్వామి, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## గోవిందపురం డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడుగా అప్పారావు

**కోటబొమ్మాళి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



సంతబొమ్మాళి మండలాల రిధిలో గల గోవిందపురం డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడుగా మండలం లఖందిడ్డి గ్రామానికి చెందిన కర్రి అప్పారావును, సంతబొమ్మాళి మండలానికి చెందిన అల్లు రమేష్‌కుమార్‌ను ఉపాధ్యక్షుడుగా నీటి సంఘం చైర్మన్‌లు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం స్థానిక వంశధార నీటిపారుదల కార్యాలయ ఆవరణలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నికలు నిర్వహించగా వీరికి నీటి సంఘం చైర్మన్‌లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరికి సంబంధిత ఎన్నికల అధికారి బి.రాంబాబు నియామక పత్రాలు అందజేశారు. ఎన్నికైన వీరికి మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, మండలపార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ తదితరులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు అప్పారావు మాట్లాడుతూ నాకు అప్పగించిన ఈ బాధ్యత పట్ల బాధ్యతాయుతంగా నా సేవలు ఉపయోగిస్తానని నా పరిధిలో ఉన్న రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా బాధ్యతలు నిర్వహిస్తానన్నారు. ఈ అవకాశం కల్పించిన పెద్దలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## నాటుసారా ప్యాకెట్లుతో ఇద్దరు అరెస్ట్

**కంచిలి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

నాటుసారా సమూలంగా అరికట్టే చర్యల్లో భాగంగా సోంపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సీఐ కె.బేబి, సిబ్బంది కంచిలి మండలం పద్మతుల జంక్షన్ వద్ద బీపీ కాలనీకి చెందిన షావుకారి మహేష్, మునిసిపేటకు చెందిన కె.మోహనరావు అనే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని 36 లీటర్ల నాటు సారా ప్యాకెట్లును స్వాధీనం చేసుకున్నారు. ఆ ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## పశువుల సంచారంపై చర్యలేవి?



**ఇచ్ఛాపురం, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలో రోడ్లపై పశువుల సంచారంపై ఏమి చర్యలు తీసుకున్నారో చెప్పాలని 9వ వార్డు కౌన్సిలర్ బచ్చు జగన్, వైస్‌చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణిలు ప్రశ్నించారు. గోశాలకు తరలిస్తామని ప్రకటించినప్పటికీ ఇంత వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశం జరిగింది. 15వ ఆర్థిక సంఘం సైడ్ గ్రాంట్ నిధులు 82.84 లక్షల నిధులతో నీటి సరఫరా పథకానికి కౌన్సిల్ ఆమోదించింది. అనంతరం జరిగిన చర్చలో చైర్‌పర్సన్ మాట్లాడుతూ సంతపేట వద్ద ఖాళీ స్థలంలో ప్రహరీ నిర్మాణం పనులు టెండర్ దశలో ఉన్నాయని చెప్పారు. ఆవులను పట్టుకుని గోశాలకు తరలిస్తామని చెప్పారు. పురుషోత్తపురం వార్డులలో బోర్లు బాగు చేయాలని కౌన్సిలర్ సుగ్గు ప్రేమ్‌కుమార్ కోరారు.

## పురుషోత్తపురం అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్‌గా జీవిత

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



పురుషోత్తపురం అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ ఏ.జీవిత నియమితులయ్యారు.1వ వార్డు కౌన్సిలర్ సుగ్గు ప్రేమ్‌కుమార్, 2వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి చాట్ల తిరుపతి, దనపాన కేశవరావు, దనపాన మాధవరావు, నెయ్యిల రాజేష్, జయశ్రీ, కుమారి, కేశవ, దామోదర్, నారాయణరావు, ధనలక్ష్మి, వనజ, శాంతకుమారి, ఎర్రమ్మ, జ్యోతి, గుణవతిలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించండి

**సీతంపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



గిరిజన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలు బోధించాలని ఐటీడీఏ ఉప విద్యాశాఖాధికారి పాలక నారాయడు స్పష్టం చేశారు. మంగళవారం టిటుకు పాయిగూడ జిపిఎస్ పాఠశాలను సందర్శించారు. అదే విధంగా విద్యార్థులు పాఠ్యాంశాలు బోధించిన తర్వాత వారికి పాఠ్యాంశాలు అర్థం అవుతున్నాయా లేదా అనే దానిపై విద్యార్థుల నుంచి తెలుసుకోవల్సిన అవసరం ఉందన్నారు. రాయి లంక పాఠశాలను జిసిడిఓ రాములమ్మ, దుగ్గి జిపిఎస్ పాఠశాలను సీఎంఓ చిరంజీవులు సందర్శించారు. మధ్యాహ్న భోజనం సక్రమంగా అమలు చేయాలని పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## అంగన్వాడీ పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

**సీతంపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



అంగన్వాడీ పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఎంపీడీఓ గీతాంజలి స్పష్టం చేశారు. మంగళవారం కోతాం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అంగన్వాడీలో పిల్లలు యొక్క హాజరు మరియు మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. పిల్లల యొక్క ఆరోగ్యంపై మరింత శ్రద్ధ అవసరమని అంగన్వాడీ సిబ్బందికి తెలియజేయడమైందన్నారు. పాఠశాల సందర్శనలో భాగంగా పిల్లల యొక్క నైపుణ్యం మరియు పఠన సామర్థ్యాలు చూడటం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు.

## సామరెల్లి సచివాలయంలో రెవెన్యూ సదస్సు

**సీతంపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



సామరెల్లి పంచాయతీ పరిధిలో ఉన్న సామరెల్లి గ్రామం గెద్దకోల, సిది, సామరెల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని తహశీల్దార్ పెద్దపూడి అప్పలరాజు మంగళవారం తెలిపారు. రెవెన్యూ సదస్సులో భూ సమస్యల పరిష్కారానికి అవసరమైన వినతులను స్వీకరించి వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సామరెల్లి రెవెన్యూ సదస్సులో ఆరు వినతులు వచ్చినట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో శ్రీలత, సర్పంచ్ కూరంగి సింగం, వైస్ సర్పంచ్ మీనక హరిబాబు, వార్డు మెంబర్లు పాలక శంకరరావు, బిడ్డిక గంధర్వులు తదితరులు పాల్గొన్నారు.

## తోటపల్లి డిస్ట్రిబ్యూటరీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు వీరే

**వీరఘట్టం, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

తోటపల్లి డిస్ట్రిబ్యూటరీ అధ్యక్ష, ఉపాధ్యక్షులను బుధవారం ఆయా నీటి సంఘాల అధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరఘట్టం డిస్ట్రిబ్యూటరీ అధ్యక్షునిగా కంబర గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం నాయకులు, మాజీ ఎఎంసి చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తినాయుడు సతీమణి పొదిలాపు విజయ రమణి, ఉపాధ్యక్షులుగా చింత ఉమామహేశ్వరరావు, తూడి సంఘానికి అధ్యక్షులుగా బొత్స వెంకటనాయుడు, ఉపాధ్యక్షులుగా ఖండాపు హరిబాబు, ఎం.సింగుపురం సంఘానికి చేబోతుల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుగా రౌతు స్వామిబాబులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే రావివలస డిస్ట్రిబ్యూటరీ అధ్యక్షులుగా మాచర్ల నందీశ్వరరావు, ఉపాధ్యక్షులుగా గంట సీతన్నాయుడు, రాజుల గుమడ సంఘానికి అధ్యక్షులుగా ఆలుబిల్లి పార్థసారథి, ఉపాధ్యక్షులుగా పల్ల పాపినాయుడులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఐదు డిస్ట్రిబ్యూటరీ అధ్యక్షులలో ఒకరిని ఈ నెల 21వ తేదీన జరగబోయే తోటపల్లి ప్రాజెక్ట్ చైర్మన్ ఎన్నికల్లో చైర్మన్‌గా ఎన్నుకోనున్నారు.

## చైన్ స్నాచర్ దాడికి గురైన భారతికి పరామర్శ

**కవిటి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



చైన్ స్నాచర్ దాడికి తీవ్ర గాయాల పాలైన మండలం బైరిపురం గ్రామానికి చెందిన బల్లెడ భారతిని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మరియు ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పిరియా విజయ సాయిరాజ్ మంగళవారం పరామర్శించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి పుల్ల జగదీష్, ఎంపీటీసీ ప్రతినిధి పిరియా ఆనంద్, మాజీ ఏఎంసి చైర్మన్ యలమంచి నీలయ్య, యలమంచి సత్యం, మాదిన శ్రీనివాస్, వజ్జ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## భారతిని పరామర్శించిన డీఈఓ



**కవిటి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

మండలంలోని బొర్రపుట్టుగ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తోన్న ఉపాధ్యాయిని బల్లెడ భారతిపై గుర్తు తెలియని వ్యక్తి హత్యాయత్నం జరిపిన సంఘటన తనను కలిచి వేసిందని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ తిరుమల చైతన్య అన్నారు. కవిటి మండలం సందర్శనలో భాగంగా ఆమెను స్వయంగా వెళ్లి పరామర్శించారు. ఆమె త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో మహిళా ఉపాధ్యాయినులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆయనతో పాటు ఎంఈఓ ధనుంజయ మజ్జి, సమగ్ర శిక్ష ఏపీఓ నళినీకాంత్, ఉపాధ్యాయుడు బల్లెడ లక్ష్మణమూర్తి, సిబ్బంది ఉన్నారు.

## పేద విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసిన ఉపాధ్యాయుడు

**సంతబొమ్మాళి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



మండల కేంద్రం సంతబొమ్మాళి ఆదర్శ పాఠశాలలో పేద విద్యార్థులకు అదే పాఠశాల ఉపాధ్యాయులు కానూరు ఆనందరావు మాస్టారు మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. తన సొంత నిధులతో సమకూర్చిన 60 దుప్పట్లును మండల విద్యాశాఖాధికారి జలుమూరు చిన్నవాడు చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాస్టారు మాట్లాడుతూ పేదలకు, నిరాశ్రయులకు సమాయం చేయడం చిన్ననాటి నుంచే అలవాటుగా మారిందన్నారు. అనంతరం మండల విద్యాశాఖాధికారి పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం పరిశీలించి రుచులు బాగున్నాయన్నారు. అలాగే పాఠశాలలో పలు రికార్డులు పరిశీలించి పాఠశాల పనితీరు బాగుందని సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం డాక్టర్ రామారావు, గ్రామపెద్దలు మెండ అప్పారావు, చల్ల జగ్గారావు, దాచెట్టి కృష్ణమూర్తి, పీఎంసి చైర్మన్ సిహెచ్.అప్పారావు, కానూరు బాబూరావు, ఉపాధ్యాయులు ల్లఖీనాన వెంకటరమణ, నరసింహమూర్తి, హరిప్రసాద్, మయూరి, సిమన్న, భవాని, రజిని మరియు పిఎస్‌కె పావని పాల్గొన్నారు.

## ఓఏఎస్ కామర్స్ లెక్చరర్‌గా అశోక్

**వీరఘట్టం, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



వీరఘట్టం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృత్తి విద్యా విభాగంలో ఓఎస్ కామర్స్ లెక్చరర్‌గా బి.అశోక్ మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టినట్లు ప్రిన్సిపాల్ డిజిఎస్‌వి త్రినాధ్ విలేకర్లకు తెలిపారు. ఈయన విజయనగరం జిల్లా బాడంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యుడిసిగా పనిచేస్తూ పదోన్నతిపై ఈ కళాశాలకు వచ్చారు.

## సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు



**ఆముదాలవలస, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

క్షేత్రస్థాయిలో వివిధ రకాల రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మార్వో ఎస్.రాంబాబు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధి పార్వతీశ్వరుని పేటలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన భూసంబంధిత సమస్యలు, ఇతర సమస్యలకు సంబంధించి పలువురు అర్జీలను ఎమ్మార్వోకు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో ఎస్.రాంబాబు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పరిష్కారం కాని భూములకు సంబంధించిన సమస్యలతో పాటు పట్టాదారు పాస్ పుస్తకాలు, ఇతర రెవెన్యూ సంస్థల పరిష్కారానికి రెవెన్యూసదస్సులు ఒక చక్కని వేదిక అని అన్నారు. ఈ సదస్సులో ఫిర్యాదులు నమోదు చేసుకున్న వారికి శతశాతం పరిష్కారం అవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సదస్సులో గురుగుబెల్లి నాగేశ్వరరావు, సర్వేయర్ బి.గోపి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పి.గోవింద, విఆర్వో డి.రాజులు, సచివాలయ సిబ్బందితో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## డ్రైనేజీ శుభ్రం చేసిన పారిశుధ్య కార్మికులు

**సంతబొమ్మాళి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



సంతబొమ్మాళి మేజర్ పంచాయతీ నారం పాపయ్య వీధిలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మంగళవారం డ్రైనేజీ శుభ్రపరిచారు. డ్రైనేజీ ప్లేట్లు తీసి పేరుకుపోయిన పూడికలు తొలగించారు. అనంతరం బ్లీచింగ్ చల్లి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంను పంచాయతీ ప్రతినిధి కళింగపట్నం అప్పారావు, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ మహేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఝన్సీ దగ్గరుండి పర్యవేక్షణ చేశారు.

## డిబిటి సేల్స్/ఈ పిఓఎస్ సేల్స్ త్వరితగతిన పూర్తి చేయాలి

**మెళియాపుట్టి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



రాష్ట్ర కార్యాలయ ఆదేశాల మేరకు పలాస సబ్ డివిజన్ పరిధిలో ఉన్న నాలుగ మండలాల డీలర్లు డిబిటి సేల్స్/ఈ పిఓఎస్ సేల్స్ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయాధికారి ఎల్.మురళీధర్ ఆదేశించారు. మంగళవారం నుంచి ప్రత్యేక బృందాలు తనిఖీలు నిర్వహించి ఈ పిఓఎస్ పెండింగ్ ఉన్న యెడల చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రత్యేక హోదా తనిఖీలు నిర్వహించినప్పుడు అందరు రిటైలర్లు మరియు హెల్పర్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. లేని యెడల చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పారిశ్రామికవేత్తల వర్మీకంపోస్టు క్లస్టర్ సమావేశం

**శ్రీకాకుళం, డిసెంబర్ 17 ప్రభాతవార్త:**



ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల పిఎంఈజీపి పథకంలో మంజూరైన వర్మీకంపోస్టు పరిశ్రమ క్లస్టర్ సమావేశం శ్రీకాకుళం, బలగలో గల ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల డిజిటల్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా ఉపాధి కల్పన అధికారిని కె.సుధా మాట్లాడుతూ వర్మీకంపోస్టు ఆవశ్యకతను, అవకాశమును అవగాహన పెంచుకుని భావి తరాలకు ఎంతో ఉపయోగకరమైన ఈ కార్యక్రమం గూర్చి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇస్తూ నిర్వాహకులకు అభినందించారు. క్లస్టర్ అధ్యక్షులు గురుగు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నాలాగా పీఎంఈజీపి పథకం ద్వారా మంజూరు కాబడిన పరిశ్రమలు 60 మందికి సామూహిక అభివృద్ధి ఈ సమావేశపు ముఖ్య ఉద్దేశ్యమని జనవరి 2025 రిపబ్లిక్‌డే నాటికి పరిశ్రమదారులు అందరూ విధిగా హాజరై మన ఉత్పత్తులు ప్రదర్శించాలని, దానికి కావల్సిన ఏర్పాట్లు డిజిటల్ కార్యాలయంనకు తగు ప్రణాళికలు రచించమని సభాముఖంగా కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా అల్ల సూర్యప్రకాష్ క్లస్టర్ ప్రాముఖ్యతను గూర్చి తెలియజేస్తూ మహాత్మాగాంధీ కలలు కన్న దానిని సాకారం చేయాలని ఈ చిన్న ప్రయత్నం ఖండంతరాలు వ్యాప్తి చెందే విధంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. స్పెషల్ ఎంప్లాయిమెంట్ డైరెక్టర్, ఖాధీ మరియు గ్రామీణ పరిశ్రమల సమక్షంలో కార్యదర్శి జి.సుమ ఆధ్వర్యంలో నిర్వహించడమైంది. వర్మీకంపోస్టు పారిశ్రామిక వేత్తలు రొక్కం సూర్యప్రకాష్, సింహాద్రి అప్పారావు, గొండు శ్రీనివాసరావు, బొడ్డేపల్లి సురేష్‌కుమార్, పంగ చంద్రరావు, ముద్దాడ గణపతి పాల్గొన్నారు.

## కొర్లకోట డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షునిగా సనపల

**ఆముదాలవలస, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



మండలంలో కొర్లకోట డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడిగా సనపల ఢిల్లేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొర్లకోట హైస్కూల్ వద్ద సాగునీటి శాఖ ఎస్ఈ పొన్నాడ సుధాకర్ ఆధ్వర్యంలో మంగళవారం అధికారులు ఎన్నికలు నిర్వహించారు. ఢిల్లేశ్వరరావును డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా నెల్లిపర్తికి చెందిన తొగరాం నీటి సంఘం అధ్యక్షులు వెంకటరమణను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘాల అధ్యక్షులు కొర్లకోట సంఘం అధ్యక్షులు గురుగుబెల్లి అప్పలనాయుడు, దూసి సంఘం అధ్యక్షుడు హనుమంతు బాలకృష్ణ, గుత్తావెల్లి నీటి సంఘం అధ్యక్షుడు పొట్నూరు కొండయ్య పాల్గొని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన డిస్ట్రిబ్యూటరీ అధ్యక్ష, ఉపాధ్యక్షులకు రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నూకరాజు, టీడీపీ నాయకులు తమ్మినేని అమర్నాధ్, తమ్మినేని నాని, సనపల అప్పలనాయుడు, ఎంపీటీసీ అన్నెపు భాస్కరరావు, ఇరిగేషన్ అధికారులు ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## భవిష్యత్తు తరాలు ప్రశ్నించే విధంగా ఉండకూడదు

**రేగిడి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



గ్రామపంచాయతీ అభివృద్ధి అనేది భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా ప్రణాళికలు తయారు చేయాలని రాష్ట్ర పరిశీలకులు కె.నాగరాజు, డిఎల్‌డిఓ కె.హేమసుందర్ అన్నారు. సుస్థిరమైన లక్ష్యాలతోనే గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. నీతి అయోగ్ చేపట్టిన 17 అంశాలను గ్రామ పంచాయతీ అభివృద్ధికి తొమ్మిది అంశాలు అమలు చేస్తే అభివృద్ధి చెందుతుందన్నారు. అభివృద్ధి అయిన పనుల మీద దృష్టి సారించకుండా అభివృద్ధి కాని పనులు మీద దృష్టి పెట్టాలని అన్నారు. గ్రామంలో ప్రధానమైన సమస్యల మీద దృష్టి సారించాలని అన్నారు. మానవజాతి మనుగడకు అభివృద్ధి కావాలని భవిష్యత్తు తరాలు ప్రశ్నించే విధంగా ఉండకూడదని అన్నారు. వైస్ ఎంపీపీలు అచ్చంనాయుడు, జగన్మోహన్‌రావులు మాట్లాడుతూ 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం 29 అంశాలు ఇవ్వాలి కాని ఈ ప్రభుత్వం మారినా 29 అంశాలు సర్పంచ్‌లకు ఇవ్వడం లేదని అన్నారు. పంచాయతీ తీర్మానం లేకుండా ఏ పనులు చేయడానికి లేదని అన్నారు. అధికారులతో సైతం కలిసికట్టుగా పని చేసే గ్రామాలు అభివృద్ధిగా ముందుకు తీసుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు అచ్చెంనాయుడు, జగన్ ఎంపీడీఓ శ్యామలకుమారి, ఈఓపిఆర్‌డి సత్యనారాయణ, డీటీఎం ఎస్.లోకనాథం, పంచాయతీ సెక్రటరీలు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## సస్యరక్షణ పాటిస్తే అపరాల్లో దిగుబడి



### జిల్లా వ్యవసాయాధికారి త్రినాధ్‌స్వామి

**ఆముదాలవలస, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

రబీలో పండించే అపరాలకు రైతులు తగిన సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు పొంద వచ్చని జిల్లా వ్యవసాయ అధికారి కె.త్రినాధస్వామి అన్నారు. మంగళవారం శ్రీనివాసాచార్యులపేట రైతు భరోసా కేంద్రం వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రబీ అపరాల పంటలపై రైతులకు పలు సూచనలు చేశారు. అనంతరం నూర్పులు చేస్తున్న రైతుల వద్దకు వెళ్లి వాతావరణంలో మార్పులు వస్తున్నందున రానున్న రెండు రోజుల్లో జిల్లాలో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని రైతులు ఖరీఫ్‌లో పండించిన ధాన్యాన్ని జాగ్రత్త చేసుకోవాలని సూచించారు. ధాన్యాన్ని జాగ్రత్త చేసుకోవాలని సూచించారు. ధాన్యాన్ని కాపాడుకునేందుకు అవసరమైన టార్పాలిన్లు రెవెన్యూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఇచ్చేందుకు ప్రభుత్వం ఉంచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ బగ్గు రజిని, మండల వ్యవసాయ అధికారి ఎ.మోహనరావు, గ్రామపెద్దలు, రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌గా సత్యనారాయణ

**జలుమూరు, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



జలుమూరు వంశధార కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్.ఆర్ వంశధార ప్రాజెక్ట్ పర్లా డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌గా కింజరాపు సత్యనారాయణ, వైస్ చైర్మన్‌గా పొదిలాపు వేణుగోపాలరావు నియమించబడ్డారు. వీరు నీటి సంఘాల అధ్యక్షులుచే ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. వీరికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, రైతులు, కార్యకర్తలు అభినందించారు.

# ఓటమితో పాఠాలు నేర్చుకుంటే విజయం మీదే..



**త్రిపాఠి ప్రస్తుత వల్గొండ జిల్లా కలెక్టర్, సివిల్స్ మొదటి ప్రయత్నంలో 711 మార్కులతో ప్రిలిమ్స్ చాటలేకపోయారు. పీనట్ చేస్తే... రెండోసారి 1054 మార్కులతో దేశంలోనే 51వర్యాంకు కొట్టారు. మరి మొదటిసారి చేసిన తప్పులేంటి? రెండో ప్రయత్నంలోనే వాటిని ఎలా అధిగమించగలిగారు? ఇదంతా తెలుసుకోవాలంటే... ఆవిడ రాసిన 71 టు 51 ప జర్నీ ఫ్రమ్ ఫెయిల్యూర్ టు ఐఏఎస్ పుస్తకం చదవాల్సిందే. ప్రస్తుతం అమెజాన్ ట్రెండింగ్ పుస్తకాల్లో ఇది ఒకటి. ఆ విశేషాలను తెలుసుకుందాం..**

చిన్నప్పుడు నాన్నను ఓ ప్రశ్న అడిగేదాన్ని. ఎప్పుడూ ప్రజలతో మమేకమవుతూ సేవ చేయగలిగే పని ఏంటో చెప్పమని. దానికి నాన్న సమాధానం ఇచ్చిన కలెక్టర్ అని అది అలా మనసులో నాటుకుపోయింది. సివిల్స్‌కు తొలిబీజు అక్కడే పడింది. మా స్వస్థలం లఖ్నపూలోని అలీగంజ్ వాన్న పీఎన్ త్రిపాఠీ ఇండియన్ ఫారెస్టు సర్వీస్ (ఐఎఫ్ఎస్) అధికారి. అమ్మ గిరిజ త్రిపాఠీ ప్రైవేట్ టీచర్. అక్క వినీత. 2013లో ఢిల్లీలో ఇంజినీరింగ్ పూర్తిచేశా ఆ తరువాత లండన్‌లో ఏకనామిక్స్ చేసి అక్కడే రెండున్నర సంవత్సరాలు ఫైనాన్స్ కన్సల్టెంట్‌గానూ పనిచేశా, కానీ, నాలో ఏదో అసంతృప్తి అనుకున్నది చేయలేకపోతున్నానే అన్న ఆలోచన అందుకే 2015లో మనసుమాట విన్న ఉద్యోగం వదిలేసి 2015లో సివిల్స్ సన్నద్ధత మొదలుపెట్టా, స్ఫూర్తినింపిన నాన్న.. గుండెపోటు కారణంగా 2011లో మాకు దూరమయ్యారు. ఇక అమ్మ నాకోసం తన ఉద్యోగాన్ని వదిలేసి, నా ప్రిపరేషన్‌కు సాయపడడం మొదలు పెట్టింది. అలా 2016లో సివిల్స్ తొలిసారి కానీ, ప్రిలిమ్స్ సాధించలేక పోయింది. తిరిగి 2017లో రెండోసారి ప్రయత్నించా. ఈసారి మాత్రం ఆల్ ఇండియా 51వ ర్యాంకు వచ్చింది. ఉత్తరాఖండ్లోని ముస్సోరీలో ఉన్న లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్‌లో బ్యూరోక్రసీ పాఠాలు నేర్చుకున్నా. మొదట శిక్షణ ఐఎఎస్‌గా భద్రాద్రి కొత్తగూడెంలో విధులు నిర్వర్తించా. ఆ తరవాత మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్, ములుగు జిల్లా కలెక్టర్‌గా, హైదరాబాద్‌లో పర్యటకశాఖ సంచాలకురాలిగానూ పనిచేశాను.



**పోషణ్ పోటీతో...** నా భర్త భవేశ్ మిశ్రా. ప్రస్తుత రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ బాధ్యత ఉప కార్యదర్శిగా విధులు నిర్వహిస్తు న్నారు. నా కంటే రెండేళ్ల సీనియర్, బిహార్‌లోని బాగల్ పూర్‌లో పనిచేస్తున్నప్పుడు ఆయనతో పరిచయం ఏర్పడింది. సివిల్స్‌కి సిద్ధమయ్యేలా ఆయన సలహాలు నాకు ఎంతగానో ఉప యోగపడ్డాయి. నేను అదనపు కలెక్టర్‌గా ఉన్న సమయంలో... ప్రభుత్వాసుపత్రిలోనే మా బాబుకి జన్మనిచ్చా. ఇక ములుగు లాంటి ఏజెన్సీలు మహిళలు తీవ్ర పోషకా హార లోపంతో ఉండటం చూసి చాలా బాధేసింది. అందుకే, నా బిడ్డకు ఎలాంటి పోషకాహారం అందించానో అక్కడి పిల్లలకు అదే అందించాలనుకున్నా, బాలింతలు, గర్భిణులకోసం 13 రకాల చిరుధాన్యాలతో 'పోషణ పోటీ'ని తీసుకొచ్చా..

**ఆ బందాతనం చూసి...**నా చిన్నప్పుడు ఉత్తరప్రదేశ్ క్యాలో అభిషేక్ ప్రకాశ్ అనే సీనియర్ ఐఏఎస్ అధికారి ఒకరు ఉండేవారు. ఆయన ఎక్కువగా అంబాసిడర్ కారులో ప్రయాణించేవారు. ఆయన వస్త్రధారణ, హుందాతనం, వెనకాల వచ్చే కార్ల వరస... ఇవన్నీ చూసి అక్కడి గ్రామస్థులు ఆయన్ని ఆరాధించేవారు. అతని హోదా ఏంటో తెలియక అందరూ 'అంబాసిడర్ వాలీ నౌకరీ' అని పిలిచేవారు. తమ పిల్లలు కూడా అలాంటి పనే చేయాలని కలలు కనేవారు. ఆయన్ని చూసి నాకు కూడా ఐఎస్ అవ్వాలనే ఆశ మరింత బలపడింది. కష్ట పడి దాన్ని నెరవేర్చుకున్నా. ఫలితాలు వచ్చాక ' లఖ్నవూ కా టాపర్' అని స్థానిక పత్రికలో నా కథ ప్రచురితమ వడం అమితా నందాన్ని ఇచ్చింది. నాలా కలలు కనేవాళ్లు ఎందరో ఉంటారు కదా? అలాంటి వాళ్లతో నా అనుభవాలు పంచుకోవాలను కున్నా. అందుకే, నా ఈ సివిల్స్ ప్రయాణాన్ని 71టుట్ల్ మై జర్నీ ఫ్రేమ్ ఫెయిల్యూర్ టు ఐఏఎస్ పేరుతో పుస్తకరూపంలోకి తీసుకొచ్చారు. అందులో జనరల్ స్టడీస్, కమ్యూనికేషన్ స్కిల్స్, మేనేజ్‌మెంట్ స్కిల్స్, మాక్ టెస్ట్, సమకాలీన డిస్నీస్ సాధన విశ్లేషణలను పొందుపరిచా, ఇప్పుడు ఈ పుస్తకానికి మంచి ఆదరణ దక్కుతోంది. ఒక్క పుస్తకమనే కాదు... సామాజిక మాధ్యమాల ద్వారా అడిగిన వారికి నా సూచనలు అందిస్తా. నా అనుభవాలు కొందరికైనా ఉపయోగపడాలన్నదే నా తాపత్రయం. నా వల్లకాదు అనుకుంటే ఏమీ సాధించలేం. అ పరిస్థితి ప్రయత్నించాలి. ఓటమి నుంచి పాఠాలు నేర్చుకునేవాళ్లు ఎప్పటికైనా విజయం సాధిస్తారు. ◻

## తిరుప్పావై
## 3వ పాశురము

ఓంగి యులకళన్ద ఉత్తమన్
పేర్ పాడి
నాంగళ్ నమ్బావైక్కుచ్చాత్తి
నీరాడినాల్,
తీంగిన్ఱి నాడెల్లామ్ తింగళ్
ముమ్మారి పెయ్దు
ఓంగు పెరుం శెన్నెలూడు
కయలుగళ,
పూంగువళై ప్పోదిల్ ప్పొటివణ్ణు
కణ్పడుప్ప,
తేం గాదే పుక్కిరున్దు శీర్తములై
పత్తి వాంగ,
క్కుడమ్ నిఱైక్కుమ్ వళ్ళల్
పెరుమ్బశుక్కళ్
నీంగాద శెల్వమ్ నిఱైన్దేలో
రెమ్బావాయ్.



బలిచక్రవర్తి వామనుడికి మూడడుగుల దానము ఇచ్చాడు. మూడు అడుగులతో మూడులోకాలు తన పాదముతో కొలిచాడు వామనుడు. అతనిని మనము కీర్తించు దాము. నెలకు మూడువానలు పడాలి. వరిచేలు బాగా పండాలి. చేపలు పుష్కలంగా ఉంటాయి. కలువపూలు వికసిస్తాయి. తుమ్మెదలు వాటి మకరందాన్ని సేవించి మత్తుతో నిదురిస్తాయి. పొదుగు తాకగానే పుష్కలంగా కడవలకొద్ది పాలిచ్చే గోవులు ఉండాలి. దేశము తరగని సిరులతో నిండి ఉండాలి. ప్రజలు సుఖంగా. ఉండాలి. వ్రతమను వంకతో మనమంతా స్నానము చేయుదము రండని గోపికలను ఆహ్వానిస్తుంది.

ఫలం: 'ఇహలోక, పరలోక సంపద పొందుటకు'

# పిల్లలకు అతి పొగడ్త వద్దు..

**ఇంటికెవరైనా వస్తే చాలు. తన పిల్లలిద్దరినీ పొగడటం మొదలుపెట్టి ఆ వచ్చినవాళ్లకు బోర్కొట్టిస్తుంది రమ్య. ఇలా అతిగా పొగడటం మంచిది కాదంటున్నారు నిపుణులు. మన పొగడ్త పిల్లల భవిష్యత్తుకు ప్రయోజనకరంగా ఉంటే చాలంటున్నారు.**

పిల్లల ఆత్మగౌరవాన్ని పెంచి, వారిలో మంచి ప్రవర్తన రావడానికి ప్రోత్సహించేలా ప్రశంసించాలి. వాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి



ఉపయోగపడేలా పొగడ్త ఉండాలి. ఇది పరిమితంగా ఉంటేనే మంచిది. మంచి ప్రవర్తన, సమయాన్ని వృథా చేయకుండా వినియోగించుకోవడమెలాగో తెలుసుకున్నప్పుడు, స్వీయ క్రమశిక్షణ కనిపించినప్పుడు పిల్లలకు ప్రశంస అందించే తీరాలి. అలాగే సహాయగుణం, ఇతరులను చూసి జాలిపడటం వంటివి కూడా ప్రశంసాత్మకమైనవి. అంతేకాదు, తన పనిమాత్రమే కాకుండా ఇతరుల పని పూర్తికావడానికి కూడా కృషి చేయడం వంటివి పిల్లల్లో కనిపించే మంచి లక్షణాలు, ఇటువంటి సందర్భాల్లో వాళ్లను పొగడ్తతో మరింత ప్రోత్సహించాలి. ఇవన్నీ వారిలో మరిన్ని మంచి లక్షణాలు నేర్చుకోవడానికి పురిగొల్పుతాయి. పిల్లలను పొగిడేటప్పుడు అందులో నిజాయతీ ఉండాలి. ప్రశంసించేటప్పుడు అది నిజమా కాదా అని పెద్దవాళ్ల బాడీ లాంగ్వేజ్ పిల్లలు గుర్తించగలరు. ఆ సమయంలో వాళ్లకు అపనమ్మకాన్ని కలిగించకూడదు. పిల్లల్లో ఆత్మగౌరవాన్ని నింపడం మాట అటుంచి, పూర్తిగా మంచి పనులు పాచేయడానికి అయిష్టతను పెంచినవాళ్లం అవుతాం. అలాగే వ్యంగ్యంగానూ పిల్లలను ప్రశంసించకూడదు. పిల్లలు సాధించే చిన్నచిన్న విజయాలను పొగుడుతూనే, భవిష్యత్తులో మరిన్ని లక్ష్యాలను చేరాలనే అభిలాషను తెలియ జేయాలి. అలాగే పొగుడుతూనే వారు సాదించగలిగే స్థాయిలో మాత్రమే ప్రోత్సహించాలి. లేదంటే భవిష్యత్తులో, తల్లిదండ్రుల ఆశయా లను అందుకోలేనప్పుడు పిల్లలు కుంగుబాటుకు లోనయ్యే ప్రమాదం ఉంది.

**మితంగా..** చిన్నారులు చేసే చిన్నచిన్న పనులను ప్రశంసించాలి. అలాగని అతిగానూ చేయకూడదు. దేనికైనా మితంగా పొగుడుతూనే వారిలో ఉత్సాహాన్ని నింపాలి. అలాగే తమ పనులను తాము పూర్తిచేసుకోవడమెలాగో నేర్చుకుంటున్న స్థాయిలోనే నిన్ను మించినవాడు లేడంటూ పొగిడితే అక్కడితోనే ఆగిపోతాడు. అలాగే మంచి మార్కులు తెచ్చుకున్నప్పుడు పక్కవారికన్నా ఎక్కువ తెచ్చుకున్నందుకు అద్భుతం అంటూ ప్రశంసించకూడదు. మంచి ర్యాంకు తెచ్చుకున్నప్పుడు, బాగా చదివావు, అందుకే వచ్చాయి. ఈసారి మరింత పర్సంటేజ్ వచ్చేలా కష్టపడు నువ్వు చదవగలవు.. అని ప్రోత్సహిస్తే చాలు. పిల్లలు ధైర్యంగా ముందడుగు వేస్తారు. ◻

## తెలుసుకుందాం..




వ్యాయామం చేసేటప్పుడు కెలోరీలు కరుగుతాయని తెలుసు కదా. అయితే, ఈ సమయంలో మహిళల్లో ఎక్కువగా ఫ్యాట్(కొవ్వు) కరగడం ప్రారంభమవుతుందట. ఆడవారిలో పోల్చితే మగవాళ్లలో కొవ్వు కరిగే శాతం తక్కువట. కార్బొహైడ్రేట్లు మాత్రం అధికంగా ఖర్చు అవుతాయట. ◻

# ముఖానికి ఇవి వాడకూడదట !

**అందమంటే ముఖ్యంగా ముఖ సౌందర్యం పైనే శ్రద్ధ పెడుతుంటారు అమ్మాయిలు. ఈ క్రమంలో ఇటు ఇంటి చిట్కాలను, అటు బయట దొరికే వివిధ రకాల సౌందర్య ఉత్పత్తులను వాడుతుంటారు. అయితే వీటిలో ముఖానికి వాడకూడని పదార్థాలు కూడా కొన్నాయంటున్నారు నిపుణులు.** ఆ విషయం తెలియక చాలామంది తమ ముఖ సౌందర్యాన్ని చేజేతులా పాడుచేసుకుంటున్నారని చెబుతున్నారు. మరి, ఇంతకీ అందాన్ని సంరక్షించుకునే ముఖానికి వాడకూడదని ఆ పదార్థాలేంటో తెలుసుకుందాంరండి...





ఇందు చర్మానికి తేమనందించడానికి బాడీ లోషన్ ఉపయోగించడం మనకు అలవాటే అయితే కొంతమంది దీన్నే ముఖానికి కూడా వాడుతుంటారు. ఫలితంగా జిడ్డుదనం ముఖ చర్మ చర్మాల్లోకి చేరి.. క్రమంగా మొటిమలు రావ డానికి ఇందులో ఉన్నాయి. ఇక నిర్మాణంలో ఉండే కృత్రిమ పరిమళాలు మృదువుగా ఉంటే ముఖం చర్మంపై అలర్జీలు రావడానికి కారణం. కాబట్టి ముఖం కోసం. ప్రత్యేకంగా తయారుచేసిన బ్యూటీ ఉత్పత్తులు.. అది కూడా పారాబెన్.. రసాయనం లేనివి ఉత్తమం అంటున్నారు నిపుణులు. అందుకే వీటిని కొనేముందు ఓసారి లేబుల్ పరిశీలించడం మర్చిపోవద్దు.

**నిమ్మకు బదులు..!..** ముఖానికి ఉపయోగించే స్క్రబ్స్‌లు, ఫేస్‌ప్యాక్‌లు. వంటి వాటిలో నిమ్మను ఉపయోగించడం సహజమే. కొంతమందైతే నిమ్మచెక్కను నేరుగా ముఖంపై రుద్దుకుంటుంటారు. అయితే ఇందులోని కొన్ని సమ్మేళనాలు కొంతమంది ముఖ చర్మాన్ని మరింత సున్నితంగా మార్చుతాయి. ఎండలోకి వెళ్లినప్పుడు చర్మం ఇరిటేషన్‌కి గురై దురద, మంట.. సమస్యలొస్తాయి. కాబట్టి బదులుగా బంగాళా దుంప, టొమాటో.. వంటి ప్రత్యామ్నాయ మార్గాలైతే మంచివి. నిపుణులు



**టూత్ పేస్ట్ వద్దు!** మొటిమలున్న చోట టూత్‌పేస్ట్ రాయమని సలహా ఇస్తుంటారు చాలా మంది. కానీ వద్దంటున్నారు. ". నిపుణులు. ఎందు కంటే ఇది అప్లై చేసిన చోట చర్మంలో మెలనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. తద్వారా కొంతమందిలో ఆ ప్రదేశంలో నల్ల మచ్చలు, రంగు మారడం.. వంటి సమస్య లొచ్చే అవకాశం ఉంటుందట. అలాగే ఇందులోని గాఢమైన పదార్థాల వల్ల కొంతమందిలో ఇన్ఫెక్షన్లు, అలర్జీలు కూడా రావచ్చు!

**వ్యాక్స్ చేస్తున్నారా?** ముఖంపై అవాంఛిత రోమాల్ని తొలగించుకోవడానికి చాలామంది అనుసరించే పద్ధతి వ్యాక్స్ చేసుకోవడం. ఇందుకు అనుగుణంగానే వ్యాక్స్ స్ట్రిప్స్ మార్కెట్లో లభిస్తున్నాయి. అయితే చర్మతత్వాన్ని బట్టి వీటిని ఎంచు కోవాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేస్తే మాత్రం చర్మం ఎరుపెక్కడం, దద్దుర్లు రావడం, ముడతలు పడడంతో పాటు చర్మం మరింత సున్నితంగా మారుతుంది. తద్వారా ఎండలోకి వెళ్లినప్పుడు కందిపోవడం, ర్యాషెస్., వంటి సమస్య లొస్తాయి. కాబట్టి ఫేషియల్ వ్యాక్స్ ఎంచు కునే ముందు చర్మతత్వాన్ని పరిగణనలోకి తీసుకోవడం, ఇంట్లో తయారు చేసుకున్న వ్యాక్స్ అయినా.. బయటి నుంచి తెచ్చిన స్ట్రిప్ అయినా.. అప్లై చేసుకునే ముందు ఓసారి ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. ◻

# చికెన్ కీమా సాండ్‌విచ్

**కావలసిన పదార్థాలు:** చికెన్ కీమా: ఒక కప్పు, బ్రెడ్ ముక్కలు: ఆరు, నూనె: ఒక టేబుల్ స్పూన్, ధనియాల పొడి: ఒక టీస్పూన్, కారం: ఒక టీస్పూన్, ఉప్పు: తగినంత, గరం మసాలా: ఒక టీస్పూన్,ఉల్లిగడ్డ తరుగు: ఒక కప్పు, చీజ్ స్లైస్‌లు: మూడు, చిల్లీ సాస్: ఒక టీస్పూన్.

**తయారీ విధానం:** ముందుగా ఒక గిన్నెలో నూనె వేడి చేయాలి. అందులో ఉల్లిగడ్డ తరుగు వేయించాక, చికెన్ కీమా వేసి ఐదు నిమిషాలు మగ్గనివ్వాలి. తర్వాత కారం, ధనియాల పొడి, గరం మసాలా, ఉప్పు కలపాలి. రెండు నిమిషాల తర్వాత చిల్లీ సాస్‌తోపాటు కొన్ని నీళ్లు పోసి



మంట ఎక్కువ చేయాలి. మిశ్రమంలో నీరంతా ఆవిరయ్యాక దింపేయాలి. ఆపైన టోస్ట్ చేసుకున్న బ్రెడ్ ముక్కపై చీజ్ స్లైస్ పెట్టాలి, దానిపై చికెన్ కీమా వేయాలి. మరో బ్రెడ్ ముక్కను కప్పి పెట్టి సర్వ్ చేసుకోవాలి. ◻

# ఈ కాలంలో ఆకు కూరలు !

**ఈ చల్లని వాతావరణంలో అన్నీ వేడివేడిగా తినాలని పిస్తుంది. అలాగని పోషకవిలువలకు పెద్దపీట వేయకుండా ఉండకూడదు. నెలసరి, మెనోపాజ్, ప్రసవించిన తల్లులు ఈ సీజన్‌లో ప్రత్యేకంగా కొన్నిరకాల ఆకుకూరలను ఆహారంలో తప్పక చేర్చుకోవాలి. అవేంటో చూద్దాం.**



**మెంతికూర ....** ఇందులో ప్రొటీన్లు, ఖనిజ లవణాలుసహా ఎంబిబిసి,ఈ విటమిన్లు మెండుగా ఉంటాయి. ప్రసవించిన తర్వాత కొందరికి పాలు ఉత్పత్తి కాక ఇబ్బంది ఎదురైనప్పుడు ఆహారంలో మెంతికూర ఉంటే చాలు. సమస్యకు పరిష్కారం ఉంటుంది. నెలసరి నొప్పికి ఉపశమనం కలిగించడంలో, అలాగే హార్మోన్ల అసమతౌల్యతను సరిదిద్దడంలో ఈ ఆకుకూర ముందుంటుంది. అంతేకాదు, ఈ చలిగాలులకు చర్మం పొడారి బిగుసుకున్నట్లుగా మారుతుంది. మెంతికూరను సూప్స్, ఆవిరిపై ఉడికించి కొబ్బరి చల్లి తీసుకున్నా మంచిదే..



**ఆవకూర:** ఆకుల్లో కెరీలు తక్కువ, పోషకాలెక్కువ, బి1,బి2, బి6, సి, ఐ, కె విటమిన్లు, ఫోలిక్ యాసిడ్, ల్షియం, మాంగనీస్, మెగ్నీషియం, పొటాషియం, ఐరన్ తదితర ఖనిజ లవణాలు వీటిలో ఉంటాయి. మెనోపాజ్ లో ఉన్నవారికి ఈ పోషకాలవల్ల ఎముకలు బలహీనపడకుండా ఎండి ఆర్థరైటిస్ సమస్యను నివారిస్తాయి. గర్భం దాల్చినవారిలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. రక్తహీనతను తగ్గిస్తాయి.

**పాలకూర :** కెలోరీలు తక్కువగా ఉండి అధికబరువు తగ్గుతుంది. చలి వాతావరణంలో సోకే వ్యాధులను అరికడుతుంది. మెనోపాజ్‌లో ఉన్నవారి ఎముకలు బలహీనపడకుండా కాపాడుతుంది. రక్తపోటు సమస్యను నియంత్రి స్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. శ్వాస కోస సమస్యలను దూరం చేస్తుంది. గర్భిణులను ఈ సీజన్‌లో వచ్చే అనారోగ్యాల నుంచి దూరంగా ఉంచుతుంది. ◻





# పనికి '3' మంత్రం !

ఆఫీసు కానీ... ఇంటి పని కానీ... ఒక్కోసారి చేయాల్సిందేమో బోలెడు కనిపిస్తుంటుంది. దాన్ని చూడగానే పూర్తవుతుందో లేదోనని మనకేమో కంగారు. ఏది చేయాలి, ఎలా చేయాలి అని ఆలోచించుకోవడం లోనే బోలెడు సమయం వృథా అవు తుంది. తీరా పని అవ్వలేదని దిగులు పడుతూ కూర్చుంటాం. ఇలాంటప్పుడు '333' మంత్రం వేయండి... తేలిగ్గా పూర్తవుతుంది అంటున్నారు నిపుణులు.ఏవి ముందు పూర్తవ్వాలి అన్నదానిపై స్పష్టత ఉంటుంది కదా... వాటిని తొలి మూడు గంటల్లో పూర్తిచేయాలని నిర్ణయించుకోండి. దీనితో దృష్టి అంతా చేసే పనిమీదే ఉంటుంది. సమయం మించిపోతుందేమోనని వేగంగా చేస్తాం కాబట్టి, త్వరగా పూర్తి అయినట్లూ అనిపిస్తుంది. ఇక రెండో 3.... కొన్ని పూర్తిచేయక తప్పదు. కానీ ఆసక్తే రాదు. అలాంటప్పుడు 'మూడు నిమిషాల' నియమం పెట్టుకోండి. కదలకుండా ఆ సమయంలో అనుకున్న పని చేయాలి. అప్పటికీ పూర్తిచేయాలన్న ఆసక్తి రాకపోతే వేరే దానిలోకి వెళ్లాలి. కొనసాగించాలి అనిపిస్తే వెళ్లిపోవడమే! దేనిమీదైనా ఆసక్తి కలగాలంటే కనీసం 3 నిమిషాలు పడుతుందట. అప్పటికి ఆ పని. మీద మనసు లగ్నమై పూర్తిచేస్తామట. అందుకే ఈ నియమం. ఇక చివరి మూడు.... ఇది విరామానికి సంబంధించింది. పని పెద్దదైనా, చిన్నదైనా తదేకంగా చేసుకుంటూ వెళ్లొద్దు. అదే పనిగా కట్టెలు కొడుతూ వెళితే ఏమవుతుంది? గొడ్డలి మొద్దుబారుతుంది. అవునా? మేదడూ అంతే! అందుకే ప్రతి పని పూర్తయ్యే లోపు మూడు చిన్న విరామాలు తీసుకోండి. ఇవి మనసు, శరీరం రెంటినీ ఉత్తేజితం చేస్తుంది. 333... చూడటానికి తేలిగ్గా ఉన్నా ఇది చూపే ప్రభావమెంతో.. సమయాన్ని అర్థవంతంగా తీర్చిదిద్దుకోవడం, సమయపాలన, పనుల ప్రాధాన్యతను గుర్తించుకోవడం వంటివెన్నో నేర్పుతుందీ సూత్రం. అంతేకాదు... ఫోకస్ నీ పెంచుతుంది. ముఖ్యంగా పనితోపాటు వ్యాపకాలకి ప్రాధాన్యత ఇస్తాం కాబట్టి, ఆసక్తులు, పనికి మధ్య సమన్వయం వస్తుంది. ఇన్ని ప్రయోజనాలున్నాయి. కాబట్టే, ఈ విధానానికి ప్రాధాన్యత పెరుగుతోంది. మరీ మీరూ పాటిస్తారా '3' సూత్రం? ◻

## రంగవల్లీ



16 చుక్కలు
4 వరుసలు
ఇటు అటు వదిలి
4 వరకు



- శాంతి సర్వా
సరూర్‌నగర్



## ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా
ఎడిటర్, 'చెలి' వార్త, నం.396,
లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్
పక్కన, హైదరాబాద్-80.
Gmail: cheli@vaartha.com


18-12-24 TERA PAGE 8.qxd:18-12-24 TERA PAGE 8.qxd 1/1/02 6:10 AM Page 1



తెర

# 'సంబరాల ఏటిగట్టు'లో సాయి దుర్గతేజ్

మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ తన భారీ పాన్ఇండియా ప్రాజెక్ట్ సంబరాల ఏటిగట్టులో నటిస్తున్నారు. ఈ సినిమా కోసం సాయి దుర్గతేజ్ మేకోవర్ అయిన తీరు ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యపరుస్తోంది. రీసెంట్‌గా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ చేతుల మీదుగా రిలీజ్ చేసిన సంబరాల ఏటిగట్టు సినిమా కార్నేజ్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. ఈ వీడియోలో వారియర్ లాంటి ఫిజిక్‌తో సాయిదుర్గ తేజ్ అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నారు. స్ట్రిక్ట్ డైట్, ఎక్స‌ర్ సైజ్‌తో ఈ సినిమా క్యారెక్టర్‌కు తగినట్లు మారిపోయారు సాయిదుర్గ తేజ్. ఈ ఇంటెన్స్ యాక్షన్ సినిమాకు, తన క్యారెక్టర్‌కువంద శాతం న్యాయం చేసేందుకు సుప్రీమ్ హీరో పెడుతున్న ఎఫర్ట్స్‌ను ప్రతిఒక్కరూ అభినందిస్తున్నారు. సంబ రాల ఏటిగట్టు కార్నేజ్ చూస్తే ఈసినిమాతో సాయి దుర్గతేజ్ ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేయబోతున్నారో తెలుస్తోంది. సంబరాలఏటిగట్టు చిత్రాన్ని సాయిదుర్గతేజ్ 18వ చిత్రంగా నిర్మాతలు కె నిరం జన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. కొత్త దర్శకుడు రోహిత్ కేపీ రూపొందిస్తున్నారు. వచ్చే ఏడాది సెప్టెంబర్ 25న సంబరాల ఏటి గట్టు సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.



# మంచు విష్ణు కన్నప్ప లుక్ రిలీజ్

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా కన్నప్ప చిత్రం రాబోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే చిత్ర యూనిట్ చేపట్టిన ప్రమోషన్ కార్యక్రమాలతో ప్రేక్షకుల్లో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. టీజర్‌తో ఒక్కసారిగా కన్నప్ప టీం హైప్ పెంచేసింది. ఆ తర్వాత కన్నప్ప నుంచి ఒక్కో పాత్రను రివీల్ చేస్తూ ఇస్తున్న అప్డేట్లు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్‌లాల్ లాంటి స్టార్లు భాగమవుతున్నారు. ఇటీవలి కాలంలో చిత్ర ప్రమోషన్స్ వేగవంతం చేసిన యూనిట్.. తాజాగా సూపర్ స్టార్ మోహన్ లాల్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ సినిమాలో మోహన్ లాల్, కిరాట అనే పవర్‌ఫుల్ రోల్‌లో కనిపించబోతున్నట్లు తెలుపుతూ ఈ పోస్టర్ రిలీజ్ చేశారు. గంభీర మైన మోహన్ లాల్ లుక్ చూస్తుంటే చిత్ర మేజర్ హైలైట్స్‌లో ఈయన క్యారెక్టర్ కూడా ఒకటని స్పష్టమవుతోంది. విడుదల చేసిన కాసేపట్లోనే ఈ పోస్టర్ వైరల్‌గా మారింది. విష్ణు మంచు టైటిల్ రోల్‌లో కనిపించనున్న కన్నప్ప అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా రాబోతోంది. ప్రీతి ముకుందన్ కథా నాయికగా నటిస్తోంది. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మంచు మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఏప్రిల్ 25, 2025న ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఎంతో వ్యయ ప్రయాసతో, భారత దేశంలోని నాలుగు మూలల ఉన్న మహానటుల్ని ఈ చిత్రంలో తీసుకున్నాం. ఇది కేవలం భక్తి చిత్రమే కాదు, అన్నిరకాల అంశాలు ఈ చిత్రంలో ఉంటాయి.






# హైదరాబాద్‌లో 'డకాయిట్' షూటింగ్

అడివి శేష్ మెగా పాన్ ఇండియా యాక్షన్ డ్రామా డకాయిట్ అడ్రినలిన్ పంపింగ్ ఎక్స్‌పీరియన్స్‌తో రూపొందుతోంది. షనైల్ డియో దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. సునీల్ నారంగ్ సహ నిర్మాత. ఈ చిత్రం హిందీ, తెలుగు భాషలలో ఏకకాలంలో షూట్ చేస్తున్నారు. అడివి శేష్, షానీల్ డియో సంయుక్తంగా కథ, స్క్రీన్ ప్లే రూపొందిచారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం మహారాష్ట్రలో లాంగ్ షెడ్యూల్‌తో కొనసాగుతుంది. తన పుట్టినరోజు సందర్భంగా, అడివి శేష్ తన లీడింగ్ లేడిని ఈ హైఆక్టేన్ ఫేస్ ఆఫ్‌లోకి స్వాగతిస్తున్నట్లు అనౌన్స్ చేశారు. మృణాల్ ఠాకూర్ ఈ చిత్రంలో ఫీమేల్ లీడ్‌గా చేరారు. ఇద్దరు ఎక్స్ లవర్స్ మధ్య యాక్షన్, ఎమోషన్, డ్రామాతో నిండిన కథలోకి ఎంటరవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. యాక్టర్ పుట్టినరోజున సినిమా అనౌన్స్ మెంట్ చేసే ట్రెండ్‌కి బిన్నంగా, అడివి శేష్ తన ఫీమేల్ లీడ్ మృణాల్ ఠాకూర్‌ని అనౌన్స్ చేసి, అతని పుట్టినరోజును మరింత ప్రత్యేకంగా చేశారు. అడివి శేష్, మృణాల్ ఠాకూర్ పాత్రల మధ్య కెమిస్ట్రీని ప్రజెంట్ చేస్తూ డకాయిట్ టీం ఇంటెన్స్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. తనకు ద్రోహం చేసిన తన ఎక్స్ లవర్‌పై ప్రతీకారం తీర్చుకునే కోపంతో ఉన్న దోషి కథగా డకోయిట్ వుండబోతుంది. ప్రేమ, ద్రోహం, ప్రతీకారం పవర్ ద్వారా నడిచే తీవ్రమైన యాక్షన్ డ్రామాకు వేదికగా ఆమెను ట్రాప్ చేయడానికి అతను ప్రమాదకరమైన ప్లాన్‌ని రూపొందించాడు. అడివిశేష్, మృణాల్ ఠాకూర్‌లతో కూడిన రెండు కొత్త పోస్టర్‌లు విడుదల చేశారు. వారి పాత్రల ఇంటెన్స్ డైనమిక్స్‌ని ప్రజెంట్ చేస్తున్నాయి. ఒక పోస్టర్‌లో, శేష్ ఫెరోషియస్‌గా కనిపించారు. మృణాల్ అతని వైపు విచారంగా చూస్తోంది. శేష్ కారులో స్టైలిష్‌గా కూర్చుని, సిగరెట్ వెలిగించగా, మృణాల్ కారు నడుపుతూ, చేతిలో తుపాకీతో కనిపించింది. రెండు పోస్టర్లు క్యారెక్టర్స్ కాంప్లెక్సిటీని హైలైట్ చేస్తున్నాయి. మృణాల్ ఠాకూర్‌ను డకాయిట్ ప్రపంచానికి స్వాగతిస్తూ, అతని పుట్టినరోజు సందర్భంగా ఈ గ్రేట్ అనౌన్స‌మెంట్ చేసిన అడివిశేష్ మాట్లాడుతూ డకోయిట్ టచ్చింగ్ లవ్‌స్టొరీతో కూడిన ఇంటెన్స్ యాక్షన్ మూవీ. మృణాల్ బిగ్ స్క్రీన్‌పై కొన్ని అత్యుత్తమ పాత్రలకు జీవంపోషింది. ప్రతి పాత్రకు ఒక ప్రత్యేకతను తీసుకురావడం, ప్రతి పాత్రను ఎలివేట్ చేయడంలో ఆమె అసాధారణమైన సామర్థ్యాన్ని కలిగి ఉంది. మృనాల్‌ను డకాయిట్ టీమ్‌కి స్వాగతిస్తున్నాను బిగ్‌స్క్రీన్స్‌పై తలపడేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. డాకాయిట్ టీమ్‌లో చేరినందుకు సంతో షించిన మృనాల్ ఠాకూర్ మాట్లాడుతూ, డకాయిట్ టీమ్‌లో చేరినందుకు సంతోషిస్తున్నాను, అడివి శేష్, షానీల్ డియో స్టైలిష్ విజన్‌తో ఇంటెన్స్ కథలను బ్లెండ్ చేస్తూ డకాయిట్ కథని అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు.



# అందరికీ గుర్తిండిపోయే మూవీ 'బచ్చల మల్లి'

హీరో అల్లరి నరేష్‌రస్టిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ బచ్చల మల్లి. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగాదేవి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అమృత అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. సామజ వరగమన, ఊరు పేరు భైరవకోన బ్లాక్ బస్టర్స్ తర్వాత హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే విడుదలై టీజర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. బచ్చల మల్లి డిసెంబర్ 20న క్రిస్మస్ సందర్భంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో అల్లరి నరేష్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**బచ్చల మల్లి కథలో మిమ్మల్ని ఎట్రాక్ట్ చేసిన ఎలిమెంట్స్ ఏమిటి?**

డైరెక్టర్ సుబ్బు ఈ కథ చెప్పినప్పుడు సింగల్ సిట్టింగ్‌లోనే ఓకే అయింది. కథ అంత అద్భుతంగా ఉంది. ఇప్పటివరకు నేనుచేసిన సినిమాల్లో చాలా వేరియేషన్స్ ఉన్న క్యారెక్టర్‌ఇది. ఇందులో హాస్య రసం తప్పా అన్ని వేరియేషన్స్ వున్నాయి. నాంది తర్వాత డిఫరెంట్ సినిమాలని చేద్దామనుకున్నాను. అలా మంచి కంటెంట్ సినిమాల కోసం చూస్తున్న టైంలో ఈసినిమా వచ్చింది. నిర్మాత రాజేష్‌కి కూడా చాలా నచ్చింది. ఆయన చాలా ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యారు. అలా ఈ ప్రాజెక్టు మొదలైంది.



**బచ్చలమల్లి క్యారెక్టర్ ఇంపాక్ట్ ఎలా వుంటుంది?**

గమ్యంలో గాలి శీను ఎలా గుర్తుండిపోయాడో బచ్చల మల్లీ కూడా ఓ పదేళ్ళ పాటు గుర్తుండిపోతాడు. క్యారెక్టర్ ఇంపాక్ట్ అలా ఉంటుంది. నా కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి కొత్తగా ట్రై చేశాను. ఇది ఆటో బయోగ్రఫీ కాదు. డైరెక్టర్ సుబ్బు ఊర్లో బచ్చల మల్లి అనే ఒక క్యారెక్టర్ ఉంది. ఆయన ఊర్లో గొడవలను కూడా తన గొడవలుగా ఫీల్ అయ్యే మనిషి. ఆయన జీవితంలోని మూడు ఇన్సిడెంట్ తీసుకొని కంప్లీట్ గా ఒక డిఫరెంట్ సబ్జెక్టు చెప్పడం జరిగింది. బచ్చల మల్లి చాలా ఇంపాక్ట్ ఫుల్ క్యారెక్టర్. ప్రతి మనిషిలోనూ బచ్చలమల్లి లాంటి క్యారెక్టర్ ఉంటుంది. మనకు తెలియకుండానే జీవితంలో కొన్ని నిర్ణయాలు మూర్ఖత్వంతో తీసుకుంటాం.

**ఈ సినిమాలో మీకు మోస్ట్ చాలెంజింగ్ పార్ట్ ఏంటి?**

మా డైరెక్టర్ నడకలో కూడా ఒక మూర్ఖత్వం చూపించాలి అని అడిగారు. కాస్త కొత్తగా ఏడవండి అని చెప్పేవారు( నవ్వుతూ). ప్రతిదీ కొత్తగా చేయాలనే ఉద్దేశంతో చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. నా గత సినిమాల బాడీ లాంగ్వేజ్ ఎక్కడ కూడా కనిపించకూడదని చాలా జాగ్రత్తగా పడ్డారు.

**లుక్ విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు?**

ఈ కథ 90లో జరుగుతుంది. బచ్చల మళ్ళీ చాలా రెస్టిక్ క్యారెక్టర్. తను ట్రాక్టర్ నడుపుతుంటాడు. తన బాడీ గురించి ఎక్కువ కేర్ తీసుకునే పర్సన్ కాదు. అలాంటి లుక్ ని తీసుకురావడం కోసం హెయిర్‌కి కాస్త రెడ్డిష్ కలర్ ట్రై చేశాం.

# 'లీలా వినోదం' ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్

ట్యాలెంటెడ్ యాక్టర్ షణ్ముఖ్ జస్వంత్ లీడ్ రోల్ లో నటించిన ఫీల్ గుడ్ ఎంటర్ టైనర్ లీలా వినోదం. పవన్ సుంకర దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో అనగ అజిత్, గోప రాజు రమణ, ఆమని, రూపాలక్ష్మి తదితరులు కీలక పాత్రలు పోషించారు. శ్రీ అక్కియన్ ఆర్ట్స్ బ్యానర్‌పై శ్రీధర్ మారిసా నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. లీలా వినోదం ఈటీవీ విన్‌లో డిసెంబర్ 19 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ప్రెస్ మీట్‌ని నిర్వహించారు. ప్రీరిలీజ్ ప్రెస్ మీట్‌లో హీరో షణ్ముఖ్ జస్వంత్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నేను కంటెంట్ చేసి వన్ అండ్ హాఫ్ ఇయర్ అవుతుంది. అయినప్పటికీ ఎంతగానో సపోర్ట్ చేస్తున్నారు. మీకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. నాకు కరెక్ట్ టైంలో లీలా వినోదం వచ్చింది. భరత్, సాయికి థాంక్యూ సో మచ్. నన్ను నమ్మి అవకాశం ఇచ్చారు. వారిపట్ల ఎప్పుడు కృతజ్ఞత తో ఉంటాను. లీలా వినోదం మీ అందరికీ చాలా చాలా నచ్చుతుంది. అందరూ కష్టపడ్డారు. కొత్త కాన్సెప్ట్ తో వస్తున్నాం. నన్ను సపోర్ట్ చేయమని అందరినీ కోరుతున్నాను. లీలా వినోదం టీమ్ అందరికీ థాంక్యూ సో మచ్. డిసెంబర్ 19 నుంచి ఈటీవీ విన్‌లో లీలా వినోదం స్ట్రీం అవుతుంది. తప్పకుండా చూసి మమ్మల్ని సపోర్ట్ చేయమని కోరుతున్నాను. థాంక్యూ అన్నారు. ఈటీవీ విన్ బిజినెస్ హెడ్ సాయి కృష్ణ మాట్లాడుతూ, లీలా వినోదం క్యూట్ లవ్ స్టోరీ. మేము ఇంట్రడ్యూస్ చేసిన 5వ డైరెక్టర్ పవన్, తప్పకుండా సక్సెస్ఫుల్ డైరెక్టర్ అవుతాడు. అందరికీ థాంక్యూ సో మచ్. లీలా వినోదం మీ అందరికీ నచ్చుతుంది అన్నారు. ఈవిన్ కంటెంట్ హెడ్ నితిన్ చక్రవర్తి మాట్లాడుతూ, పవన్ ఈ కథ చెప్పిన వెంటనే సింగల్ సిట్టింగ్లో ఓకే అయింది. అలా సింగల్ సిట్టింగ్లో ఓకే అయిన కథలు చాలా అరుదు. తను చాలా ఫెంటాస్టిక్ రైటర్, డైరెక్టర్. ఇండస్ట్రీలో తనకంటూ ఒక మార్క్ క్రియేట్ చేసుకుంటాడు. ఈ సినిమాలో నటించిన చాలామంది నా ఫ్రెండ్స్. షణ్ముఖ్ జస్వంత్ జెన్యూన్ పర్సన్. చాలా హార్డ్ వర్క్ చేస్తాడు. తను లేకుండా లీలా వినోదం అయ్యేది కాదు. డిసెంబర్ 19న ఈవిన్‌లో తప్పకుండా సినిమా చూడండి. మీ అందరికీ నచ్చుతుంది అన్నారు.



డైరెక్టర్ పవన్ సుంకర మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ఈ జర్నీలో మా పేరెంట్స్ ఫ్రెండ్స్ చాలా సపోర్ట్ చేశారు, నా ఎక్స్పీరియన్స్ ఏవైతే ఉన్నాయో అవన్నీ కూడా లీలావినోదంలో చూస్తారు. శ్రీధర్ అన్నకి భరత్ అన్నకి థాంక్యూ సో మచ్. నన్ను నమ్మి ఈ ప్రాజెక్ట్‌ని ఇంత అద్భుతంగా చేశారు. ఉషా కిరణ్ మూవీస్‌లో డైరెక్టర్‌గా పరిచయం కావడం ఒక గొప్ప అదృష్టం. లీలా వినోదంలో ఓవర్ థింకింగ్ అనే కాన్సెప్ట్‌ని చూపిస్తున్నాం. కచ్చితంగా ఆడి యన్స్ సర్ ప్రైజ్ ఫీల్ అవుతారు.

# ఫిబ్రవరి 14న 'లైలా'

బోల్డ్, యూనిక్ సబ్జెక్ట్స్ ఎంచుకునే మాస్ కా దాస్ విశ్వక్సేన్ తన అప్ కమింగ్ మూవీ లైలాలో అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. ఈ యూనిక్ క్యారెక్టర్‌లో అబ్బాయి, అమ్మాయిగా రెండింటినీ పోషించి వెర్సటాలిటీ చూపించబోతున్నారు. రామ్ నారాయణ్ దర్శకత్వంలో షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మించిన లైలా రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. మేకర్స్ గతంలో లైలా ఐ లుక్ ని రిలీజ్ చేయగా విశ్వక్సేన్ క్యారెక్టర్ అందరినీ మెస్మరైజ్ చేసింది. తాజాగా మేకర్స్ సినిమా రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. ఫిబ్రవరి 14న ప్రేమికుల రోజున లైలా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. రొమాంటిక్ జానర్‌లో వస్తున్న సినిమాకి లవ్ సీజన్ రిలీజ్‌కి పర్ఫెక్ట్ టైం. రిలీజ్ డేట్ పోస్టర్‌లో విశ్వక్‌సేన్ స్టైలిష్ అవతార్, స్పోర్టింగ్ ట్రెండీ ఎటైర్, సన్ గ్లాసెస్‌తో కనిపించారు. చొక్కాతో తన ముఖాన్ని దాచుకున్నట్లు ఇంట్రస్టింగ్‌గా ప్రజెంట్ చేశారు. 2025 న్యూ ఇయర్ రోజున లైలా ఫస్ట్ రోజ్ (ఫస్ట్ లుక్)ని రిలీజ్ చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు. విశ్వక్సేన్ ఈ చిత్రంలో అమ్మాయి పాత్రను పోషించడానికి బ్యూటీఫుల్‌గా మేక్ ఓవర్ అయ్యారు. ఆకాంక్ష శర్మ కథానాయికగా అరంగేట్రం చేస్తోంది. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. లైలా విజువల్‌గా అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌గా వుంటుంది. ట్యాలెంటెడ్ టెక్నీషియన్స్ ఈ చిత్రానికి పని చేస్తున్నారు. వాసుదేవ మూర్తి స్క్రీన్ ప్లే అందించగా, రిచర్డ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. లియోన్ జేమ్స్ సంగీతం సమకూర్చగా, బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్. త్వరలోనే ప్రమోషనల్ యాక్టివిటీస్‌ని మేకర్స్ ప్రారంభించనున్నారు. నటీనటులు: విశ్వక్సేన్, ఆకాంక్ష శర్మ, సాంకేతిక సిబ్బంది:బ్యానర్: షైన్ స్క్రీన్స్, నిర్మాత: సాహు గారపాటి దర్శకత్వం: రామ్ నారాయణ్ రైటర్: వాసుదేవ మూర్తి సంగీతం: లియోన్ జేమ్స్ సినిమాటోగ్రాఫర్: రిచర్డ్ ప్రసాద్ ఆర్ట్ డైరెక్టర్: బ్రహ్మ కడలి పీఆర్వో: వంశీ శేఖర్.



# 'హరికథ'కు భారీ స్పందన

వెర్సటైల్ యాక్టర్ రాజేంద్ర ప్రసాద్, శ్రీరామ్, దివి, పూజిత పొన్నాడ ప్రధాన పాత్రల్లో హరికథ వెబ్ సిరీస్ గత వారం విడుదలైన సంగతి తెలిసిందే. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై ఖిటీజీ విశ్వ ప్రసాద్‌ఖి నిర్మించారు. ఈ వెబ్ సిరీస్‌కు మ్యాగీ దర్శకత్వం వహించారు. ఈ సిరీస్ డిసెంబర్ 13న డిస్నీప్లస్ హాట్‌స్టార్‌లో విడుదలై ఇప్పటికీ ట్రెండ్ అవుతూనే ఉంది. హరికథ సిరీస్‌లోని స్క్రీన్ ప్లే, గ్రిప్పింగ్ కథనం, మాటలు, విజువల్స్ ఇలా క్రాఫ్ట్స్ గురించి ఆడియెన్స్ సోషల్ మీడియాలో తమ అభిప్రాయాన్ని పంచుకుం టున్నారు. ప్రేక్షకులు, విమర్శకుల నుండి అద్భుతమైన స్పందన రావడంతో పాటు, ఈ సిరీస్ ఓటిటిలో ట్రెండ్ అవుతూ ప్రేక్షకుల అందరినీ ఆకట్టుకుంటోంది. ఇంత అద్భుతమైన విజయం సాధించిన క్రమంలో నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్ హరికథ టీంతో కలిసి గ్రాండ్ సక్సెస్ పార్టీని నిర్వహించారు. ఈ వెబ్ సిరీస్‌కు తమ నటనతో ప్రాణం పోసిన దివి, రుచిర సాదినేని, శ్రీమతి విక్రమ్, తేజ కాకమాను, భాను ప్రకాష్, నవీన్ రాజ్, ఉషా శ్రీ మరియు క్రూ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శశి కిరణ్ నారాయణ తదితరులు మొత్తం ఈ పార్టీలో పాల్గొన్నారు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్రాండ్ వ్యాల్యూ పెంచేలా ఈ హరికథ సిరీస్ ప్రస్తుతం ఓటీటీలో దూసుకుపోతోంది. నిర్మాత: టిజి విశ్వప్రసాద్ సహ నిర్మాత: వివేక్ కూచిబొట్ల, కృతి ప్రసాద్, దర్శకుడు: మ్యాగీ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: శశికిరణ్ నారాయణ డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: విజయ్ ఉలగనాథ్, ఆర్ట్ డైరెక్టర్: కిరణ్ మామిడి, ఎడిటర్: జునైద్ సిద్ధిక్, సంగీత దర్శకుడు: సురేష్ బొబ్బిలి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సుజిత్ కుమార్ కొల్లి చౌదరి, రచయిత: సురేష్ జై, సహ దర్శకుడు: రమేష్ మూర్తి బోనం కాస్ట్యూమ్ డిజైనర్: గాయత్రీదేవి జోస్యుల దర్శకత్వ శాఖ శివ కుమార్.



# 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్' గ్రిప్పింగ్ ట్రైలర్

వెన్నెల కిషోర్ టైటిల్ రోల్ పోషిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ రైటర్ మోహన్ రచన, దర్శకత్వం వహించారు. లాస్యారెడ్డి సమర్పణలో శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్‌పై వెన్నపూస రమణారెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. టీజర్ విడుదలైన తర్వాత సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ అయ్యింది. థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. మేరీ అనే యువతి హత్య సంచలనంగా మారడంతో బీచ్‌లో జరిగే వరుస హత్యల చుట్టూ కథ తిరుగుతుంది. కేసును ఛేదించలేక, పోలీసులు క్రియేటివ్, కాలిక్యులేటివ్ ఎప్రోచ్‌తో పాపులరైన ఒక ప్రైవేట్ డిటెక్టివ్‌ను నియమిస్తారు. డిటెక్టివ్ గ్రామంలోని ప్రేమ జంటతో సహా అనుమానితులను ఏడుగురిని గుర్తిస్తాడు. రైటర్ మోహన్ కథను ఎంగేజింగ్, సస్పెన్స్‌గా ప్రజెంట్ చేశారు. వెన్నెల కిషోర్ శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ టైటిల్ క్యారెక్టర్‌కు జీవం పోశాడు. అతని హ్యూమర్ బిహేవియర్ ఉన్నప్పటికీ, కేసును పరిష్కరించడంలో అతని పద్ధతి, తెలివితేటలు ఆకట్టుకునేలా ఉనాయి. రవితేజ మహద్యం, అనన్య నాగళ్ల ప్రేమజంటగా నటించగా, సీయా గౌతమ్ పోలీస్ కానిస్టేబుల్‌గా ముఖ్యమైన పాత్రను పోషిస్తుంది. బాహుబలి ప్రభాకర్, మురళీధర్ గౌడ్ ఇతర ముఖ్య తారాగణం. మల్లికార్జున్ ఎన్ సినిమాటోగ్రఫీ థ్రిల్లర్ టెన్షన్ యు క్యాప్చర్ చేస్తూ ప్రత్యేకంగా నిలిచింది. సునీల్ కశ్యప్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అద్భుతంగా ఉంది, ప్రొడక్షన్ డిజైన్ జానర్‌కి పెర్ఫెక్ట్‌గా వున్నాయి. అవినాష్ గుర్లింక్ ఎడిటింగ్ నిర్వహిస్తుండగా, రామజోగయ్య శాస్త్రి, కాసర్ల శ్యామ్ లిరిక్స్ రాశారు. ఆర్ట్ డైరెక్షన్ బేబీ సురేష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రాజేష్ రామ్ బాల్. ట్రైలర్‌తో మరింత ఉత్కంఠను రేకెత్తించిన ఈ చిత్రం డిసెంబరు 25న థియేటర్లలో విడుదల కానుంది. క, పొలిమేర 2, కమిటీ కుర్రోళ్లు చిత్రాలతో విజయాలు అందుకున్న వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. నటీనటులు: వెన్నెల కిషోర్, అనన్య నాగళ్ల, సీయాగౌతమ్, స్నేహగుప్తా, రవితేజ మహద్యం, బాహుబలి ప్రభాకర్, మురళీధర్ గౌడ్, బద్రం, అనీష్ కురివెళ్ల, నాగ్ మహేష్, మచ్చ రవి, ప్రభావతి, సంగీత, శుభోదయం సుబ్బారావు, శివమ్ మల్హోత్రా, వాజ్‌పేయి ఇద్రీమా నాగరాజు, ఎంవిఎన్ కశ్యప్.



18-12pg10.qxd:18-12pg10.qxd 1/1/02 6:11 AM Page 1





గబ్బా ఫలితం కంటే ముందే..

# టీమిండియాకు బిగ్ షాక్

## డబ్ల్యూటిసి ఫైనల్స్‌కు డౌట్?

## మిగిలిన జట్ల ఫలితాలపైనే ఆశలు

**ఢిల్లీ:** గబ్బా టెస్టులో టీమిండియా పేలవ ప్రదర్శన చూస్తే, వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ ఆడాలన్న ఆశలపై నీళ్లు చల్లినట్లేనని అవుతోంది. అయితే, ఫైనల్ ఆడేందుకు భారత జట్టుకు మరికొన్ని అవకాశాలు ఉన్నాయి. అవి నెరవేరాలంటే మాత్రం బోర్డర్ గావస్కర్ ట్రోఫీ (బీజీటీ) ఫలితం కూడా అనుకూలంగా మారాల్సిందే. అడిలైడ్ తర్వాత గబ్బా లోనూ టీమిండియాపై ఓటమి నీలిమేఘాలు కమ్ముకుంటున్నాయి. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్, ఆస్ట్రేలియా మధ్య గబ్బా వేదికగా మూడో మ్యాచ్ జరుగుతోంది. అయితే ఇందులో టీమిండియా బ్యాటర్లు పేలవ ప్రదర్శనతో వైఫల్యం చెందుతున్నారు. ఇదే సమయంలో ఆస్ట్రేలియా పరుగుల స్కోరు పరుగెత్తిస్తోంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా జట్టు 445 పరుగులకు ఆలౌటైంది. దీనికి ప్రతిగా భారత్ టాప్ ఆర్డర్ ఘోరంగా విఫలమైంది. గబ్బాలో టీమ్ ఇండియా ఓడిపోతే, వరల్డ్ ఛాపియన్‌షిఫ్ ఫైనల్-2025 ఆడాలనే ఆశలకు కూడా భారీ దెబ్బ తగులుతుంది. గబ్బాలో భారత్ ఓడిపోతే, 2023-25 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో టీమిండియా స్థానం ఎలా ఉంటుంది, డబ్ల్యూటిసి ఫైనల్‌కు సమీకరణాలు ఎలా ఉంటాయనేది ఆసక్తికరంగా మారింది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్-2025 ఫైనల్ రేసులో దక్షిణాఫ్రికా, శ్రీలంక, భారత్, ఆస్ట్రేలియా మాత్రమే మిగిలి ఉన్నాయి. ప్రస్తుతం దక్షిణాఫ్రికా 63.33 శాతం పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. ఆస్ట్రేలియా 60.71 శాతం మార్కులతో రెండో స్థానంలో, టీమ్ ఇండియా 57.29 శాతం మార్కులతో మూడో స్థానంలో నిలిచాయి. గబ్బా టెస్టులో టీమిండియా ఓడిపోతే మూడో స్థానంలో నిలిచినా పాయింట్లు తగ్గుతాయి. ఆ తర్వాత, సిరీస్‌లోని మిగిలిన రెండు మ్యాచ్‌లను టీమిండియా గెలిస్తే, దాని పాయింట్లు 58.8, ఆస్ట్రేలియా పాయింట్లు 57 గా ఉంటాయి. ఆ తర్వాత భారత్ 2వ స్థానంలో, ఆస్ట్రేలియా మూడో స్థానంలో నిలుస్తాయి. భారత జట్టు మరే ఇతర జట్టుపై ఆధారపడకుండా నేరుగా వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ 2025లోకి ప్రవేశించాలనుకుంటే, గబ్బా టెస్ట్‌లో విజయం సాధించాల్సి ఉంటుంది. ఆ తర్వాత సిరీస్‌లోని మిగిలిన రెండు మ్యాచ్‌లను కూడా గెలవాల్సి ఉంటుంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా 13 లేదా 14 తేడాతో ఓడిపోతే, డబ్ల్యూటిసి ఫైనల్ రేసు నుంచి నిష్క్రమిస్తుంది. ఆస్ట్రేలియా ఫైనల్‌కు చేరుకుంటుంది. బోర్డర్ గావస్కర్ ట్రోఫీ 2-2తో డ్రా అయితే, వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ చేరుకోవడానికి టీమ్ ఇండియా కోసం శ్రీలంక అద్భుతాలు చేయాల్సి ఉంటుంది. స్వదేశంలో జరిగే రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆస్ట్రేలియాను శ్రీలంక వైట్‌వాష్ చేయాల్సి ఉంటుంది. ఇది కాకుండా, మరొక సమీకరణం ఏమిటంటే, గావస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాను 3-2తో గెలిస్తే, స్వదేశంలో పాకిస్తాన్‌తో జరిగే రెండు టెస్ట్ మ్యాచ్‌లలో దక్షిణాఫ్రికా ఓడిపోవాల్సి ఉంటుంది. అప్పుడు టీమిండియాకు అవకాశం ఉంటుంది. ఆస్ట్రేలియా, శ్రీలంక జట్ల మధ్య కనీసం ఒక్క మ్యాచ్ అయినా డ్రా కావాల్సి ఉంటుంది. ఇన్ని అద్భుతాలు జరిగితేనే టీమిండియా డబ్ల్యూటిసి ఫైనల్‌కు చేరే అకాశం ఉంటుంది.

# ఇంగ్లండ్‌పై న్యూజిలాండ్ సూపర్ విజయం



**ఢిల్లీ:** ఇంగ్లండ్‌తో జరిగిన మూడో టెస్టులో 423 పరుగుల తేడాతో న్యూజిలాండ్ ఘన విజయం సాధించింది. దీంతో మూడు టెస్టుల సిరీస్ వైట్ వాష్ నుంచి కివీస్ తప్పించుకుంది. తొలి రెండు టెస్టుల్లో విజయం సాధించిన ఇంగ్లండ్ 21 తేడాతో సిరీస్‌ను సొంతం చేసుకుంది. కాగా హామిల్టన్ వేదికగా 658 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ 234 పరుగులకే కుప్ప కూలింది. కివీస్ బౌలర్లలో స్పిన్నర్ మిచెల్ శాంట్నర్ 4 వికెట్లు పడగొట్టగా, మాట్ హెన్రీ 2 వికెట్లు, టిమ్ సౌథీ 2 వికెట్లు సాధించారు. ఇంగ్లండ్ బ్యాటర్లలో జాకబ్ బెతల్ 76 పరుగులతో అర్ధ సెంచరీ చేసి టాప్ స్కోరర్‌గా నిలవగా, జో రూట్ 54 పరుగులతో హాఫ్ సెంచరీ చేయగా, అట్కినిసన్ 43 పరుగులతో రాణించారు. అంతకముందు రెండో ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ జట్టు 453 పరుగుల భా రీస్కోర్ చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో లభించిన అధిక్యాన్ని జోడించి 657 పరుగుల భారీ లక్ష్యాన్ని పర్యాటక జట్టు ముందు కివీస్ ఉంచింది. కివీ స్టార్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ 204 బంతుల్లో 156 పరుగులు, 20 ఫోర్లు, 1 సిక్స్)తో అద్భుతమైన సెంచరీ చేసి చెలరేగాడు. విలియమ్సన్స్‌తో పాటు, రచిన్ రవీంద్ర 90 బంతుల్లో 44 పరుగులు, 4 ఫోర్లు, 1 సిక్స్, దరైల్ మిచెల్ 84 బంతుల్లో 60 పరుగులు, 7 ఫోర్లు, 2 సిక్సులు, టామ్ బ్లండెల్ 55 బంతుల్లో 44 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్సులు, సాంట్నెర్ 38 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సుల సాయంతో 49 పరుగులు చేసి రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లలో బెథెల్ 3 వికెట్లు తీయగా, బెన్ స్టోక్స్ 2 వికెట్లు, షోయబ్ బషీర్ 2 వికెట్లు పడగొట్టారు. పాట్స్, అట్కిన్సన్, రూట్లకు ఒక్కో వికెట్ దక్కింది. కాగా ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో 347 పరుగులు చేయగా, ఇంగ్లండ్ తమ మొదటి ఇన్నింగ్స్‌లో కేవలం 143 పరుగుకే కుప్పకూలింది. కాగా ఈ మ్యాచ్ అనంతరం న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ టిమ్ సౌదీ టెస్టు క్రికెట్‌కు విడ్కోలు పలికినట్లు ప్రకటించాడు.

# వెస్టిండీస్‌పై బంగ్లా గెలుపు

**ఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరిగిన వన్డేలో వైట్‌వాష్ అయిన బంగ్లాదేశ్, టీ20 సిరీస్‌లో శుభారంభం చేసింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా సెయింట్ లూసియాలోని కింగ్స్ టౌన్‌లో రాత్రి జరిగిన తొలి టీ20లో బంగ్లాదేశ్ 7 పరుగుల తేడాతో ఆతిథ్య వెస్టిండీస్‌పై ఉత్కంఠ విజయం సాధించింది. తొలుత బంగ్లా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 147 పరుగుల స్కోరు చేసింది. ఓపెనర్ సౌమ్య సర్కార్ 43 పరుగులు, జాకెర్ అలీ 27 పరుగులు, మెహిదీ హాసన్ 26 పరుగులతో నాటౌట్‌గా, షమీమ్ హుస్సేన్ 27 పరుగులతో ఆకట్టుకున్నారు. ఆతిథ్య బౌలర్లలో అకీల్ హుసేన్ 2 వికెట్లు, ఒబెడ్ మెకాయ్ 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం ఛేజింగ్‌కు వచ్చిన విండీస్ 19.5 ఓవర్లలో 140 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ రోవ్మన్ పావెల్ 60 పరుగులతో అర్ధ సెంచరీ చేసి ఒంటరి పోరాటం చేయగా, చివర్లో రొమారియో షెఫర్డ్ 22 పరుగుల చేసినా ఆ మెరుపులు కరీబియన్ జట్టును గెలిపించలేకపోయాయి. బంగ్లా స్పిన్నర్ మెహిదీ హాసన్ నాలుగు వికెట్లతో ఆతిథ్య జట్టును దెబ్బకొట్టాడు. అతనికే ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. ఇరు జట్ల మధ్య రెండో టీ20 బుధవారం జరుగుతుంది.





# టీమిండియాకు తప్పిన ఫాలోఆన్ గండం

## నాల్గవ రోజు ఆట ముగిసే సరికి 252/9

## 445 పరుగులతో ఆస్ట్రేలియా భారీ స్కోరు

**ఢిల్లీ:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో టెస్టు మ్యాచ్ నాల్గవ రోజు ఫాలో ఆన్ గండం నుంచి టీమిండియా గట్టెక్కింది. బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానంలో జరుగుతున్న టెస్టులో నాలుగవ రోజు మంగళవారం పలుమార్లు వర్షం వల్ల ఆటకు అంతరాయం కలిగినా, ఆట ముగిసే సమయానికి ఇండియా 9 వికెట్ల నష్టానికి 252 రన్స్ చేసింది. పదో వికెట్‌కు బుమ్రా, ఆకాశ్‌లు కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ ఇద్దరూ అజేయంగా 39 పరుగులు జోడించారు. బుమ్రా 10 పరుగులు, ఆకాశ్ దీప్ 27 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. ఆస్ట్రేలియాపై భారత్ ఇంకా 193 రన్స్ వెనుకబడి ఉంది. అయిదో రోజు బుధవారం ఇరు జట్లు విజయం కోసం తీవ్రంగా శ్రమించే అవకాశాలు ఉన్నాయి. కాగా గబ్బా మైదానంలో జరుగు తున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ తొలుత బౌలింగ్ చేసింది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్ ఆరంభంలో కాస్త తడబడినా అనూహ్య రీతిలో పుంజుకుంది. టీమిండియా పేసర్ల ధాటికి 75 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి చిక్కుల్లో పడ్డవేళ ట్రవిస్ హెడ్, స్టీవ్ స్మిత్ ఆసిస్‌ను ఆదుకున్నారు. హెడ్ 152 పరుగులతో భారీ శతకం బాదగా, స్టీవ్ స్మిత్ 101 పరుగులతో సెంచరీ చేసి చెలరేగాడు. ఫలితంగా ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 445 పరుగుల భారీస్కోరు సాధించింది. ఇక బ్యాటింగ్ మొదలుపెట్టిన టీమిండియాకు ఆరంభంలోనే షాకులు తగిలాయి. టాపార్డర్లో ఓపెనర్ యశస్వి జైస్వాల్ (4), వన్డౌన్ బ్యాటర్ శుబ్మన్ గిల్ (1) ఘోరంగా విఫలమయ్యారు. మిడిలార్డర్లో వచ్చిన విరాట్ కోహ్లి(3), రిషభ్ పంత్(9), కెప్టెన్ రోహిత్ శర్మ(10) సైతం పూర్తిగా నిరాశపరిచారు. ఈ క్రమంలో ఓపెనర్ కేఎల్ రాహుల్ (84) అద్భుత అర్ధ శతకంతో రాణించి భారత ఇన్నింగ్స్‌ను గాడిన పెట్టగా, స్పిన్ బౌలింగ్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా సూపర్ ఇన్నింగ్స్‌తో అలరించాడు. అతడికి తోడుగా నితీశ్ రెడ్డి (61 బంతుల్లో 16) పట్టుదలగా నిలబడ్డాడు. ఇక సిరాజ్ (11 బంతుల్లో 1) కూడా కాసేపు క్రీజులో నిలబడేందుకు ప్రయత్నించాడు. కాగా ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన జడ్డూ మొత్తంగా 123 బంతులు ఎదుర్కొని 77 పరుగులు సాధించాడు. అయితే జడేజా అవుటయ్యే సమయానికి టీమిండియా ఇంకా ఫాలో ఆన్ గండం నుంచి గట్టెక్కలేదు. అలాంటి సమయంలో జడ్డూ తొమ్మిదో వికెట్‌గా వెనుదిరగడంతో టీమిండియా పని అయిపోయిందని కంగారూలు సంబరాలు చేసుకున్నారు. ఇక ఫాలో ఆన్ ఆడించడమే తరువాయి అని భావించారు. అయితే, పది, పదకొండోస్థానాల్లో బ్యాటింగ్ చేసిన బుమ్రా, ఆకాశ్ దీప్ ఊహించని రీతిలో బ్యాట్ ఝులిపించారు. ఆచితూచి ఆడుతూనే వికెట్ పడకుండా బుమ్రా జాగ్రత్త పడగా, మరో ఎండ్ నుంచి సహకారం అందించిన ఆకాశ్ ధనాధన్ ఇన్నింగ్స్‌తో అలరించాడు. వీరిద్దరి చక్కటి సమన్వయం, బ్యాటింగ్ కారణంగా 246 పరుగులు పూర్తిచేసుకున్న టీమిండియా ఎట్టకేలకు ఫాలో ఆన్ గండం నుంచి బయటపడింది.



# ప్రొ కబడ్డీ ప్లే ఆఫ్స్‌లో ఢిల్లీ

## 47-25 పాయింట్ల తేడాతో బెంగళూరు ఓటమి

**ఢిల్లీ:** అద్భుత ప్రదప్రర్శన కొనసాగిస్తున్న దబంగ్ ఢిల్లీ ప్రొ కబడ్డీ లీగ్‌లో ప్లే ఆఫ్స్ దశకు చేరింది. ఈ సీజన్‌లో టాప్-6కు అర్హత సాధించిన రెండో జట్టుగా నిలిచింది. పుణెవేదికగా బెంగాల్ వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 47-25 పాయింట్ల తేడాతో ఢిల్లీ ఘనవిజయం సాధించింది. ఈ గెలుపుతో ప్లే ఆఫ్స్ బెర్తును అధికారికంగా ఖరారు చేసుకుంది. ఇక ప్రొ కబడ్డి లీగ్ తాజా ఎడిషన్లో ఇప్పటికే హరియాణా స్టీలర్స్ జట్టు ప్లే ఆఫ్స్‌కు అర్హత పొందింది. కాగా ఈ సీజన్లో 20 మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న ఢిల్లీ జట్టు 11 మ్యాచ్‌ల్లో గెలిచింది. మరో 5 మ్యాచ్‌ల్లో ఓడిపోయి, ఇంకో 4 మ్యాచ్‌లను టై చేసుకొని 71 పాయింట్లతో రెండో స్థానానికి ఎగబాకింది. మొత్తం 12 జట్ల మధ్య జరుగుతున్న ఈ టోర్నీలో లీగ్ దశ ముగిశాక టాప్-6లో నిలిచిన జట్లు ప్లే ఆఫ్స్‌కు చేరుకుంటాయి. హరియాణా, ఢిల్లీ ఇప్పటికే ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించగా, మరో నాలుగు జట్లకు బెర్తు ఖరారు కావాల్సి ఉంది. ఇక బెంగాల్‌తో జరిగిన పోరులో ఢిల్లీ తరఫున అశు మలిక్ ఏకంగా 17 పాయింట్లతో అద్భుత ప్రదర్శన కనబరిచాడు. అతడు 18 సార్లు రెయిడింగ్ వెళ్లి తొమ్మిదిసార్లు పాయింట్లతో తిరిగి వచ్చాడు. ఆరుసార్లు పాయింట్ నెగ్గకుండానే తిరిగివచ్చాడు. మరో మూడుసార్లు విఫలమయ్యాడు. ఈ క్రమంలో 4 బోనస్ పాయింట్లతో పాటు, 12 టచ్ పాయింట్లు సాధించిన అశు ఒక ట్యాకిల్ పాయింట్ కూడా నెగ్గాడు. ఢిల్లీకే చెందిన యోగేశ్ 9 పాయింట్లు, ఆశిష్ 5 పాయింట్లు స్కోరు చేశారు. బెంగాల్ తరఫున విశ్వాస్ అత్యధికంగా 8 పాయింట్లు సాధించాడు. నితేశ్ కుమార్ 5 పాయింట్లు, కెప్టెన్ ఫజల్ అత్రాచలి 4 పాయింట్లు స్కోరు చేశారు. కాగా మరో మ్యాచ్లో పట్నా పైరేట్స్ 37-32 పాయింట్ల తేడాతో డిఫెండింగ్ చాంపియన్ పుణేరి పల్టన్ జట్టును ఓడించింది. ఈ గెలుపుతో పట్నా పైరేట్స్ 68 పాయింట్లతో మూడో స్థానానికి చేరుకొని ప్లే ఆఫ్స్‌కు చేరువైంది. ఇక ఇరవై మ్యాచ్‌లో పదకొండు గెలిచిన తెలుగు టైటాన్స్ 60 పాయింట్లతో పట్టికలో ప్రస్తుతం ఆరో స్థానంలో ఉంది.

# వాణిజ్యం

# ఆర్‌బిఐ కొత్త గవర్నర్ ముందున్న సవాళ్లు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** భారతీయ రిజర్వ్ బ్యాంక్ దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి చాలా ఏళ్లుగా కీలకపాత్ర పోషిస్తోంది. ఏ దేశ సెంట్రల్ బ్యాంకు గవర్నరకైనా ఆర్థిక సవాళ్లు తప్పవు. ఇటీవల ఆర్‌బిఐ నూతన గవర్నర్ సంజయ్ మల్హోత్రా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, అధికమవుతున్న ఆహార ద్రవ్యోల్బణం, తగ్గుతున్న పారిశ్రామిక ఉత్పత్తి వంటి చాలా సమస్యలు ఆయనకు స్వాగతం పలుకుతున్నాయి. సంజయ్ మల్హోత్రా ముందు కొన్నిసవాళ్లను నిపుణులు విశ్లేషిస్తున్నారు. వార్షిక ద్రవ్యోల్బణం ఈ ఏడాది అక్టోబరులో గరిష్ఠంగా 6.21శాతం చేరింది. సెప్టెంబరులో ఇది 5.49 శాతంగా నమోదైంది. మార్కెట్ అంచనాల ప్రకారం ద్రవ్యోల్బణం 24 ఉండాలి. కానీ దాన్ని మించిపోతుంది. ఈ ఏడాది సెప్టెంబరులో 9.2 శాతంగా ఉన్న ఆహార ద్రవ్యోల్బణం అక్టోబరులో 10.8శాతం ఎగబాకింది. కూరగాయలు, వంట నూనెలు, ఉల్లి, ఇతర ఆహార పదార్థాల ధరలు పెరగడానికి కారణం. చాలాచోట్ల వివిధ వాతావరణ మార్పుల వల్ల ఆశించిన వ్యవసాయ దిగుబడి రావడం లేదు. దాంతో ఆహార పదార్థాల సప్లై చెయిన్లో సమస్యలు ఎదురవుతున్నాయి. దానికితోడు ఉల్లి ఎగుమతులపై కేంద్రం ఇటీవల ఆంక్షలు ఎత్తివేసింది. దాంతో దళారులు కృత్రిమ కొరతను సృష్టించి ధరల పెరుగుదలకు కారణం అవుతున్నారు. వర్షాభావం కారణంగా మహారాష్ట్ర వంటి అధికంగా ఉల్లి పండించే రాష్ట్రాల్లో పంటసాగు వెనక్కు వస్తుంది. వంట నూనెలకు సంబంధించి ముడిఆయిల్ దిగుమతులపై ప్రభుత్వం ఇటీవల సుంకాన్ని పెంచింది. దాంతో నూనె ధరలు అమాంతం పెరిగాయి. ఇటీవలకాలంలో మార్కెట్లు భారీగా పడిపోయాయి. క్రమంగా రెండు నెలల కాలంలో దాదాపు లక్ష కోట్ల రూపాయాలకు పైగా ఎఫ్పీఐలు పెట్టుబడులు ఉపసంహరించారు. ఈరోజు (డిసెంబర్ 17) మధ్యాహ్నం 2 గంటల వరకు మార్కెట్ల నుంచి దాదాపు రూ.3 లక్షల కోట్ల సంపద ఆవిరైంది. ఇలా మార్కెట్లు పడిపోతున్నప్పుడు ఎఫ్పీఐలు గణనీయంగానే తమ పెట్టుబడులు ఉపసంహరి స్తున్నారు. వారికి మరింత దీమా కలిగేలా ఆర్బీఐ వ్యవహరించాల్సి ఉంటుంది.



అగ్రరాజ్య విధానాల ప్రభావం ఈ పెట్టుబడుల పై అధికంగా ఉంటుందని గుర్తుంచుకోవాలి. పెరుగుతున్న సాంకేతి కతకు తోడుగా ఆర్థికవ్యవస్థను పటిష్ట భద్రత కల్పించాలి. లేదంటే సైబరాడ్ల రూపంలో ఆర్థిక మోసాలు అధికమవుతాయి. ప్రస్తుతం కాలంలో డిజిటల్‌చెల్లింపుల సంఖ్యఎక్కువగా ఉంటుంది. వినియోగదారుల సమాచారానికి భంగం వాటిల్లకుండా, లావాదేవీలు సజావుగాసాగేలా ఆర్‌బిఐ చర్యలు తీసుకోవాలి. బ్యాంకింగ్ వ్యవస్థపై వినియోగదారులకు నమ్మకం సన్నగిల్లకుండా చూడాల్సిన బాధ్యత ఆర్‌బిఐపై ఉంది.

# ఈ యేడాది ఇన్వెస్టర్లను నిరాశపరచిన అంబానీ!

**ముంబై, డిసెంబరు 17:** ముఖేష్ అంబానీ ఈ సంవత్సరం వార్తల్లో ఎక్కువగా నిలిచిన వ్యాపారవేత్తల పేర్ల లో ఒకటి. దేశంలోనే కాకుండా ఆసియా లో అత్యంత సంపన్నుల జాబితాలో ఒకరిగా ఉన్న రిలయన్స్ అధినేత ఈ ఏడాది తన ఇన్వెస్టర్లకు మాత్రం చేదు అనుభవాన్నే మిగిల్చారని తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే, అంబానీ నేతృత్వంలో ఆయిల్ నుంచి టెలికాం వరకు అనేక వ్యాపారాలను నిర్వహిస్తున్న సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్. స్టాక్ మార్కెట్లలో అత్యంత విలువైన కంపెనీల జాబితాలో ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ ఈ ఏడాది మాత్రం తన ఇన్వెస్టర్లకు నిరాశాజనకమైన రాబడులనుఅందించింది. అవును ఇటీవలి నెలల్లో కంపెనీ షేర్లు ప్రతికూల రాబడులను అందించటంతో 2024ను స్టాక్ నెగటివ్ నోట్ లో ముగించనుంది. వాస్తవానికి గడచిన 10 ఏళ్ల కాలంలో కంపెనీ తొలిసారిగా ఒక సంవత్సరంలో తన ఇన్వెస్టర్లకు నెగటివ్ రిటర్న్లు అందించటం ఇదే తొలిసారి కావటం గమనార్హం. వాస్తవానికి దేశీయ స్టాక్ మార్కెట్లు 2024లో అత్యద్భుతమైన రాబడిని అందించాయి. నిరంతరాయంగా కొనసాగిన బుల్ జోరు చాలా మంది ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రాబడులను అందించిన సంగతి తెలిసిందే. గడచిన 3 నెలల్లో నిఫ్టీ 50లో 8 శాతం వెయిటేజ్ కలిగి ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ స్టాక్‌విలువ దాదాపు 15 శాతం పతనాన్ని చూసింది. అలాగే గడచిన 5 ట్రేడింగ్ రోజుల్లో స్టాక్ ధర 1.39 శాతం మేర పతనాన్ని చూసింది. అలాగే గత 6 నెలల రిటర్న్ పరిశీలి స్తే 14.20 శాతం పతనాన్ని నమోదు చేసింది. ఈఏడాది తొలినాళ్లలో లాభాలను అందించిన రిలయన్స్ ఇండస్ట్రీస్ స్టాక్ ప్రస్తుతం కొన్ని నెలలుగా నిరాశాజనకమైన రాబడులను అందిస్తూవస్తోంది. సెప్టెంబరులో 2.2శాతం, అక్టోబరులో 9.8 శాతం, నవంబరులో 3 శాతం, డిసెంబరులో 3.9శాతం పడిపోయింది. 2014 తర్వాత తొలిసారిగా రిలయన్స్ ఇండస్ట్రీస్ కంపెనీ షేర్లు మెదటిసారిగా ఒక సంవత్సరం ఇన్వెస్టర్లకు నెగటివ్ రిటర్న్లు అందించాయి. దీంతో ప్రస్తుతం కంపెనీ మార్కెట్ క్యాప్ దాదాపు రూ.17 లక్షల కోట్ల కంటే అధికంగా కొనసాగుతోంది. ఇంట్రాడేలో రిలయన్స్ స్టాక్ ధర ఎన్ఎస్ఈలో 1.7 శాతం పడిపోయి రూ.1,246.75 వద్ద ట్రేడింగ్ కొనసాగింది.



# జంగిల్ క్యాంప్స్ ఇండియా లిస్టింగ్ షురూ

**ముంబై, డిసెంబరు 17:** జంగిల్ క్యాంప్స్ ఇండియా కంపెనీ ఐపిఓ మంగళవారం మార్కెట్లో ఎంట్రీ ఇచ్చింది. బలమైన లిస్టింగ్ తర్వాత కూడా కంపెనీ షేర్లను అమ్మేందుకు ఇన్వెస్టర్లు ఎగడడంతో 5శాతం లోయర్ సర్క్యూట్‌కు చేరాయి. ప్రధానంగా ఇన్వెస్టర్లులాభాల స్వీకరణకు మొదటి రోజు మొగ్గుచూపడంతో స్టాక్ క్రాష్‌అయ్యింది. ఇష్యూ సమయంలో జంగిల్ క్యాంప్స్ ఐపిఓ మొత్తం 494.58 సార్లు సభ్యత్వం చూసింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 551.2 రెట్లు, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ కేటగిరీ 760.48 రెట్లు, క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ కొనుగోలుదారుల విభాగం 196.52రెట్లు సబ్‌స్క్రిప్షన్ను పొందింది. కంపెనీ తాజా ఐపిఓద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.29.42 కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం కంపెనీ ఇన్వెస్టర్లకు 40.86 తాజా ఈక్విటీ షేర్లను విక్రయించాలని నిర్ణయించింది. ఎస్ఎంఇ కేటగిరీలో వస్తున్న ఐపిఓ బిఎస్ఇలో లిస్టింగ్ కోసం సిద్ధం అవుతోంది. సాధారణ ఇన్వెస్టర్ల కోసం కంపెనీ ఐపిఓ డిసెంబరు 10 నుంచి డిసెంబరు 12వరకు అందుబాటులో ఉంది. మంగళవారం కంపెనీ షేర్లు గ్రే మార్కెట్లో చూపిన బలమైన పనితీరును లిస్టింగ్ లాభాల్లో ప్రతిబింబించడంతో ఇన్వెస్టర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కంపెనీ తన ఐపిఓ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.68-72గా నిర్ణయించడంతో పాటు లాట్ పరిమాణాన్ని 1600 షేర్లుగా ఫిక్స్ చేసింది. దీంతో ఇన్వెస్టర్లు ఐపిఓలో పాల్గొనడం కోసం కనీసం రూ.1,15,200 పెట్టుబడిగా పెట్టాల్సి వస్తోంది.




# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 17:** దేశీయ స్టాక్ మార్కెట్‌సూచీలు మంగళవారం భారీ నష్టాల్లో ముగిసాయి. ముఖ్యంగా షేర్లలో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. బలహీన అంతర్జాతీయ సంకేతాలకు తోడు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్ల నిర్ణయాలు వెలువడనుండడంతో సూచీలు తీవ్ర ఒడుదుడుకులకు లోనయ్యాయి. చివరికి సెన్సెక్స్ 1064 పాయింట్లు నష్టపోయి 80,684 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 322 పాయింట్లు క్షీణించి 24,336 పాయింట్ల వద్ద నిలిచింది. ఐటిసి మాత్రమే లాభాల్లో ముగిసింది. మిగిలిన అన్నీ షేర్లు నష్టపోయాయి. జెఎస్‌డబ్ల్యూ స్టీల్, భారతీఎయిర్‌టెల్, ఇండస్‌ఇండ్ బ్యాంకు, టిసిఎస్, ఏసియన్ పెయింట్స్, ఎల్అండ్‌టి, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, మారుతి సుజుకి వంటి షేర్లు ముఖ్యంగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 73.56 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2,655.80 డాలర్ల వద్ద కొనసాగింది.




# స్మార్ట్ ఫోన్స్ ఎగుమతుల్లో ఇండియా టాప్

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** భారతదేశం నుంచి నవంబర్‌లో రికార్డుస్థాయిలో స్మార్ట్‌ఫోన్ ఎగు మతి అయ్యాయి. ముఖ్యంగా రూ.20 వేల కోట్ల విలువైన ఆపిల్ కంపెనీకు సంబంధించిన ఫోన్లు ఎగుమతి అయ్యాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఇటీవల విడుదలైన డేటా ప్రకారం స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు రూ.20,300 కోట్లను దాటాయి. గతేదాది ఇదేకాలంతో పోలిస్తే ఇది 90శాతం ఎక్కువ. గత నెలలో ఆపిల్ ఎగుమతుల్లో ముందుండగా శాంసంగ్ తర్వాతి స్థానంలో నిలిచింది. గతేదాది నవంబర్‌లో భారతదేశం నుంచి స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు రూ.10,600 కోట్లకు పైగా ఉన్నాయి. దేశంలోని స్మార్ట్‌ఫోన్‌మార్కెట్ సింగిల్ డిజిట్ వార్షిక వృద్ధి ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రొడెక్ట్ లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్ఐ) పథకం చాలా బాగా సక్సెస్ అయ్యిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆపిల్ఐ ఫోన్ ఉత్పత్తులు ఈ ఆర్థిక సంవత్సరం అంటే ఈ ఏడు నెలలకాలంలో 10 బిలియన్ల డాలర్లకు చేరుకుంది. భారతదేశంలో గత ఆర్థిక సంవత్సరం 14బిలియన్ల డాలర్ల విలువైనఐఫోన్‌లను తయారుచేసింది. ఇందులో 10 బిలియన్ల డాలర్ల విలువైన ఐఫోన్‌లను ఎగుమతి చేసింది. ప్రీమియం 5జీ, ఏఐ స్మార్ట్‌ఫోన్‌లకు ఇటీవల డిమాండ్ పెరిగిన కారణంగా ఈ సంవత్సరం భారతదేశ స్మార్ట్‌ఫోన్ మార్కెట్ 7 నుంచి 8శాతం వృద్ధి చెందుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. భారతదేశంలో మొబైల్ హ్యాండ్‌సెట్ మార్కెట్ స్థిరమైన వృద్ధిని కొనసాగి స్తుందని నిపుణులు స్పష్టంచేస్తున్నారు. 2030 ఆర్థికసంవత్సరం నాటికి 500 బిలియన్ డాలర్ల ఎలక్ట్రానిక్స్ తయారీ లక్ష్యాన్ని సాధిస్తుందని పేర్కొంటున్నారు. కేంద్ర ప్రభుత్వ చర్యల కారణంగా 2030 నాటికి టాప్ ఎగుమతిదారుల్లో భారతదేశం ఒకటిగా ఉంటుందని చెబుతున్నారు. ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ డేటా ప్రకారం మొబైల్ ఫోన్ ఉత్పత్తి 2014-15లో 18,900 కోట్ల రూపాయల నుంచి 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.4.10 లక్షల కోట్లకు పెరిగింది.



# గూగుల్‌కు పోటీగా చాట్‌జిపిటి సెర్చ్ ఇంజిన్

**ముంబై, డిసెంబరు 17:** సెర్చ్ ఇంజిన్ విషయంలో గూగుల్ గుత్తాధిపత్యానికి చెక్ పెట్టేందుకు చాట్‌జిపిటి మాతృ సంస్థ ఓపెన్ ఏఐ సెర్చ్ ఇంజిన్ను తీసుకొచ్చింది. ఇప్పటికే పెయిడ్ వినియోగదారులకు మాత్రమే అందుబాటులో ఉండే ఈ సదుపాయాన్ని అందరికీ ఉచితంగా అందజేస్తున్నట్లు తాజాగా నిర్వహించిన ఈవెంట్‌లో స్పష్టం చేసింది. అంటే ఇకపై సబ్‌స్క్రిప్షన్ లేకుండా ఎవరైనా చాట్‌జిపిటి సెర్చ్ ఇంజిన్‌ను వినియోగించుకోవచ్చు. మరిన్ని సౌకర్యాలు, సరికొత్త హంగుల్ని దీనికి జోడించినట్లు చూపించారు. చాట్‌జిపిటి ఆప్టిమైజ్ వెర్షన్‌ను ఆవిష్కరించింది. స్మార్ట్‌ఫోన్, టాబ్లెట్‌లతో ఈ సెర్చ్ ఇంజిన్‌లను వినియోగించేవారికి మెరుగైన అనుభవాన్ని అందిస్తుంది. ఇక ఇందులో తాజాగా అడ్వాన్స్‌డ్ వాయిస్ సెర్చ్ మోడ్ ఫీచర్‌ను తీసుకొచ్చింది. వాయిస్ కమాండ్ల ద్వారా ప్రశ్నలు అడిగో సమాధానాలు పొందొచ్చు. చాట్‌జిపిటి లాగిన్ అయిన యూజర్లందరూ సెర్చ్ ఇంజిన్ యాప్, వెబ్‌సైట్‌ను ఉచితంగా వినియోగించుకోవచ్చు. తాజాగా ఓపెన్‌ఏఐ నిర్వహించిన ఈవెంట్‌లో సెర్చ్ వాయిస్ మోడ్‌కు రియల్ టైమ్ వీడియో, స్క్రీన్ షేరింగ్ సదుపాయం సామర్థ్యాలు జోడించినట్లు. క్లిష్టమైన గణిత సమస్యలను పరిష్కరించడం, దాని నుంచి ఫీడ్ బ్యాక్ కూడా పొందొచ్చు. చాట్‌జిపిటి చాట్ విండో దిగువన ఎడమవైపున ఉంటే వీడియో ఐకాన్ సాయంతో వీడియోను ప్రారంభించవచ్చు. ఇక త్రీడాట్స్ మెనూ సాయంతో స్క్రీన్ షేరింగ్ ఉపయోగించొచ్చు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.